

# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక





ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 215: శుక్రవారం 3 ఏప్రిల్ 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు34:- వెలరూ/ 9-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్




# అమరావతి ఇక అన్ స్టాపబుల్



## పార్లమెంట్‌లో చారిత్రక బిల్లుకు ఆమోదం!

ఈ చారిత్రక విజయం అమరావతి రైతులకు అంకితం

సుస్థిరతకు, రాష్ట్ర ప్రగతికి, అభివృద్ధికి ఇది ఒక కొత్త నాంది

ప్రధానిమోదీకి, అమిత్ షాకు హృదయపూర్వక ధన్యవాదాలు

పార్లమెంట్‌లో బిల్లు ఆమోదంపై సీఎం చంద్రబాబు హర్షం

**అమరావతి, ఏప్రిల్ 2(మనసులో మాట)::** రాజధానిగా అమరావతికి చట్టబద్ధత లభించడం.. రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. పార్లమెంటులోని ఉభయ సభల్లో 'ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు, 2026' ఏకగ్రీవంగా ఆమోదం పొందటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల సుదీర్ఘ నిరీక్షణకు, వారి సంకల్పానికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలు నేడు దేశ

మిగతా 2 లో

# అమరావతికి ఆమోదముద్ర

## రాజ్యసభలోనూ ఏకగ్రీవం



బిల్లును రాష్ట్రపతికి పంపనున్న కేంద్రం

రాష్ట్రపతి సంతకంతో గెజిట్ విడుదల

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ఈ అమరావతి బిల్లుకు ఉభయ సభలు ఏకగ్రీవ ఆమోదం తెలిపాయి. అనంతరం ఈ బిల్లును కేంద్రం.. రాష్ట్రపతికి పంపనుంది. ఈ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేసిన తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదలకానుంది. దీంతో ఏపీ ఏకైక రాజధానిగా అమరావతి అమల్లోకి రానుంది. ఈ బిల్లు రాజ్యసభలో గురువారం ఆమోదం పొందడంతో.. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాజ్యసభ చైర్మన్ సి.పి.రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మొత్తంగా ఎపి రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది.

మిగతా 2 లో



అజేయమైన శక్తిగా

## అమరావతి ఆవిర్భావం

2



## రాజధానిపై జగన్ సరికొత్త వ్యూహం

2

'మావీగన్' ప్రతిపాదనతో రాజకీయ ప్రకంపనలు!

అమరావతికి మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు అనుసంధానం

ప్లాన్-బితో జనాల ముందుకు వైఎస్ జగన్.. విస్తరణపై సానుకూల నినాదం

## ఉద్యోగులకు 'ఉగాది' కానుక

- రూ. 7,358 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదలకు గ్రీన్ సిగ్నల్!
- ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుటీ బకాయిల చెల్లింపులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- చిన్న కాంట్రాక్టర్లకు పెద్దపీట.. రూ. 614 కోట్ల బకాయిల విడుదల

2





# పోలవరం ప్రాజెక్టులో మరో కీలక ఘట్టం పూర్తి

- డయాఫ్రం వాల్ నిర్మాణం సక్సెస్!
- రికార్డు సమయంలో 1372 మీటర్ల వాల్ పూర్తి..
- ఇరిగేషన్ శాఖకు సీఎం అభినందనలు
- 2027 పుష్కరాల లోపు జాతికి అంకితం చేస్తాం: ఎక్స్ వేదికగా చంద్రబాబు వెల్లడి

**అమరావతి, ఏప్రిల్2(మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ జీవనాడి, బహుళార్థసాధక ప్రాజెక్టు అయిన పోలవరం నిర్మాణంలో గురువారం మరో చారిత్రక మైలురాయి నమోదైంది. ప్రాజెక్టు భద్రతకు అత్యంత కీలకమైన 1372 మీటర్ల పొడవైన 'డయాఫ్రం వాల్' నిర్మాణాన్ని రికార్డు సమయంలో పూర్తి చేసినట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ అధికారులు, ఇంజనీర్లు మరియు నిర్మాణంలో పాలుపంచుకున్న కేంద్ర సంస్థలకు ఆయన



మిగతా 2 లో



అమరావతికి చట్టబద్ధతకు

## థాంక్స్

ప్రధాని మోడీని కలిసి లోకేశ్ కృతజ్ఞతలు

.. వివరాలు 2లో



## జగన్ వ్యాఖ్యలపై జనం నవ్వుకుంటున్నారు

జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ లక్ష్మణ్

.. వివరాలు 2లో

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



# అమరావతికి చట్టబద్ధతకు థాంక్స్

**ప్రధాని మోడీని కలిసి లోకేశ్ కృతజ్ఞతలు**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** అమరావతికి చట్టబద్ధత బిల్లుకు బుధవారం లోక్‌సభ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ బిల్లుకు లోక్‌సభలో ఏకగ్రీవ ఆమోదం లభించింది. వైసీపీ మినహా మిగిలిన పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. గురువారం బిల్లును రాజ్యసభలో ప్రవేశ పెట్టారు. హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో అమరావతికి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ ఆమోదించిన నేపథ్యంలో మంత్రి నారా లోకేశ్ భారత ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఐదుకోట్ల మంది ప్రజల ఆకాంక్ష అయిన అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పూర్తి మెజార్టీతో లోక్‌సభలో ఆమోదం లభించడానికి కృషి చేసిన ప్రధాని మోదీకి లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం ఉదయం పార్లమెంట్ హాలులో మంత్రి లోకేశ్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. దేశంలో ఉన్న అన్ని పార్టీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు నిలిపి అమరావతికి చట్టబద్ధత కల్పించిన ప్రధాని మోదీకి ఆంధప్రదేశ్ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన వెంటనే మంత్రి నారా లోకేశ్ ఆగమేఘాలపై ఢిల్లీ వెళ్లారు. కూటమి పార్టీ ఎంపీలను అభినందించారు. ఉదయం ప్రధానమంత్రి మోదీని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి చూపిన నిబద్ధతను మంత్రి లోకేశ్ ప్రశంసించారు.

# జగన్ వ్యాఖ్యలపై జనం నవ్వుకుంటున్నారు

**రాష్ట్రాలకు రాజధాని ఉండదనడం మూర్ఖత్వమే**

**రాజ్యసభలో జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ లక్ష్మణ్**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** రాజధాని అమరావతి విషయంలో వైసీపీ తీరును ముఖ్యంగా జగన్ వ్యాఖ్యలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. రాష్ట్రాలకు రాజధాని గురించి చట్టంలో ఉందా? అని ఆ పార్టీ అధినేత జగన్ ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు. తాజాగా 'మావిగన్' అనే పేరు తీసుకొచ్చారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. దాంతో పిల్ల కాంగ్రెస్ పిల్ల చేష్టలకు ప్రపంచం నివ్వెర పోయిందని ఎద్దేవా చేశారు. పిల్ల చేష్టలతో రాజధాని అంశంలో వైసీపీ మూడుముక్కలాట ఆడిందని మండిపడ్డారు. ఎన్నికల్లో పిల్ల కాంగ్రెస్, తల్లి కాంగ్రెస్‌ను ప్రజలు మట్టి కరిపించారని గుర్తు చేశారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లు ఆమోదంపై గురువారం రాజ్యసభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ కె.లక్ష్మణ్ మాట్లాడారు. దేశ భాషలందు తెలుగులెస్స అంటూ ఆయన తన ప్రసంగాన్ని ప్రారంభించారు. అమరావతి కోసం సుదీర్ఘ పోరాటం చేసిన రైతులకు నమస్కారాలు తెలిపారు. తెలుగు జాతి చరిత్ర అందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు నిరాహార దీక్ష చేసి.. ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. రాజధాని కోసం 29 వేల మందికిపైగా రైతులు తమ భూములు ఇచ్చారని పేర్కొన్నారు. ఏపీ, తెలంగాణను గతంలో కొంతమంది ప్రముఖులు విలీనం చేశారని ఎంపీ కె.లక్ష్మణ్ గుర్తు చేశారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను గత ప్రభుత్వాలు నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ క్రమంలో ప్రభుత్వాన్ని నిలదీసినందుకు ప్రజలను కాల్చి చంపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. చొక్కాలు మార్చినట్లుగా సీఎంలను కాంగ్రెస్ పార్టీ మార్చిందని చెప్పారు. తెలుగు ప్రజల కోసం ఎన్టీఆర్ పార్టీ స్థాపించారన్నారు. కాంగ్రెస్ విధానాలపై ఎన్టీఆర్ పోరాటం చేశారని గుర్తు చేశారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం ఎన్టీఆర్ కృషి చేశారని ఎంపీ కె.లక్ష్మణ్ తెలిపారు. బీసీలు, అట్టడుగు వర్గాలకు అవకాశాలు కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చడంలో చంద్రబాబు పాత్ర మరువలేనిదన్నారు. విభజన తర్వాత అమరావతి కోసం చంద్రబాబు సంకల్పం తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు. రాజధాని ఏర్పాటు సందర్భంగా పార్లమెంట్ నుంచి మట్టి, పవిత్ర జలాలను అమరావతికి ప్రధాని మోదీ తెచ్చారన్నారు. ఏపీకి అండగా ఉంటామని భరోసా ఇస్తూ అమరావతికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారని తెలిపారు. అమరావతికి చట్టబద్ధత బిల్లు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. రాజధానిని ఎవరూ మార్చకుండా పార్లమెంట్‌లో చట్టం తెస్తున్నారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వివరించారు.

# అజేయమైన శక్తిగా అమరావతి ఆవిర్భావం

**కుట్రలు, కుతంత్రాలకు ఇక చెక్ పడినట్లే**

**అమరావతి బిల్లుపై పవన్ హర్షం**

**అమరావతి, ఏప్రిల్ 2:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు రాజ్యసభలోనూ ఆమోదం పొందడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. గత కొన్నెళ్లుగా రాజధాని ఉనికిపై సాగిన కుట్రలు, అపోహలు, న్యాయపరమైన చిక్కులన్నింటినీ అధిగమించి.. నేడు పార్లమెంట్ సాక్షిగా అమరావతి అజేయమైన శక్తిగా అవతరించిందని చెప్పారు. అమరావతి ఇక అజేయమని, అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది. అమరావతి అభివృద్ధికి బలమైన తోడ్పాటు అందిస్తూ, చట్టబద్ధత బిల్లును విజయవంతంగా ముందుకు తీసుకెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకి ప్రత్యేక ధన్యవాదాలు'. ఈ చరిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా కూటమి పక్షాలు నిర్వహించే సంబరాల్లో జనసేన నాయకులు, కార్యకర్తలు భాగస్వామ్యం కావాలి. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల ముందు, పార్టీ కార్యాలయాల వద్ద దీపాలు వెలిగించి అమరావతి విజయోత్సవాన్ని జరుపుకోవాలి' అని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. లోక్‌సభ అనంతరం రాజ్యసభలోనూ బిల్లు నెగ్గడంతో రాజధానిగా అమరావతికి ఇక ఎదురులేదని, ఇది ఐదు కోట్ల ఆంధ్రులు గర్వించ దగ్గ శుభపరిణామమని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఆంధప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్ సభ అమోదం పొందటంతో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంలో ఉన్నారు. వారంతా ఎంతో గర్వించే క్షణాలు. ఈ చట్టబద్ధతతో అమరావతి శాశ్వత రాజధానిగా నిలుస్తుంది. లోక్‌సభలో ఈ బిల్లుకు మద్దతు తెలియజేసిన ఇతర పార్టీలు, ఎంపీలకు ధన్యవాదాలు. అమరావతికి చట్టబద్ధత లభించడం జీర్ణించుకోలేక విషం చిమ్ముతున్నవారికి రాబోయే రోజుల్లో ప్రజలు గొప్ప గుణపాఠం నేర్పిస్తారు.

# అమరావతికి ఆమోదముద్ర

మొదటి పేజీ తరువాయి

'ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్ట సవరణ బిల్లు'కు రాజ్యసభ ఆమోదం తెలిపింది. మూజువాణి ఓటుతో ఈ బిల్లు ఆమోదం పొందగా, ఇప్పటికే లోక్‌సభలోనూ ఈ బిల్లుకు ఆమోదం లభించిన విషయం తెలిసిందే. దీంతో పార్లమెంట్ ఉభయసభల ఆమోదం పొందిన ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదానికి పంపబడనుంది. రాష్ట్రపతి సంతకం అనంతరం అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అధికారికంగా చట్టబద్ధత పొందనుంది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపుగా భావిస్తున్నారు. ముఖ్యంగా రాజధాని విషయంలో ఉన్న అనిశ్చితి తొలగిపోవడం పట్ల ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. రాజ్యసభలో ఈ బిల్లుపై జరిగిన చర్చ అనంతరం కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ సమాధానం ఇచ్చారు. ఏపీ రాజధాని అంశంపై ఉన్న అస్పష్టత పూర్తిగా తొలగిపోయిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధప్రదేశ్ ప్రజలకు శుభాభినందనలు తెలిపారు. ఇక, రాజ్యసభ విజిటర్స్ గ్యాలరీలో ఈ చర్చను వీక్షించిన ఏపీ మంత్రి నారా లోకేష్, ఇతర ఎంపీలు బిల్లు ఆమోదం పొందిన వెంటనే ఆనందాన్ని పంచుకున్నారు. 'జై అమరావతి' నినాదాలతో ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడిని కౌగిలించుకుని, బిల్లు పై ఆయన చక్కగా మాట్లాడారని అభినందించారు. మొత్తంగా, అమరావతి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ,



రాజ్యసభలు ఏకగ్రీవంగా ఆమోదించడం రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను చూపనుంది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుకు కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, టీఎంసీ, ఆప్, బీజేడీ, ఆర్జేడీ, బీఆర్ఎస్, జేడీ(యూ), శివసేన మద్దతు ఇచ్చాయి. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధతపై జరిగిన చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. 17 మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు. అయితే రాజ్యసభలో సైతం ఈ బిల్లును వైసీపీ వ్యతిరేకించింది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. అలాగే బుధవారం లోక్‌సభలో ఈ బిల్లుపై చర్చ జరిగింది. ఈ చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. ఇక ఇటీవల ఏపీ అసెంబ్లీలో 11 గంటల 11 నిమిషాలకు ఈ బిల్లును ప్రభుత్వం పెట్టిన సంగతి తెలిసిందే. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందడంతో కూటమిలోని పార్టీల ఎంపీలకు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన పలు పార్టీల నాయకులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను స్వయంగా కలిసి మంత్రి నారా లోకేశ్‌తోపాటు కూటమి ఎంపీలు ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతి బిల్లు ఉభయసభల్లో ఆమోదం పొందడంతో రాజధాని రైతులు హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లు పాస్ కావడంతో రాజధాని అమరావతిలో సంబరాలు మిన్నంటాయి. మోకాళ్ళపై నిలబడి పార్లమెంటులో ఈ బిల్లుకు మద్దతిచ్చిన పార్టీలకు వారు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు రాజధాని ప్రాంత రైతులు పాలాభిషేకం చేశారు. దాంతో ఆ ప్రాంతంలోని ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తీర్మానం చేసిన రాజధాని అమరావతి బిల్లును ఇటీవల కేంద్రానికి పంపారు. ఈ బిల్లు బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందడంతో.. రాజ్యసభకు పంపారు. ఈ బిల్లుపై గురువారం రాజ్యసభలో చర్చ జరిగింది. అనంతరం ఈ బిల్లు ఆమోదం పొందింది. ఉభయ సభలు ఆమోదం పొందడంతో.. ఈ బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్మ సంతకం కోసం రాష్ట్రపతి భవన్‌కు పంపనున్నారు.

# అమరావతి ఇక అన్ స్టాపబుల్

మొదటి పేజీ తరువాయి

రాజధానిలో ప్రతిధ్వనించాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సీఎం ధన్యవాదాలు తెలియజేశారు. అమరావతి ప్రస్తానంలో ప్రధాని మోదీ ప్రతీ కీలక సందర్భంలోనూ అండగా నిలిచారని గుర్తు చేశారు. 2015 అక్టోబర్ 22 తేదీన అమరావతికి శంకుస్థాపన చేయటంతో పాటు, 2025 మే 2న అమరావతి పునర్నిర్మాణ పనులను కూడా ప్రధాని చేతుల మీదుగానే ప్రారంభించుకోవడం గర్వకారణమని సీఎం పేర్కొన్నారు. అమరావతికి వెన్నుదన్నుగా నిలిచిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర ప్రభుత్వానికి, రాజధాని బిల్లుకు మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీలకు, పార్లమెంటు సభ్యులకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాజధాని లేక అనేక సవాళ్లను, అనిశ్చితిని ఎదుర్కొందని... అలాంటి క్లిష్ట సమయంలో అమరావతి రైతులు చేసిన అమూల్యమైన త్యాగం, వారి పట్టుదల, నమ్మకం రాజధాని కలను సజీవంగా ఉంచాయని కొనియాడారు. ఈ చారిత్రక విజయాన్ని అమరావతి రైతులకు అంకితం చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. అమరావతిని ఏకైక ప్రజా రాజధానిగా పేర్కొంటూ పార్లమెంట్ తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రంలో ఒక కొత్త శకానికి నాంది పలికిందన్నారు. రాజధానిగా అమరావతి హోదా ఇక సుస్థిరం. దీనిపై ఇక ఎటువంటి అనుమానాలకు, చర్చలకు తావులేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు గుండె, ఆత్మ అయిన అమరావతి ఇక అన్‌స్టాపబుల్ అని సీఎం పేర్కొన్నారు. దేశానికే అమరావతి ఒక అద్వితీయమైన భవిష్యత్ నగరంగా నిలుస్తుందని



ముఖ్యమంత్రి చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. అమరావతి ద్వారా లభించే ఈ స్థిరత్వం ప్రతీ ఆంధ్రుడిలో కొత్త విశ్వాసాన్ని నింపాలని ఆయన ఆకాంక్షించారు.



# పోలవరం ప్రాజెక్టులో మరో కీలక ఘట్టం పూర్తి

మొదటి పేజీ తరువాయి

హృదయపూర్వక అభినందనలు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పాత డయాఫ్రం వాల్ తీవ్రంగా దెబ్బతిన్నదని, దాని వల్ల ప్రాజెక్టుపై అదనంగా రూ. 1000 కోట్ల భారం పడిందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ, వెనకడుగు వేయకుండా పటిష్టమైన ప్రణాళికతో కొత్త డయాఫ్రం వాల్‌ను నిర్మించినట్లు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారానికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

**2027 నాటికి ప్రాజెక్టు పూర్తి**

డయాఫ్రం వాల్ పనులు విజయవంతంగా పూర్తి కావడంతో, ఇక ప్రధాన కట్టడమైన 'ఎర్త్ కమ్ రాక్ ఫిల్' (ఈసీఆర్ఎఫ్) డ్యామ్ పనులు వేగవంతం కానున్నాయి. ప్రాజెక్టు పనులన్నీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, ఇప్పటికే ప్రకటించినట్లుగా 2027 గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఆంధ్రుల కలల ప్రాజెక్టు సాకారం దిశగా అడుగులు పడుతుండటంతో రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది.

# జగన్‌కు గౌరవం ఉంటే క్షమాపణలు చెప్పేవారు

**మావిగన్ పేరుతో మళ్లీ రాజకీయ డ్రామాలు**

**మండిపడ్డ మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ**



**గుంటూరు,ఏప్రిల్2 :** జగన్.. ప్రజాభిప్రాయానికి గౌరవం ఇచ్చే రాజకీయ నాయకుడైతే అమరావతి ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పేవారని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఇష్టం వచ్చినట్లు వ్యంగ్యంగా మావిగన్ అంటున్నారని విమర్శించారు. మూడురాజధానిఉలు పోయి, ఇప్పుడు మావిగన్ పట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ఈ మేరకు మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అమరావతి రాజధానిగా అన్ని పార్టీలు ఒప్పుకున్నాయని.. గతంలో జగన్ కూడా అసెంబ్లీలో ఒప్పుకున్నారని తెలిపారు. 2019 ఎన్నికల ప్రచారంలో అమరావతే రాజధాని జగన్ చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు రాజధానుల పేరుతో జగన్ మూడు ముక్కలాటాడి రాజధాని లేకుండా చేశారని విమర్శించారు. వైజాగ్‌ను జగన్ సర్వనాశనం చేశారని.. ఉత్తరాంధ్ర ప్రజలు బెంబేలెత్తిపోయారన్నారు. 2024లో ఎన్డీయే కూటమికి అత్యధిక మెజార్టీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

# రాజధానిపై జగన్ సరికొత్త వ్యూహం

**'మావీగన్' ప్రతిపాదనతో రాజకీయ ప్రకంపనలు!**

**అమరావతి, ఏప్రిల్ 2:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అంశంపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీశాయి. గత ఐదేళ్లుగా సాగుతున్న రాజధాని గందరగోళానికి ఒక ముగింపు పలుకుతూనే, అమరావతిని మరింత విస్తృత పరిధిలోకి తీసుకురావాలనే తనదైన శైలిలో 'ప్లాన్-బి'ని ఆయన తెరపైకి తెచ్చారు.

**ఏమిటీ 'మావీగన్' ?**

మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు మరియు అమరావతి రాజధాని గ్రామాలను కలిపి ఒక భారీ మెట్రోపాలిటన్ రీజియన్‌గా అభివృద్ధి చేయాలని జగన్ ప్రతిపాదించారు. ఈ ప్రాంతాల కలయికతో ఏర్పడే జోన్‌కు 'మావీగన్' అనే పేరును ఆయన సూచించారు. అభివృద్ధి వికేంద్రీకరణే లక్ష్యంగా ఈ ప్రతిపాదన చేసినప్పటికీ, స్వయంగా ఆయనే ఈ పేరును ప్రస్తావించడం సోషల్ మీడియాలో కొంత చర్చకు, విమర్శలకు తావిచ్చింది. అయితే, దీని వెనుక ఉన్న సారాంశం మాత్రం రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధమేమీ కాదని మేధావి వర్గం అభిప్రాయపడుతోంది.

**వ్యూహాత్మక ముందడుగు:**

అమరావతి రాజధానిగా ఉండటానికి తాను వ్యతిరేకం కాదని జగన్ స్పష్టంగా చెప్పడం ఒక కీలక మలుపుగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలోని మూడు రాజధానుల నినాదం నుండి క్షేత్రస్థాయి వాస్తవాలకు అనుగుణంగా అమరావతికే కట్టుబడి ఉండాలని నిర్ణయించుకోవడం వ్యూహాత్మక ముందడుగుగా కనిపిస్తోంది. రాజధాని వ్యతిరేకి అనే ముద్రను చెరిపేసుకోవడానికి, ఆ ప్రాంత ప్రజల నమ్మకాన్ని తిరిగి పొందడానికి ఇది సరైన మార్గమని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

**విస్తరణే అసలైన నినాదం:**

అమరావతిని కేవలం కొన్ని గ్రామాలకు పరిమితం చేయకుండా, చుట్టుపక్కల నగరాలను కలుపుతూ ఒక భారీ జోన్‌గా మార్చాలనే డిమాండ్‌ను జగన్ గట్టిగా



వినిపిస్తున్నారు. 'రాజధాని మార్పు' అనే వివాదాస్పద అంశాన్ని పక్కన పెట్టి, 'రాజధాని విస్తరణ' అనే సానుకూల నినాదాన్ని ఆయన ఎత్తుకున్నారు. అమరావతిని ఒక కులానికో, వర్గానికో పరిమితం చేయకుండా రాష్ట్రం మొత్తానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాలన్నది ఆయన ఆలోచనగా కనిపిస్తోంది. ప్రతిపక్షంలో ఉంటూనే ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూ, ప్రత్యామ్నాయ ప్రణాళికను ప్రజల ముందు ఉంచడంలో జగన్ తన రాజకీయ చతురతను ప్రదర్శిస్తున్నారు.



# అరాచకాలకు కేరాఫ్ కూటమి ప్రభుత్వం

## జగన్ నేతృత్వంలో కూల్చివేస్తాం

## మాజీమంత్రి అంబటి రాంబాబు

**పల్నాడు, ఏప్రిల్ 2:** కూటమి ప్రభుత్వం అరాచక పాలనకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. జగన్ నేతృత్వంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఈ ప్రభుత్వాన్ని కూల్చివేస్తామని అంబటి రాంబాబు పేర్కొన్నారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని మాజీ మంత్రి అంబటి రాంబాబు పరామర్శించారు. ఈ సందర్భంగా గుంటూరు వైసీపీ నగర అధ్యక్షురాలు నూరి ఫాతిమా కూడా ఆయనతో కలిసి పాల్గొన్నారు. పిన్నెల్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం అంబటి రాంబాబు ప్రభుత్వం మరియు పోలీసులపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాజకీయ కక్షతోనే మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మరియు ఆయన సోదరుడు వెంకటరామిరెడ్డిని కూటమి ప్రభుత్వం 98 రోజుల పాటు జైలులో ఉంచిందని ఆరోపించారు. గుండ్లపాడు ఘటనలో ఒక వర్గానికి చెందిన వారు మరొక వర్గాన్ని హత్య చేసినప్పటికీ, ఆ కేసులో పిన్నెల్లి సోదరులను అక్రమంగా ఇరికించారని పేర్కొన్నారు. రాజకీయంగా తమకు అడ్డుగా ఉన్నారని భావించి టీడీపీ నాయకులు పిన్నెల్లి సోదరులపై తప్పుడు మర్డర్ కేసులు పెట్టారని విమర్శించారు అంబటి. ఈ కేసులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ మరియు జూలకంటి బ్రహ్మారెడ్డి కుట్రపన్నారని ఆయన ఆరోపించారు. అయితే, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కొంతమంది పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.. తన ఇంటిపై 7 గంటల పాటు దాడి జరిగినప్పటికీ పోలీసులు స్పందించలేదని, తాను హత్యాయత్నం నుంచి తప్పించుకున్నానని పేర్కొన్నారు. కొంతమంది ఐపీఎస్ అధికారులు అధికార నాయకులకు బానిసల్లా పనిచేస్తున్నారని, పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో టీడీపీ ఎమ్మెల్యే తలుపులు వేసుకుని నిరసన తెలిపే స్థితికి ప్రభుత్వం దిగజారిపోయిందని విమర్శించారు. ఎస్పీ కార్యాలయంలో జరిగిన ఘటనపై ఎందుకు కేసులు నమోదు చేయలేదని ప్రశ్నించారు. ఇక, ఎక్కడైనా శవం కనిపిస్తే చాలు వైసీపీ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు..

# వేసవిలో పశుసంరక్షన మార్గదర్శకాలు పాటించాలి

## వేడి గాలులకు పశువుల్లో ఆరోగ్య సమస్యలు

## పశుపోషక శాఖ క్షేత్ర స్థాయి సిబ్బందికి సూచనలు

## పశుసంవర్ధక శాఖ సంచాలకులు దామోదర్ నాయుడు..

**విజయవాడ,ఏప్రిల్2:** వేసవికాలంలో సంభవించే ఈదురుగాలులు గ్రీష్మతాపం వడగాలులు వలన పశువుల ఆరోగ్యం క్షీణిస్తుందని ఇది వాటి మరణాలకు దారితీయవచ్చునని పశుసంవర్ధక శాఖ సంచాలకులు టి. దామోదర్ నాయుడు సూచించారు. అప్పుడు పశువులను కాపాడడానికి పశుసంవర్ధక క్షేత్రస్థాయి సిబ్బంది సూచనలు పశుపోషకులు తూచా తప్పకుండా పాటిస్తే పశువుల్లో వృద్ధి రేట్ పెరిగి పశు సమృద్ధి జరుగుతుందని వాటి ఉత్పత్తి సామర్థ్యం సైతం రెట్టింపు అవుతుందని అన్నారు. పశువుల యాజమాన్యం అనేది ఎలా ఉండాలి అనే అంశంపై గురువారం పశుసంవర్ధక క్షేత్ర స్థాయి సిబ్బందికి మరియు పశుపోషకులకు అయన సూచనలు జారీ చేశారు. పశుపోషకులు క్షేత్ర స్థాయి సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఈ విషయంలో పశుసంవర్ధక క్షేత్ర స్థాయి సిబ్బంది ఎల్లవేళలా జారీ చేసే సూచనలు పాటించి మేలైన పశువుల యాజమాన్యం సాధించాలని ఆయన తెలిపారు. శువులకు పరిశుభ్రమైన నీటి తొ÷-టటెలలో చల్లని తాజా అయిన మంచినీరు ఉదయం తెల్లవారుజామునే అందేవిధంగా జాగ్రత్తలు పాటించి పనిచేయాలని పశుపోషకులకు సూచించారు. ÷ూమూహిక నీటి తొ÷-టటెలను ఏర్పాటు చేయాలి. ఈ అంశాన్ని పంచాయతీరాజ్ సిబ్బందికి తెలపాలన్నారు. ఎక్కువగా పశువులు సంచరించే ప్రదేశాలను గుర్తించి అక్కడ నీటి తొ÷-టటెలు ప్రణాళిక ప్రకారం పెట్టాలన్నారు. పశువుల యాజమాన్యంలో పంచాయతీ గ్రామీణ నీటిపారుదల శాఖలు అనుసంధానంతో పని చేయాలన్నారు.నీటి తొట్టెల ఏర్పాటులో స్వచ్ఛంద సేవాసంస్థలు దాతల సహకారం తీసుకుంటే ఎక్కువ మేలు జరుగుతుందని చెప్పారు. శువులకు మేతను చిన్న చిన్న ముక్కలుగా చేసి అందించాలి. ఎండ తక్కువగా ఉన్నప్పుడు మేతను తినిపించు కోవాలి. పశువుల మేత యాజమాన్యం పాటించడం వలన పశువుల్లో జీర్ణశక్తి అభివృద్ధి జరిగి రోగనిరోధకం పశువులు సాధిస్తాయని అప్పుడు ఎక్కువ ఉత్పత్తులు పశువుల ద్వారా పొందవచ్చన్నారు. మేతలో ఖనిజాలు లవణాల మిశ్రమాలు ఎక్కువగా ఉండాలన్నారు. అంటే 30 నుండి 50 గ్రాములు ఉండేలా చూడాలన్నారు. పశువులను ఉదయం సాయంత్రం వేళల్లో మాత్రమే వదలాలన్నారు. పశువులు షెడ్డులకు వచ్చిన తదుపరి చల్లని వాతావరణంలో పరిశుభ్రమైన నీటిని పొందేలా చూడాలన్నారు. పశువుల షెడ్డులు తూర్పు పడమరల దిశగా నిర్మించాలి. గేదెల పాకల పైకప్పు అనేది తరుచూ నీటితో తడుపుతూ పశువులు అధిక ఉష్ణోగ్రతలకు లోను కాకుండా చూడాలి. సంకరజాతి పశు వుల షెడ్డులలో తప్పనిసరిగా స్ప్రింకలేర్స్ ఫ్యాన్ లు అమర్చుకోవాలి. సూర్యోదయం ముందుగా మరియు సూర్యోదయం తదుపరి మాత్రమే పశువుల నుండి పాల సేకరణ జరపాలి. ఉష్ణోగ్రత అప్పుడు తక్కువగా ఉండడం వలన పశువులు ఎక్కువ ఒత్తిడికి లోనుకాకుండా పాలను ఎక్కువ ఇస్తాయని చెప్పారు. అధిక వేడి నుండి రక్షించుకొనుటకు షెడ్ల చుట్టూ గొనె సంచులను తడిపి అమర్చాలన్నారు. సంచులపై ఆరగా ఆరగా నీటిని చల్లాలన్నారు. పశువుల రవాణా చల్లని వేళల్లో మాత్రమే జరపాలి. పశువులకు ప్రతీ 6 గంటలకు ఒకసారి త్రాగునీరు మేతను తప్పకుండా అందించాలి. పశువులు వేగంగా శ్వాస తీసుకోవడం నోటి నుండి చొంగ వేయడం ఆహారంపై ఆసక్తి కోల్పోవడం నిస్సత్తువుగా కనపడడం నీరు అధికంగా త్రాగడం వంటి లక్షణాలు కనిపిస్తే అధిక ఉష్ణోగ్రత ఒత్తిడి లక్షణాలుగా పరిగణించాలని పశుపోషకులకు అయన సూచించారు. ఇటువంటి లక్షణాలు కనపడిన వెంటనే పశువులను పోషకులు చల్లని నీటితో తడిపి తమ గ్రామం లోని పశువైద్యులను సంప్రదించాలన్నారు. సంచార పశు ఆరోగ్య సేవల వాహనాలను అత్యవసర సమయంలో తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. వేసవిలో పశువుల యాజమాన్యంపై తీసుకునే జాగ్రత్తలను తప్పకుండా పశుసంవర్ధక శాఖ క్షేత్ర స్థాయి సిబ్బంది పశు పోషకులకు క్షేత్రస్థాయిలో పర్యటనలు జరిపి ప్రత్యేక పర్యవేక్షణ చేసి తెలపాలని ఈ సందర్భంగా నాయుడు కోరారు.

# ఉద్యోగులకు 'ఉగాది' కానుక

- ఉద్యోగులకు రూ.7,358 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదలకు గ్రీన్ సిగ్నల్
- ఏ మాత్రం నిధుల లభ్యత ఉన్నా... పెండింగ్ బిల్లులను చెల్లించాలని సీఎం ఆదేశం
- బిల్లుల చెల్లింపుల్లో చిన్న కాంట్రాక్టర్లకు పెద్ద పీట వేయాలని ముఖ్యమంత్రి సూచన
- పెండింగ్ బిల్లుల చెల్లింపులపై ఆర్థిక శాఖ అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి, ఏప్రిల్ 1:** గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన పెండింగ్ బిల్లుల చెల్లింపులపై గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖపై సమీక్షించారు. ఈ మేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపులపై ఆరా తీశారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపులు జరపాలని గతంలో ఇచ్చిన ఆదేశాలను ఏ మేరకు అమలు చేశారని అడిగారు. సీఎం సూచనల మేరకు కసరత్తు చేశామని... నిధుల లభ్యతను బట్టి చెల్లింపులను జరుపుతున్నామని అధికారులు వివరించారు. ఉద్యోగులకు రిలీఫ్ ఇచ్చేలా మొత్తంగా రూ.7,358 కోట్ల మేర పెండింగ్ బిల్లుల విడుదలకు చర్యలు తీసుకున్నామని అధికారులు సీఎంకు తెలిపారు. దీంట్లో భాగంగా ఇప్పటికే ప్రావిడెంట్ ఫండ్ బకాయిల కింద రూ.1,848 కోట్లను నేరుగా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేశామని, అలాగే గ్రూప్ లైఫ్ ఇన్సూరెన్స్ కింద 4,793 మందికి సంబంధించిన రూ.76 కోట్ల చెల్లింపులు కూడా పూర్తి చేశామని వెల్లడించారు. వీటితో పాటు గ్రాట్యుటీ బకాయిల కింద రూ. 3,411 కోట్లు, పెండింగులో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ కింద రూ. 1,800 కోట్లు, పోలీస్ శాఖకు సంబంధించి అదనపు సరెండర్ లీవుల నిమిత్తం రూ. 223 కోట్ల బిల్లుల విడుదల ప్రక్రియ కొనసాగుతోందని మరో రెండు రోజుల్లో చెల్లింపులు పూర్తి చేస్తామని అధికారులు సీఎంకు చెప్పారు. తల్లికి వందనం తర్వాత ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో చెల్లింపులు జరుపుతోంది ఉద్యోగులకు మాత్రమేనని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. నిధుల లభ్యతను బట్టి ఉద్యోగుల పెండింగ్ బిల్లుల సహా అన్ని రకాల పెండింగ్ బిల్లులకు చెల్లింపులు జరపాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ క్రమంలో గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల విషయంలో జరిగిన పరిణామాలు ప్రస్తావనకు వచ్చాయి. నాడు ఉద్యోగుల సొంత సొమ్మును కూడా నాటి ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, తమ నిధుల కోసం ప్రశ్నించిన నేతలపై కేసులు పెట్టి వేధించారనే అంశం చర్చకు వచ్చింది. ఇక ఇదే సమీక్షా సమావేశంలో వివిధ పనులు చేసిన కాంట్రాక్టర్లకు, మెటీరియల్ సరఫరా చేసిన వారికి జరపాల్సిన చెల్లింపులపైనా సీఎం ఆరా తీశారు. వివిధ శాఖలకు మెటీరియల్ సరఫరా చేసిన చిన్న చిన్న కాంట్రాక్టర్లకు రూ.614 కోట్ల బకాయిల చెల్లింపులు జరిపామని అధికారులు తెలిపారు. పనులు చేసిన, మెటీరియల్ సరఫరా చేసిన వాళ్లకు బిల్లులు చెల్లింపులు జరిపే ప్రక్రియలో చిన్న కాంట్రాక్టర్లకు పెద్ద పీట వేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# రాష్ట్రంలో అమరావతి సంబరాలు

- ఇళ్లముందు దీపాలు వెలగించిన మహిళలు
- పలుచోట్ల కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్న నేతలు





అమరావతి, ఏప్రిల్ 2: మంత్రి నారా లోకేశ్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల ఇళ్ల ముందు దీపాలు వెలిగించారు. రాజధాని అమరావతి బిల్లు పార్లమెంట్ ఉభయసభల్లో ఆమోదం పొందిన సందర్భంగా ఇళ్ల ముందు దీపాలు వెలిగించి 'మన రాజధాని అమరావతి'కి దీపహారతులు ఇవ్వాలని ఎక్స్ వేదికగా లోకేశ్ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. వెలిగించిన దీపంతో సెల్ఫీ తీసుకుని, ఆ ఫొటోను హ్యాష్ ట్యాగ్‌తో సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని అన్నారు. ఇకపోతే పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందిందన్న వార్త తెలియగానే ఆంధ్రప్రదేశ్ అంతటా పండుగ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా అమరావతి రాజధాని గ్రామాల్లో రైతులు, మహిళలు రోడ్ల పైకి వచ్చి మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు. బాణసంచా కాలుస్తూ, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఆనందంలో మునిగిపోయారు. బాపట్ల జిల్లా వేమూరులో ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పీఎం మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు నక్కా ఆనంద బాబు కృతజ్ఞతలు తెలియజేశారు. విశాఖపట్నంలోని గోపాలపట్నంలో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు, కేక్ కట్ చేసి జాతీయ జెండా చేతపట్టి కూటమి నాయకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. 'నేటితో అమరావతికి పట్టిన గ్రహణం వీడిపోయింది. అమరావతికి పార్లమెంటు సాక్షిగా చట్టబద్ధత వచ్చింది. అందరి సహకారంతో అమరావతి అద్భుత రాజధాని కాబోతుంది' అని అన్నారు. దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ సీతంరాజు సుధాకర్, టీడీపీ నేతలు, కార్యకర్తలు.. జగదాంబ జంక్షన్ వద్ద కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య మాట్లాడుతూ.. 'ఉభయ సభల్లో బిల్లు పాస్ కావడమే కాకుండా, రాష్ట్రపతి సంతకంతో గెజిట్ విడుదలయ్యాక అమరావతి ఉనికిని ఎవరూ ప్రశ్నించలేరు. రాజ్యాంగం, చట్టం పట్ల అవగాహన లేని వాళ్లు మెంటల్ కృష్ణలా మాట్లాడుతున్నారు. ఆనాడు శాసనమండలిలో బిల్లును సెలక్ట్ కమిటీకి పంపిన శాసన మండలి మాజీ చైర్మన్ షరీఫ్ తీసుకున్న నిర్ణయమే నేటి ఆనందానికి మూలం' అని అన్నారు. ప్రపంచం గర్వించే విధంగా అమరావతి రూపు దిద్దుకోబోతోంది.. మాజీ మంత్రి పీతల సుజాత మాట్లాడుతూ.. 'ఎన్టీఆర్ ఆనాడు ఢిల్లీ వేదికగా తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఎలా చాటారో, నేడు చంద్రబాబు అమరావతి ద్వారా ఆంధ్రుల భవిష్యత్తు తరాలకు గర్వకారణంగా నిలిచారు. గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో డ్రామాలు ఆడింది. అమరావతి కోసం పోరాడిన మహిళా రైతులకు, భూములిచ్చిన రైతులకు దేవుడు ఈ రూపంలో న్యాయం చేశారు. సీఎం చంద్రబాబు కల నెరవేరిందని అన్నారు.







# ప్రైవేటీకరణ కుట్రల నుంచి బటయపడని స్టీల్ ప్లాంట్

## నగరంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక సంఘాల నిరసన



**విశాఖపట్టణం,ఏప్రిల్2 :** ప్రభుత్వ రంగంలోని, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కపట ప్రేమ చూపిస్తున్నాయని, ప్రైవేట్ రంగం పట్ల ప్రేమ చూపిస్తూ, ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయని విశాఖ ఉక్కు పరిరక్షణ కార్మిక,ప్రజా సంఘాల జెఎసి చైర్మన్ ఎం.జగ్గునాయుడు, ఎఐటియుసి జాతీయ ఉపాధ్యక్షులు డి. ఆదినారాయణ, ఐఎన్ టియుసి రాష్ట్ర అధ్యక్షులు మంత్రి రాజశేఖర్ ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలంటూ, జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద దీక్ష శిబిరం ఏర్పాటు చేసి 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జెఎసి ఆధ్వర్యంలో విశాఖ నగరంలో కార్మిక ప్రజా సంఘాలు వందలాది మందితో ర్యాలీ నిర్వహించారు. డిఆర్ఎం కార్యాలయం నుండి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలోని విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు లేవన్నారు. జి ఎస్ టి రాయితీలు లేవన్నారు. వాటర్ రాయితీ లేదన్నారు. స్టీల్ ప్లాంట్ లో తొమ్మిది వేల మంది ఉద్యోగులు పనిచేస్తుండగా, స్టీల్ ప్లాంట్ పై సుమారు రెండు లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. అనేక దశాబ్దాల పాటు లాభాలలో నడిచిన స్టీల్‌ను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఐదేళ్ల క్రితం నిర్ణయించిందన్నారు. కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, విశాఖ నగరంలోనూ, రాష్ట్రంలోనూ, కార్మికులు ప్రజలు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నారని చెప్పారు. ప్రైవేటు మిట్టల్‌పై ఉన్న ప్రేమ, ప్రభుత్వ రంగం విశాఖ స్టీల్ ప్లాంట్ పై ఎందుకు లేదని ప్రశ్నించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



సంపాదకీయం

# జగన్.. చపలచిత్త రాజకీయాలు!

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజకీయాలు సూస్తుంటే ..ఇంతటి అపరిపక్వ రాజకీయ నేతను చూసి ఉండమేమో అనిపిస్తుంది. చంద్రబాబు మీద వ్యతిరేకత ఉన్నవారు సైతం రాజధాని విషయంలో వ్యతిరేకించడం లేదు. ఏ విషయంలోనూ స్పష్టత లేని జగన్ ఐదేళ్ల పాటు ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేశారు. అతి తక్కువ సమయంలో సిఎంగా ప్రజలు ఆదరిస్తే, దానిని అద్భుత అవకాశంగా తీసుకుని, దార్శనికతను ప్రదర్శించాల్సిన జగన్, తన ఫ్యాక్షన్ రాజకీయతనుజోడించి అభాసుపాలయ్యారు. అధికారంలో ఉండగా మూడు రాజధానులు అంటూ, రాజధాని రైతులను రాచిరంపాన పెట్టారు. అమరావతి ని వేశ్యల రాజధాని అన్నారు. అదో కమ్మ సామ్రాజ్యం అన్నారు. మూడు రాజధానులంటూ ఊదరగొట్టి, అసలు రాజధాని లేకుండా ఐదేళ్లు కాలం గడిపారు. ఇప్పుడేమో మావిగన్ అంటూ జగన్ కొత్త పల్లవి అందుకున్నారు. ఇవన్నీ చూస్తుంటే జగన్‌లో ఓ అపరిచితుడు ఉన్నాడా అన్న అనుమానాలు కలుగు తున్నాయి. రాజధాని అమరావతి రైతులకు న్యాయం జరగడం లేదంటున్న వ్యక్తి, తన సొంతింట్లో సొంత చెల్లెలికి మాత్రం న్యాయం చ ఏయడం లేదు. హక్కుగా ఉన్న ఆస్తిని పంచడం లేదు. తల్లి చెప్పినా వినడం లేదు. అంతెందుకు రాజధాని విషయంలో ఏం మాట్లాడుతున్నారో ఆయనకైనా అర్థం అవుతందా అన్నది అర్థం కావడం లేదు. మూడు రాజధానులు అన్నారు. అసలు రాజధాని అవసరం లేదంటున్నాడు. మావిగన్ అంటున్నాడు. అంటే చిత్తశుద్ధి, స్థిర సంకల్పం లేని రాజకీయ నేతగా జగన్‌ను చూడాలి. ఇలాంటి వారు అధికారంలో ఉండగా ఎంతగా తెగించారో చూశాం. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానుల పాట పాడిన వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్.. ఇప్పుడు 'ప్లాన్-బి' పేరుతో కొత్త పల్లవి అందుకున్నారు. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ నచ్చకపోతే.. ప్లాన్-బీ కింద మచిలీపట్నం (మా) -విజయవాడ (వి)-గుంటూరు (గన్) నగరాలను రాజధానిగా అభివృద్ధి చేయొచ్చని సెలవిచ్చారు. దీనికి ఎంచక్కా 'మావిగన్' అని పేరు పెట్టొచ్చన్నారు. 'గన్'లో తన పేరు ఉన్నందున, అది నచ్చకపోతే ఇంకోపేరు పెట్టుకోవచ్చని కూడా సలహా ఇచ్చారు. మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు మధ్య 110 కిలోమీటర్ల హైవే ప్రాంతం పరిధిలో 110 ఎకరాల్లో రాజధాని నగరాన్ని ఏర్పాటు చేయొచ్చని జగన్ పేర్కొన్నారు. 'మావిగన్'పై తన అభిప్రాయాన్ని విన్నాక .. రాష్ట్ర ప్రజలు తనతో ఏకీభవిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అమరావతి మాత్రం ఆచరణ సాధ్యం కాదని తేల్చేశారు. భవిష్యత్తులో తమ ప్రభుత్వం వచ్చాక అసెంబ్లీలో చట్ట సవరణ ద్వారా రాజధానిని మార్చేస్తామని కూడా ప్రకటించారు. గతంలో తుగ్లక్ కూడా ఇలాగే చేశారు. ఇష్టం వచ్చినట్లుగా రాజధానిని మార్చేశారు. ఇప్పుడు జగన్ చేస్తున్న లేదా చెబుతున్నది అలాగే ఉంది. అంతెందుకు అసలు రాష్ట్రాలకు రాజదాని అసవరం లేదని సెలవిచ్చారు. గతంలో ఆయనగారు తాను అంటే సిఎం ఎక్కడ ఉంటే అదే రాజధాని అన్నారు. దీనిపై మాజీమంత్రి సోమిరెడ్డి సెటైర్లు వేశారు. లాట్రిన్‌లో ఉంటే అదే రాజధాని అవుతుందనుకోవాలా అని అన్నారు. రాజ్యాంగంలో దేశ రాజధానిపై నిర్వచనం ఉందే తప్ప.. రాష్ట్రాల రాజధాని ప్రస్తావనే ఎక్కడా లేదని జగన్ చెప్పడం ఆయన అవివేకానికి పరాకాష్టగా చెప్పుకోవాలి. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో చట్ట సవరణ చేసినా నిలువదంటున్నారు. భవిష్యత్‌లో ప్రజాభీష్టం మేరకు ఏర్పడే రాష్ట్రప్రభుత్వం.. రాజధానిని అమరావతి నుంచి మారుస్తూ చట్టసవరణ చేయవచ్చని కూడా సెలవిచ్చారు. అమరావతికి తాను ఏనాడూ వ్యతిరేకం కాదని, అందుకే శాసన రాజధానిగా ఏర్పాటు చేశానని తెలిపారు. అమరావతికి ఏ ఒక్కరూ వ్యతిరేకం కాదని, రాజధాని పేరిట చేస్తున్న అవినీతికే వ్యతిరేకమని చెప్పారు. అమరావతిలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ కంటే తానే ఎక్కువ కాలం కాపురం చేశానని జగన్ చెప్పుకున్నారు. తనకు అమరావతిపై అభిమానం ఉందనేందుకు చంద్రబాబు కంటే ముందుగానే తాడేపల్లిలో సొంత ఇల్లు కట్టుకున్నానని.. ప్రస్తుతం అదే భూమిపై ఉండడమే సాక్ష్యమన్నారు. ఇలా అర్థంపర్థం లేని వ్యాఖ్యలు, వాదనలు జగన్ రాజకీయ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి. అతనిలోని నిరంకుశ విధానాలు బటయకు వస్తున్నాయి. అధికారంలో ఉంటే ఎంతటి విధ్వంసానికి అయినా తెగిస్తారని ప్రజావేదిక కూల్చివేతతో చూపారు. మద్యపాన నిషేధం పేరుతో మద్యంపై దందా చేశారు. ఒక్కటేమిటి సకల వ్యవస్థలను భ్రష్టు పట్టించి, బటన్ నొక్కుడుతో రాష్ట్రాన్ని అధోగతి పాలుచేశారు. అప్పులు చేసి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారు. విశాఖ భీమిలిలో ప్యాలెస్‌లు కట్టుకుని తన రాజరిక పోకడలను చాటారు. అందుకే ఇప్పుడు జగన్ తననకున్న కాస్తా ఇమేజ్‌ను బజారున పడేసుకున్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును వ్యతిరేకించడం ద్వారా వైసీపీతో పాటు జగన్ జాతీయ రాజకీయాల్లో భ్రష్ట చరిత్రను లిఖించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానికి సంబంధించిన బిల్లును.. వైసీపీ తప్ప అన్ని పార్టీలూ సంపూర్ణంగా సమర్థించాయి. బిల్లును వ్యతిరేకించొద్దు.. మద్దతు ఇవ్వొద్దన్నది తొలుత వైసీపీ తీసుకున్న నిర్ణయం. అయితే కాంగ్రెస్ తెలంగాణ ఎంపీలు సైతం అమరావతికి మద్దతిస్తూ మాట్లాడడంతో వైసీపీ నాయకత్వానికి దిక్కుతోచలేదు. చివరకు వ్యతిరేకిస్తూ ఆ పార్టీ ఎంపీలు వాకౌట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును విమర్శిస్తూ వైసీపీ లోక్‌సభాపక్ష నేత మిథున్‌రెడ్డి చేసిన ప్రసంగాన్ని గానీ.. ఆ పార్టీ ఎంపీల వాకౌట్‌ను గానీ సభలో ఎవరూ పట్టించుకోలేదు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగుస్తున్న వేళ, అకస్మాత్తుగా బిల్లును తెరపైకి తేవడం.. దానికి ముందే అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి పంపాలని స్వయంగా ప్రధాని కార్యాలయం రాష్ట్రప్రభుత్వానికి సూచించడం.. ఆగమేఘాలపై కూటమి ప్రభుత్వం అత్యవసరంగా అసెంబ్లీని సమావేశపరచి తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం.. శాసనమండలిలో పెట్టనవసరం లేదని తేల్చడం.. ఆ వెంటనే కేంద్రం బిల్లును తీసుకు రావడం.. శరవేగంతో జరిగిన ఈ పరిణామాలతో జగన్ ఉక్కిరిబిక్కిరి అయ్యారని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓవైపు మతపరమైన, కుటుంబపరమైన వివాదాలు జగన్‌ని చుట్టుముడుతున్న వేళ, ఇప్పుడు అమరావతితో రాజకీయంగా సమాధి తవ్వుకున్నట్లుగానే భావించాలి. వర్తమాన రాజకీయాలలో జగన్ తనవికృత రాజకీయ మేథను ప్రదర్శించి మరొకరు సాటిరారని ప్రచారం చేసుకున్నారు. ఇలాంటి రాజకీయ నేతల వల్ల ప్రజలకు కానీ, రాష్ట్రానికి కానీ మేలు జరగదు. ఫక్తు ఫూడల్ వ్యవస్థకు పునాదిగా జగన్ రాజకీయ ఆలోచనలు అద్దం పడుతున్నాయి.



డాక్టర్ కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక

# దేశంలో డిజిటల్ జనగణన ప్రారంభం

- స్వయంగా వివరాలు నమోదు చేసుకున్న రాష్ట్రపతి, ప్రధాని!
- తొలిసారిగా ఆన్‌లైన్ పోర్టల్, మొబైల్ యాప్ ద్వారా గణన
- మొదటి రోజే 55 వేల కుటుంబాల స్వీయ నమోదు..
- ఈసారి కులగణన కూడా!

**న్యూఢిల్లీ, ఏప్రిల్2:** భారతదేశ చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలైంది. దేశవ్యాప్తంగా మొదటిసారిగా పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్న జనగణన ప్రక్రియ బుధవారం లాంఛనంగా ప్రారంభమైంది. దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఎనిమిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ కార్యక్రమం మొదలైంది. ఈ చారిత్రాత్మక స్వీయ నమోదు ప్రక్రియలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొని తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన కుటుంబ వివరాలను నమోదు చేయగా, ప్రధాని నరేంద్ర మోదీ కూడా డిజిటల్ పద్ధతిలో వివరాలు సమర్పించారు. దేశాభివృద్ధిలో కీలకమైన ఈ ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ప్రధాని పిలుపునిచ్చారు. వీరితో పాటు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. అధికారుల గణాంకాల ప్రకారం, జనగణన ప్రారంభమైన తొలిరోజే సుమారు 55 వేల కుటుంబాలు స్వీయ నమోదు సదుపాయాన్ని వినియోగించుకోవడం విశేషం.

### రెండు దశల్లో ప్రక్రియ - 16 భాషల్లో యాప్


ఈసారి జనగణనను ప్రభుత్వం రెండు దశల్లో నిర్వహిస్తోంది. మొదటి దశలో గృహాల గణన, రెండో దశలో జనాభా లెక్కింపు చేపడతారు. ఈసారి ప్రత్యేకంగా కులగణన కూడా ఉండటంతో దీనికి ప్రాధాన్యత పెరిగింది. ప్రజలు తమకు వీలైన సమయంలో ఆన్‌లైన్ పోర్టల్ లేదా మొబైల్ యాప్ ద్వారా 16 భాషల్లో వివరాలను నమోదు చేసుకోవచ్చు. ఏప్రిల్ 1 నుండి సెప్టెంబర్ 30 వరకు మొదటి దశ ప్రక్రియ కొనసాగుతుంది. ప్రతి రాష్ట్రంలో క్షేత్రస్థాయి సర్వేకు 15 రోజుల ముందే స్వీయ నమోదు ప్రక్రియ అందుబాటులో ఉంటుందని అధికారులు వెల్లడించారు.





# హర్మూజ్ జలసంధి పునరుద్ధరణకు 40 దేశాల కసరత్తు

- భారత్‌కు ఆహ్వానం!
- బ్రిటన్ నేతృత్వంలో కీలక సమావేశం..
- వర్చువల్‌గా పాల్గొననున్న విదేశాంగ కార్యదర్శి
- చమురు రవాణాకు ఆటంకం కలగకుండా అంతర్జాతీయ ప్రయత్నాలు



**న్యూఢిల్లీ:** ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని తెరిపించేందుకు అంతర్జాతీయ స్థాయిలో ముమ్మర ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇరాన్ ఈ జలసంధిని మూసివేయడంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం పడుతున్న నేపథ్యంలో, బ్రిటన్ నేతృత్వంలో ఒక కీలక సమావేశం ఏర్పాటు కానుంది. ఈ చర్చల్లో పాల్గొనాల్సిందిగా భారత్ సహా 40కి పైగా దేశాలను ఆహ్వానించారు.

### భారత్ భాగస్వామ్యం

బ్రిటన్ ఏర్పాటు చేయనున్న ఈ సమావేశానికి భారత్ తరఫున విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వర్చువల్‌గా హాజరుకానున్నట్లు కేంద్ర ప్రభుత్వం ధ్రువీకరించింది. అయితే, ఈ సమావేశంలో అమెరికా పాల్గొనకపోవడం గమనార్హం. అంతర్జాతీయ వాణిజ్యానికి, ముఖ్యంగా భారతదేశ ఇంధన అవసరాలకు హర్మూజ్ జలసంధి గుండా సాగే నౌకాయానం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం కావడంతో భారత్ ఈ చర్చలను కీలకంగా భావిస్తోంది.

### సురక్షిత రవాణాపై దృష్టి:

జలసంధిలో నౌకలు నిరాటంకంగా, సురక్షితంగా ప్రయాణించేలా చూడటంపై భారత్ ఇప్పటికే ఇరాన్ సహా పలు దేశాలతో దౌత్యపరమైన సంప్రదింపులు జరుపుతోంది. ఈ చర్చలు సత్ఫలితాలను ఇస్తున్నాయని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జయస్వాల్ వెల్లడించారు. అంతర్జాతీయ చమురు మార్కెట్‌లో స్థిరత్వం రావాలంటే హర్మూజ్ జలసంధి గుండా రవాణా పునరుద్ధరణ అనివార్యమని భారత్ తన గళాన్ని వినిపిస్తోంది. ఈ 40 దేశాల ఉమ్మడి ప్రయత్నం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై యుద్ధం చూపిస్తున్న ప్రభావాన్ని తగ్గించే దిశగా ఒక కీలక అడుగుగా భావించవచ్చు.

# అమెరికా తలవంచే వరకు యుద్ధం ఆగదు

### ఇరాన్ సైన్యం తీవ్ర హెచ్చరిక!

### మా సామర్థ్యం దెబ్బతినలేదు.. ట్రంప్ వ్యాఖ్యలు అవాస్తవం

### భారత మిత్రులు సురక్షితమే: ఇరాన్ భరోసా

**ఢిల్లీ:** పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాల నేపథ్యంలో ఇరాన్ సైన్యం అమెరికాపై నిప్పులు చెరిగింది. ఇరాన్ నౌకాదళం, వాయుసేన బలహీనపడ్డాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఇరాన్ మిలిటరీ కమాండ్ తీవ్రంగా ఖండించింది. అమెరికా అవమానానికి గురై, పశ్చాత్తాపంతో లొంగిపోయే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించింది. ఈ మేరకు ఇరాన్ అధికారిక మీడియా ఒక ప్రకటనను విడుదల చేసింది.

### ట్రంప్ వాదనలు అవాస్తవం:

తమ సైనిక మౌలిక సదుపాయాలు, క్షిపణి వ్యవస్థలు, డ్రోన్ కేంద్రాలను ధ్వంసం చేశామన్న ట్రంప్ ప్రకటనలో నిజం లేదని ఇరాన్ స్పష్టం చేసింది. అమెరికా నిఘా వర్గాలకు తమ వ్యూహాత్మక సామర్థ్యాల గురించి పూర్తి సమాచారం లేదని ఎద్దేవా చేసింది. ఇరాన్‌ను 'రాతి యుగం'లోకి పంపిస్తామన్న ట్రంప్ వ్యాఖ్యలపై స్పం దిస్తూ.. చిన్నారుల హత్యలు, మానవత్వానికి మచ్చ తెచ్చే నేరాలను ఆధునిక ప్రపంచంలోకి తెస్తున్న అమెరికాయే అసలైన రాతియుగపు ఆలోచనలు చేస్తోందని దుయ్యబట్టింది. అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థలు తమ వద్ద పటిష్టంగా ఉన్నాయని పునరుద్ఘాటించింది.

### భారతీయులకు భరోసా:

యుద్ధ ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం కీలక ప్రకటన చేసింది. పశ్చిమాసియాలో ఉన్న 'భారత మిత్రులు' అందరూ సురక్షితంగా ఉన్నారని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని 'ఎక్స్' వేదికగా భరోసా ఇచ్చింది. అంతకుముందు హర్మూజ్ జలసంధి భవిష్యత్తును ఇరాన్, ఒమన్ దేశాలు మాత్రమే నిర్ణయిస్తాయని దక్షిణాఫ్రికాలోని ఇరాన్ రాయబార కార్యాలయం చేసిన పోస్టును రీట్వీట్ చేస్తూ, భారతీయుల భద్రతపై స్పష్టతనిచ్చింది. ఈ పరిణామాలు అంతర్జాతీయ స్థాయిలో యుద్ధ తీవ్రత ఏ స్థాయికి చేరుతుందోనన్న ఆందోళనను పెంచుతున్నాయి.


# ట్రంప్ వ్యాఖ్యలపై మేక్రాన్ సీరియస్

- 'అవి ఆయన స్థాయికి తగవు' అంటూ చురకలు!
- ఫ్రాన్స్ అధ్యక్షుడిపై అమెరికా అధ్యక్షుడి వ్యక్తిగత విమర్శలు
- వ్యక్తిగత దూషణలు మాని పశ్చిమాసియాపై దృష్టి పెట్టాలని సూచన

**ఢిల్లీ:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌ల మధ్య మాటల యుద్ధం ముదిరింది. మేక్రాన్‌ను 'భార్యా బాధితుడు' అంటూ ట్రంప్ చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలపై మేక్రాన్ ఘాటుగా స్పందించారు. ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలపై స్పందించాల్సిన అవసరం తనకు లేదని, అవి ఒక దేశ అధ్యక్షుడి స్థాయికి ఏమాత్రం తగవని ఆయన హితవు పలికారు. అమెరికా అధ్యక్ష భవనంలో ఇటీవల జరిగిన ఒక ప్రైవేటు కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ.. మేక్రాన్ సతీమణి బ్రిగిట్టే ఆయనను చాలా దారుణంగా చూస్తుందని ఎగతాళి చేశారు. గతంలో మేక్రాన్ దవడకు తగిలిన గాయం గురించి ప్రస్తావిస్తూ.. ఆ దెబ్బ నుంచి ఆయన ఇంకా కోలుకోలేదని పరిహసించారు. ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో ఒకటి బయటకు రావడంతో అంతర్జాతీయ స్థాయిలో పెద్ద చర్చకు దారితీసింది. గతంలో బ్రిగిట్టే తన భర్తను తోసివేసినట్లు ఉన్న ఒక వీడియో వైరల్ కావడాన్ని సాకుగా తీసుకుని ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది.

### హుందాతనం ముఖ్యం:

ప్రస్తుతం సియోల్ పర్యటనలో ఉన్న మేక్రాన్, ట్రంప్ తీరును ఎండగట్టారు. ఇలాంటి వ్యక్తిగత విషయాలపై సమయం వృధా చేయడం కంటే, పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, కాల్పుల విరమణ వంటి కీలక అంతర్జాతీయ అంశాలపై అమెరికా దృష్టి పెడితే మంచిదని సూచించారు. ఫ్రాన్స్ చట్టసభ సభ్యులు కూడా ట్రంప్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మిత్రదేశాల అధినేతల వ్యక్తిగత జీవితాల గురించి మాట్లాడటం దౌత్యప రంగా ఆమోదయోగ్యం కాదని వారు స్పష్టం చేశారు. ఈ పరిణామం అమెరికా, ఫ్రాన్స్ మధ్య ఉన్న సంబంధాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.



KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక

అమరావతి

| ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు |
|---|---|---|
| పల్నాడు | బాపట్ల | ప్రకాశం |

శుక్రవారం 3 ఏప్రిల్ 2026






# జగన్ ప్లాన్ బి
# మావి'గన్'..!!




- జగన్ మరో అస్త్రం
- రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం
- రాజధాని పేరుతో కూటమి లక్షల కోట్లు లూటి
- జగన్‌వి పిచ్చి ప్రేలాపనలు, సూచనలు
- ప్రపంచంలో ఎక్కడాలేని వ్యయం
- మచిలీపట్నం,విజయవాడ,గుంటూరు మధ్య రాజధాని
- మావిగన్ పరిధిలో రాజధాని వ్యయం రూ.20 వేల కోట్లు మాత్రమే
- క్షేత్ర స్థాయికి తీసుకెళ్ళాలని వైసిపి నిర్ణయం







**అమరావతి, పొలిటికల్ బ్యూరో**
**(మనసులో మాట)**

రాజధాని రాజకీయం రసవత్తరంగా మారుతోంది.ఒక వైపు అమరావతికి చట్టబద్దత కోసం పార్లమెంట్‌లో చర్చ జరుగతుండగా, మరో వైపు వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మరో అస్త్రాన్ని సంధించారు .అమరావతే ఏకైక రాజధానిగా భావిస్తోన్న నేపధ్యంలో జగన్ ప్రభుత్వం ముందు సరికొత్త ప్రతిపాదన తీసుకొచ్చారు. ఒక చోట లక్షల కోట్లు వెచ్చించడమేకాకుండా వారి స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారని వైసిపి ఆరోపిస్తుంది. ఈనేపధ్యంలో తమ దగ్గర ఉన్న ప్లాన్ బి ప్రతిపాదనను ప్రభుత్వం ముందు ఉంచారు.మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు మధ్యన రాజధానిగా చేస్తే అన్నీ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని చెప్పుకొస్తున్నారు. ఇప్పటికే మచిలీపట్నం పోర్టు కారణంగా వాణిజ్య పరంగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. అదే విధంగా విజయవాడ, గుంటూరు మధ్యన ప్రభుత్వ కార్యఆలయాలు ఏర్పాటు జరిగితే గుంటూరు, విజయవాడ కలుస్తాయని ఫలితంగా ఒకే నగరంగా అభివృద్ధి సాధిస్తాయని చెప్పుకొచ్చారు. ఈ మూడు కలిస్తే ఇండస్ట్రియల్ కారిడార్ రూపాంతరం చెందుతాయని ఆయన చెపుకొచ్చారు. దీనికి తోడు వ్యయం కూడా రూ.20 వేల కోట్లు మాత్రమే అవుతుందని తెలుపుతున్నారు. అయితు మచిలీపట్నం నుంచి గుంటూరు వరకు సుమారు 110 కిలో మీటర్లు ఉంటుంది. అక్కడి నుంచి ఇక్కడ వరకు అంటే 110 కిలోమీటర్లు అభివృద్ధి చేయడానికి కేవలం రూ.20 వేల కోట్లు మాత్రమే సరిపోతాయన్న జగన్ గణాంకాలపై కొందరు సాద్యం కాదని వ్యాఖ్యానిస్తున్నారు.

**జగన్‌పై విరుచుకుపడుతోన్న టిడిపి నేతలు:**

అమరావతి చట్టం జరుగుతోన్న నేపధ్యంలో జగన్‌కు పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని టిడిపి నేతలు వ్యాఖ్యానించారు. అమరావతి విషయంలో అక్కడి రైతుల త్యాగాలకు జగన్ ఎప్పుడు విలువ నిచ్చాడని చెపుతున్నారు. అమరావతి చట్టంతో ఇక జగన్ పని అయిపోయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానిస్తున్నారు. రాష్ట్రంలో జరుగుతోన్న రాజకీయ పరిణామాలు వేగంగా జరుగుతున్నాయి. అమరావతి చట్టంతో ఇక డోకా లేదని కూమి భావిస్తున్న నేపధ్యంలో జగన్ మావిగన్‌పై మరింత ముందుకు తీసుకెళ్ళాని భావిస్తున్నారు. ఈ విషయంపై క్షేత్ర స్థాయిలో చర్చ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని పార్టీ నేతలకు దిశా నిర్ధేశం చేసినట్లు తెలుస్తోంది.

**క్షేత్ర స్థాయికి తీసుకెళ్ళాని వైసిపి నిర్ణయం:**

మావిగన్ విషయంలో ప్రజలకు వివరించి రాష్ట్ర స్థాయిలో చర్చ జరిగే విధంగా వైసిపి వ్యూహాత్మకంగా ముందుకు వెళ్ళాని భావిస్తోంది. ఈ మేరుకు ఇప్పటికే పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలకు దిశా నిర్ధేశం చేసినట్లు సమాచారం. గురువారం గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి వైసిపి సెంట్రల్ కార్యాలయంలో మావిగన్‌పై మాట్లాడారు. మావిగన్ వల్ల ఏం ప్రయోజనాలు కలుగుతాయో వివరించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కూడా పరిగణలోకి తీసుకోరారు. ఈ విషయంపై రాష్ట్ర స్థాయిలో చర్చ జరగాలని కూడా ఆయన చెప్పుకొచ్చారు. అంటే రాజధాని విషయంలో రాష్ట్రంలో మరో సారి చర్చ జరిగే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

---

## ఏపీలో నేటితో ముగిసిన
# సర్పంచుల పాలన..!
### నేటి నుంచి అధికారుల చేతుల్లోకి పంచాయతీలు..!




**పల్నాడు, ఏప్రిల్ 2, (మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేల సంఖ్యలోని గ్రామ పంచాయతీల్లో నేటితో ఒక కీలక అధ్యాయం ముగియనుంది. 2021లో ఎన్నికైన సర్పంచ్‌ల ఐదేళ్ల పదవీకాలం నేటి అర్ధరాత్రికి ముగియనుండటంతో, రేపటి నుండి పల్లెల్లో ప్రత్యేకాధికారుల పాలన అధికారికంగా ప్రారంభం కానుంది. క్షేత్రస్థాయిలో పరిపాలన ఆగిపోకుండా, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూసేందుకు వీలుగా కూటమి ప్రభుత్వం సుమారు 20 రోజుల క్రితమే ముందస్తు కసరత్తు పూర్తి చేసి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకాల్లో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహసీల్దార్లు, ఇతర గెజిటెడ్ అధికారులకు గ్రామ పంచాయతీల బాధ్యతలను అప్పగించనున్నారు. దీనివల్ల నేటి నుండి నిధుల విడుదల, చెక్కులపై సంతకం చేసే అధికారం, గ్రామాల్లో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా వంటి పనుల పర్యవేక్షణ అంతా ఈ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుంది..

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

# భావితరాలకు ఉపయోగపడే రాజధాని కావాలి

- జగన్‌పై కోపంతో ఆంధ్ర రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారు
- 'మావిగన'పై ప్రభుత్వం యోచించాలి
- రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో చర్చ జరగాలి
- ఒక వైపు మచిలీపట్నం ఇండస్ట్రియల్ కారిడార్
- మరో వైపు ఒకటికానున్న విజయవాడ,గుంటూరు పట్టణాలు
- రూ. 20 వేల కోట్లు వెచ్చిస్తే అన్నీ సౌకౌర్యాలతో విశ్వనగరం
- ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి మభ్యపెడుతున్నారు
- వైసిపి కేంద్ర కార్యాలయం నుంచి మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

**అమరావతి, పొలిటికల్‌బ్యూరో (మనసులో మాట)**




రాజధాని పేరుతో లక్షల కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడానికి కూటమి ప్రభుత్వం సన్నద్ధమవుతోందని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆరోపించారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజధానికి వైసిపి ఎప్పుడు వ్యతిరేకం కాదన్నారు. రాజధాని పేరుతో లక్షల కోట్లు వ్యయం చేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. వారి ఆస్తుల విలువలు పెంచుకోవడానికి అమరావతిలో లక్షల కోట్లు కుమ్మరిస్తున్నారన్నారు. ఒకే చోట లక్షల కోట్లు వ్యం చేయకూడదనేదే తమ అభిప్రాయమన్నారు. గతంలో పెట్టుబడులు అన్నీ హైదరాబాబులో పెడితే చివరకు కట్టుబట్టలతో రావాల్సి వచ్చిందన్నారు. మళ్ళీ ఆ తప్పు జరగకూడదన్నదే వైసిపి చెపుతోందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సూచించిన విధంగా మచిలీపట్నం, విజయవాడ, గుంటురు మధ్య రాజదాని ఏర్పాటు చేస్తే ఖర్చు తగ్గుతుందన్నారు. అదే విధంగా ఇండస్ట్రియల్ కారిడార్‌గా మచిలీపట్నం అభి వృద్ధి జరుగుతుందన్నారు. విజయవాడ, గుంటూరు మధ్య రాజధాని నిర్మాణం జరిగితే రెండు రెండు నగరాలు ఒకటవుతాయని కాసు చెప్పుకొచ్చారు. వీటన్నింటిని కలిపి 'మావిగన్ 'గా పిలవచ్చన్నారు. జగన్ సూచించిన మావిగన్‌పై ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు. భౌవిష్యత్తులో ఈ మూడు నగరాలు కలిపితే విశ్వనగరంగా మారుతుందన్నారు. భావితరాలకు రాజధాని ఉపయోగ పడాలని సూచించారు. అంతేగాని జగన్మోహనరెడ్డి మీద కక్షతో ఆంధ్ర రాష్ట్రాన్ని తాకట్టు పెట్టకూడదన్నారు. రాజధాని పేరుతో చంద్రబాబు మరోసారి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని కాసు ఆరోపించారు. ఇదిలావుండగా, మాజీ సిఎం జగన్మోహనరెడ్డి సూచించిన విధంగా 'మావిగన్ ' పై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరగాలన్నారు. భావితరాలకు మంచి రాజధాని ఇవ్వలేకపోతే చరింరత హీనులుగా మిగిలిపోతారని కాసు వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఆలోచించాలన్నారు.

# విజనరీ, బాధ్యతలేని వ్యక్తి జగన్

- ఆంధ్రుల ఆత్మగౌరవం అనే నిలబెట్టిన సీఎం చంద్రబాబు
- లోకమంతా ఒకదారైతే జగన్ ది మరో దారి
- మళ్లీ పిచ్చి ప్రేలాపనలు
- గురజాల ఎమ్మెల్యే య రపతినేని శ్రీనివాసరావు

**అమరావతి, పొలిటికల్ బ్యూరో (మనసులో మాట)**

విజనరి, బాధ్యత లేని వ్యక్తి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని గురజాల గురజాల ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు అన్నారు. అమరావతి చట్టబద్ధత కోసం పార్లమెంటు మొత్తం ఏకమై ఏక తీర్మానం చేస్తుండగా, జగన్ ఇక్కడ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని ఎరపతినేని అన్నారు. మచిలీపట్నం విజయవాడ గుంటూరు ప్రాంతాలను కలిపి మావిగన్ అంటూ కొత్త పోకడపోతున్నాడని ఎరపతినేని అన్నారు. జగన్మోహన్ రెడ్డికి పిచ్చి నసాలానికి ఎక్కిందని ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నాడని రాష్ట్రం పట్ల రాష్ట్ర అభివృద్ధి పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తున్నారని ఎరపతినేని అన్నారు.

రాష్ట్ర రాజధానిగా అమరావతిని చట్టపరంగా చేసి, ఒకవైపు పార్లమెంటులో తీర్మానం చేసి, ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని నిలబెడుతూ, ఒక దార్శనికుడు, విజనరీ నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , భారతీయ జనతా పార్టీ, అన్ని పార్టీలు, ఎన్డీఏ ప్రభుత్వ కోరిక మేరకు, ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం కోరిక మేరకు, అమరావతిని పార్లమెంట్లో చట్టబద్ధం చేస్తా ఉంటే, ఇక్కడ పులివెందుల ఎమ్మెల్యే ఒక విచిత్రమైన వింత మాటలు మాట్లాడారన్నారు. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ఈ మూడు పేర్లు కలుపుతూ "మావిగన్"అని పేరు పెట్టాలా రాష్ట్రానికి అంటే తిక్కలోడు తిరణాలకి పోయినట్లు



అని పెద్ద వాళ్ళు చెప్పిన సామెతను రుజువు జగన్మోహన్ రెడ్డి రుజువు చేసుకున్నారన్నారు

విజనరీ, బాధ్యత లేని , రాష్ట్రం పట్ల ఎల్లలు తెలియనివాడు ముఖ్యమంత్రి అయ్యి ఈ రాష్ట్రాన్ని ఎంత సర్వనాశనం చేశాడో! మరలా కూడా ఇప్పుడు పార్లమెంట్లో కూడా వ్యతిరేకించారు అన్నారు. అదేవిధంగా ఇక్కడ కూడా చూస్తే ఇష్టారాజ్యంగా మాట్లాడడం, ఆంధ్రప్రదేశ్ ని రాజధాని లేని రాష్ట్రంగా చెయ్యాలని చూడడం దుర్మార్గమైన ప్రక్రియ అన్నారు

ఏ రాష్ట్రానికైనా రాజధాని ఉంటుంది. ఏ దేశానికైనా రాజధాని ఉంటుంది. గతంలో ఉన్న 13 జిల్లాలకి సెంటర్ పాయింట్ గా గుంటూరు జిల్లా ఉంది కాబట్టి, గుంటూరు జిల్లాను అందరి కోరిక మేరకు పెట్టారు. ఆరోజు జగన్మోహన్ రెడ్డి కూడా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒప్పుకున్నాడు. కానీ ఈరోజు చూస్తే, వాళ్ల యొక్క ఆలోచన ఏంటి? రాజధాని లేకుండా చెయ్యాలనా? లేకపోతే రాజధాని చేసి ఈ ప్రభుత్వానికి పేరు వచ్చిద్దనా? ప్రజల ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలకతీతంగా. ఇది మన గౌరవాన్ని, మన హక్కుల్ని, మన బాధ్యతల్ని, మన పిల్లల భవిష్యత్తుని, భావితరాల భవిష్యత్తుని నిర్దేశించేది అమరావతి అన్నారు.

కాబట్టి మూడు రీజియన్స్ అటు ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ మూడు రీజియన్స్ ని అభివృద్ధి చేసే దాంట్లో ముఖ్యమంత్రి ఆలోచన విధానం కూడా అసెంబ్లీలో చెప్పడం జరిగింది. అది ఓర్చుకోలేక, ఎక్కడ విధ్వంసం జరుగుద్ది ఈ రాష్ట్రంలో, ఎక్కడ ఇవన్నీ జరుగుతాయని కూడా, ఎప్పుడు ఎవరు చనిపోతారా.. అక్కడ శవాల దగ్గర వాలుదామని తప్పితే, ఒక మంచి ఉద్దేశం కూడా ఎక్కడ కనబడటం లేదు జగన్మోహన్ రెడ్డికి. ఈ రాష్ట్ర ప్రజలందరూ కూడా పార్టీలకతీతంగా ఆలోచించి, వైసీపీ పార్టీని శాశ్వతంగా భూస్థాపితం చేయాల్సిన పరిస్థితి కూడా మనకు కనబడతా ఉంది. కాబట్టి ఈ రాష్ట్ర రాజధాని విషయంలోనే వీళ్ళ ఆలోచన విధానం ఎంత దుర్మార్గంగా ఉందో! ఆలోచించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఈరోజు దేశంలోకెల్లా ఉత్తమమైన రాష్ట్రంగా కూడా అభివృద్ధిలో ముందుకు వెళు తుందన్నారు . అమరావతి ఉత్తమమైన రాజధానిగా దేశంలోకెల్లా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి తపన పడుతున్నారన్నారు . కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఇవన్నీ జరుగుతావున్నాయనే సంగతి కూడా ప్రజలు ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.



## ప్రభుత్వం పేదలకు ఎన్టీఆర్ వైద్య సేవలు దూరం చేస్తుందా..?

**పల్నాడు, ఏప్రిల్ 2, (మనసులో మాట):** కూటమి ప్రభుత్వం పేదలకు వైద్యానికి దూరం చేస్తుందనేది చాలా స్పష్టంగా అర్ధం అవుతుంది. ఎన్టీఆర్ వైద్య సేవల బకాయిలు 3వేల కోట్లు ఉన్నాయని గత సంవత్సరం డిసెంబర్ నెలలో ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ (ఆశా) ప్రభుత్వానికి తెలియాజేస్తే పట్టించుకోలేదంటే పేదలకు వైద్యం దూరం చేయడం కాదా అని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్ అన్నారు.బుధవారం చిలకలూరిపేట సీపీఐ కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 2,300 వందల ఆసుపత్రిలో వైద్య సేవలు నిలిపివేశరాని పేద ,బడుగు బలహీన వర్గాల ప్రజలు

వైద్యం చేయించుకోవాలంటే ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందన్నారు. పేదల ఆరోగ్యం పై భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వం ఈ విధంగా చేయడం పాలకుల ఆలోచనలకు పరాకాష్టంగా ఉందన్నారు. పెండింగ్ బిల్లులో జాప్యం లేకుండా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేదల ఆరోగ్యాలతో చెలగాటం ఆడకుండా ప్రభుత్వం స్పందించి, బకాయిలు చెల్లించి పేదల ఆరోగ్యాలకు భరోసాగా నిలవాలన్నారు.

## వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో వైయస్ జగన్‌ను కలిసిన నూతన ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు



**తాడేపల్లి, ఏప్రిల్ 2, (మనసులో మాట):** నూతనంగా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యులు వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు తమ ఎన్నికపై వైయస్ జగన్ నాయకత్వం, మార్గదర్శకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, న్యాయవాదుల సంక్షేమం, న్యాయ వ్యవస్థ బలోపేతానికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. వైయస్ జగన్ నూతనంగా ఎన్నికైన సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ, న్యాయవాదుల సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలని, న్యాయ సేవలు ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. అలాగే న్యాయ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసం పెంపొందించడంలో బార్ కౌన్సిల్ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ప్రెసిడెంట్ మలసాని మనోహర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జల్లా సుదర్శన్ రెడ్డి, నూతన బార్ కౌన్సిల్ సభ్యులు కొమ్మసాని శ్రీనివాసుల రెడ్డి (ఏపీ హైకోర్ట్), రోళ్ళ మాధవి (ఏపీ హైకోర్ట్), వెంకట్రామి రెడ్డి కొవ్వూరి (ఏపీ హైకోర్ట్), రామిరెడ్డి ఆలూరు (అనంతపురం), బ్రహ్మారెడ్డి వట్టిజొన్నల (గుంటూరు), క్రిష్ణారెడ్డి బి.వి (ఏలూరు) పాల్గొన్నారు.




## ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక

**పల్నాడు, ఏప్రిల్ 2, (మనసులో మాట):** ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అని అమరావతి కి చట్టబద్ధత తెలుగు ప్రజల భవిష్యత్తుకు చెక్కుచెదరని భద్రత అని జనసేన నాయకులు పగడాల శ్రీనివాసరావు అన్నారు. బెల్లంకొండ మండల కేంద్రంలో అమరావతికి చట్టబద్ధత కల్పించి బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రులకు దక్కిన గౌరవంగా భావిస్తూ జనసేన ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రజలపై ఉన్న తరిగిపోని నిబద్ధత ఆంధ్రప్రదేశ్ నా రాజధాని... నా అమరావతి అని ప్రతి ఒక్కరు గర్వంగా చెప్పుకునేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేశారన్నారు. అదేవిధంగా రైతుల త్యాగానికి ప్రజల ఆకాంక్షలకు దక్కిన గౌరవమని, స్వర్ణాంధ్ర నిర్మాణం లో ఓ కీలక మైలురాయి అన్నారు. రాజధానిని విశ్వ నగరంగా తీర్చిదిద్ది ప్రపంచ పటంలో ఎక్కించుట, ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశయం నెరవేర్చిన కేంద్ర ప్రభుత్వానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా కీ ఐదు కోట్ల ప్రజలు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాజధాని అమరావతి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి అద్భుతము అభినందనీయమన్నారు. లోక్ సభలో బిల్లుకు మద్దతు పలికిన అన్ని పార్టీలకు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానాయుడు,వెంకటరావు, సుభాని, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, భగవంతుడు, మౌలాలి, రమేష్ , సైదా తదితరులు పాల్గొన్నారు.




## అమరావతి బిల్లు ఆమోదం
# రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయం

- వై. శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 2, (మనసులో మాట) :** రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్ ఆధ్యరంలో దానవాయిపేటలో గల తన జనసేన పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతికి రాష్ట్ర మరియు కేంద్ర చట్ట సభల్లో బిల్లు ఆమోదం పొందటం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయమని ఈ సందర్భంగా జై అమరావతిని దీపా అలంకరణ చేసి మిఠాయిలు పంచుకుని జై అమరావతి జై జనసేన ఉంటూ నినాదాలు చేయడం జరిగింది. తదనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇది కేవలం రాజధాని నిర్ణయం మాత్రమే కాదని రాష్ట్ర భవిష్యత్తును మలిచే దిశ నిర్దేశక అడుగని పేర్కొన్నారు. ఈ బిల్లు రాజమండ్రి ప్రజల బావోద్వేగాలతో ముడిపడిన సంఘటన గుర్తు చేశారు. రాజధాని రైతన్న పాదయాత్రకు మద్దతుగా నగర ప్రజలు ఘనపూర్ణ పలికితే అధికారముతో ఉన్న వైసిపి నాయకులు అందరూ ముకలతో రాళ్లు రువ్వించిన ఘటనపై తీవ్రంగా విమర్శించగలరు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవాలని చూసిన దుష్టశక్తులకు ఈ బిల్లు ఆమోదం చెంపపెట్టు లాంటిది అన్నారు. అమరావతి బిల్లు ఆమోదం ద్వారా రాజధాని రైతులు త్యాగాలకు నిజమైన గౌరవం దక్కిందని ఇది ప్రజల ఆత్మగౌరానికి సాధించిన గొప్ప విజయం అభిప్రాయపడ్డారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పట్ల ఆకర్షించే యువతను మరోక ఉద్యోగ అవకాశాలు లభించిన అంతర్జాతీయ ప్రమాణముతో అమరావతి రాజధాని అభివృద్ధి చేస్తారని ఆఖరికించారు. కార్యక్రమంలో ఎండోమెంట్ చైర్మన్, రాష్ట్ర, నగర కార్పొరేషన్ డైరెక్టర్లు, నగర కమిటీ నాయకులు, వీర మహిళలు, జనసైనికులు, స్థానిక ప్రజలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

KANCHARLA
# మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక
## ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం


ఐటీ,డేటా సెంటర్లు, టూరిజం రంగాల్లో
# విశాఖ అంతర్జాతీయ స్థాయి అభివృద్ధికి ప్రాధాన్యత



- జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్
- విశాఖ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరణ

**విశాఖ సిటీ , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** విశాఖపట్నం కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కాకుండా దేశానికే కీలకమైన ఆర్థిక, పారిశ్రామిక కేంద్రమని నూతన జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. ఈ నగరాన్ని ఐటీ, డేటా సెంటర్లు, టూరిజం రంగాల్లో అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే తన ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. విశాఖ జిల్లా పాలనా పగ్గాలను ఎం.అభిషిక్త్ కిషోర్ బుధవారం అధికారికంగా చేపట్టారు. కలెక్టరేట్ కార్యాలయంలోని తన చాంబర్లో మధ్యాహ్నం ఆయన బాధ్యతలు స్వీకరించారు. జిల్లా అభివృద్ధిపై తనకున్న విజన్ను ఈ సందర్భంగా మీడియాతో పంచుకున్నారు. విశాఖపట్నం కేవలం ఆంధ్రప్రదేశ్కి కాదు. దేశానికే కీలకమైన ఆర్థిక, పారిశ్రామిక కేంద్రం అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నగరాన్ని ఐటీ, డేటా సెంటర్లు, టూరిజం రంగాల్లో



అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే తన ప్రాధాన్యతని స్పష్టం చేశారు. ముఖ్యంగా భోగాపురం విమానాశ్రయం ప్రారంభం, పోర్టు ఆధారిత అభివృద్ధి. పరిశ్రమల విస్తరణ ద్వారా జిల్లా రూపురేఖలు మార్చేందుకు సిద్ధంగా ఉన్నానని ఉద్ఘాటించారు. మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధి అవకాశాల సృష్టి, పట్టణ, గ్రామీణ ప్రాంతాల సమతుల్య అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. ప్రజల వద్దకే ల వదకే పాలన ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలన్నదే తన ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. 'నేను క్షేత్రస్థాయిలో పర్యటిస్తాను. ప్రజల సమస్యలను నేరుగా విని, అక్కడికక్కడే పరిష్కార మార్గాలను వెతుకుతానని హామీ ఇచ్చారు. పారదర్శకతతో కూడిన పరిపాలనను అందిస్తూ, జిల్లా యంత్రాంగాన్ని సమర్థంగా నడిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. విశాఖను రాష్ట్రానికే మార్గదర్శకంగా తీర్చిదిద్దే ఈ ప్రయాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ పిలుపునిచ్చారు. తన నేపథ్యాన్ని గురించి మాట్లాడుతూ.. 'నేను ఆంధ్రావాడినే, నెల్లూరు నా స్వస్థలం. నా తల్లిదండ్రులు ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులు. ఆ క్రమశిక్షణే నన్ను ఇక్కడి వరకు తెచ్చిందని గర్వంగా చెప్పుకొచ్చారు. గతంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్గా, తూర్పు గోదావరి, ప్రకాశం జిల్లాల్లో సబ్ కలెక్టర్గా ఐటీడీఏ పీవో, మున్సిపల్ కమిషనర్, ఫైనాన్స్, కమర్షియల్ ట్యాక్స్ వంటి రంగాల్లో కీలక బాధ్యతలు నిర్వహించిన అనుభవం విశాఖ అభివృద్ధికి ఉపయోగ పడుతుందన్నారు. నూతన కలెక్టర్కు జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, జీపిఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్ తదితరులు ఆయనకు పుష్పగుచ్చాలు అం దించి సాధరంగా ఆహ్వానించారు.

### సింహాచలం క్షేత్ర దర్శనం చేసుకున్న కలెక్టర్ దంపతులు

విశాఖ జిల్లా కలెక్టర్గా పనిచేయడం ప్రతి ఐఏఎస్ అధికారికి ఒక సువర్ణావకాశమని నూతన కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తెలిపారు. బుధవారం ఉదయం ఆయన తన సతీమణితో కలిసి శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామిని దర్శించుకున్నారు. ఆలయంలోని కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకుని మొక్కులు తీర్చుకును అనంతరం, బేడా మండపంలో ప్రదక్షిణలు చేశారు. అంతరాలయంలో కలెక్టర్ దంపతుల పేరిట అ కులు అష్టోత్తర శతనామావళి పూజ నిర్వహించి, వేర శీర్వచనం అందజేశారు. ఆలయ సంప్రదాయ ప్రకారం స్వామివారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్ర టాన్ని దేవస్థానం ఈవో జె.వెంకటరావు వారికి బహకరించారు.



## కలెక్టరేట్ విభాగాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

**విశాఖ సిటీ , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం. అభిషిక్త్ కిశోర్ గురువారం ఉదయం కలెక్టరేట్లోని విభాగాలను పరిశీలించారు. ప్రతి సెక్షన్ కు వెళ్లి అక్కడ పరిస్థితులను గమనించారు. అక్కడి అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. 24l7 కంట్రోల్ రూమ్ ను సందర్శించి అక్కడే జరిగే ప్రక్రియను చూశారు. ఎలాంటి అంశాలపై ప్రజల నుంచి ఫోన్లు వస్తున్నాయో అడిగి తెలుసుకు న్నారు. ఫిర్యాదుల నమోదు, రికార్డుల నిర్వహణ, చర్యలపై ఆరా తీశారు. అదే ప్రాంగణంలో ఉన్న ఆర్డీవో కార్యాల యాన్ని సందర్శిం చిన ఆయన అక్కడ కొన్ని రకాల సూచనలు చేశారు. కార్యాలయ బోర్డు కాస్త పెద్దదిగా



పెట్టాలని, అప్పుడే ప్రజలకు సులభంగా కనిపిస్తుందని చెప్పారు. అనంతరం డీఎస్వో కార్యాలయం, దాని వెనుక కొత్తగా నిర్మిస్తున్న హడ్కో భవనాన్ని, కలెక్టరేట్ స్ట్రాంగ్ రూమ్, కలెక్టర్ పేషీని కూడా కలెక్టర్ పరిశీలించారు. సెక్షన్ల పరిశీలన సమయంలో కలెక్టరేట్ కారిడార్లో కనిపించిన వృద్ధులతో మాట్లాడారు. వారి ఫిర్యాదు కాపీలను చూసి సంబంధిత అధికారులకు సూచన లు చేశారు. పీజీఆర్ఎస్, ఇతర సెక్షన్ల సందర్శనలో భాగంగా అక్కడున్న అధికా రులకు, సిబ్బందికి పలు అంశాలపై సూచనలు చేశారు. ప్రజలను ఎక్కువ సేపు వెయిట్ చేయించొద్దని, త్వరితగతిన వారికి సమాధానం చెప్పి పంపాలన్నారు.

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు నిర్ణీత సమయంలోనే పరిష్కారం చూపాలన్నారు. అందరూ బాధ్యతగా వ్యవహరించి, ఎవరి పని వారు చక్కగా చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. ఆయన వెంట జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీఆర్వో ఎం. విశ్వేశ్వర నాయుడు, ఇన్చార్జి ఆర్డీవో శేషశైలజ, కలెక్టరేట్ ఏవో బీవీ రాణి, ఇతర అధికారులు ఉన్నారు.





## ఏప్రిల్ 4న ఏకలవ్య పాఠశాల ప్రవేశ పరీక్ష




**చింతపల్లి , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** చింతపల్లి అల్లూరి జిల్లా: ఏకలవ్య ఆదర్శ నివాస పాఠశాల 2026- 27 విద్యా సంవత్సరానికి గాను 6 తరగతి ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 4వ తేదీ శనివారం నాడు జరుగును కావున దరఖాస్తుదారులు హాల్ టికెట్. ఆధార్ కార్డ్ తో మీకు కేటాయించిన సెంటర్లకు 4 తేదీ శనివారం నాడు ఉదయం 9 గంటలకు హాజరు అవ్వాలని ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్ తెలియజేశారు పరీక్ష సమయం ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగును అని తెలియజేశారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ బడ్జెట్ : ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



**శృంగవరపుకోట , ఏప్రిల్ 01 (మనసులో మాట) :** రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన బడ్జెట్ను ప్రవేశపెట్టిందని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి పేర్కొన్నారు. కొత్తవలస మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ మురళి గారి అధ్యక్షతన నిర్వహించిన 'బడ్జెట్ ఔట్ రీచ్' సమీక్షా సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి, స్వర్ణాంధ్ర - 2047 విజన్ డాక్యుమెంట్పై వివిధ శాఖల అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గంలోని అన్ని శాఖలకు కేటాయించిన బడ్జెట్ వివరాలను, ప్రాధాన్యతలను అధికారులకు వివరించారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ఐదేళ్ల అనాలోచిత నిర్ణయాలు, అనుభవం లేని పాలన వల్ల రాష్ట్రం అభివృద్ధిలో పాతికేళ్లు వెనక్కి వెళ్లిందని విమర్శించారు. విభజన కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని 2014-19 మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కష్టపడి గాడిలో పెట్టారని, అమరావతి నిర్మాణం, పోలవరం పనులకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. మళ్ళీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ ఇరవై నెలల కాలంలోనే సంక్షేమ ఫలాలను ప్రజలకు నేరుగా చేరువ చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా పెన్షన్ల పంపిణీలో ఎంపీడీఓల పాత్ర ప్రశంసనీయ మని ఆమె కొనియాడారు. ఎస్.కోట నియో జకవర్గానికి సంబంధించి శాఖల వారీగా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెండింగ్లో ఉన్న పనులకు అందిన నిధుల గురించి చర్చించారు. గత ఏడాది (2025-26) ఖర్చు చేసిన నిధులు మరియు సాధించిన పురోగతిపై సమీక్ష నిర్వహించడంతో పాటు.. ప్రభుత్వ శాఖల వారీగా కేటాయించిన నిధులను నిర్ణీత గడువులోగా ఎలా ఖర్చు చేయాలనే దానిపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గ స్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకు బడ్జెట్ ఫలాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మీడియా నుంచి వచ్చే ప్రజా సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే లలితకుమారి స్పష్టం చేశారు.. ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరే షన్ చైర్మన్ పొట్నూరు వెంకటరత్నాజీ, ఐదు మండలాల అన్ని శాఖల ప్రభుత్వ ఉన్నతాధి కారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు



## అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

- విధులకు గైర్హాజరైన కార్యకర్తపై ఆగ్రహం

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 :** జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి గురువారం గజపతినగరం మండలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పర్యటనలో భాగంగా పురిటిపెంట-1 అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, అక్కడ విధుల్లో ఉండాల్సిన అంగన్వాడీ కార్యకర్త గైర్హాజరు కావడాన్ని గుర్తించి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. చిన్నారుల సంరక్షణ, పౌష్టికాహార పంపిణీలో ఇలాంటి నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. ఈ ఘటనపై తక్షణమే స్పందించి, బాధ్యులైన సి.డి.పి.ఓ, సూపర్వైజర్కు షోకాజ్



నోటీసులు జారీ చేయాలని ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ను ఆదేశించారు. కేంద్రాల నిర్వహణలో పర్యవేక్షణ లోపంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నారులతో మమేకమై వారి యోగ క్షేమాలను విచారించారు.

## పూసపాటిరేగలో కమ్యూనిటీ భవనం ప్రారంభం

- ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి
కొండపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే మాధవి,మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు

**నెల్లిమర్ల , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** పూసపాటిరేగ మండలం కుమిలి గ్రామంలో ఎస్ ఎం ఎస్ ఫార్మా కంపెనీ వారి సౌజన్యంతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి,ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు ముఖ్య అతిథులుగా హాజరై శిలాఫలకాన్ని ఆవిష్కరించి, కమ్యూనిటీ హాల్భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ, గ్రామాల్లో ఇటువంటి సదుపాయాలు పెరగడం వలన సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు. గ్రామ ప్రజలకు అవసరమైన సౌకర్యాలు అందించడంలో ప్రభుత్వం మరియు సంస్థలు కలిసి పనిచేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఎస్ఎంఎస్ కంపెనీ వారు ఇతర మండలాల్లో కూడా ఇటువంటి కార్యక్రమాలు చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నం నాయుడు , ఎస్ఎంఎస్ ఫార్మా చైర్మన్ రమేష్ బాబు,డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్,టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు మహంతి శంకర్రావు, కర్రోతు సత్యనారాయణ,



కుమిలి మాజీ సర్పంచ్ దల్లి ముత్యాలరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు పసుపులేటి గోపి,ఇజ్జురౌతు ఈశ్వరరావు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## సుస్థిర ఆర్థికాభివృద్ధి దిశగా అధికారులు పనిచేయాలి

- డిఆర్డిఏ సమీక్షలో కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి

**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపరచడానికి, సుస్థిర ఆర్థికాభివృద్ధి దిశగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి కేవలం అంచనాలతో కాకుండా, క్షేత్రస్థాయి విశ్లేషణ అవసరమని అయన తెలిపారు. ఈ ఏడాది కొత్తగా 10వేల మంది మహిళలను సంఘ సభ్యులుగా చేర్పించాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. పొదుపు మొత్తాన్ని అధిక వడ్డీని అందించే బ్యాంకుల్లో జమచేయాలని అయన సూచించారు. రుణ పరిమితిని పెంచి, వారి జీవనప్రమాణాలు పెరిగేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డీఆర్డిఏ - వెలుగు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ఏడాది కాలంలో సాధించిన లక్ష్యాలు, ఎదురైన సవాళ్లు, క్షేత్రస్థాయిలో ఉన్న లోపాలను విశ్లేషించి, తదుపరి కార్యాచరణను సిద్ధం చేయాలని సూచించారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫిబ్రవరి నాటికే లక్ష్యాలను పూర్తి చేసేలా స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని అన్నారు.రాబోయే కాలానికి నిర్దేశించుకున్న లక్ష్యాలను శాస్త్రీయంగా రూపొందించాలని, కనీసం 30 శాతం అదనపు వృద్ధిని సాధించే దిశగా ప్రణాళికలు ఉండాలని ఆదేశించారు. అలాగే గత ఏడాది వృద్ధి సాధించిన సంఘాలను గుర్తించి, వారి విజయ గాథల ను రూపొందించాలని తెలిపారు. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని యూనిట్గా తీసుకుని, అక్కడ ఉన్న వ్యాపార అవకాశాలు, ప్రజల నైపుణ్యాలు, ప్రస్తుతం జరుగుతున్న వ్యాపారాలపై సమగ్ర విశ్లేషణ చేయాలని అయన పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో ప్రత్యేకంగా జీవనోపాధి అవకాశాలపై అధికారులకు, కన్సల్టెంట్లకు



అవగాహన కల్పించేందుకు వర్క్షాప్లు నిర్వహించాలని ఆదేశించారు. పారిశ్రామిక వేత్తల తయారీలో భాగంగా మండలాల్లో ఉండే అవకాశాలు, లభ్యమయ్యే పంటల ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. రుణాల మంజూరు, ఉపాధి కల్పనలో కేవలం మహిళలకే కాకుండా, పురుషులకు కూడా అవకాశాలు కల్పిస్తూ సమగ్రమైన డేటాను సిద్ధం చేయాలని సూచించారు. ప్రత్యక్ష, పరోక్షంగా పారిశ్రామికవేత్తల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో చేసిన విశ్లేషణ ఆధారంగా ప్రతి మండలం నుండి స్పష్టమైన వివరాలతో పాటు తదుపరి కార్యాచరణ ప్రణాళికను త్వరితగతిన సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతి కోసం ఉద్దేశించిన 'ఉన్నతి' పథకం అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. లబ్ధిదారులకు తగిన ఆర్థిక తోడ్పాటును అందిస్తూ ఇచ్చిన లక్ష్యాలను అధిగమించాలని తెలిపారు. అలాగే బకాయి ఉన్న రుణాల రికవరీల్లో భామిని, కురుపాం మండలాల్లో 4% మాత్రమే ప్రగతిని సాధించడం పట్ల అయన ఆరా తీశారు. రికవరీ తక్కువగా ఉన్న మండలాలపై ఏపీఎంలు వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో ఎందుకు రికవరీ కావడం లేదో విశ్లేషించాలని ఆదేశించారు. సంఘ సభ్యులను కలిసి, వారికి ఉన్న సమస్యలను తెలుసుకుని, రికవరీ అయ్యేలా చూడాలని సూచించారు. ప్రతి నెలా వంద శాతం రికవరీ సాధించాలని, ఏప్రిల్ 2వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఉన్నతి రుణాల బకాయిలు వసూలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, ఐటీడిఏ ఏపీఓ పి. మురళీధర్, డిఆర్డిఏ ఏపీడీ జయశ్రీ, డీపీఎంలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## 5న రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి జిల్లా పర్యటన : కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి వర్యులు బి.సి.జనార్ధన్ రెడ్డి ఈ నెల 5వ తేదీన జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆదివారం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలతో పాటు శంకుస్థాపన కార్యక్రమాల్లో మంత్రి పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 5వ తేదీ ఉదయం 10:30 గంటలకు మంత్రివర్యులు పార్వతీపురంకు చేరుకుంటారని అన్నారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు పార్వతీపురం నియోజకవర్గ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు పార్వతీపురం నుండి భోగాపురంకు బయలుదేరి వెళతారని కలెక్టర్ ఆ ప్రకటనలో వివరించారు.

## అనారోగ్యంతో ములియపుట్టు సర్పంచ్ సుబ్లారీ చంటమ్మ మృతి



**హుకుంపేట , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** మండలంలోని ములియపుట్టు గ్రామ పంచాయతీ సర్పంచ్ సుబ్లారీ చంటమ్మ (46) అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా, పరిస్థితి విషమించి ఆమె కన్నుమూసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 2019లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం హయంలో, 2021లో వైఎస్సార్సీపీ తరఫున సర్పంచ్‌గా ఎన్నికైన చంటమ్మ గ్రామ అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టారు. ఆమె సేవలు గ్రామ ప్రజల మన్ననలు పొందాయి. చంటమ్మ అకాల మరణం పట్ల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక నాయకులు, సర్పంచులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె మరణం గ్రామ పంచాయతీకి తీరని లోటని పలువురు పేర్కొన్నారు.

## పదవీకాలం ముగింపు సందర్భంగా ఒంపోలు సర్పంచుకు సత్కారం

**- సర్పంచ్ గనీ రెడ్డి సూర్య అప్పారావును సత్కరిస్తున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్**



**మునగపాక , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** మండలంలోని ఒంపోలు సర్పంచ్ గా ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ సర్పంచ్ గనీరెడ్డి సూర్య అప్పారావును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించిన సూర్య అప్పారావు కృషి అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఎమ్మెల్యే భరోసా పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతఉలింగల వరసత్య నాగేష్, టిడిపి సీనియర్ నేత బొద్దపు సాంబశివరావు పలువురు జనసేన నేతలు టిడిపి నేతలు పాల్గొన్నారు.



## 4,5 తేదీలలో జార్జ్ క్లబ్ ప్రాంగణంలో షటిల్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్ పోటీలు

**- రామచంద్ర చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ శరగడం శ్రీరామచంద్రమూర్తి**



**అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** అనకాపల్లి జార్జి క్లబ్ ప్రాంగణంలో రామచంద్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 4,5 తేదీలలో షటిల్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్ పోటీల తోపాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ శరగడం శ్రీ రామ చంద్రమూర్తి తెలిపారు. బుధ వారం మీడియాతో ఆయన మాట్లాడుతూ తన సతీమణి శరగడం మహాలక్ష్మి 67 వ జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నా మన్నారు. పోటీల్లో గెలిచిన విజేత లకు పతకాలతో పాటు నగదు బహుమతులు అందచేస్తున్నట్లు తెలిపారు. అలాగే లక్ష్మీ డయా గ్నోస్టిక్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే 5 న వేల్పుల వీధి గౌరీ పరమేశ్వరుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో భారీ అన్న సమా రాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ దేవాలయం వద్ద ప్రజల కోసం శాశ్వత మంచినీటి పంపిణీ కేంద్రం ప్రారంభోత్సవం చేయనున్నట్లు చెప్పారు. అలాగే నిరుపేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ కార్యక్రమం ఉందని తెలిపారు.లాంగ్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్, వ్యాయామ పోటీలు, క్యారమ్స్, షటిల్ బ్యాట్మెంటన్ పోటీలను నిర్వహిస్తున్నామని స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు తెలియజేశారు. లాంగ్ టెన్నిస్ మల్ల చంద్రశేఖర్ పర్యవేక్షణలో జరుగుతుండగా, టేబుల్ టెన్నిస్ మరియు క్యారమ్స్, ఆళ్లరామకృష్ణ, దాడి బుజ్జి పరిరక్షణలో జరుగుతున్నా యన్నారు. షటిల్ బ్యాడ్మింటన్ ఎస్ ఎమ్ నాయుడు , కొల్లి శ్రీనివాస్, కాండ్రేగుల జగదీష్, బుద్ధ శివ పరివేక్షణలో జరుగుతున్నాయని జిమ్ కాంపిటీషన్స్ కోచ్ ఎం. ఎన్. ఎస్ అప్పారావు ఆధ్వర్యంలో జరుగుతున్నాయన్నారు. అలాగే వీటికి ఎంతో ప్రోత్సహించిన జార్జ క్లబ్ ప్రెసిడెంట్ బి.ఎస్.ఎం.కె జోగినాయుడు, సెక్రెటరీ బుద్ధ కాశి లకు ఇతర కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని స్పోర్ట్స్ కమిటీ అబ్జర్వర్ దాడి ఈశ్వరరావు తెలియజేశారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు ఉపయోగించుకోవాలని కోరారు.

## సర్పంచుల పదవీకాలం ముగింపు..స్పెషల్ ఆఫీసర్ల పాలన ప్రారంభం



**పాడేరు రూరల్ ( హుకుంపేట) , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో కీలక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఏప్రిల్ 2తో సర్పంచుల పదవీకాలం ముగియగా, ఏప్రిల్ 3 నుంచి స్పెషల్ ఆఫీసర్ల పాలన ప్రారంభం కానుంది. అల్లూరి జిల్లాలోని 11 మండలాల పరిధిలో మొత్తం 24 గ్రామ పంచాయతీలు, 2,446 వార్డులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పంచాయతీల నిర్వహణకు సంబంధించి ఏపీ ప్రభుత్వం జీవో ఎంఎస్ నెం.47ను విడుదల చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈఓలు స్పెషల్ ఆఫీసర్లుగా బాధ్యతలు స్వీకరించి, తదుపరి పంచాయతీ ఎన్నికలు జరిగే వరకు పాలన కొనసాగించనున్నారు. వీరి నియామక బాధ్యతలను జిల్లా కలెక్టర్లకు అప్పగించారు.

**నిధుల కోసం సర్పంచుల ధర్నా :-**

గతంలో 2021లో జరిగిన సర్పంచ్ ఎన్నికల తర్వాత నిధుల కొరతతో గ్రామ పాలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవసరమైన నిధులు అందకపోవడంతో అభివృద్ధి పనులు నిలిచిపోయి, ప్రజల ఆశలు నెరవేర్చలేక సర్పంచులు ఇబ్బందులు పడిన పరిస్థితులు ఏర్పడ్డాయి. 14 15 ఆర్థిక సంఘం నిధులు విద్యుత్ బిల్లులు పేరుతో దారి మళ్ళించడంతో అలాగే టిఎఫ్ఎంఎస్ ఖాతాల్లో ఆర్థిక సంఘం నిధులు అప్పటి వైసిపి ప్రభుత్వం దారి మళ్లింపు చేసింది. హుకుంపేట మండలంలో సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో 2022 సెప్టెంబర్ నెల నుంచి పలు ఆందోళనలు చేపట్టారు. 14, 15వ ఆర్థిక సంఘం నిధుల మళ్లింపుపై నిరసనలు, రిలే దీక్షలు, నిరాహార దీక్షలు నిర్వహించారు. సర్వసభ సమావేశా లను అడ్డుకోవడం వంటి కార్యక్రమాలు కూడా చేపట్టినప్పటికీ ఆశించిన ఫలితాలు రాలేదని తెలిపారు. దీంతో 2022 సెప్టెంబర్ నెల నుంచి 18 వరకు స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో దీక్షలు చేపట్టారు. దీంతో రాష్ట్ర మొత్తం సర్పంచుల సెగ ఏపీ ప్రభుత్వానికి తగిలింది. దీంతో రాష్ట్రంలో ఉన్న అన్ని పంచాయతీ మండలాల సర్పంచులు విజయవాడ కమిషనర్ రేట్ కి ధర్నా చేపట్టారు. అయినా ఫలితం లేకుంటే పోయింది. అయితే 2024లో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత, పంచాయితీ అభివృద్ధికి దృష్టి పెట్టింది. సర్పంచ్ ల నిధులు కుటమి ప్రభుత్వం మంజూరు..2025 ఆగస్టు 10 నుంచి మూడు దఫాలుగా 14, 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కావడంతో సర్పంచులు ఊపిరి పీల్చుకున్నారు. తద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి.ల సర్పంచుల పదవీకాలం ముగియడంతో ఇప్పుడు గ్రామ పాలన స్పెషల్ ఆఫీసర్ల చేతుల్లోకి మారనుంది.

## పెదబయలులో ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు : ఏటిడబ్ల్యూ జగత్ రాయి



**పెదబయలు , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** పెదబయలు మండలంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఏ టి డబ్ల్యూ ఓ జగత్ రాయి తెలిపారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులకు మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా విద్యార్థిని, విద్యార్థులకు పోలీసులు, మహిళా పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేసి పరీక్ష కేంద్రంలోనికి ప్రతిరోజు పంపించే పెదబయలు, మండలంలో గురుకుల పాఠశాల సెంటర్లో లో 184 విద్యార్థులకు గాను 3 ఆబ్సెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెంటర్లో 200 మంది విద్యార్థులు, గిరిజన సంక్షేమ గర్ల్స్ వన్ సెంటర్లలో 171 విద్యార్థులు మొత్తం విద్యార్థులు 556 మంది కు 553 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాశారన్నారు. అలాగే ముంచంగి పుట్టు మండలంలో కూడా మాస్ కాపీయింగ్ కి తావు లేకుండా నిర్వహించామని ఆయన తెలిపారు.ఈ పరీక్ష కేంద్రా లను స్థానిక ఎంపీడీవో శ్యాంసుందర్, ఈవోఆర్డీ సత్యప్రసాద్, మండల విద్యాశాఖ అధికారులు కె.కృష్ణమూర్తి, పుష్పా జోసెఫ్ లు తనిఖీ చేశారు. దీంతో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి

## ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు

**ఆనందంతో పరీక్ష కేంద్రం నుంచి బయటికి వస్తున్న విద్యార్థులు..విద్యార్థులు ఆనందంగా ఇంటి బాట**



**హుకుంపేట , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** మండలంలోని పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 16న ప్రారంభమై ఏప్రిల్ 2తో ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పరీక్షలు సజావుగా నిర్వహించబడ్డాయి. పరీక్షల సమయంలో అధికారులు పర్యవేక్షణను కట్టుదిట్టంగా చేపట్టారు. అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండటంతో విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాశారు. పరీక్షలు ముగియడంతో విద్యార్థులు ఆనందంతో తల్లిదండ్రులతో కలిసి ఇంటి బాట పట్టారు. మొత్తంగా పరీక్షలు ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా పూర్తయ్యాయి.

## టిడిపి సీనియర్ నాయకులు రేబాక మృతి తీరని లోటు : మాజీ మంత్రి దాడి వీరభద్రరావు



**అనకావల్లి రూరల్ , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రేబాక రామారావు మృతి వార్త దిగ్భ్రాందినీ కలిగించిందని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు అన్నారు. వీరభద్రరావు లక్ష్మీదేవిపేటలో ఉన్న రామారావు ఇంటికి వెళ్లి పరామర్శించారు .రామారావు మృతితో సొంత కుటుంబ సభ్యుడిని కోల్పోయానని ఆయన ఆవేదన చెందారు. రామారావు నీటిపారుదల శాఖ, రేషన్ డీలరు సంఘం నాయకుడిగా, తెలుగుదేశం పార్టీ నాయకుడిగా, మాల మహానాడు నాయకుడిగా ఇలా అనేక వేదిక లలో పనిచేసిన, నిరంతరం ప్రజల కోసమే పాటుపడ్డారని దాడి వీరభద్రరావు అన్నారు. రేబాక రామారావు కుటుంబ సభ్యులును కలిసి ఓదార్చారు సంఘటన స్థలాన్ని పరిశీలించిన మాజీ మంత్రివర్యులు దాడి వీరభద్రరావు ఇది బాధాకరమైన విషయమని ఎవరు ఊహించు లేని ఘటన అని రామారావు భార్య రూపావతి, మధుబాబు ఇంద్రకుమార్ కి వీరభద్ర రావు ధైర్యం చెప్పారు. అలాగే దాడి రత్నాకర్, మాజీ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు విల్లూరి పైడారావు, డాక్టర్ యం సూరి అప్పారావు, డాక్టర్ శ్రీలక్ష్మి, కొణతాల సత్యనారాయణ, పీలా శ్యాం, కార్పొరేటర్లు పీలా రాంబాబు, కొణతాల నీలిమ భాస్కర్, దాడి జైవీర్, జిల్లా నలుమూలల నుండి దళిత నాయకులు రామారావు ఇంటికి వచ్చి పరామర్శించారు

## రిజిస్ట్రేషన్ ప్రక్రియ లో పారదర్శకత పాటించాలి : జేసీ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి



**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 :** రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, అనవసరమైన జాప్యానికి తావివ్వరాదని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి వెల్లడించారు. గురువారం పార్వతీపురం పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని జేసీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించి, రికార్డుల నిర్వహణపై సిబ్బందిని ఆరా తీశారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, ఇండెక్స్ రిజిస్టర్లు మరియు పెండింగ్‌లో ఉన్న దస్తావేజులను ఆయన నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రిజిస్టర్ కార్యాలయానికి విచ్చేసిన క్రయ, విక్రయదారులతో ముచ్చటించి, ప్రభుత్వం అందిస్తున్న సేవల సంతృప్తిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జేసీ మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, అనవసర ఆలస్యానికి తావుండకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి రావాల్సిన స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ ఫీజుల వసూళ్లపై సమీక్షించారు. లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని సూచించారు. వేసవి దృష్ట్యా కార్యాలయ ప్రాంగణంలో తాగునీరు, నీడ వంటి కనీస వసతులపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ తనిఖీలో సబ్ రిజిస్ట్రార్‌తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అనకాపల్లి అచ్యుతాపురం భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కార అయ్యే వరకు నిర్మాణాలు చేపట్టవద్దు

**- అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్**



**మునగపాక , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం మునగపాక, గంగాదేవిపేట, ఒంపోలు గ్రామాలకు చెందినటువంటి రైతులకు గంగాదేవిపేట జంక్షన్ నుండి మునగపాక జంక్షన్ వరకు రోడ్డుకిరువైపులా వ్యవసాయ భూములు కలిగి ఉన్నారు.సదరు భూములలో వర్షాకాలంలో వరద నీరు ముంపు నుండి పంటలను కాపాడుకోవడానికి రోడ్డుకి ఇరువైపులా ఉన్నటువంటి నీటిపారుదల శాఖకు చెందిన సొలోపు కాలవలు ద్వారా నీరు మునగపాక కృష్ణంరాజు కాలువకి చేరే విధంగా ప్రతి ఏడాది రైతులు స్వచ్ఛందంగా సొలోపు కాలువను బాగు చేసుకుని పంటలు నష్టపోకుండా చూసుకుంటున్నటువంటి పరిస్థితి నుండి నేడు రోడ్డు విస్తరణలో భాగంగా రైతుల దగ్గర నుండి సేకరించే భూమికి ఎటువంటి నష్టపరిహారం చెల్లించక పోనందున భూ సేకరణ ప్రక్రియ పూర్తికాకుండానే సదరు సొలోపు కాలువల ద్వారా రోడ్డుకు ఇరువైపులా నిర్మించదలచిన కాంక్రీట్ గోడలు నిర్మిస్తున్నారు. తక్షణమే వాటిని నిలుపుదల చేయాలని అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ డిమాండ్ చేశారు.

రాబోయే రోజుల్లో వరదలు ఏర్పడితే పంట పొలాలలో ఉన్నటువంటి ముంపు నీరు బయటకు పోయే ఆస్కారం లేకపోవడం వలన ఆ నిర్మాణాలను నిలుపుదల చేయాలని,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ని రైతులందరూ కోరగా,ఆ ప్రాంతానికి విచ్చేసిన స్థానిక మండల రెవెన్యూ అధికారి వారికి ఆ ప్రాంతానికి రమ్మని కోరగా సదరు ప్రాంతానికి విచ్చేసినటువంటి రెవెన్యూ అధికారి వారు ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యకు పరిష్కారం చూపుతానని తెలియజేసి ఉన్నారు.సమస్య పరిష్కారం అయ్యేంతవరకూ ఎటువంటి నిర్మాణాలు జరగడానికి వీలులేదని రైతులు సదరు కాంట్రాక్టర్ వారికి తెలియజేసి పనులు నిలుపుదల చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో మునగపాక మండల జడ్పిటిసి సభ్యులు పెంటకోట సోమ సత్యనారాయణ ,మునగపాక గ్రామ రైతు సంఘం అధ్యక్షులు ఆడారి మహేష్ ,మునగపాక మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు ,పొలిమేర పూర్ణచంద్ర గణేశ్వరరావు ,బొడ్డేడ సింధు మాస్టారు, పసలమారమ్మ మూల సంఘం అధ్యక్షులు కోయిలాడ రమణబాబు మరియు బాధిత రైతులు పాల్గొన్నారు.

## మూలపేటలో తన సొంత నిధులతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయం

**- మూలపేట సర్పంచును అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, బొడ్డేడ ప్రసాద్**



**మునగపాక , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** సొంత లాభం కొంతమంది పరులు కోసం పాటుపడవోయ్ అన్న గురజాడ సూక్తిని అక్షరాలా నిజం చేస్తూ మూలపేట గ్రామంలో ఎస్సీ కాలనీలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే, ఎలమంచిలి వైయస్సార్సీపీ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ గ్రామ సర్పంచ్ బి శెట్టి గంగప్పలనాయుడును అభినందించారు. మూల పేట గ్రామంలో ఎస్సీ కాలనీ వద్ద సర్పంచ్ బీశెట్టి గంగ అప్పలనాయుడు సొంత నిధులతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది . ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ చేతుల మీదగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గంతో పాటు ఎస్సీ కాలనీ వాసులు వివిధ గ్రామాల నాయకులు గ్రామ పెద్దలందరూ పాల్గొన్నారు.

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక

## బడ్జెట్ అవుట్ రీచ్ లో పాల్గొన్న ప్రగడ



**అచ్చుతాపురం , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలో బడ్జెట్ అవుట్ రీచ్ మీద సమావేశం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర భూగర్భ వనరులు, గనులు, మరియు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు మరియు అనకాపల్లి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొల్లు రవీంద్ర ,రాష్ట్ర హోంశాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత , రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు , స్థానిక ఎమ్మెల్యేలు మరియు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొని చర్చించారు. అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించారు.

## అమరావతి అజేయంగా అజరామరంగా నిలుస్తుంది

**- రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బీ మర్శెట్టి శ్రీనివాసరావు**



**మునగపాక , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** ఇకనుంచి అమరావతి అజే యంగా అజరామరంగా చరిత్రలో నిలిచిపోతుందని రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు ఆనందం వ్యక్తం చేశారు. అమరావతికి చట్ట భద్రత కల్పించి నందుకు దేశంలోని ప్రముఖ పార్టీల నేతలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కి యువ నాయకుడు నారా లోకేష్ బాబు కి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ వీరంతా ఆయురారోగ్యాలతోఉండాలని శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామి ని ప్రార్ధించడం జరిగింది.

## సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవు

**- సచివాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి**



**విజయనగరం , (మననులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 :** జిల్లా కలెక్టర్ ఎస్. రాం సుందర్ రెడ్డి గురువారం గజపతినగరం రెండో నంబర్ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు తీరును పరిశీలించిన కలెక్టర్, విధులకు ఆలస్యంగా వచ్చిన వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయ పాలన పాటించని సిబ్బందికి వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఎంపీడీఓను ఆదేశించారు. అనంతరం సచివాలయ ప్రాంగణాన్ని పరిశీలించి, పరిశుభ్రత పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయ పరిసరాలను అద్దంలా ఉంచాలని, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సకాలంలో అందాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.

## ప్రశాంతంగా ముగిసిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు

**దేవరాపల్లి , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు గురువారం ప్రశాంతంగా మూసాయి.గత నెల16వ తేదీన ప్రారంభమైన నేటితో ముగిసాయని మండల విద్యాశాఖ అధికారి వి.వి ఈశ్వరరావు తెలిపారు. దేవరాపల్లి, తెనుగుపూడి రెండు పరీక్ష కేంద్రాల్లో 490 మంది విద్యార్థులు పరీక్ష రాసారన్నారు . అలాగే ఒకేషనల్ లో 198 మంది విద్యార్థులు పరీక్ష రాశారన్నారు. మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా పగడ్బందీ ఏర్పాట్లతో పాటు పోలీసులు పరీక్షా కేంద్రాలవద్ద 144 సెక్షన్ విధించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని తెలిపారు.

## తోటాడ సర్పంచ్ దంపతులకు ఆత్మీయ సత్కారం

**- తోటాడ పంచాయతీ పాలకవర్గం గడువు ముగిసిన నేపథ్యంలో సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు దంపతులను ఘనంగా సన్మానించారు**



**మునగపాక , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** గ్రామంలోని ప్రాథమిక పాఠశాల వేదికపై కూటమి నేతలు, భావనారుషి సంఘం,పద్మశాలీ సంఘం ,ఓంకారంపీఠం సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు దుస్సాలు వాతో సత్కరించి జ్ఞాపికను అంద జేశారు.ఈ సందర్భంగా మంగవేణి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఐదేళ్ల తమ పదవీ కాలంలో ప్రజలు అందించిన సహకారం మరువలేనిదని అన్నారు.గ్రామాల్లో అనేక మౌలిక సదుపాయాలు కల్పించడంలో పాలకవర్గ సభ్యులు చూపిన చొరవ అభినందనీయం అన్నారు.పద్మశాలీ కులస్తులు సౌమ్యులు అని పేర్కొన్నారు.వారి ఆదరాభిమానాలు చాలా గొప్పవని చెప్పారు. గ్రామంలో నాడు పాఠశాల అవసరాలకు భూములు ఇచ్చిన ఘనత వారికే దక్కుతుంది అన్నారు.ఒకవైపు ఆధ్యాత్మిక వాతావరణం,మరోవైపు విద్యాలయం గ్రామానికి ఎంతో కళను తెచ్చిపెట్టాయని అన్నారు.కేవలం ఎన్నికల సమయం లోనే రాజకీయాలు,పార్టీలు ఉంటాయని అభివృద్ధి విషయంలో అంతా ఐక్యతగా ఉంటూ గ్రామాలను అభివృద్ధి దిశగా నడిపించుకుశీ టున్నట్లు తెలిపారు.

## సుప్రీం తీర్పు పునరాలోచించాలి : బిఎస్పీ రాష్ట్ర నేత సోము రాంబాబు



**విజయనగరం , (మననులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 :** భారత సుప్రీంకోర్టు దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు వర్తించవని ఇచ్చిన తీర్పును కేంద్ర ప్రభుత్వం పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు. దళితుడు ఏ మతం స్వీకరించినా సమాజం తనను చూసే దృష్టికోణం మారదని, రాజ్యాంగం ప్రతి ఒక్కరికి మత స్వేచ్ఛ కల్పించినందున 1956లో సిక్కు మతం స్వీకరించిన దళితులకు, 1990లో బౌద్ధ మతం స్వీకరించిన దళితులకు ఇచ్చినట్లే క్రైస్తవ మతం స్వీకరించిన దళితులకు కూడా రిజర్వేషన్ సౌకర్యాలు కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ రాష్ట్ర కార్యదర్శి, జోన్-5 ఇన్‌చార్జ్ సోము రాంబాబు కోరారు. పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్‌ల వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహించి వినతి పత్రాలు సమర్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా విజయనగరం జిల్లా కేంద్రంలో గురువారం జిల్లా అధ్యక్షులు బొచ్చ బుద్ధుడు మాస్టర్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి, జోన్-5 ఇన్‌చార్జ్ సోము రాంబాబు మాట్లాడుతూ అదేవిధంగా పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం ఆకివీడు గ్రామం పెద్దపేటలో దళితులు పూర్వం నుండి జరుపుకుంటున్న గొంతాలమ్మ పండుగకు గౌరవం ఇవ్వాలని, అక్కడ గొంతాలమ్మ గుడిని ప్రభుత్వం నిర్మించాలని, దళితులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. గొంతాలమ్మ గుడి ప్రాంతాన్ని రాములవారి గుడిగా చూపిస్తూ అపోహలు సృష్టించడం, ప్రాంతంలో ఉద్రిక్తతలు పెంచడం అనేది సరికాదని అన్నారు.

ఇప్పటికే పోలీసు పికెట్ ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు వందలాది అనుచరులతో అక్కడికి వెళ్లి ఘర్షణలకు కారణమయ్యారని ఆరోపించారు. ఈ ఘటనపై ఆయనపై, అనుచరులపై కేసులు నమోదు చేసి, ఆయనను డిప్యూటీ స్పీకర్ పదవి నుండి తొలగించాలని బహుజన్ సమాజ్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొమ్ము సోములు, జిల్లా ఉపాధ్యక్షురాలు కారు గౌరీ, జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి చైతన్య కుమార్, అర్జీ పైడి రాజు, ఎరుకొండ వెంకట్రావు, జి.తవి టియ్య నాయకులు, గంటానా అప్పారావు, వెంకట్రావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం డిఆరఓకు వినతి పత్రం ఇచ్చారు

## ఎల్ నినో ప్రభావం తో తక్కువ వర్షాలు పడే అవకాశం

**ప్రకృతి వ్యవసాయం మేలు..పరిశోధన ఫలితాలు రైతు వద్దకు చేరాలి : జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి**



**విజయనగరం , (మననులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 :** తక్కువ పెట్టుబడితో చేసే ప్రకృతి వ్యవసాయం రైతుకు స్థిరమైన ఆదాయాన్ని ఇస్తుందని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. ఏ పి సామూహిక ప్రకృతి వ్యవసాయ మరియు ఏపీ రైతు సాధికారిక సంస్థల ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం నుండి ప్రారంభమైన మూడు రోజుల జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. రాశీసుందర్ రెడ్డి మాట్లాడుతూ వాతా వరణ శాఖ సూచనల ప్రకారం ఎల్ నీనో ఏర్పడే పరిస్థితులు ఉన్నాయని, దాని ప్రభావంతో జిల్లాలో తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పరిస్థితుల ను ఎదుర్కొనుటకు వర్షాభావ పరిస్థితులను తట్టుకొనే, రసాయన ఎరువులు లేని, తక్కువ పెట్టుబడి గల ప్రకృతి వ్యవసాయ విధానాలను రైతులు అవలంబించాలని కోరారు. ప్రకృతి వ్యవసాయంపై నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాలను త్వరగా పూర్తిచేసి ఖరీఫ్ కు ముందే రైతుల వద్దకు చేర్చాలని తెలిపారు.జిల్లాలో నూరు శాతం రైతులు ప్రకృతి వ్యవసాయానికి మారేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వారిని ప్రోత్సహించాలని సూచించారు. రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన జీవ ఎరువులైన బీజామృతం, జీవామృతం, కషాయాలను రైతులకు అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రసాయన ఎరువుల వాడకంతో నిస్సారమైన భూమి, ప్రకృతి వ్యవసాయం ద్వారా సారవంతం అవుతుందని, ప్రజలకు ఆరోగ్యవంతమైన ఆహారం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. తక్కువ పెట్టుబడి గల ప్రకృతి వ్యవసాయాన్ని ఆచరించడం ద్వారా రైతులకు స్థిరమైన ఆదాయం చేకూరుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రామారావు, ఏ పి సి ఎన్ ఆర్ ఎఫ్ సంస్థ డిపిఎం ఆనందరావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారు లు, ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ, రైతు సాధికారిక సంస్థఅధికారులు, ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

## అచ్చుతాపురంలో ఘనంగా సెంట్రల్ కేఫ్ ప్రారంభం



**అచ్యుతాపురం , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** అచ్యుతాపురం మండలం చోడపల్లి పంచాయతీ పరిధిలో సెంట్రల్ కేఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో మండలఅధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పీలా తులసీ రామ్,కాంద్రేగుల అప్పారావు, ఎలమంచిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూనిశెట్టి రమణ, కర్రీ వెంకటరమణ, కొయ్య శ్రీను, జనసేన నాయకులు జనపరెడ్డి శ్రీనివాసరావు, కొక్కిరి గడ్డ పవన విజయ్,కొలగాని భాస్కరరావు, వడిశిల నాయుడు,ధర్మిరెడ్డి ప్రసాద్, కాంద్రేగుల వెంకట రమణ, పల్లి శేషగిరిరావు,చొప్పాతాతారావు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా పారదర్శక పాలన : వైస్ ఎంపీపీ పతివాడ సూర్యనారాయణ



**నెల్లిమర్ల , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** పార్టీలకు అతీతంగా పారదర్శక పాలన అందించామని వైస్ ఎంపీపీ పతివాడ సూర్యనారాయణ పేర్కొన్నారు. పంచాయతీ పాలకవర్గం గడువు ముగుస్తున్న నేపథ్యంలో మండలంలో కొండగుంపాం సచివాలయంలో సర్పంచి పతివాడ అప్పన్న ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సత్కార సభ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్లకు దుశ్శాలువ కప్పి జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. కార్యదర్శి లెంక తౌడు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యనారాయణ, సర్పంచి అప్పన్న మాట్లాడారు. పంచాయతీ పాలనలో పార్టీలు, కులమతాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందించడంతో పాటు, గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. మన గ్రామంలో ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేస్తామని అనంతరం గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తామని చెప్పారు. రేపు రాబోయే పాలకవర్గం కూడా రాజకీయాలకు అతీతంగా పాలన సాగించి గ్రామాభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. పాలనా కాలంలో సహకరించిన వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, ప్రజలు, సచివాలయ సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి లెంక తౌడుతో పాటు పారిశుధ్య కార్మికులకు పాలకవర్గం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.



## మే 8 న "అనకాపల్లి" సినిమా విడుదల

**సినిమా టీజర్ కు అనుహ్యస్పందన : ప్రముఖ సినీదర్శకులు నక్కిన త్రినాథ్**




**అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 02 (మననులో మాట) :** "అనకాపల్లి" సినిమా ను మే 8 న విడుదల చేయడం జరుగుతుందని ప్రముఖ దర్శకుడు నక్కిన త్రినాథ్ తెలిపారు. స్థానిక ప్రైవేట్ హోటల్లో గురువారం ఏర్పాటు చేసిన టీజర్ విజయోత్సవ సమావేశంలో ఆయన మాట్లాడారు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి మంచి కథతో రూపు దిద్దుకున్న అనకాపల్లి సినిమా టీజర్ కు చాలా ప్రాంతాల నుంచి అనుహ్యమైన స్పందన లభిస్తుందన్నారు. అనకాపల్లి ప్రాంతం లోనే ఈ సినిమాను 90 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. అనకాపల్లి పై ఉన్న అభిమానంతో అదే "అనకాపల్లి" పేరుతో సినీమా ను అనకాపల్లి కి చెందిన కాంద్రేగుల నాయుడు నిర్మాతగా ఈ సినిమాను తెరకెక్కించడం జరిగిందన్నారు. అనకాపల్లి లో నూకాలమ్మ ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. అలాగే అనకాపల్లి బెల్లం వ్యాపారంలో దేశంలో రెండవ స్థానం ఆక్రమించిందన్నారు. రాజకీయ చైతన్యం కల్గిన అనకాపల్లి కి మంచి చరిత్ర ఉందని తెలిపారు. ఇప్పుడు అనకాపల్లి పేరుతో తెరకెక్కుతున్న సినిమా దేశ వ్యాప్తంగా మే 8 న విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ సినీ హీరో గా విక్రమ్ సహదేవ్, హీరోయిన్ గా సంధ్య వశిష్ట, విలన్ గా తారక్ కొండప్ప అద్భుతమైన నటన ప్రదర్శించారని పేర్కొన్నారు. తమ్మినేని కాగేష్ సంగీత దర్శకత్వంలో అద్భుతంగా తెరకెక్కిందని తెలిపారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మెన్ మల్ల సురేంద్ర మాట్లాడుతూ ప్రముఖ సినీ దర్శకులు నక్కిన త్రినాథ్ దర్శకత్వంలో రూపొందిచిన చిత్రాలు మంచి విజయాలు సాధించాయన్నారు. అలాగే ఈ "అనకాపల్లి" సినిమా కూడా గొప్ప సక్సెస్ అందుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా ఈ అనకాపల్లి సినిమా కు అనకాపల్లి కి చెందిన కొడుకుల శ్రీకాంత్ కథ ను రూపొందించడం మరో విశేషమన్నారు. ఏదేమైనా ఈ అనకాపల్లి చిత్రాన్ని విజయవంతం చేయాలని, మరిన్ని సినిమాలు రూపొందించేందుకు అవకాశం కల్పించాలని ప్రేక్షకులుకు విజ్ఞప్తి చేశారు. అనంతరం సినీ సాంకేతిక బృందాన్ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో సినీ నిర్మాత కె. ఎం నాయుడు, సహనిర్మాత కుమార్ రాజా, అనకాపల్లి నూకాంబిక అమ్మవారి దేవస్థాన మాజీ ఛైర్మెన్ కొణతాల మురళీకృష్ణ, అనకాపల్లి సినిమా హీరోయిన్ సంధ్య వశిష్ఠ, విలన్ తారక్ కొండప్ప, సినీ రచయిత కొడుకులు శ్రీకాంత్, కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానం వ్యవస్థాపకులు పీ.వీ రమణ, ఉపాధ్యాయ సంఘ నేత శీలా జగన్నాధం మాష్టరు తదితరులు పాల్గొన్నారు.

## ఏకాగ్రత క్రమశిక్షణ తో కూడిన విద్యను అభ్యసించాలి

**- విద్యార్థుల అవేర్ నెస్ మీటింగ్ లో కురుపాం ఎస్.ఐ నారాయణ రావు సూచనలు**



**జియ్యమ్మవలన , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** విద్యార్థులు చదువుపైనే దృష్టి పెట్టాలని, పెద్దయితే మీరు కావాలో ఇప్పుడే నిర్ణయం తీసుకోని అది సాధించడానికి ఒక లక్ష్యం గా ఏకాగ్రత క్రమ శిక్షణ తో చదవాలని కురుపాం ఎస్.ఐ పి.నారాయణ రావు అన్నారు.. గురువారం కురుపాం ఏక లవ్య పాఠశాల విద్యార్థులకు చాలా విషయాలపై అవగాహన కల్పించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. మత్తు పదార్థాలు కు దూరంగా ఉండాలని, వాటికి బానిసలయిన వారి కుటుంబాలు గమనించండి. నిత్యంలో ఇంటిలో గొడవలు, వారి పిల్లలు కు సరైన భద్రత ఉండక పోవడం, అటువంటి వారికి సమాజం లో అగౌరవం కలుగుతుందని తెలిపారు. అదే విధంగా నేడు ఎక్కువగా పిల్లల్ని ప్రభావితం చేసేది ఆండ్రాయిడ్ మొబైల్. ఆ. మొబైల్ ను మీరు మీ విద్యాభివృద్ధికి వినియోగించాలి తప్పా అశ్లీల వీడియో లకు ఉపయోగించరాదని చెప్పారు. అలానే అపరిచితులు పంపిన మెసేజ్ లింక్ లను ఓపెన్ చేయడం , సమస్య లలో ఇబ్బంది పడవద్దని కోరారు. అదే విధంగా మైనర్ తీరకుం డానే ద్విచక్ర వాహనాలు తీయరాదని అదికూడా హెల్మెట్ లేకుండా అసలు వెళ్ళవద్దని హెచ్చరించారు. త్రిబుల్ డ్రైవింగ్స్ , మద్యం సేవించి డ్రైవ్ చేస్తున్న వెహికల్ అసలు ఎక్కకూడదని ఇటువంటి సమస్యలు వలనే రోడ్డు ప్రమాదాలు జరుగుతూ అకాల మృతులు జరుగుతు న్నాయని అన్నారు. ఇంటిలో పెద్దలకి కుడా ఆండ్రాయిడ్ మొబైల్ వాడకం,హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదమని, మత్తు పదార్థాలు ఏర్పడుతున్న అనర్ధాలను వివరించాలని కోరారు. సమయ పాలన పాటిస్తూ క్రమ శిక్షణ తో కూడిన విద్యను అభ్యశించాలని ,ఇప్పటి నుండే పరులకు సహాయ పడే మనస్థత్వం కలిగి ఉండాలని కోరారు. చదువుతో పాటు వ్యాయమం అవసరమని ,అదే విధంగా పరిశుభ్రత పాటించాలని అక్కడితో కాకుండా పాఠశాల, ఇల్లు,గ్రామం లో పరిశుభ్రత, పాటించాలని కోరారు. వేడి చల్లార్చిన సురక్షిత నీటిని మాత్రమే త్రాగాలని, బయట రోడ్డు పై శుభ్రత లేని,ఫాస్ట్ అండ్ జంక్ ఫుడ్స్ అదే విధంగా చల్లని పదార్థాలను తీసుకోవద్దని సూచించారు. ఎప్పుడైనా అనారోగ్య సమస్య ఏర్పడితే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకువెళ్లి చికిత్స వెంటనే పొందాలని నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాలకే ముప్పు వాటిల్లు తుందని అన్నారు.. ఉపాధ్యాయుల అనుమతి లేనిదే సొంత ఇంటికి లేదా పాఠశాల బయటకు వెళ్ళారాదని, జలపాతాలు గెడ్డలు చెరువుల్లో సరదాల కోసం వెళ్ళవద్దని అక్కడ ఫ్రెండ్స్ తో బెట్టింగ్ లకు పోరాదని తెలియజేసారు. ఈ అవేర్ నెస్ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి రాజ్యసభ ఆమోదం ఎంతో ఆనందం

- మునగపాక మండలం టిడిపి మాజీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు



**మునగపాక , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి రాజ్యసభ ఆమోదం తెలుపుతూ చట్టబద్ధత కల్పిస్తూ తీర్మానం చేయడం ఎంతో ఆనందమని, భవిష్యత్ తరాలకు అమరావతి పెద్దనగరం,రాష్ట్ర ప్రజల ఆత్మ గౌరవం,కూటమి ప్రభుత్వ విజయం,తెలుగు ప్రజల జయం పార్టీ కార్యకర్తల సంబరం నందమూరికి వందనం, ముఖ్యమంత్రి చంద్రబాబుకు శుభాభివందనం అంటూ మండల టిడిపి మాజీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రుల కలల రాజధాని ఇన్నాళ్లకు సాకారం అయిందని, అమరావతి రైతుల పోరాటపట్టిమకు ఈ చట్టబద్ధత ఒక నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ఆడుతున్న నాటకాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, వైయస్సార్సీపి ఇక రాష్ట్రంలో కనుమరుగవ్వడం ఖాయమని శ్రీనివాసరావు జోష్యం చెప్పారు..

## మావిగన్ పక్కనపెట్టి అమరావతి కాసి చూడు జగన్

- టిడిపి పార్లమెంట్ కమిటీ సెక్రటరీ పెదపాటి కళ్యాణి



**కశింకోట , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** జగన్ మావిగన్ పక్కన పెట్టు అమరావతి అభివృద్ధిని చూడు.. ముఖ్యంగా పడగొట్టడం.. విడగొట్టడమేనా నీ పని.. అని అనకాపల్లి పార్లమెంటరీ కమిటీ సెక్రటరీ పెదపాటి కళ్యాణి అన్నారు. కశింకోట కళ్యాణి నివాసములో జరిగిన మీడియా సమావేశంలో గురువారం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషితో ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి అసెంబ్లీ పార్లమెంట్లో బిల్ ఆమోదం పొందడంతో జగన్ తట్టుకోలేకపోతున్నాడని అనకాపల్లి పార్లమెంట్ కమిటీ సెక్రటరీ పెదపాటి కళ్యాణి అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాజధానిని విడగొట్టడం అభివృద్ధిని చెడగొట్టడం తప్ప ఏమి తెలుసు అని, ఇప్పటివరకు రాజధాని అంటూ లేని మన రాష్ట్రానికి అమరావతి శాశ్వత రాజధానిగా బిల్ ఆమోదించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో కృషి చేశారన్నారు. అసెంబ్లీలో అమరావతి శాశ్వత రాజధానిగా ఆమోదిస్తే దానికి వ్యతిరేకంగా మేము వచ్చిన తర్వాత అదే అసెంబ్లీలో బిల్ చేయలేమా అని అనడం జగన్ అవేకమని అన్నారు. మావిగన్ మావిగన్ అంటూ పిచ్చిపిచ్చిగా మాట్లాడడం ఎంతవరకు సబబు అన్నారు. ముఖ్యంగా కేంద్రానికి రాజధాని ఉంటుంది కానీ రాష్ట్రాలకు రాజధానితో పని ఏమి అని జగన్ రెడ్డి చెప్పడం చూస్తుంటే పిచ్చి తగ్గింది తలకు రోకలి చుట్టూ అన్న సామెతగా ఉందని కళ్యాణి అన్నారు. ఐదు సంవత్సరాలు ముఖ్య మంత్రిగా పరిపాలించిన వ్యక్తి మాటలు ఇవా అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ కు అడ్రస్ లేకుండా చేయడమే మీ ప్రధాన ఏజెండా నా అని ప్రశ్నించారు.

## తిప్పల చిన అప్పారావు 6వ వర్ధంతి



**గాజువాక , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** గాజువాక వర్తక సంఘం మాజీ అధ్యక్షులు, పెద గంట్యాడ ఆటోనగర్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు తిప్పల చిన్న అప్పారావు 6వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి, పేదలకు వస్త్రాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరి కమిటీ ( పిఏసి ) సభ్యులు తిప్పల నాగిరెడ్డి , మాజీ శాసనసభ్యులు తిప్పల గురుమూర్తి రెడ్డి , గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి,తిప్పలనితీష్ ,పెద్ద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా రైతుకు నిరంతర ఆదాయం

- బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ రాంసుందర్ రెడ్డి



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 :** రైతులు నిరంతరం ఆదాయం పొందుటకు పాడి పరిశ్రమ, ఉద్యాన పంటలు సాగుకు విరివిగా రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి బ్యాంకు అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి డిసిసి, డిఎలఆర్సి సమావేశం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశంలో పిఎంఈజిపి, పిఎం విశ్వకర్మ, పిఎంఎఫఎంఈ, పిఎం సూర్యఘర్, సిసిఆర్సి కార్డుల జారీ, బ్యాంకుల్లో అన్ క్లెయిమ్డ్ డిపాజిట్స్, ప్రభుత్వ కార్యక్రమాల లక్ష్య సాధన, మెప్మా, డిఆర్డిఏ పరిధిలో మహిళా సంఘాలకు రుణ మంజూరు, పిఎం స్వానిధి, ముద్ర రుణాలు, పంట రుణాలు, కెసిసి క్యాంపెయిన్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకులకు ఇచ్చిన లక్ష్యాలన్నీ సకాలంలో పూర్తి చేయాలన్నారు. అందుకు ప్రభుత్వ శాఖలు కృషి చేయాలని, రికవరీలో కూడా భాగస్వాములు కావాలని సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యతకు అనుగుణంగా, జిల్లాలో ప్రాసెసింగ్ యూనిట్ ల స్థాపనకు పెద్ద ఎత్తున రుణాలు మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా రైతులు నిరంతరం ఆదాయం పొందుటకు పాడి పరిశ్రమ అభివృద్ధికి ఆవులు, గేదెలతోపాటు మేకలు, గొర్రెల పెంపకాన్ని కూడా ప్రోత్సహించాలని, ఉద్యాన పంటల సాగుకు రుణాలు అందించాలని చెప్పారు. పిఎం సూర్యఘర్ పథకాన్ని సంపూర్ణంగా, సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని, లక్ష్యాలను పెంచి ఎక్కువమందికి వర్తింపజేయాలని సూచించారు. అలాగే అర్హత ఉన్న ప్రతి కౌలురైతుకు గుర్తింపుకార్డులను మంజూరు చేసి రుణాలను ఇవ్వాలని కోరారు. ఉద్యాన సాగుకు విస్తరణకు పూర్తి సహకారాన్ని అందించాలన్నారు. వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమలుకు బ్యాంకులకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. లబ్దిదారులకు రుణాలను ఇప్పించడంతో పాటు, ఆ రుణాన్ని బ్యాంకులు తిరిగి వసూలు చేయడంలో కూడా ప్రభుత్వ శాఖలు తమవంతు సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో నాబార్డు ప్రచురించిన 2026-27 సంవత్సరానికి పొటెన్షియల్ లింక్ ప్లాన్ వార్షిక సంచికను ఈ సందర్భంగా కలెక్టర్ ఆవిష్కరించారు. నాబార్డు 2026-27 సంవత్సర పొటెన్షియల్ లింక్ ప్లాన్ గూర్చి సహాయ జనరల్ మేనేజర్ నాగార్జున వివరిస్తూ వ్యవసాయ రంగానికి, పంట రుణాలు మంజూరు, ఎం ఎస్ ఎం ఈ యూనిట్ల స్థాపన, సమగ్ర మరియు సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రుణ సామర్థ్యాన్ని 12,329.80 కోట్ల రూపాయలుగా అంచనా వేయడం జరిగిందన్నారు.

అందులో వ్యవసాయ రంగానికి 7806.89 కోట్ల రూపా యలు, ఎం ఎస్ ఎం ఈ యూనిట్ల స్థాపనకు 1714.52 కోట్ల రూపాయలు, ఇతర ప్రధాన్య రంగాలకు 2,157.20 కోట్ల రూపాయలు, గృహ నిర్మాణానికి 389.98 కోట్లు, విద్య కు 133.79 కోట్లు, ఎగుమతి రుణాలకు 14.40 కోట్లు, సామాజిక మౌలిక సదుపాయాలు కల్పనకు 58.52 కోట్లు, పునరుత్పాదుక ఇంధన రంగానికి 58.52 కోట్ల రూపాయలు రుణ మంజూరుకు లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మెప్మా పిడి చిట్టిరాజు, డి సి సి బి సిఈఓ ఉమామహేశ్వరరావు, ఎల్డిఎం వివి రమణమూర్తి, డి పి ఓ మల్లికార్జునరావు, ఇతర శాఖల అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గంగవరం పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా..మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆరా


**గాజువాక , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** గాజువాక నియోజకవర్గం గంగవరంలోని ప్రభుత్వ హైస్కూల్లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, పాఠశాల పరిస్థితులు, విద్యాబోధనపై సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు స్వయంగా మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి భోజనం నాణ్యత, సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. భోజనం సరిగా లేకపోతే వెంటనే ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. భోజనం సిద్ధమైన తరువాత ప్రతిరోజూ ఒక ఉపాధ్యాయుడు నాణ్యతను తప్పనిసరిగా పరిశీలించి, సరైనదని నిర్ధారించిన తర్వాతే విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు. అదేవిధంగా, తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా లీప్ యాప్ వినియోగాన్ని తప్పనిసరి చేయాలని పల్లా సూచించారు. విద్యార్థుల భోజనం నాణ్యతపై తల్లిదండ్రులు తమ అభిప్రా యాలు,



ఫిర్యాదులు లీప్ యాప్ ద్వారా తెలియ జేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, ఐవీఆర్ఎస్ ద్వారా కూడా తరచూ తల్లిదండ్రుల ఫీడ్బ్యాక్ సేకరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ఎలాంటి రాజీ ఉండదని, నిర్లక్ష్యం లేదా ఎటువంటి తప్పిదం జరిగినా బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాలలో విద్యా బోధన తీరు, హాజరు వివరాలు, మౌలిక వసతులు, పరిశుభ్రతపై కూడా పల్లా సమీక్ష నిర్వహించారు. ప్రతి విద్యార్థి మెరుగైన విద్యను అందుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెరగాలంటే నాణ్యతతో కూడిన విద్య, సదుపాయాలు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

## విశాఖకు భారీ ఎల్పీజీ నౌక..గ్యాస్ కష్టాలకు స్వల్ప ఊరట

**కంచరపాలెం , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** విశాఖకు గ్యాస్ సిలిండర్ కష్టాలు కొంతమేర తీరనున్నాయి. 47 వేల టన్నుల ఎల్పీజీతో నిండిన "ఫైన్ గ్యాస్" ట్యాంకర్ విశాఖ పోర్టుకు గురువారం ఉదయం చేరుకుంది. అమెరికా ఇరాన్ సంయుక్తంగా ఇజ్రాయిల్ దేశంపై దాడి చేయడంతో భారత్ లో గ్యాస్ సిలిండర్ సమస్య ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో గ్యాస్ కొరత మధ్య కీలక పరిణామం చోటుచేసుకుంది. తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన డిమాండ్, తక్కువ నిల్వలను దృష్టిలో పెట్టుకుని ధర్మ పోర్ట్ కు వెళ్లాల్సిన ఈ నౌకను, విశాఖకు మళ్లించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. పర్షియన్ గల్ఫ్ నుంచి బయలుదేరిన ఈ భారీ ఎల్పిజి నౌక విశాఖకు చేరుకుంది. విశాఖ పోర్ట్ లో సిద్ధంగా ఈ నౌక పోర్ట్ అథారిటీ నుండి అన్ని క్లియరెన్స్ పూర్తి చేసుకుని అన్లోడింగ్ ప్రక్రియను ప్రారంభించేందుకు



సిద్ధపడుతుంది. ఈ నౌక అందించే భారీ సరఫరాతో తెలుగు రాష్ట్రాల్లో గ్యాస్ సరఫరా ఒత్తిడి కొంత వరకు తగ్గే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

## ఉచిత దైవ దర్శనాలకు తరలి వెళ్లిన టి.అర్జాపురం మహిళలు

**రావికమతం , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** అనకాపల్లికి చెందిన ఎం.వి.ఆర్ ట్రస్ట్ మండలంలో టి అర్జాపురం గ్రామానికి చెందిన మహిళలను గురువారం ఉచిత దైవ దర్శనానికి తీసుకెళ్లారు. ఇటీవల భారతీయ జనతా పార్టీలో చేరిన ట్రస్ట్ ఎండి ముత్యాల వెంకటేశ్వరరావుతన సేవకార్యక్రమంలో భాగంగా ట్రస్ట్ తరఫున ఉచితంగా బస్సు ఏర్పాటు చేసి దీనిలో గ్రామా నికి చెందిన 55 మంది మహిళలను అన్నవరం సింహాచలం కనకమాలక్ష్మి ఆలయాల దర్శ




నానికి తీసుకెళ్లారు. వీరికి భోజనం, అల్పాహారం కూడా ట్రస్ట్ సమకూర్చిందని మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు గుటాల చిన్న తెలిపారు.

## దళిత క్రైస్తవుల రిజర్వేషన్ లు పైకేంద్ర ప్రభుత్వం పరిశీలన చేయాలి

**కంచరపాలెం , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** సుప్రీంకోర్టు దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు వర్తించవనే తీర్పును కేంద్ర ప్రభుత్వం పరిశీలన చేయాలని బహుజన సమాజ పార్టీ మూడు జిల్లాల ఇంచార్జ్ శివప్రసాద్ విజ్ఞప్తి చేశారు. బిఎస్పి ఆధ్వర్యంలో గురువారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ దళితుడు ఏ మతం స్వీకరించిన సమాజంలో వివక్షత ఉంటుందన్నారు. కనుక రాజ్యాంగం ప్రకారం మనిషి ఏ మతం అయిన పాటించవచ్చని తెలిపారు. 1956లో సిక్కు మతం స్వీకరించిన దళితులకు, 1990లో బౌద్ధ మతం స్వీకరించిన దళితులకు ఏ విధంగా రిజర్వేషన్ సౌకర్యాలు కల్పించారో అదే విధంగా క్రైస్తవ మతం స్వీకరించిన దళితులకు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీమ్ కోర్టు లో ప్రభుత్వం తరపున రివిజన్ పిటిషన్ దాఖలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం, ఆకివీడు గ్రామం పెద్దపేటలో గతంలో దళితులు గొంతాలమ్మ పండుగ చేసుకొనేవారన్నారు. కనుక, ఆకివీడు దళితుల మనోభావాలను గౌరవిస్తూ, గొంతాలమ్మ గుడిని ప్రభుత్వం నిర్మాణం చేయాలని,




ఆకివీడు దళితులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. గొంతాలమ్మ గుడి ప్రాంతాన్ని రాములవారి గుడి అని లేని పోని అపోహలు సృష్టించడం సరికాదన్నారు. గొడవలు జరుగకుండా, దళిత పేటలో పోలీస్ పికెట్ ఉన్నప్పటికీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు వందలాది మంది అనుచరులతో ఆ పేటలోకి వెళ్లి ఘర్షణలు జరగటానికి కారణమయ్యారని ఆరోపించారు. ఘర్షణలకు కారణమైన రఘు రామకృష్ణ రాజు, వారి అనుచరుల పైన కేసు నమోదు చేసి, పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ సవరాల రమేష్, రామచంద్ర రావు, గాజువాక ఇన్చార్జి ఎన్ అప్పారావు, బీఎస్పీ రాష్ట్ర మహిళ కో కన్వీనర్ పెద్దాడ కనకమహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- గజపతినగరం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో మంత్రి కొండపల్లి
- వీధులు ఊడ్చి.. కలుపు మొక్కలు తీసిన మంత్రి

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం ఉదయం తన నియోజకవర్గ కేంద్రమైన గజపతినగరంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి గ్రామస్తులతో కలిసి తానొక పారిశుధ్య కార్మికుడిగా మారిపోయారు. పారిశుధ్యం - పరిశుభ్రతపై కేవలం సూచనలు చేయకుండా తాను స్వయంగా చీపురు పట్టుకుని గ్రామస్తులు, అధికారులతో కలిసి వీధులు ఊడ్చి శుభ్రం చేశారు. కత్తి చేత పట్టుకుని అక్కడ పేరుకుపోయిన కలుపు మొక్కలు స్వయంగా తొలగించారు. తాను పని చేయడంతో పాటు గ్రామంలో ప్రతి ఒక్కరిని ఉత్సాహపరుస్తూ వారు కూడా పారిశుధ్య పనుల్లో పాల్గొనేలా చేశారు. వీధులు శుభ్రం చేయడంతో పాటు పిచ్చి మొక్కలు తొలగించి ఆ ప్రాంతం అంతా శుభ్రం చేసే వరకు మంత్రి అక్కడ నుంచి కదల్లేదు. పారిశుధ్య కార్మికులతో డ్రైనేజ్ పూడిక తీయించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ



నియోజకవర్గ కేంద్రం, మేజర్ పంచాయతీ గజపతినగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిమీద ఉందని తెలిపారు. పరిశుభ్రత పట్ల ప్రజల్లో ఇంకా చైతన్యం రావాల్సిన అవసరం ఉందని మంత్రి గుర్తుచేశారు. పరిశుభ్రతకు ప్రభుత్వ పరంగా మేం ఎన్ని పనులు చేసినా.. ఇవన్నీ మీ పరిసరాలు.. మీరు ఇక్కడే ఉంటారు.. మీ పిల్లలు ఇక్కడే ఉంటారు.. మీరే ఎక్కువ బాధ్యత తీసుకోవాలని గ్రామస్తులను ఉద్దేశించి మంత్రి తెలిపారు. పరిశుభ్రత ప్రజల బాధ్యత అని... చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదని సూచించారు. ఓ వైపు పరిశుభ్రం చేసిన స్థలంలోనే వాటర్ బాటిల్స్ వేశారని.. ఇలా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే పారిశుధ్య కార్యక్రమాల వల్ల ప్రయోజనం ఉండదని మంత్రి అసహనం వ్యక్తం చేశారు. స్వర్ణాంధ్ర నిర్మాణంలో పరిశుభ్రత ఒక ప్రధానాంశమని, ఇందుకోసం ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని మంత్రి ఆకాంక్షించారు. మంత్రి కొండపల్లి స్వయంగా చేపట్టిన ఈ పారిశుధ్య స్ఫూర్తి కార్యక్రమం గజపతినగరం వాసుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ గోపాలరాజు, గజపతినగరం మండల టీడీపీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంట వార్పుతో ఫుడ్ కోర్ట్ వ్యాపారుల ధర్నా

- తొమ్మిదో రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్ష

**కంచరపాలెం , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** తమను ప్రభుత్వం, జీవీఎంసీ అధికారులు ఆదుకోవాలని వంట వార్పు కార్యక్రమం చేపడుతూ ఫుడ్ కోర్ట్ వ్యాపారులు దీక్షలో ధర్నా చేపట్టారు. జీవీఎంసీ గాంధీ విగ్రహ వద్ద సెంట్రల్ పార్క్ ఫుడ్ ట్రక్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఫుడ్ కోర్ట్ చిరు వ్యాపారుల రిలే నిరాహార దీక్ష గురువారానికి తొమ్మిదవ రోజు చేరుకుంది. ఫుడ్ కోర్ట్ వ్యాపారులు తమ కుటుంబ సభ్యులతో నిరాహార దీక్షలో పాల్గొని బహిరంగంగా దీక్షలో వంట వార్పు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు కె శ్రీకాంత్ మాట్లాడుతూ సెప్టెంబరు 19, 2025న మహిళా కళాశాల ఎదురుగా ఉన్న ఫుడ్ కోర్ట్ ను జీవీఎంసీ అధికారులు






తొలగించడంతో తమతో పాటు అనేకమంది స్ట్రీట్ వెండర్స్ కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. ఉపాధి లేకపోవడంతో ఫుడ్ కోర్ట్ వ్యాపారులు నరకయాతన అనుభవిస్తున్నారని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఇప్పటికే ముగ్గురు ఫుడ్ కోర్టు వ్యాపారులు చనిపోయారని తెలిపారు. జీవీఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు, జోనల్ కమిషనర్ తొలగించిన, ఫుడ్ కోర్ట్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదని అన్నారు. తొలగించిన షాపులను తిరిగి యధా స్థానంలో కొనసాగించి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. దీక్షలో అసోసియేషన్ మరో అధ్యక్షులు ఎం ప్రసాద్, కార్యదర్శి ఎం.లలిత కుమారి, సభ్యులు దుంగ శ్రీను, బొగ్గు శ్యామ్ ,లక్ష్మీ, అధిక సంఖ్యలో ఫుడ్ కోర్టు వ్యాపారులు వారి వారి కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

## మునగపాక పురవీధుల్లో సీతారామా ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు

**మునగపాక , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** మండలంలో గల మునగపాక పురాతన రామాలయం లో శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా గురువారం పౌర్ణమి సందర్భంగా మునగపాక పురవీధుల్లో సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు నిర్వహించారు. అనంతరం మంగళ వాయిద్యాలు నడుమ సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేంపుగా తీసుకువెళ్లి పూర్ణాహుతి చక్రస్నానాలు చేయించారు. సీతారాములను భక్తులు దర్శించుకుని పళ్ళు కాయలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పూజారులు రాంబాబు, సత్యనారాయణ గ్రామ ప్రజలు చక్రస్థానాల్లో పాల్గొని స్నానాలు ఆచరించారు.



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

# రాష్ట్ర చరిత్రలో సువర్ణాధ్యాయం

**స్పీకర్ అయ్యన్నపాత్రుడు కి దక్కిన చారిత్రక ఘనత!**



**నర్సీపట్నం , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత లభించడం రాష్ట్ర చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘట్టం. ఈ చారిత్రాత్మక విజయంతో శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేరు రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. ఆయన స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సమయంలోనే రాష్ట్ర శాసనసభలో అమరావతి ఏకైక రాజధానిగా చారిత్రక తీర్మానం ఆమోదం పొందడమే కాకుండా, ఇప్పుడు దేశ అత్యున్నత చట్టసభ అయిన పార్లమెంటులో కూడా దానికి శాశ్వత చట్టబద్ధత సాధించడం విశేషం. రాజ్య సభ చైర్మన్ కి, లోక్ సభ స్పీకర్ కి వెంటనే సంబంధిత సభల్లో పెట్టి ఆమోదించినందుకు వారికి స్పీకర్ ధన్యవాదములు తెలిపారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు, 2026ను లోక్‌సభలో ప్రవేశపెట్టడంతో అమరావతిపై గత కొన్నేళ్లుగా నెలకొన్న అనిశ్చితికి శాశ్వత ముగింపు లభించింది. రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం మొదలుకొని నేడు లోక్‌సభలో ఆమోదముద్ర పడేవరకు సాగిన ఈ చారిత్రక పరిణామం, స్పీకర్ అయ్యన్నపాత్రుడు పదవీకాలానికి దక్కిన ఒక అరుదైన, గొప్ప ఘనత.

# రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

- ఖచ్చితమైన కొలతలతో, ప్రభుత్వ రాజముద్రతో పుస్తకాల పంపిణీ
- గబ్బంగి గ్రామంలో రీ-సర్వే ప్రక్రియ విజయవంతం



**పాడేరు (టౌన్) , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజక వర్గం పాడేరు మండల పరిధిలోని గబ్బంగి పంచాయతీలో గురువారం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .గబ్బంగి గ్రామంలో రీ-సర్వే ప్రక్రియ విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో, ప్రభుత్వం జారీ చేసిన కొత్త పాసు పుస్తకాలను రెవిన్యూ అధికారులు తహసీల్దార్ అరుణ్ చంద్ర లబ్ధిదారులకు అందజేశారు. రీ-సర్వే అనంతరం ఖచ్చితమైన కొలతలతో, ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు



**గాజువాక , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** జీవీఎంసీ 87వ పరిధిలో గల కణితి కళింగ వీధిలో శ్రీ గణపతి సాయినాథ్ సహిత అభయ కోదండ రామాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం జలాభిషేకం మరియు నిమ్మకాయలు దండ గారెలు దండలు తో మరియు తమలపాకులతో పూజలు అభిషేకాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో నిర్వహించడం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో పాల్గొనారు ఆలయ కమిటీ సభ్యులు ప్రగడ శ్రీనివాస్, బొడ్డ గోవిందా, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, బొడ్డ వెంకట సూరి, బుడ్డ సన్యాసిరావు,గున్న రామారావు, బుల్లెట్ రమణ, దాకా సత్తిబాబు, బొడ్డ లక్ష్మీనారాయణ, కే ప్రకాష్,ప్రగడ అప్పలనాయుడు, అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు



# ప్రభుత్వ ఆర్థిక స్థితిగతులపై ప్రజలకు అవగాహన అవసరం

- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అవగాహన చేసుకుని పరిమిత వనరులతో సమర్థవంతంగా పని చేయాలి
- జిల్లా కలెక్టర్ విజయ్ క్రిష్ణన్, శాసనసభ్యులకు సూచించిన జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర
- బడ్జెట్ ను సక్రమంగా వినియోగించుకోవాలి : జిల్లా మంత్రి వంగలపూడి అనిత

**అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** రాష్ట్ర బడ్జెట్ ను దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్యక్రమాలను రూపొందించుకోవాలని, కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శాసనసభ్యులు, ఏపీ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ సెక్రటరీ డి. రోనాల్డ్ రోస్, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, ఇతర ఉన్నతాధికారులతో 2026-27 బడ్జెట్ -ల- ఔట్ రీచ్ అవగాహన సదస్సును రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తో కలిసి జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర నిర్వహించారు. అభివృద్ధి ప్రాజెక్టులు, సూపర్ సిక్స్ పథకాల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల ను, చేసిన బడ్జెట్ కేటాయింపులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేలకు, అధికారులకు సూచించారు. ముందుగా బడ్జెట్ అవుట్ రీచ్ లక్ష్యాలు - జిల్లాలో బడ్జెట్ కేటాయింపులు జిల్లా కలెక్టర్ వివరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా జాయింట్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ వివరించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కి మరియు సంక్షేమాని కి మధ్య సమతుల్యత పాటిస్తూ ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొంటూ, అభివృద్ధి అంశాలకు, సంక్షేమ పథకాలకు సమన్యాయం చేస్తూ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ విశేషాలను, రంగాల వారీ కేటాయింపులను ప్రజలకు వివరించాలని, నియోజకవర్గాలలో అవగాహన శిబిరాలు ఏర్పాటు చేసి నియోజకవర్గాల వారీగా చేసిన కేటాయింపులపై స్థానిక శాసనసభ్యుల సమన్వయంతో ప్రత్యేక ప్రక్రియను నజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. బడ్జెట్ కేటాయింపులకు తగ్గట్టు పనులు చేపట్టాలని, నిధులను సమృద్ధిగా వినియోగించుకునేలా ప్రణాళి కలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ జిల్లాలో ప్రతి స్పెషల్ ఆఫీసర్ జిల్లా అభివృద్ధిపై జవాబుదారీగా ఉండాలని, ముఖ్యంగా వివిధ ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయ లోపం వల్ల నిధులు వృథా కాకూడదని జిల్లా మంత్రి పేర్కొన్నారు. అధికారుల మధ్య సమన్వయ లోపం వల్ల బడ్జెట్ కేటాయింపులు ఉన్నప్పటికీ, నిధులు ల్యాప్స్ అవుతున్నాయని, దీనివల్ల క్షేత్రస్థాయిలో అభివృద్ధి కుంటుపడు తోందని హెచ్చరించారు. రాష్ట్రంలోనే అనకాపల్లి జిల్లాకు ఒక ప్రత్యేకత ఉందని, ఒకవైపు సముద్ర తీరం (కోస్టల్ బెల్ట్), మరో వైపు వ్యవసా యం, ఇంకో వైపు పారిశ్రామిక రంగం. ఈ మూడింటి కలయిక ఉన్న ఏకైక జిల్లా అనకాపల్లి అని హోంమంత్రి పేర్కొన్నారు. ఈ సహజ వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటే జిల్లాను రాష్ట్రం లోనే అత్యుత్తమ జిల్లాగా తీర్చిదిద్ద వచ్చని ధీమా వ్యక్తం చేశారు. ఇన్నోవేటివ్ ఆలోచనలతో వ్యవసాయ, ఉద్యానవన రంగాలను లాభసాటిగా మార్చాలని, పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహిస్తూనే, కాలుష్య నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలు తమ భూములను అభివృద్ధి కోసం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని, వాటిని సరైన పద్ధతిలో వినియోగించు కోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జిల్లా మంత్రిగా తన పూర్తి సహకారం ఉంటుందని, అధికారులు వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆర్సలర్ మిట్టల్ వంటి భారీ ప్రాజెక్టుల రాకతో జిల్లా భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఏపీ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ సెక్రటరీ డి. రోనాల్డ్ రోస్, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, చోడవరం శాసన సభ్యులు కె.ఎస్.ఎం.ఎస్ రాజు, ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, ఏపి ఆర్ డి సి కార్పొరేషన్ చైర్మన్ పి.నాగేశ్వరరావు, డీసీఎంఎస్ చైర్మన్ కొట్నీ బాలాజీ, జిల్లా జాయింట్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్, జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లాస్థాయి అధికారులు, పోలీస్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల్లో విద్యాశాతం పెరగాలి : మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 :** మహిళల్లో విద్యాశాతం పెరగాలి, అపనమ్మకాలు పోవాలని.. మహిళా నాయకత్వం ముందుకు రావాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా సమాఖ్య డీఆర్డీఏ, వెలుగు, సెర్ఫ్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన షేడ్ నెట్స్ పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రికి సమాఖ్య సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ జిల్లా సమాఖ్య అధికారులందరూ ఇలా సమావేశం కావడం తొలి సారి అని.. సెర్ఫ్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళా భివృద్ధితో పాటు మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో పెట్టడం జరిగిందని గుర్తు చేసుకున్నారు. 1995లోనే మహిళ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని దూరదృష్టితో చంద్రబాబు ఈ డ్వాక్రా సంఘాలకు రూపకల్పన చేశారని.. ఈ రోజు ఈ సంఘాలతో మహిళలు అన్ని విధాలా అభివృద్ధి చెంది, అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని మంత్రి ప్రశంసించారు. ఈ రోజు సెర్ఫ్ ఈ స్థాయిలో ఉందంటే చంద్రబాబు దార్శనికత, ముందు చూపే కారణం అని మంత్రి కొనియాడారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని గ్రామాల్లోనూ రహదారులు వేస్తున్నాం, డ్రింకింగ్ వాటర్ ఇస్తున్నాం.. వైద్యం, పౌష్టికాహారం విషయంలోనూ బెటర్‌గా ఉన్నాం.. ఇంకా మీకేం కావాలో చెప్పాలని మంత్రి సమాఖ్య సభ్యులను ప్రశ్నించారు. మీకు ఏ విషయంలో సహాయసహకారాలు కావాలన్నా అందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పిడి శ్రీనివాస పాణి, ఏపిడి కె. సావిత్రి, నాబార్డ్ డీడీఎం నాగార్జున, సిబ్బంది పాల్గొన్నారు.

# అమరావతికి గ్రహణం వీడింది..ఉద్యమ పోరాట మహిళ గెలిసింది

**జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు**



**మునగపాక , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కి గ్రహణం వీడింది. అమరావతి మహిళలు పోరాటం గెలిచిందని జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు. అమరావతి రైతులు 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలు త్యాగం చేసి చంద్రబాబు నాయుడు పై నమ్మకంతో ల్యాండ్ పూలింగ్ చేయడం జరిగిందని, అయితే వైయస్సార్సీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతిని పక్కన పెట్టి ఎటువంటి పనులు చేయకుండా మూడు మూడు రాజధానులు పేరుతో మూడు ముక్కలాట ఆడి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, అయితే అమరావతి రైతులు అమరావతి రాజధానిగా కొనసాగించాలని పోరుబాట పెడితే 1631 రోజు పాదయాత్ర చేసినప్పుడు మహిళలను ఎన్నో ఇబ్బందులకు గురిచేసి అవహేళన చేసి, వారు తినే అన్నంలో మన్ను వేసి, మహిళలు బహిర్ భూమికి వెళ్లకుండా అనేక ఆటంకాలు ఏర్పాటు చేసి ఎంతోమంది మహిళలను పోలీసు బూట్లతో తన్నించి నానా ఇబ్బందులకు గురిచేసి వారి కన్నీటి శాపనాలే జగన్మోహన్ రెడ్డిని కేవలం 11 సీట్లతోటే ప్రతిపక్ష హోదా లేకుండా రాష్ట్రవ్యాప్తంగా మహిళలంతా అమరావతికి మహిళలకు అండగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసి బుద్ధి చెప్పిన ఇప్పటికీ జగన్మోహన్ రెడ్డికి జ్ఞానోదయం కాకపోవడం సిగ్గుచేటని ఆమె విమర్శించారు. నేడు లోక్సభలోనూ, రాజ్యసభలోనూ ముజువానిఓటుతో అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ఆమోదం లభించడం ఐదు కోట్ల ఆంధ్రులు చేసుకున్న పుణ్యమని ఆమె అన్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ వివిధ రాష్ట్రాల ఎంపీలు మద్దతు పలకడం ఎంతో అభినందనీయమని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కుమంజు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

# సముద్రం లో గల్లంతైన విద్యార్థిని రక్షించిన మెరైన్ పోలీసులు



శ్రీనివాసు ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో స్నేహితులు కు అప్పగించారు.



**ఎస్. రాయవరం , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** పది పరీక్షలు ముగియటంతో స్నేహితులుఅంతా కలిసి సముద్రం తీరంలో సరదాగాగడిపేందుకు వచ్చిన విద్యార్థి సముద్ర అలలతాకిడికి సముద్రంలో కొట్టుకుపోవటంతో స్థానిక మెరైన్ పోలీసులువెంటనే స్పందించటంతో ఆవిద్యార్థి ప్రాణాలుతో బైటపడ్డాడు. వివరాలుఇలా ఉన్నాయి మాకవారిపాలెం మండలం జి. కోడూరు జిల్లాపరిషత్ హైస్కూల్ లో పదవతరగతి పరీక్షలు వ్రాసిన చవాకుల శ్రీనివాస్(15) పరీక్ష చివరరోజు కావటంతో తన స్నేహితులుతో కలిసి గురువారం సాయంత్రం రేవుపోలవరం సముద్రతీరానికి వచ్చాడు. తీరంలోస్నానం చేస్తుండగా పెద్ద అలలుతాకిడికి శ్రీనివాస్ కొట్టుకు పోయాడు. పక్కనే ఉన్న స్నేహితులు కేకల వేయటంతో తీరప్రాంతంలోగస్తీ విధులునిర్వహిస్తున్న పెంటకోట మెరైన్ పోలీసులు మునిగిపోతున్న విద్యార్థిని రక్షించేందుకు చర్యలు చేపట్టారు.ఎఎస్ ఐ ఎం. కృష్ణ, హోంగార్డులు అప్పలరాజు, శ్రీనులు వెంటనే స్పందించి కొట్టుకుపోతున్న శ్రీనివాసను ఒడ్డుకు చేర్చారు. ప్రధమచికిత్స అనంతరం

# సోలార్ పేరుతో భూసేకరణ ఆపాలి



**చీడికాడ , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** సోలార్ పవర్ ప్లాంట్ పేరుతో భూసేకరణ అపాలని నాలుగు గ్రామాల రైతులు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనకాపల్లి కలెక్టర్ ఆఫీస్ వద్ద భారీ ఎత్తున ధర్నా చేయడం జరిగింది అనంతరం జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆర్ దేముడు నాయుడు మాట్లాడుతూ చీడికాడ మండలం జి. కొత్తపల్లి సర్వే నెంబరు 166 , 167 లో 40 ఎకరాలు అడవుల అగ్రహారం సర్వే నెంబరు 63లో 55 ఎకరాలు బైరలపూడి సర్వే నెంబరు 122 లో 60 ఎకరాలు చిన్న గోవాడ సర్వే నెంబరు 2 లో 70 ఎకరాలు భూములలో గత 65 సంవత్సరాలుక్రితం రాష్ట్ర ప్రభుత్వం పేద రైతులకు వ్యవసాయం చేసుకొని నిమిత్తం డి పట్టా భూములను ప్రభుత్వం ఇచ్చింది. ఈ 225 ఎకరాల భూములను 320 పేద రైతు కుటుంబాలు తాతలు, తండ్రుల నాటి నుండి సాగు చేసుకుంటున్నారు. ఇటీవల ఈ భూములను కేంద్ర ప్రభుత్వం నిర్ణయం లో భాగంగా ఏపీ ఈపీడీసీఎల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 57.97 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ని నిర్మించనున్నట్లు ప్రకటించింది. ఈ భూముల్లో ఉన్న రైతు కుటుంబాలు జీడి మామిడి, పామాయిల్, నువ్వులు, వేరుశనగ వంటి పంటలు పండించుకుంటూ, వాడిని వేపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. నిరుపేదలైన రైతులు నుండి ఈ భూములు తీసుకుంటే వీరు జీవనాధారం పోతుంది. కావున సోలార్ పవర్ ప్లాంట్ కి భూములు తీసుకోవద్దని ధర్నా నిర్వహించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం విద్యుత్ ప్రవేటికరంలో భాగంగా సోలార్ పవర్ ప్లాంట్లను ప్రైవేటు సంస్థలకు అప్పగించారని అందులో భాగంగానే చీడికాడ మండలంలో నాలుగు గ్రామాల్ని గుర్తించి భూములు సేకరణకు పూనుకుంటున్నారని, ఆయన ఆరోపించారు ఈ ఈ కార్యక్రమంలో భూములు ఉన్న పేద రైతులు తో పాటు ఏ అగ్రహారం గ్రామ సర్పంచ్ సలాది ధనలక్ష్మిగంగశేషు మాజీ ఎంపీపీ కొల్లి అప్పలనాయుడు గంటా మత్స్య రాజు కన్నబాబు నాగరాజు చలుగు శ్రీనువాస్ పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు

# గంజాయి కేసులో ముగ్గురు నిందితులకు 10 ఏళ్ల కఠిన జైలు శిక్ష చోడవరం కోర్టు సంచలన తీర్పు

**చీడికాడ , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** పోలీస్ స్టేషన్ చీడికాడ పరిధిలో 2016లో నమోదైన భారీ గంజాయి రవాణా కేసులో చోడవరంలోని 9వ అదనపు జిల్లా కోర్టు గౌరవ జడ్జి ఎం.హరి నారాయణ గురువారం కీలక తీర్పును వెల్లడించారు. నేరం నిరూపితమైన ముగ్గురు నిందితులకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు ఒక్కొక్కరికి లక్ష రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. 2016 అక్టోబర్ 13న చీడికాడ మండలం, అప్పలరాజుపురం సమీపంలోని త్రిషింగ్ ఫ్లోర్స్, చేపలచెరువు వద్ద సుమారు 300 కిలోల గంజాయిని అక్రమంగా నిల్వ ఉంచి, తరలించేందుకు సిద్ధంగా ఉన్న నిందితులను పోలీసులు పట్టుకున్నారు. నిందితులు పాడేరు ఏజెన్సీ ప్రాంతం నుండి గంజాయిని కొనుగోలు చేసి పది ప్లాస్టిక్ బస్తాలలో తరలిస్తుండగా, అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఎస్సై జి.అప్పారావు వారి సిబ్బంది దాడి చేసి నిందితులను అరెస్ట్ చేశారు. కోర్టు ద్వారా శిక్ష ఖరారైన నిందితులు అందరూ చీడికాడ మండలం, బైలపూడి గ్రామానికి చెందినవారు.. బొట్టా ఈశ్వరరావు ,గోకాడ తాతబాబు , గోకాడ చెల్లు బాబు..వీరిపై ఎన్ డి పి ఎస్ చట్టంలోని సెక్షన్ 20 బి, సి ఆర్/ డబ్ల్యూ 8(సి) కింద నేరం రుజువు కావడంతో, న్యాయమూర్తి శిక్షను ఖరారు చేశారు. ఒకవేళ జరిమానా చెల్లించని పక్షంలో నిందితులు అదనంగా మరో 2 ఏళ్ల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. ఈ కేసులో ప్రాసెక్యూషన్ తరపున వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాస్యూటర్ చీపురుపల్లి సూర్యనారాయణ మూర్తి పకడ్బందీగా దర్యాప్తు చేసిన నాటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఎస్సై అప్పారావుని కోర్టు మానిటరింగ్ సెల్ చీడికాడ పోలీస్ సిబ్బందిని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. మాదక ద్రవ్యాల నియంత్రణలో పోలీసుల కృషిని, న్యాయస్థానం వెలువరించిన ఈ కఠిన తీర్పును ఎస్పీ స్వాగతించారు.

# అమరావతి రాజధానిగా బిల్లు ఆమోదం పొందటం

**ఉత్తరాంధ్ర ప్రజల నైతిక విజయం: ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు**



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 :** అమరావతి రాజధానిగా ఉండాలని ఉత్తరాంధ్ర ప్రజలు మొదటి నుంచీ ఆకాంక్షించారు. గతంలో జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని గెలిపించడం ద్వారా, అమరావతే మా రాజధాని అని మేధావులు తీర్పునిచ్చారు. అదే స్ఫూర్తితో సార్వత్రిక ఎన్నికల్లోనూ కూటమికి బ్రహ్మరథం పట్టి, రాష్ట్ర భవిష్యత్తు కోసం నిలబడ్డారు" అని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు గుర్తు చేశారు.

**భోగాపురం మరియు పరిశ్రమలు**

కేవలం రాజధానిపైనే కాకుండా, ఉత్తరాంధ్ర అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్ని మార్చబోయే భోగాపురం ఎయిర్‌పోర్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని,జూన్ 2026 కల్లా ఇది అందుబాటులోకి రానుందని తెలిపారు. ఇది ఈ ప్రాంత రవాణా, పర్యాటక రంగాలకు వెన్నెముకగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ వంటి భారీ పరిశ్రమలు సుమారు రూ. 1.5 లక్షల కోట్ల పెట్టుబడితో రావడం ఉత్తరాంధ్ర యువతకు వరం. సుమారు లక్ష మందికి పైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. విశాఖను ఐటీ హబ్‌గా మారుస్తూ గూగుల్, టీసీఎస్ వంటి సంస్థల రాకతో ఈ ప్రాంతం ఆర్థికంగా బలోపేతం అవుతుందని వివరించారు. రాష్ట్ర అభివృద్ధికి అండగా నిలుస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, అమరావతి సృష్టికర్త, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, కూటమి విజయంలో కీలక పాత్ర పోషించిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, అభివృద్ధి బాటలో అహర్నిశలు శ్రమిస్తున్న యువనేత నారా లోకేష్ కి కలిశెట్టి అప్పలనాయుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాజ్యసభ లో అమరావతి బిల్లు ప్రవేశ పెడుతున్న సందర్భంగా నారా లోకేష్ ప్రధాన మంత్రి ని, ఇతర కేంద్ర మంత్రులను కలుస్తున్న సందర్భంలో వారు అంతా లోకేష్ కృషికి అభినందనలు తెలియజేసారని అన్నారు. అమరావతి రాజధాని బిల్లు అంశం పై పార్లమెంట్ లో మాట్లాడే అవకాశం ఇచ్చిన ఉత్తరాంధ్ర ప్రజలకు ఉత్తరాంధ్ర బిడ్డగా కృతజ్ఞతలు తెలుపుతున్న అన్నారు. అమరావతి అనేది కేవలం ఒక ప్రాంతం కాదు, అది ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవం. గురువారం రాజధాని బిల్లు ఆమోదం పొందడం ద్వారా ఉత్తరాంధ్ర ప్రజల నమ్మకం గెలిచింది. ఒకే రాష్ట్రం - ఒకే రాజధాని అనే నినాదంతో అభివృద్ధి వికేంద్రీకరణ దిశగా మేము ముందుకు సాగుతాం." అని పేర్కొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## ఏపీ హైకోర్టు భారీ జాబ్ నోటిఫికేషన్

**విశాఖ సిటీ , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నిరుద్యోగులకు రాష్ట్ర హైకోర్టు వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా 78 అసిస్టెంట్స్, 50 డేటా ఎంట్రీ ఆపరేటర్స్, 20 ఆఫీస్ సబార్డినేట్, 44 టైపిస్ట్ ఖాళీలతోపాటు తదితర పోస్టులను రెగ్యూలర్ ప్రాతిపాదికన భర్తీ చేయనుంది. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి తేదీ ఏప్రిల్ 19 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. మొత్తం పోస్టుల సంఖ్య: 300

**ఖాళీల వివరాలు**

సీనియర్ సిస్టమ్ ఆఫీసర్: 01, సెక్షన్ ఆఫీసర్స్: 05, కంప్యూటర్ ఆపరేటర్: 31, అసిస్టెంట్ లైబ్రేరియన్: 01, లైబ్రేరియన్ గ్రేడ్–II: 01, యూడీ స్టెనో గ్రాఫర్: 07, అసిస్టెంట్: 78, ఎగ్జామినర్: 27, టైపిస్ట్: 44, కాపీయిస్ట్: 34, డేటా ఎంట్రీ ఆపరేటర్: 50, స్టెనో గ్రాఫర్: 01,ఆఫీస్ సబార్డినేట్: 20 పోస్టులను అనుసరించి సంబంధిత విభాగాల్లో గుర్తింపు పొందిన బోర్డు నుంచి 7వ తరగతి/డిగ్రీ/బీటెక్/లా డిగ్రీ/ఎమ్మెల్సీలో ఉత్తీర్ణతతోపాటు టైపింగ్ లేదా షార్ట్‌హ్యాండ్ వంటి టెక్నికల్ అర్హతలు ఉండాలి.ఎంపిక ప్రక్రియ కంప్యూటర్ ఆధారిత పరీక్ష(సీబీటీ), కొన్ని పోస్టులకు స్కిల్ టెస్ట్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతుంది. వయో పరిమితి: 01.01.2026 నాటికి 18 ఏళ్ల నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ/ఎస్టీ/బీసీ/ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదేళ్లు, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు పదేళ్ల వయో పరిమితి సడలింపు ఉంటుంది. దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా జరుగుతుంది దరఖాస్తు ప్రారంభం: 30.03.2026 దరఖాస్తు చివరి తేదీ: 19.04.2026. https://aphc.gov.in/docs/notification_1774248554_0.pdf ఏపీ హైకోర్టు రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ కోసం పైన పేర్కొన్న అడ్రస్‌కు క్లిక్ చేసి అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని హైకోర్టు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సార్ థాంక్స్

- జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరహా నర్సింగరావు



**మునగపాక , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** మండలంలో గల వాడ్రాపల్లి గ్రామంలో గత ఐదారు నెల నుండి మంచినీటి సరఫరా జరగగా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఎలమంచి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ కు ఫోన్ చేసిన వెంటనే తక్షణమే స్పందించి వాడ్రా పల్లి గ్రామానికి ఆర్డబ్ల్యూఎస్ అధికారులు రప్పించి వాటర్ సమస్యను తక్షణమే పరిష్కరించి నందుకు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కు మల్లవరహా నరసింగ రావు థాంక్స్ తెలిపారు.

ఫోన్ సమాచారం అందించిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్కు గ్రామం తరపున ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని నరసింగరావు తెలిపారు.

## నామవరంలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



**పాయకరావుపేట , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** పాయకరావుపేట మండలం నామవరంలో గురువారం పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరెడ్డి చిట్టిబాబు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చింతలపు ప్రదీప్,పట్టణ అధ్యక్షులు యాళ్ల వరహాల బాబు,రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి, మండల ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథ్, టీడీపి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కురందాసు శివ,గ్రామ శాఖ అధ్యక్షులు గొర్ల లక్ష్మీనారాయణ, ఈగల సూర్యనారాయణ,కొవిరి శీను,కొవిరి సూర్య, పల్లా బాబురావు,దార్ల భవాని,ఆర్ ఐ త్రినాథ్, వీఆర్ఓ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ను దెబ్బతీయడానికే మిట్టల్ స్టీల్ ప్లాంట్

- కేంద్రంతో కలిసి టీడీపీ దుర్మార్గం..దీక్షా శిబిరంలో అఖిలపక్ష సంఘాల నేతలు



**కంచరపాలెం , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** విశాఖ స్టీల్ ప్లాంట్ ను దెబ్బతీయడానికే నక్కపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంటుకు శంకుస్థాపన చేశారని, కేంద్రంతో కలిసి టీడీపీ ఈ దుర్మార్గానికి పాల్పడుతుందని అఖిలపక్ష సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కార్మిక, ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ఎం.జగ్గునాయుడు, వైస్ చైర్మన్ ఎం.మన్మధరావు, భోగవిల్లి నాగభూషణం ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన రిలే దీక్ష శిబిరం ఐదు ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా దొండపర్తి డిఆర్ఎం కార్యాలయం నుండి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం దీక్ష శిబిరంలో జరిగిన బహిరంగ సభలో ఎఐటియుసి జాతీయ ఉపాధ్యక్షుడు డి. ఆదినారాయణ మాట్లాడుతూ అన్ని కార్మిక సంఘాలు కలిసి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరక్కుండా ఐక్యంగా ఉద్యమిస్తున్నాయన్నారు. ఒకవైపు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాదని, మరో వైపు అడ్డదారిలో స్టీల్ ప్లాంట్ లోని ఒక్కొక్క విభాగాన్ని ప్రైవేటుపరం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేకుండా భూములు అమ్మకూడదని అద్దెకు ఇవ్వకూడదని, కాని 1100 ఎకరాల స్టీల్ ప్లాంట్ భూములను ఆదానికి అప్పగించారన్నారు. సిబిఐ, ఈడి, పోలీస్, తదితర



శాఖలను ఉపయోగించుకొని విశాఖను ఆదానికి అప్పగిస్తున్నారని దుయ్య బట్టారు. ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతో టిడిపి ప్రభుత్వం కలిసిపోయి స్టీల్ ప్లాంట్ విషయంలో దుర్మార్గంగా వ్యవహరిస్తుందన్నారు. మిట్టల్ స్టీల్ ప్లాంట్ వలన ఉద్యోగాలు వస్తాయని డబ్బా కొడుతూ, విశాఖ స్టీల్ ప్లాంటును అప్పగించడానికి కుట్ర చేస్తున్నారన్నారు. కార్పొరేట్ మిట్టల్ కంపెనీకి సొంత గనులు కేటాయించాలని కేంద్ర స్టీల్ శాఖ మంత్రిని కూటమి నేతలు కోరడం అత్యంత దుర్మార్గంగా అభివర్ణించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపి, సొంత గనులు కేటాయిస్తే లాభాల బాట పడుతుందని తెలిపారు.కార్యక్రమంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడు మంత్రి రాజశేఖర్, సి ఎఫ్ టి యు ఐ జాతీయ అధ్యక్షుడు ఎన్. కనకరావు, సీపీఎం మాజీ ఫ్లోర్ లీడర్ బి.గంగా రావు, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, జిల్లా కార్యదర్శి జి.ఎస్.జె. అచ్యుతావు, స్టీల్ ప్లాంట్ నాయకులు అయోధ్య రామ్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి కుమార్, జిల్లా అధ్యక్షుడు కె.ఎం శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ పి.వి.సురేష్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాణ్యతా లోపంతో పేట మెయిన్ రోడ్డు విస్తరణ పనులు

**పాయకరావుపేట , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** అధికారుల పర్యవేక్షణ లేకుండా నాణ్యత లోపంతో పాయకరావుపేట మెయిన్ రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నట్లు వైస్సార్ పార్టీ అనకాపల్లి జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా,వైసిపి పట్టణ అధ్యక్షులు ధనిశెట్టి బాబి,వైసీపీ నాయకులు జగతా శ్రీను గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు.. మెయిన్ రోడ్డు విస్తరణ పనులకు వినియోగిస్తున్న క్రషింగ్ బూడిదతో కలగలిసిన మెటీరియల్ ను విలేకరులకు చూపించారు. నాణ్యత లోపంతో వేస్తున్నారు మీరే చూడండి అంటూ ప్రత్యక్షంగా చూపించారు. అధికారుల పర్యవేక్షణ లేకుండా చేస్తున్నారన్నారు. మెయిన్ రోడ్డు విస్తరణకు తాము వ్యతిరేకం కాదని,పూర్తిగా నాణ్యత లోపంతో నిర్మాణం అవుతున్న మెయిన్ రోడ్డు,టిడిపి నాయకులు పర్యవేక్షణలో కాకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షణలో వేయాలని తెలిపారు.సిమెంట్ బూడిద



రోడ్డుకి వేసిన మెటీరియల్ తో తడపకుండా రోడ్డు పనులు ఇష్టానుసారంగా జరుగుతున్నాయన్నారు. దీర్ఘకాలికంగా ఉండవలసిన రోడ్డు అనతి కాలంలోనే శిధిలావస్థకు చేరుతుందన్నారు.విస్తరణ పనుల లో భాగంగా రోడ్డు తవ్వేసి మంచినీటి సరఫరా చేస్తే పైప్ లైన్లు పాడు చేసారన్నారు. దీంతో పేట పట్టణ ప్రజలు త్రాగు నీటి సమస్యను గత రెండు రోజులుగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.రోడ్డు కోసం తవ్విన మట్టి అనాథరైజ్డ్ లేఔట్లలో రోడ్లు కోసం వేస్తున్నారన్నారు. పాయకరావుపేటలో కొన్ని లేఅవుట్లు అనాధరైజుడు లే ఓట్లుగా గుర్తించారని అదే లేఔట్లలో రోడ్లు వేయడం ఏమిటని ప్రశ్నించారు. రోడ్లు వేసిన అనాథరైజ్డ్ లేఔట్లలో ఇళ్ల నిర్మాణానికి ప్లాన్ అప్రూవల్లు కూడా ఇవ్వాలని తెలిపారు. పుంత రోడ్లో కల్వర్టు పడిపోయి సుమారు 40 రోజులు అవుతున్నా పట్టించుకోకపోవడం వల్ల ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేసనకుర్తి సత్యనారాయణ,కొప్పిశెట్టి మోహన్,ఫిరాది రాజు,తుమ్మలపల్లి సతీష్,తులసి తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ డువ్వాడలో మానవ నాగరికతలో పదార్థ పరిశోధన పాత్రపై నిపుణుల ఉపన్యాసం

**గాజువాక , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఆటానమస్), దు వ్వాడ, లోని మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో, అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజినీర్స్ (ఏఎస్ఎంఈ) – ఆంధ్రప్రదేశ్ ఔ తెలంగాణ విభాగం మరియు విఐఐటీ స్టూడెంట్ సెక్షన్ సహకారంతో మానవ నాగరికతలో పదార్థ పరిశోధన పాత్రఅనే అంశం పై ఏప్రిల్ 2, 2026న నిపుణుల ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. కోదండ రామ్ మంగిపూడి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ భువనేశ్వర్‌లోని మినరల్స్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ హాజరై ఉపన్యాసం అందించారు.ఆయనకు సంస్థ యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. తన ప్రసంగంలో ఆయన మానవ నాగరికత అభివృద్ధిలో పదార్థాల ప్రాముఖ్య తను వివరిస్తూ, పురాతన కాలంలోని లోహ వినియోగం నుండి ఆధునిక మెటీరియల్స్ సైన్స్ వరకు జరిగిన పరిణామా లను విశదీక రించారు. అంతేకాకుండా, ఎయిరోస్పేస్, ఎనర్జీ, హెల్త్‌కేర్, మాన్యు ఫ్యాక్చరింగ్ వంటి రంగాల్లో పదార్థ




పరిశోధన కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. నానో టెక్నాలజీ, స్మార్ట్ మెటీరియల్స్, సస్టైనబుల్ డెవలప్మెంట్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రస్తుత పరిశోధనా ధోరణులు మరియు భవిష్యత్ అవకాశాలపై అవగాహన కల్పించడంలో ఎంతో ఉపయోగపడింది. అనంతరం నిర్వహించిన ప్రశ్నోత్తర కార్యక్రమం విద్యార్థులకు సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కల్పించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు, అలాగే విశిష్ట ఉపన్యాసం అందించినం దుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని డీన్ – ఇంటర్నేషనల్ స్టూడెంట్ అఫైర్స్ డా. సుశాంత్ కుమార్ సాహు సమన్వయం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. జె. సుధాకర్, రెక్టర్ డా. వి. మధుసూధనరావు, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతులు డా. రాంబాబు మరియు డా. వి. ఆర్. గంగూలి ముఖ్య అతిథిని సత్కరించి, ఆయన అందించిన విలువైన మార్గదర్శకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, విద్యార్థులు పరిశోధనాత్మక అభ్యాసం మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు.

## పట్టాదారు పాస్ పుస్తకాలు 48 మందికి పంపిణీ

**పెదబయలు , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** పెదబయలు మండలం బొండపల్లి పంచాయతీ పరిధిలో గల గొడ్డిపుట్టు గ్రామంలో లబ్ధిదారులు అర్హులకు 48 రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు రెవెన్యూ డివిజనల్ అధికారి లోకేశ్వరరావు ,తహశీల్దార్ , ముంజంగి త్రినాథ్, డిప్యూటీ తాసిల్దార్ వెంకటరమణ, ఎన్ఆర్ఐ పూర్ణయ్య, విఆర్ఓ నవీన్, వి. కొండయ్య మాజీ ఎంపీపీ , సర్పంచ్ మధ్య రాజు, ఎంపీటీసీ , రెవెన్యూ సిబ్బంది , పట్టదారులు ,



గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట ప్రజా సమస్యలపై సిపిఎం మహా ధర్నా

### సిపిఎం భారీ ఆందోళనలతో దద్దరిల్లిన కలెక్టరేట్

**అనకావల్లి ప్రతినిధి , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** జిల్లాలో ఉన్న భూ సమస్యలు, నిర్వాసితుల సమస్యలు, షుగర్ ఫ్యాక్టరీ తదితర సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో అనకాపల్లి కలెక్టరేట్ వద్ద గురువారం మహా ధర్నా చేపట్టారు. అనేక సమస్యలపై ప్రజలు వినతి పత్రాలతో నేరుగా ఈ ధర్నా కు హజరయ్యారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరరావు అధ్యక్షతన ఆందోళన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధి కేంద్ర కమిటీ సభ్యులు కె. లోకనాథం ప్రసంగించారు అనకాపల్లి జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతానన్న చంద్రబాబు మాటలకు చేతలకు ఎక్కడా పొంతన లేకుండా పోయిందని విమర్శించారు. పేదలు, గిరిజనులు, దళితులు, కార్మికుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగానే ఉన్నాయని దుయ్యబట్టారు. జిల్లాలో వివిధ ప్రాజెక్టులు, పరిశ్రమల పేరుతో బలవంతంగా భూసేకరణ చేయడంతో పాటు నిర్వాసితుల నోట్లో మట్టి కొట్టారని అన్నారు. సోలార్ ప్రాజెక్టు పేరుతో చీడికాడ మండలంలోనూ, సుజల స్రవంతి పేరుతో సబ్బవరం మండలంలోను, బుచ్చయ్యపేట, కోటపాడు వంటి ప్రాంతాల్లో ఎస్ ఈ జెడ్ పేరుతో బలవంత భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంటుందని అన్నారు. రాంబిల్లి మండలం పంచదార్ల లో దళితుల సాగులో ఉన్న భూములపై అధికార పార్టీ నేతలు జులుం ప్రదర్శిస్తున్నారన్నారు. తాము అధికారం లోకి వస్తే షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే ఉన్న గోవాడ సుగర్ ఫ్యాక్టరీని కూడా మూత పెట్టి కార్మికులకు, రైతులకు బకాయిలు ఇవ్వకుండా అన్యాయం చేస్తుందని అన్నారు. నాన్ షెడ్యూల్ గిరిజనుల సాగులో ఉన్న భూములను పెద్ద పెద్ద భూస్వాములు వేరే జిల్లాల వారు వచ్చి ఆక్రమిస్తుంటే ప్రభుత్వం కళ్ళు అప్పగించి చూస్తోందన్నారు. గిరిజనులు సాగులో ఉన్న భూములు కి



పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడం పోవడం దుర్మార్గమని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తానన్న హామీని నేటికీ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. గొలుగొండ, మాడుగుల, రావికవతం , దేవరాపల్లి ప్రాంతాల్లో గిరిజన గ్రామాలకు రోడ్లు లేక డోలిమోతలే మోస్తున్న ఈ ప్రభుత్వానికి చలనము లేకపోవడం అన్యాయమన్నారు. ఈ సమస్యలన్నిటిపై సిపిఎం ఈ మహా ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఈ సమస్యల పట్ల వెంటనే స్పందించకపోతే రాబోయే స్థానిక ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తానని చెబుతూ కార్పొరేట్, ప్రైవేట్ శక్తులకు వేలాదెకరాల భూములను దారత్తం చేయడంతో పాటు స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో పారిశ్రామికాది పతులకు ప్రజల ఆస్తులు, ప్రజాధనాన్ని దోచిపెడుతున్నారన్నారు. ఈ పరిశ్రమల వల్ల వస్తున్న కాలుష్యం పట్ల కనీసం గా ఈ ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని అచ్యుతాపురం, పరవాడ వంటి ప్రాంతాల్లో ప్రజలు కాలుష్య కోరల్లో మగ్గిపోతున్నరన్నారు. బొగ్గు లారీలు కాలుష్యం ప్రజల్ని పట్టి పీడిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శంకర్రావు, జి సత్యనారాయణ, అచ్చుతాపురం మండల కార్యదర్శి రొంగలి రాము, దేవరాపల్లి మండల కార్యదర్శి బి.టీ దొర, నర్సీపట్నం మండల నాయకులు అడిగర్ల రాజు, రాంబిల్లి మండల కార్యదర్శి జి దేముడు నాయుడు, ఎస్ రాయవరం మండల కార్యదర్శి ఎం. సత్యనారాయణ, రావికమతం మండల కార్యదర్శి కె గోవిందు, గోవాడ సుగర్ ఫ్యాక్టరీ యూనియన్ నాయకులు రామునాయుడు, సోలార్ ప్రాజెక్ట్ నిర్వాసితులు చీడికాడ నాయకులు మత్యరాజు, తదితరులు ప్రసంగించారు. వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల మహాధర్నా వద్ద కు వచ్చిన డిఆర్ఓ కు వినతి పత్రాలను అందజేశారు. ఈ సమస్యల్ని పరిశీలించి పరిష్కరించ గలిగిన సమస్యలన్నిటినీ వెంటనే పరిష్కరించాలని లేనట్లయితే భవిష్యత్తులో తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి.వి శ్రీనివాసరావు, అల్లు రాజు, గండి నాయనబాబు, కర్రి అప్పారావు, ఏ నరసింహామూర్తి, ఆర్ దేముడు నాయుడు, డి.డి వరలక్ష్మి, డి. శ్రీనివాసరావు, కె తాళయ్యబాబు, ఎస్.వి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంటులో అమోదం

- స్పీకర్ సిహెచ్ అయ్యన్నపాత్రుడు, జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత, జిల్లా కలెక్టర్ విజయ్ క్రిష్ణన్ హర్షం

**అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ రాజధాని గా అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలపడం పట్ల ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ లు హర్షం వ్యక్తం చేశారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్పీకర్‌చింతకాయల అయ్యన్నపాత్రుడు, జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, మాడుగుల ఎమ్మెల్యే



బండారు సత్యన్నారాయణమూర్తి, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్లు, వివిధ శాఖల జిల్లా అధికారుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అమరావతి రాజధాని బిల్లును పార్లమెంట్ ఉభయసభలు ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం శుభపరిణామని వారన్నారు. అమరావతి బిల్లు ఏకగ్రీవంగా లోక్ సభ, రాజ్యసభలలో ఆమోదం పొందడం ప్రజా విజయమని వారు పేర్కొన్నారు. గత ఐదేళ్లు ఎన్నో అవస్థలు ఎదురొడ్డి పోరాడిన అమరావతి రైతులకు ఈ విజయం అంకితమని వారన్నారు.

## ఏకవాణి చెరువులో ఉపాధి పనుల ప్రారంభం..గ్రామాభివృద్ధికి ముందడుగు

**మాకవరపాలెం, ఏప్రిల్ 02 (మనసులో మాట) :** గ్రామాభివృద్ధి మరియు ఉపాధి కల్పన లక్ష్యంగా మాకవరపాలెం మండలం మాకవరపాలెం గ్రామంలోని ఏకవాణి చెరువులో ఉపాధి హామీ పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమం ఎంపీడీవో, ఉప సర్పంచ్ .లాలం రాము. సూపర్ సర్పంచ్ . అల్లంపల్లి రమణ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఏకవాణి చెరువు గత కొంతకాలంగా పూడికతో నిండిపోవడంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయింది. దీంతో రైతులు, గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో చెరువును పునరుద్ధరించేందుకు ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టడం విశేషం. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, చెరువు అభివృద్ధి పనులు పూర్తి అయితే భూగర్భ జలాలు పెరుగుతాయని,



రైతులకు సాగునీరు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అలాగే గ్రామ ప్రజలకు ఉపాధి కల్పించడం ద్వారా వారి ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని అన్నారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. పనులు నాణ్యతగా, వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఉపాధి కూలీలు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

**రంపచోడవరం , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** పోలవరం జిల్లా రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. రంజాన్ సెలవు కారణంగా వాయిదా పడిన ఇంగ్లీష్ పరీక్ష గురువారం నిర్వహించారు. ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు జరిగాయి.. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. రంపచోడవరం చింతూరు రెండు డివిజన్లోనూ 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, విద్యార్థు



లందరూ పరీక్షలు బాగా రాసినట్లు విద్యా శాఖ అధికారులు తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఉత్తీర్ణతా శాతం మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## వెనుకబడిన తరగతుల గణన కోసం "డెడికేటెడ్ కమిషన్" నోటిఫికేషన్ విడుదల

**జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి**



**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 :** రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల సామాజిక, ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం నియమించిన "డెడికేటెడ్ కమిషన్" తాజాగా అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా అధ్యక్షతన ఏర్పాటైన ఈ కమిషన్, స్థానిక సంస్థల్లో బి.సి. రిజర్వేషన్ల ఖరారు కోసం సుప్రీంకోర్టు సూచించిన "ట్రిపుల్ టెస్ట్" నిబంధనలకు అనుగుణంగా అధ్యయనం చేపట్టనుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వెనుకబడిన వర్గాల వ్యాప్తి, వారి వెనుకబాటుతనంపై కమిషన్ లోతైన 'ఎంపిరికల్ ఎంక్వైరీ' నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఈ విషయంపై అవగాహన, ఆసక్తి కలిగిన వ్యక్తులు, సంఘాలు తమ వద్ద ఉన్న వాస్తవ సమాచారం, గణాంకాలు మరియు వినతిపత్రాలను కమిషన్ కు సమర్పించవచ్చన్నారు. వినతి పత్రాలను ఏప్రిల్ 30 లోగా అందజేయాల్సి ఉంటుందని చెప్పారు. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా డెడికేటెడ్ కమిషన్ కార్యాలయం, డైరెక్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయం, 1వ అంతస్తు, కోనేరు లక్ష్మయ్య వీధి, మొఘల్‌రాజపురం, విజయవాడ -- 520010 చిరునామాకు లేదా apbcdedicatedcommission2026@gmail.com కు కూడా పంపవచ్చని సూచించారు. అలాగే కార్యాలయ పనిదినాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల మధ్య నేరుగా అందజేయవచ్చని, అయితే వినతులు సమర్పించా లనుకునే వారు కమిషన్ కార్యదర్శి (ఫోన్: 90104 00500) లేదా సంబంధిత అధికారిని (ఫోన్: 79893 44521) సంప్రదించి ముందుగా కమిషన్ సెక్రటరీ డి.చంద్రశేఖర్ రాజు అపాయింట్‌మెంట్ తీసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## పిడుగుపాటుకు గురై ఇద్దరు గిరిజనులకు గాయాలు





**డుంబ్రిగుడ , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** మండలంలోని లైగండ పంచాయతీ సిందిపుట్టు గ్రామంలో గురువారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఆ గ్రామానికి ఇద్దరు గిరిజనులు పశువుల మేతకు వెళ్లిన క్రమంలో ఒక్కసారిగా పిడుగు పడింది. ఈ సంఘటనలో సిందిపుట్టు గ్రామానికి చెందిన కిల్లో ధనుర్దాయ్, గొల్లోరి నబోనతోపాటు దుక్కి పశువులపై పిడుగు పడింది ఆయా గిరిజనులు పిడుగుపాటుకు గురై గాయాలతో కొట్టుమిట్టాడుతుండగా సంఘటన స్థలంలో దుక్కి పశువు అక్కడిక్కడే మృతి చెందింది. క్షతగాత్రులను డుంబ్రిగుడ పీహెచ్సీకు బాధిత కుటుంబీకులు తరలించగా, ప్రథమ చికిత్స అనంతరం పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై స్థానిక విఆర్వో లక్ష్మి నివేదికను తహసీల్దార్ త్రివేణికి పంపించారు.

### అమరావతికి చట్ట భద్రత కల్పించడంతో దీపాల వెలుగులు మహిళలు ఆనంద ఉత్సవాలు



**మునగపాక , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి లోక్సభలోను, రాజ్యసభలోనూ చట్ట భద్రత కల్పిస్తూ తీర్మానం ఆమోదించడం ఎంతో అభినందనీయమని జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు ఆధ్వర్యంలో మహిళలంతా దీపాల వెలుగులో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇక ఆంధ్రప్రదేశ్ కు శాశ్వత రాజధాని అమరావతి అని దీనికి విశేషంగా కృషి చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు మహిళలంతా అభినందనలతో హర్షాతిరేకాలువ్యక్తం చేశారు

## రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ



**రంపచోడవరం , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** పోలవరం జిల్లాలోని మీ భూమి మీ హక్కు ద్వారా రీ సర్వే అయిన భూముల రైతులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాజముద్రతో పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని పోలవరం జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. గురువారం రంపచోడవరం మండలం బూసిగూడెం పంచాయతీలోని కొత్త పాకలు గ్రామ గిరిజన రైతులకు మీ భూమి- మీ హక్కు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రాజముద్ర తో పట్టాల పంపిణీ కార్యక్రమానికి పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ మాట్లాడుతూ మీ భూమి - మీ హక్కు ద్వారా రీ సర్వే అయిన ప్రతి రైతుకు రాజముద్రతో పట్టాలు ప్రతినెల పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. కొత్త పాకలు గ్రామంలోని 23 మంది గిరిజన రైతులకు మీ భూమి- మీ హక్కు ద్వారా కొత్త పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. రీ సర్వే కాని భూములు వేగవంతముగా రీ సర్వే చేసి కొత్త పట్టాలు గిరిజన రైతులకు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మీ భూమి- మీ హక్కు ద్వారా రీ సర్వే అయిన భూములకు ఎప్పటికప్పుడు అప్లోడ్ చేసి కొత్త పట్టాలు అందించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పి.బాలాజీ వీఆర్వో ఎస్.వెంకట్ రెడ్డి, సర్పంచ్ పల్లాల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి రాజధానిగా ఆమోద ముద్ర వేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్న అధికారులు



**మునగపాక , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** మునగపాక మండలం లో వెలుగు ఆఫీస్ ఏపిఎం బాలరాజు అద్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కి శాశ్వత రాజధాని కి లోక్ సభలో మరియు రాజ్యసభలో అమరావతికి బిల్లు ఆమట్టదం పొందిన కారణంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు , ప్రతి వద్ద జ్యోతి వెలిగించి, ప్రతి ఇంటిముందు రంగవల్లికలు వేసి జై అమారావతి నినాదాలతో మహిళాలు ర్యాలీలు చేయడం జరిగింది, ప్రతి ఒక్కరు ఈ సంతోషకర సంబరాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉషారణి , ఎంపీడీఓ ఆఫీస్ సిబ్బంది, వెలుగు సిబ్బంది సీసీలు మట్టది నాయుడు, , శ్రీను, వేణు, అనురాధ, అకౌంటెంట్ వెంకటలక్ష్మి, త్రివేణి, మరియు గ్రామ సంఘాల నుండి వివో ఏ లు పాల్గొనడం జరిగింది.

## రాజధానిగా అమరావతినే అంటూ చట్ట భద్రత కల్పించిన అధినేతలకు అభిందనలు



**జియ్యమ్మవలస , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** ఏక వాక్య తీర్మానం తో అమరావతి రాజధాని బిల్లును మన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సహకారం తో పార్లమెంట్ లో ఆమోదం లభించేటట్లు వ్యవహరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, లోకేష్ బాబు కు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు హృదయ పూర్వక అభినందనలని టిడిపి సీనియర్ నాయకులు, రావివలస ఎం.పి.టీ.సి కోట భరత్ తెలిపారు. రాజధాని లేని రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేసిన తరువాత అసెంబ్లీ సాక్షిగా అమరావతి ని నిర్ణయం చేసారన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారని అన్నారు. వైసీపీ అనే భూతం మన రాష్ట్రాన్ని గత 5సంవత్సరాలు నాశనం చేసి అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించందని, 3రాజధానులని భ్రమింపజే చి చివరకు రాజధాని లేని ఏకైక రాష్ట్రము గా దేశ ప్రజల ముందు,గత వైసీపీ ప్రభుత్వం అవమాన పర్చిందన్నారు. చంద్రబాబు ప్రతిపాధించిన అమరావతి రాజదాని విషయం భ్రష్టుపట్టించి, మహిళా రైతులని చూడకుండా,పెయిడ్ ఆర్టిస్టులను రెచ్చగొట్టి,చాలా రకంగా అవమానపరిచి, మానసికము గా శారీరకముగా హింసించిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. రాష్ట్ర ప్రజల దృష్టిలో ద్రోహులుగా గుర్తింపబడి చివరికి అదే ప్రజాగ్రహానికి గురై కనీసం ప్రతిపక్ష హోదా కుడా లేక 11 ఎం.ఎల్.ఏ సీట్లు కు పరిమితం అయ్యారని అన్నారు. విజనరీ లీడర్ ముఖ్యమంత్రి వర్యులు ఒక అడుగు ముందుకు వేసి అసెంబ్లీ లో ఏక వాక్య తీర్మానం తో అమరావతి రాజధాని బిల్లుకు ఆమోదం పొంది, అక్కడితో ఆగక ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సహకారం తో పార్ల మెంట్ లో సహితం ఆమోదం పొందినట్లు చేశా రన్నారు. రాజధాని అమారవతే అంటూ చట్టభద్రత కల్పించడం చిన్న విషయం కాదని ,భవిష్యత్ లో ఏ దుష్ట శక్తులు ఏమీ చేయకుండా జాగ్రత్త వహించారన్నారు. ఈ చరిత్ర సృష్టించడం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒకే లక్ష్యం వైపు పయనించి సాధించి రాష్ట్ర ప్రజలకు ఐక్యత ఉన్నట్లు చూపుతూ ప్రతిపక్షాలకి దడ పుట్టించారని అన్నారు.

## అమరావతి పేరుకు మద్దతుగా దీపాలతో సంఘీభావం



**మాకవరపాలెం , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** విజయవాడ లో మన రాజధాని అమరావతి పేరుతో బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గ్రామాల్లో దీపాలతో సంఘీభావం తెలపాలని ఇచ్చిన పిలుపుకు స్పందిస్తూ మాకవరపాలెం మండలం తామరం గ్రామ ప్రజలు ఈరోజు ఘనంగా స్పందించారు. గ్రామంలో సాయంత్రం వేళ ప్రజలు దీపాలు వెలిగించి అమరావతి రాజధానికి మద్దతు తెలుపుతూ ఐక్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్ని తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు కోసూరు శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కోసూరు శ్రీను మాట్లాడుతూ, అమరావతి మన ఆంధ్రప్రదేశ్ గౌరవానికి ప్రతీక అని, దాని అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా నిలబడాలని అన్నారు. ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ, పార్టీ పట్ల అంకితభావంతో సేవలు అందిస్తున్న నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరావతి రాజధానికి తమ మద్దతును తెలియజేశారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా, ఐక్యభావాన్ని ప్రతిబింబించేలా కొనసాగింది.

## అమరావతి రాజధానిని చట్టపరిధి రావడంతో గరుగుబిల్లి టిడిపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**జియ్యమ్మవలస , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** కురుపాం నియోజకవర్గం గరుగుబిల్లి మండలం ఎర్రనగుడి జంక్షన్ వద్ద ముఖ్యమంత్రివర్యులు మరియు కురుపాం శాసన సభ్యురాలు తోయక జగదీశ్వరి ఆదేశాల మేరకు మన ఆంధ్రుల రాజధాని, ప్రజా రాజధాని అమరావతి ని ఈరోజు మన పార్లమెంట్లో చట్టబద్రత కల్పించడం సందర్భంగా దీపాలు వెలిగించే కార్యక్రమం మరియు బైక్ ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో గరుగుబిల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరడాన నారాయణస్వామి, మాజీ జిల్లా వైస్ చైర్మన్ మరడాన తవిటి నాయుడు, గరుగుబిల్లి పిఎసిఎస్ అధ్యక్షులు పెద్దింటి పూర్ణచంద్రరావు, నీటి సంఘం ఉపాధ్యక్షులు కండైన బలరాం నాయుడు గరుగుబిల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ గులిపల్లి శంకర్రావు, బోను ధనుంజయ నాయుడు యూనిట్ ఇంచార్జ్ సివ్వాలా శంకర్రావు మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొనడం జరిగింది.




## పకడ్బందీ గా వేసవి కార్యచరణ ప్రణాళిక అమలు చెయ్యాలి

- సమీష్టి కృషి తో జిల్లాను అభివృద్ధి పధంలో ముందుకు తీసుకువెళ్దాం
- జిల్లాకు మంజూరైన అభివృద్ధి, నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసేబాధ్యత అధికారులపై ఉంది
- జిల్లా సమీక్ష కమిటీ (డిఆర్ సి) సమావేశంలో జిల్లా ఇంచార్జి మంత్రి, మంత్రి కొల్లు రవీంద్ర, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత

**అనకావల్లి ప్రతినిధి , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** వేసవి దృష్ట్యా జిల్లా లో త్రాగు నీరు సమస్య లేకుండా పకడ్బందీ గా వేసవి కార్యాచరణ ప్రణాళిక అమలు చెయ్యాలని జిల్లా ఇంచార్జి మంత్రి, మరియు రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సమీక్షా కమిటీ ( డి ఆర్ సి ) సమావేశం జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షతన జరిగింది. త్రాగు నీరు, ఎల్ నినో, విద్యుత్, రహదారుల, మున్సిపాల్ శాఖల పై ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణ మూర్తి, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా లతో కలిసి ఇంచార్జి మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా జిల్లాలో త్రాగు నీరు సమస్య లేకుండా పక్క ప్రణాళిక తో అమలు చెయ్యాలన్నారు. జిల్లాలో కనీసం ఒక్క గ్రామం లో కూడ త్రాగు నీటి కొరత రాకుండా చర్యలు తీసుకువాలన్నారు. ఎల్ నినో ప్రభావం మన జిల్లాలో ఉంటుంది గనుక సంబందించిన శాఖ ల వారు ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లా అదికారు లందరు సమన్వయం చేసుకొని స్వర్ణంధ్ర 2047 లక్ష్య సాధనకై కృషి చెయ్యాలన్నారు. ఇటీవల నక్కపల్లి లో అర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అభినంద నీయమన్నారు. కార్యక్రమాన్ని ఘన విజయం చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు అందరికీ ధన్యవాదాలన్నారు. బడ్జెట్ ఔట్ రీచ్ కార్యక్రమంలో చర్చించిన మేరకు అవగాహన కల్పించండి. రాష్ట్రాన్ని 2047 లక్ష్యంతో పాలన సాగిస్తున్నామన్నారు. అధికారులు కూడా బాగా పని చేయాలి, ప్రజాప్రతినిధులతో కలిసి అధికారులు పని చేయాలి. పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్ర తలసారి ఆదాయం తక్కువ ఉందన్నారు. తలసారి ఆదాయం లో అనకాపల్లి జిల్లా మరింత వెనుకబడి ఉందన్నారు. జిల్లాకు మంజూరైన అభివృద్ధి, నిర్మాణ పనులను నిర్దేశించిన సమయంలో పూర్తి చేసి, వినియోగంలోకి తీసురావాల న్నారు. జిల్లాలో రోడ్ల నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. జిల్లాను వ్యవసాయ రంగం తోపాటు పారిశ్రామికంగా కూడా అభివృద్ధి బాటలో నిలిపే విధంగా నియోజకవర్గ స్థాయిలో పారిశ్రామిక పార్క్ లు ఏర్పాటు చేసి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలతో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం ప్రతీ మండలంలోనూ అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించేందుకు ల్యాండ్ బ్యాంకు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు రాష్ట్రాభివృద్ధి కోసం ఎంతో శ్రమిస్తున్నారన్నారు. సమీష్టి కృషితో అభివృద్ధి పధంలో అనకాపల్లి జిల్లాను అన్నిరంగాల్లో ముందుంచేందుకు తాము శాయశక్తులా కృషి చేస్తున్నామన్నారు. రైతాంగానికి మేలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పారిశ్రామిక రంగ అభివృద్ధికి కూడా సమిష్టి కృషి చేస్తామన్నారు. పేదప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ముఖ్యంగా వేసవి దృష్ట్యా త్రాగునీరు, రోడ్లు, మౌలిక సదుపాయాలు వంటి సమస్యలను పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్, జిల్లా రెవెన్యూ అధికారి సత్యన్నారాయణరావు, సీపీవో జి. రామారావు, నర్సీపట్నం,అనకాపల్లి ఆర్డీఓలు వివి రమణ, షేక్ అయిషా, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్లు, డి సి ఎం ఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి శ్రేణుల సంబరాలు



**మల్కాపురం , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అమరావతి రాజధానిగా చట్ట బద్ధత కల్పిస్తూ పార్లమెంట్ ఉభయ సభల్లో తీర్మానం చేయడంతో పాటు అన్ని పార్టీలు మద్దతుహా పలకడంతో ఒక్క( వైసీపీ తప్ప) అమరావతి రాజధానిగా చిక్కుముడి వీడినట్లు అయింది. దీనిలో భాగంగానే విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతంలో నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు తో పాటు కూటమి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ముందుగా గోపాలపట్నం నుంచి బైక్ ర్యాలీతో ప్రారంభమై 59 వ వార్డు పరిధి జింక్ గేటు వద్ద నుంచి శ్రీహరిపురం మీదుగా మల్కాపురం వరకు వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తూ పటాసులు కాలుస్తూ జై చంద్రబాబు, జై తెలుగుదేశం,హొ జై జై అమరావతి అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం లో వైయస్ జగన్మోహన్ రెడ్డి రాజధానిని మూడుముక్కలాటగా నాటకాలు ఆడుతూ రాజధాని పూర్తిగా నిర్వీర్యం చేశారని, ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ఢిల్లీ పెద్దలతో చర్చలు జరిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతి నీ ప్రకటిస్తూ 29 వేల మంది రైతుల ఆశయ సాధనకు ఈరోజు ఒక రూపం వచ్చిందని, చంద్రబాబు నాయుడు దార్శిని కత, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తోడ్పాటు ఈ రెండిటి తో రాజధానికి ఊపిరి పోసారని, ఆయన అంటూ ఈ విజయం చారిత్రాత్మక విజయం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులతో పాటు పలువురు కార్యకర్తలు స్థానికులు పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమరావతి పేరుకు మద్దతుగా దీపాలతో సంఘీభావం



**మాకవరపాలెం , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** విజయవాడలో మన రాజధాని అమరావతి పేరుతో బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గ్రామాల్లో దీపాలతో సంఘీభావం తెలపాలని ఇచ్చిన పిలుపుకు స్పందిస్తూ మాకవరపాలెం మండలం తామరం గ్రామ ప్రజలు ఈరోజు ఘనంగా స్పందించారు. గ్రామంలో సాయంత్రం వేళ ప్రజలు దీపాలు వెలిగించి అమరావతి రాజధానికి మద్దతు తెలుపుతూ ఐక్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కోసూరు శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కోసూరు శ్రీను మాట్లాడుతూ, అమరావతి మన ఆంధ్రప్రదేశ్ గౌరవానికి ప్రతీక అని, దాని అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా నిలబడాలని అన్నారు. ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ, పార్టీ పట్ల అంకితభావంతో సేవలు అందిస్తున్న నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరావతి రాజధానికి తమ మద్దతును తెలియజేశారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా, ఐక్యభావాన్ని ప్రతిబింబించేలా కొనసాగింది.

## అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి



**మునగపాక , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** మండలంలోని కుంచవాన్ని పాలెం గ్రామంలో పుచ్చ పారిపల్లి ఏ పారునాయుడు అనే వ్యక్తి, వయస్సు 38, ఎస్సీ కులం , ఉదయం లేచేసరికి మరణించాడని వారి కుటుంబ సభ్యులు తెలియజేయగా వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మొత్తం పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి హాస్పిటల్ కి తరలించడమైనది. అదేవిధంగా కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేయడమైనది, అదేవిధంగా ఈరోజు పోస్టుమార్టం నిర్వహించడం జరిగింది, ఈ కేసుకి సంబంధించి తదుపరి దర్యాప్తు విషయాలను తెలియజేయబడతాయని మునగపాక ఎస్ ఐ పి ప్రసాద్ రావు తెలిపారు.

## ఈ ఫోటోలోని వ్యక్తి కనిపించడం లేదు



**అరకులోయ , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం లోని కొత్తబల్లుగూడ గ్రామానికి చెందిన స్వాభి అప్పన్న (49) అనే గిరిజనుడు గత రెండు రోజులుగా కనిపించకపోవడంతో అతని కుటుంబ సభ్యులు ముమ్మరముగా గాలిస్తున్నారు. చివరికి స్వాభి అప్పన్న ఆచూకీ తెలియక పోయడంతో ఆయన కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. ఈ సందర్భంగా స్వాభి అప్పన్న కుమార్తె ప్రియాంక మాట్లాడుతూ తన తండ్రి మార్చి 31వ తేదీ నుండి కనిపించడం లేదని, అతని ఆచూకీ కోసం గాలించినా ఫలితం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించినట్లు చెప్పారు. అయితే అదే రోజు రాత్రి మైదాన ప్రాంతం శృంగవరపు కోట లో విశాఖపట్నం వెళుతున్న బస్సులో కనిపించినట్లు సమాచారం అందడంతో ఆ ప్రాంతమంతా తన తండ్రి ఆచూకీ కోసం గాలించామన్నారు. తన తండ్రి స్వాభి అప్పన్న ఆచూకీ ఎవరికైనా తెలిస్తే ఈ ఫోన్ నెంబర్ (75691 61018) నుసంప్రదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు

## నేటి నుంచే అధికారుల చేతుల్లోకి పంచాయతీలు



**చింతపల్లి , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** చింతపల్లి మండలంలో గ్రామ పంచాయతీల పరిపాలనలో కీలక మార్పు చోటుచేసుకుంది. సర్పంచుల పదవీకాలం నేటితో అధికారికంగా ముగియడంతో, మండలంలోని మొత్తం 17 గ్రామ పంచాయతీల పరిపాలన బాధ్యతలు నేటి నుంచే ప్రభుత్వ అధికారుల చేతుల్లోకి మారాయి. కొత్త ఎన్నికలు జరిగే వరకు ఈ వ్యవస్థ కొనసాగనుంది. ఇప్పటి వరకు గ్రామాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండిన ప్రజాప్రతినిధుల స్థానంలో ఇకపై అధికారులు కీలక పాత్ర పోషించనున్నారు. గ్రామాల్లో రోజువారీ పరిపాలన బాధ్యతలను పంచాయతీ కార్యదర్శులు నిర్వహించగా, మొత్తం వ్యవస్థపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి పర్యవేక్షణ కొనసాగనుంది. అవసరాన్ని బట్టి రెవెన్యూ, జిల్లా స్థాయి అధికారులు కూడా పర్యవేక్షణలో భాగమవుతారు. గ్రామాల్లో ప్రజలకు అందే ప్రాథమిక సేవలు ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్లు, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ద్వారా రేషన్ సరఫరా, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, గ్రామ శుభ్రత కార్యక్రమాలు, వివిధ సంక్షేమ పథకాల అమలు యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు. అయితే ప్రజాప్రతినిధులు లేకపోవడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల వేగంపై ప్రభావం పడే అవకాశముందని స్థానికంగా చర్చ జరుగుతోంది. కొత్త రహదారులు, డ్రైనేజీలు, భవనాల నిర్మాణం వంటి అభివృద్ధి పనులకు అనుమతులు, నిధుల మంజూరు వంటి అంశాల్లో కొంత ఆలస్యం ఏర్పడే అవకాశముందని భావిస్తున్నారు. ముఖ్య నిర్ణయాలు తీసుకునే అధికారాలు పరిమితమవుతాయి కాబట్టి, పెద్ద ప్రాజెక్టులు తాత్కాలికంగా నిలిచిపోయే పరిస్థితి తలెత్తవచ్చు. ఇక గ్రామ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నేరుగా అధికారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పంచాయతీ కార్యాలయాల వద్ద సమస్యల స్వీకరణ, వినతిపత్రాల సమర్పణ వంటి ప్రక్రియలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో తాగునీటి కొరత, అంతర్గత రహదారుల సమస్యలు, పారిశుద్ధ్య లోపాలపై ప్రజలు అధికారులకు ఫిర్యాదులు అందజేస్తున్నట్లు సమాచారం. మరోవైపు, పరిపాలన సజావుగా సాగేందుకు ప్రభుత్వం అవసరమైతే కొన్ని పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించే అవకాశమూ ఉందని అధికార వర్గాలు సూచిస్తున్నా యి. అధికారులు బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో గ్రామాల్లో పరిపాలన పారదర్శకంగా, సమర్థవంతం గా సాగేందుకు చర్యలు తీసుకుంటామని చెబు తున్నారు. సర్పంచుల పదవీకాలం ముగియడం నేపథ్యంలో గ్రామస్థాయిలో రాజకీయ చర్చలు కూడా వేగం పుంజుకుంటున్నాయి. త్వరలోనే గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఎన్నికలు ప్రకటించిన వెంటనే గ్రామాల్లో రాజకీయ కార్యకలాపాలు ఉత్సాహంగా సాగనున్నాయి. మొత్తంగా, చింతపల్లి మండలంలోని 17 గ్రామ పంచా యతీల్లో ప్రజాప్రతినిధుల స్థానంలో అధికారుల ఆధ్వర్యం లో పరిపాలన ప్రారంభమైన ఈ పరిస్థితి, గ్రామాల అభివృద్ధి, ప్రజా సేవల అమలుపై ఎలాంటి ప్రభావం చూపుతుందో అనేది రానున్న రోజుల్లో తేలనుంది.

# రైతుల పోరాటం గెలిచింది.. అమరావతి శాశ్వతంగా నిలిచింది

- పార్లమెంటులో అమరావతి బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం హర్షణీయం
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో అమరావతి ప్రపంచ స్థాయి నగరంగా విరాజిల్లుతుంది
- మావిగన్ జగన్ రెడ్డి కి దేశం పారాగన్ బుద్ధి చెప్పింది
- అనకాపల్లి జనసేన కార్యాలయం నుంచి మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** పార్లమెంటు ఉభయ సభలు అమరావతి బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం రాష్ట్ర ప్రజలు, రైతుల విజయం అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గురువారం అనకాపల్లి పట్టణంలోని జనసేన కార్యాలయం నుంచి మహిళలు, యువత ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఆంధ్రుల కల అమరావతి కి చట్టబద్ధత రావడం పట్ల రాష్ట్ర ప్రజలంతా పండుగ చేసుకుంటున్నారు. ప్రధానంగా అమరావతి ఉద్యమాన్ని ముందుండి నడిపించిన మహిళలకు ధన్యవాదాలు. రాష్ట్రాన్ని విడగొట్టి రాజధాని కూడా లేని పరిస్థితుల్లో శివరామకృష్ణన్ కమిషన్ నివేదిక మేరకు విజయవాడ, గుంటూరు మధ్య అమరావతిని రాజధానిగా ప్రకటించాం. చంద్రబాబు పై నమ్మకంతో 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాల భూములిచ్చారు. దేశ వ్యాప్తంగా పుణ్య నదుల నుంచి నీరు, పుణ్యక్షేత్రాల నుంచి మట్టి తీసుకొచ్చి ప్రధానమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసాం. ఢిల్లీని మించిన రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దామని ఆనాడు హామీ ఇచ్చాం. అందుకు అనుగుణంగా సచివాలయం అసెంబ్లీ హైకోర్టు సహా అనేక భవనాలను నిర్మించాం. ఫేక్ హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి మూడు రాజధానుల పేరుతో అమరావతిని నాశనం చేయాలను కున్నాడు. సౌత్ ఆఫ్రికా మోడల్ అంటూ వైజాగ్, అమరావతి, కర్నూలు లో మూడు రాజధానులు ఏర్పాటు చేస్తానని దగా చేశాడు. ఐదేళ్లు అమరావతిలో రైతుల్ని హింసించాడు. దేవాలయాలకు వెళ్ళే మహిళా రైతులని అవమానించాడు. బూటు కాళ్ళతో మహిళల పొత్తికడుపులో తన్నించాడు.



అమరావతి రాజధాని అని కోర్టులు తేల్చి చెప్పినా వినకుండా మూర్ఖంగా ప్రవర్తించాడు. 2024 ఎన్నికల్లో ప్రజలంతా ఏకమై జగన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పి అమరావతి రాజధాని అని నినదించారు. 151 నుండి 11 కి పడేశారు. తాజాగా అమరావతిపై అసెంబ్లీలో తీర్మానానికి కూడా ఎగ్గొట్టాడు. ఈరోజు పార్లమెంటులో తీర్మానం పెడితే వైసీపీ ఎంపీలతో వాకౌట్ చేయించాడు. అమరావతి అంటే జగన్ రెడ్డికి ఎందుకింత కడుపు మంట. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిని వికేంద్రీకరిస్తోంది. ఉత్తరాంధ్రలో అర్సలామెట్టల్ స్టీల్ ప్లాంట్, గూగుల్ లాంటి ప్రఖ్యాత కంపెనీలను తీసుకొస్తున్నాం. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్, రాయలసీమలో ఎలక్ట్రానిక్స్ క్లస్టర్, హార్టికల్చర్ అభివృద్ధి చేస్తున్నాం. ఐదేళ్లు అమరావతిపై కాల కూట విషం చిమ్మిన జగన్.. నిన్న మావిగన్ అనే కొత్త పేరు చెప్పాడు. మొన్నటి వరకు మూడు రాజధానులు అన్నాడు. ఇప్పుడు మావిగన్ అంటున్నాడు. పిచ్చి మందు పేరు మావిగన్ అయ్యుండచ్చు. అందుకే జగన్ రెడ్డికి ఆ పేరు గుర్తొచ్చి చెప్తున్నాడు. రాష్ట్ర అభివృద్ధి పట్ల విషం చిమ్ముతున్న జగన్ రెడ్డికి వారి పార్టీకి రాష్ట్రంలో పుట్టగతులు ఉండవు. రాబోయే 25 సంవత్సరాలు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వమే ఉంటుందని మంత్రి కొల్లు రవీంద్ర ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు బత్తుల తాతయ్య బాబు, పీలా గోవింద సత్యనారాయణ, మళ్ల సురేంద్ర, కోట్ని బాలాజీ, పి.వి.జి.కుమార్, మాజీ ఎమ్మెల్సీ బుద్దా నాగ జగదీష్, బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారంపూడి పరమేశ్, బీజేపీ నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు భీమరశెట్టి రాంకీ తదితర నాయకులు కార్యకర్తల భారీగా పాల్గొన్నారు.



## అమరావతి చట్టబద్ధతపై హుకుంపేటలో సంబరాలు

**హుకుంపేట , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** అమరావతి బిల్లుకు చట్టబద్ధత లభించిన నేపథ్యంలో మండల కేంద్రంలో టీడీపీ నాయకులు సంబరాలు నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు శతక బొంజు బాబు ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ పార్లమెంటు కోశాధికారి వంతల నాగేశ్వరరావు మాట్లాడుతూ, అమరావతి రాజధానికి మద్దతుగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పార్లమెంటు ఆమోదం



తో అమరావతి బిల్లుకు చట్టబద్ధత రావడం ఆనందకరమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో ఇది సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో అరకు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఎస్. సూర్యకాంతం, టీఎన్ఎస్ఎఫ్ అరకు పార్లమెంట్ అధ్యక్షుడు పిట్టబోయిన శంకర్, ఎంపీటీసీ కొమ్మ రమ్మ, మండల ఉపాధ్యక్షుడు లక్కే నాగేశ్వరరావుమజ్జి జనసేన నాయకులు,సురేష్,గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## అనకాపల్లి గౌరీ గ్రంధాలయం కు వర్తక సంఘం 2,39,000 రూపాయలు చెక్కు

- ఆ సంఘ కార్యదర్శి కొణతాల లక్ష్మీనారాయణ చే చెక్కు అందజేత



**అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** అనకాపల్లి శ్రీ గౌరీ గ్రంథాలయం కు గురువారం అనకాపల్లి వర్తక సంఘం ధర్మం నిధుల నుంచి 2,39,000 వేల రూపాయల చెక్కును అనకాపల్లి వర్తక సంఘం కార్యదర్శి కొణతాల లక్ష్మీనారాయణ (పెదబాబు )చేతుల మీదగా గ్రంథాలయ పాలకవర్గ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో గౌరీ గ్రంథాలయ కమిటీ అధ్యక్షులు బుద్ద రమణాజీ, ఉపాధ్యక్షులు దాడి వీరునాయుడు, రెండో ఉపాధ్యక్షులు యల్లపు శ్రీను, కన్వీనర్ బొడ్డేడ అప్పారావు, కోశాధికారి ఆడారి రామకృష్ణారావు, సహాయ కార్యదర్శి బుద్ద జోగినాయుడు, కాండ్రేగుల నూకరాజు, గ్రంథాలయం కమిటీ సభ్యులు శరగడం జగదీష్, కాండ్రేగుల జగదీష్, కర్రి శివ వెంకట సత్యనారాయణ, మల్ల సురేష్, శ్రీ గౌరీ సంఘం కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి చట్ట పరమైన బిల్లుకు ఉభయ సభల్లో ఆమోదం

- హర్షం వ్యక్తం చేస్తూ కాకడాలతో ర్యాలీ

చేసిన ఎమ్మెల్యే నాగ మాధవి, కర్రోతు బంగార్రాజు, కంది చంద్రశేఖర్ రావు

**నెల్లిమర్ల , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి కి చట్టపరమైన భరోసా కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టసవరణ బిల్లుకు ఉభయసభల్లో ఆమోదం పొందిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ అమరావతికి మద్దతుగా ఈరోజు భోగాపురం గ్రామంలో నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి మరియు ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్, టీడీపీ ఇంచార్జి కర్రోతు బంగార్రాజు ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి కోవెల నుండి గ్రామపంచాయితీ కార్యాలయం వరకు కాగడాలు, జాతీయ జెండాలతో, డీజే పాటలతో సంతోషకర వాతావరణంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం మహాత్మా గాంధీ గారి విగ్రహం వద్దకు చేరుకొని నివాళులు అర్పించారు, అనంతరం బాణాసంచా కాల్చి, కేక్ కటింగ్ మరియు స్వీట్స్ ప్రజలకు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజల దీర్ఘకాల ఆకాంక్ష



అయిన అమరావతి రాజధానికి చట్టపరమైన భరోసా లభించడం చాలా ఆనందదాయకమని పేర్కొన్నారు. రాజధాని అంశంలో ఎన్నో అనిశ్చితులకు తెరపడుతూ, రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశగా ఈ నిర్ణయం దోహదపడుతుం దని అన్నారు. అమరావతి నిర్మాణం ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరిగి, యువతకు మంచి భవిష్యత్తు కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులు తమ భూములు ఇచ్చి సహకరించిన అమరావతి ప్రాంత ప్రజలకు న్యాయం జరిగే దిశగా ఇది కీలక అడుగని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్, జనసేన నాయకులు చనమల్లు వెంకటరమణ ,మట్టా అయ్యప్ప రామకృష్ణ రెడ్డి , ఏఎంసి డైరెక్టర్ గరి వెంకట రమణ ,కవులవాడ ఎంపీటీసీ ప్రతినిధి కోరాడ తాతారావు,మరియు కూటమి పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రమాదకరమైన టిబి వ్యాధిని దేశం నుంచి తరిమికొట్టాలి

**విశాఖ / ఎంవిపి కాలని , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** ప్రమాదకరమైన క్షయవ్యాధి(టిబి) ని కూకటి వ్రేళ్ళతో పెకిలించి మన దేశం నుంచి తరిమి కొట్టాలని ఫిషర్ మ్యాన్ కాలని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆఫీసర్ డాక్టర్ సాయి చరణ్ పిలుపు నిచ్చారు. గురువారం నగరంలోని ఎంవిపి కాలని రైతుబజార్లో జిల్లా క్షయ నివారణ కార్యక్రమము వారి ఆధ్వర్యంలో డి.టి.సి. టీబి యూనిట్ పరిధిలో టీబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ మార్గ దర్శకాల గురించి వివరించారు. రెండు వారాలకు మించి విడవకుండా వచ్చే తీవ్ర దగ్గు, రక్తంతో కూడిన కఫం, కారణం లేకుండా బరువు తగ్గి పోవడం, శ్వాస సులువుగా ఆడక పోవడం, తరచుగా సాయంత్రం పూట జ్వరం రావడం, రాత్రి చెమటలు పట్టడం, ఆకలి తగ్గిపోవడం తదితర అనారోగ్యకర లక్షణాలు ఉంటే వెంటనే వైద్యుని సంప్రదించి తగిన వైద్య



పరీక్షలు చేయించు కోవాలన్నారు. ఈ విషయాలన్నింటిలోనూ ప్రజలందరిని భాగస్వామ్యం చేసి ప్రజలందరికి క్షయ వ్యాధి పట్ల అవగాహనా కల్పించడం కోసం ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనలో ప్రజలందరూ భాగస్వాములు అవ్వటం వలన క్షయ వ్యాధిని సులువుగా సమూలంగా నిర్మూలయించ వచ్చున్నారు. రైతు బజారులోని రైతులకు, వినియోగదారు లకు ఈ మేరకు అవగాహన కల్పించారు. అనంతరం రైతులను ఈ వ్యాధి స్క్రీనింగ్ చేశారు. ఈ కార్యక్రమం లో రైతు బజార్ ఎస్టేట్ అధికారి కె. వరహాలు సహాయకుడు జి.కనరాజు, రైస్ కౌంటర్ మురళి, సత్యనారాయణ, బాలమ్మ, రాము, దేముడు, కనకరావు, కమల, సునీత అశావర్కర్ పావని, నాగమణి, సావిత్రి, మరియు రైతులు, వినియోగ దారులు పాల్గొన్నారు.

## పదవికాలం ముగిసిన పాలకవర్గానికి సత్కారం

**అచ్యుతాపురం , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** మదుతూరు గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఐదు సంవత్సరములు పూర్తి అయినందున సర్పంచు మో టూరు సంజీవి వైస్ ప్రెసిడెంట్ చిన్ని గోవిందు మరియు వార్డ్ మెంబర్స్ కు పారిశుద్ధ్య కార్మికులకు వాటర్ సప్లై కార్మికులకు సన్మాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమము నకు ఎంపీటీసీ శనివాడ జువ్వాల



నాయుడు వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు మలపరెడ్డి శ్రీనివాసు సీనియర్ నాయకులు బలిరెడ్డి శ్రీనివాసు యూత్ నాయకులు జనపరెడ్డి శివ దేశం శెట్టి సురేష్ ఎక్స్ సర్పంచ్ మోటూరు భద్రాద్రి అప్పల రాము ఎక్స్ ఎంపీటీసీ నడు పూరి చినప్పారావు నడు పూరి కృష్ణ కుమ్మోజి పారాబద్ధుడు దాసరి. అచ్చి నాయుడు మరిసా సంజీవి దుర్గారావు గాలి నాగేశ్వరరావు మిగతా గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు.

## అమరావతి విజయోత్సవ భారీ బైక్ ర్యాలీ

నాతవరం మండల ఎన్డిప కూటమి నాయకులు

**నాతవరం , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** మన రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతి బిల్లుకు లోక్సభ ఆమోదం తెలిపి, నేడు రాజ్యసభలో రాష్ట్రపతి ఆమోదం కొరకు ప్రవేశపెట్టిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని.. ఒక భారీ విజయోత్సవ బైక్ ర్యాలీ నిర్వహించబడుతోంది. మన యువ నాయకులు చింతకాయల రాజేష్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమానికి



నాతవరం మండలం,గునుపూడి గ్రామం నుండి అమరావతి విజయోత్సవ బారి బైక్ ర్యాలీకి బయలుదేరిన అయ్యన్న యువ సైన్యం.

## ఆర్ టి ఐ యాక్ట్ బోర్డు లేని ఎంపిడివో కార్యాలయం

**భీమునిపట్నం , ఏప్రిల్ 02 (మనసులో మాట) :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆర్ టి ఐ బోర్డు లేకపోవడం తో కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ఉత్తరాంధ్ర ఇంచార్జ్ కర్రోతు రాము తీవ్రంగా స్పందించారు. ప్రజాస్వామ్యంలో పారదర్శకతను పెంపొందించడానికి తీసుకొచ్చిన సమాచార హక్కు చట్టం -- 2005 అమలులో అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుందని అన్నారు. చట్టం అమల్లోకి వచ్చి 21 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, నేటికీ అనేక ప్రభుత్వ కార్యాలయాల్లో కనీస సమాచారం కూడా ప్రజలకు అందుబాటులో లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని, దీనికి ప్రత్యక్ష ఉదాహరణగా భీమునిపట్నం మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ) కార్యాలయం నిలుస్తోందని అన్నారు.

మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

# కోస్తాంధ్ర

| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
|---|---|---|
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

శుక్రవారం 3 ఏప్రిల్ 2026



- బడ్జెట్ ఔట్‌రీచ్ ద్వారా ప్రజలకు పారదర్శక సమాచారం - అధికారులతో సమీక్ష
- మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి




# ఆర్థిక సవాళ్ల మధ్య సంక్షేమం

# అభివృద్ధి సమన్వయం

## - మంత్రి డాక్టర్ నిమ్మల రామా నాయుడు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 2:** ఈ ఆర్థిక సంవత్సరం (2026–27) లో బడ్జెట్టు కేటాయింపులలో తూర్పు గోదావరి జిల్లాకు రూ.3,832.08 కోట్లు- సంక్షేమ పథకాలకు రూ.2,163.30 కోట్లు కేటాయింపులు జరిగినట్లు తూర్పు గోదావరి జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామా నాయుడు తెలిపారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో బడ్జెట్ ఔట్‌రీచ్ 2026–27 కార్యక్రమం సందర్భంగా జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించి, అనంతరం పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, దీనికి బడ్జెట్ ఔట్‌రీచ్ కార్యక్రమం ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తుందన్నారు. 2024 ఎన్నికల్లో 94 శాతం స్ట్రైక్ రేట్‌తో ప్రభుత్వం ఏర్పడినప్పటికీ, ఆ సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చాలా క్లిష్టంగా ఉందని తెలిపారు. “ఖాళీ కుండ ఇచ్చినట్టే పరిస్థితి ఉండేది, కానీ దాన్ని నింపే బాధ్యతను స్వీకరించి ముందుకు సాగుతున్నాం” అని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న అప్పులు తీర్చాల్సి ఉండగా, అదే సమయంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగించడం సవాలుగా మారిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని “వెంటిలేటర్‌పై ఉన్న రోగి”తో పోలుస్తూ, దానిని క్రమంగా ఐసీయూ నుంచి సాధారణ స్థితికి తీసుకువస్తున్నామని మంత్రి తెలిపారు. పరిపాలనలో దక్షత కలిగిన నాయకత్వం వల్లనే ఈ మార్పులు సాధ్యమయ్యాయని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం వల్ల రాష్ట్రం స్థిరత్వాన్ని సాధించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారం కూడా రాష్ట్ర అభివృద్ధికి దోహద పడిందన్నారు. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని మంత్రి వివరించారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్‌ను రూ.4,000లకి, దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6,000లకి పెంచినట్లు మంత్రి తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలోని ప్రతి పిల్లవాడికి లబ్ధి చేకూర్చుతున్నామని, రైతులకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ.20 వేలు పెట్టుబడి సాయం అందిస్తున్నామని చెప్పారు. అలాగే అన్నా క్యాంటీన్ల ద్వారా రోజుకు లక్షల మందికి భోజనం అందిస్తున్నామని వివరించారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ, ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి రామా నాయుడు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండూ సమానంగా ముందుకు తీసుకెళుతున్నామని స్పష్టం చేశారు. అలాగే 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి దేశానికి అంకితం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి రామా నాయుడు వెల్లడించారు. పారిశ్రామిక రంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ, రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలను తిరిగి రప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, 20 లక్షల ఉద్యోగ అవకాశాల సృష్టి దిశగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి రామా నాయుడు తెలిపారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా రహదారుల నిర్మాణం, గ్రామీణ ప్రాంతాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు.

జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ 2026–27 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో ప్రధాన సంక్షేమ పథకాల అమలుకు రూ.2,163.30 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో ఎన్టీఆర్ భరోసా పథకానికి రూ.1,423.48 కోట్లు, తల్లికి వందనం కు రూ.387.61 కోట్లు, అన్నదాత సుఖీభవ కు రూ.162.67 కోట్లు, దీపం పథకం కు రూ.123.41 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. మహిళల కోసం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం కింద రూ.46.43 కోట్లు, ఆటో డ్రైవర్ సేవలో పథకానికి రూ.19.70 కోట్లు కేటాయించామని తెలిపారు.

అదే విధంగా జిల్లాకు మొత్తం రూ.3,832.08 కోట్లు కేటాయించగా, పంచాయతీ రాజ్– గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.416 కోట్లు, ఆరోగ్య శాఖకు రూ.319 కోట్లు, విద్యా శాఖకు రూ.162 కోట్లు, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమానికి రూ.152 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఇతర శాఖలకు కూడా అవసరానికి అనుగుణంగా నిధులు కేటాయించి సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తున్నామని అన్నారు. స్థానిక సంస్థలు, ప్రభుత్వ శాఖలు ఆదాయ వనరులు పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పన్నుల వసూళు మెరుగుపరచడం, నిర్మాణాలు పూర్తి చేసి, పన్నులు వసూలు చేయడం కోసం డిమాండు నోటీసులు జారీ చేయడం, నిరర్థకంగా లేదా వినియోగంలో లేని ప్రభుత్వ ఆస్తులను ఆదాయ వనరులుగా మార్చడం, వివిధ ప్రభుత్వ కార్యాలయ భవనాలపై సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించడం వంటి అంశాల్లో స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ, ముప్పిడి వెంకటేశ్వరరావు, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కూడిపూడి సత్తిబాబు, జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామమూర్తి, ఆర్డీవోలు ఆర్ శివరాముడు, కే ఆనందరావు, సీపీవో ఎల్ అప్పలకొండ, ఇతర శాఖల అధికారులు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు పాల్గొన్నారు.



# భవన నిర్మాణాలకు అనుమతి తప్పనిసరి

## - కమిషనర్ రాహుల్ మీనా

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 2:** నగరంలో చేపట్టిన భవన నిర్మాణాలకు నగర పాలక సంస్థ నుంచి అనుమతి తప్పనిసరి అని కమిషనర్ రాహుల్ మీనా స్పష్టం చేశారు. గురువారం ఉదయం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలసి క్షేత్ర స్థాయిలో ఆయన పర్యటించారు. గాదాలమ్మ నగర్, తారకరామ నగర్ లో పలు భవనాల ప్లాన్ లను పరిశీలించారు. అలాగే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న భవన కొలతలను తనిఖీ చేశారు. రాజమహేంద్రవరంలో నిర్మిస్తున్న భవనాలు వాటి అనుమతి పొందిన ప్లాన్లకు అనుగుణంగా కడితేనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ పొందిన తర్వాతే ఆయా భవనాల్లోకి అడుగుపెట్టాలని యజమానులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు మాత్రమే నగరంలో బహుళ అంతస్తు భవనాలు నిర్మాణాలు జరగాలని.. ఏవైనా అనధికార నిర్మాణాలు లేదా భవన మార్పులు అనుమతులు లేకుండా చేపడితే, వాటిపై తక్షణ చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. కనుక నూతనంగా నిర్మాణం చేసే భవనాలు తగిన డ్రైయినేజీ సిస్టం, గ్రీనరీ ఏర్పాటు చేసుకుని, నిబంధనల మేరకు చేపట్టాలన్నారు. ఆయన వెంట సిటీ ప్లానర్ జీవీఎస్ఎన్ మూర్తి, ఏసీపీ కొండలరావు, ఇతర టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఉన్నారు.

## కాకినాడ లో రాష్ట్ర గవర్నర్

# అబ్దుల్ నజీర్ కు ఘన స్వాగతం

- పలికిన వారిలో జిల్లా కలెక్టర్ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్
- జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్
- ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ ఇతర అధికారులు



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 2..** కాకినాడ లోని జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్టీయూ) 12వ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు గురువారం గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి బయలుదేరిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కాకినాడ జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఎస్పీ బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, జేఎన్టీయూకె వీసీ సీఎస్ఆర్కే.ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ మనిషా, రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ వై. డీ.రామారావు, కాకినాడ కమిషనర్ ఎన్.వి.వి సత్యనారాయణ, కాకినాడ ఆర్డీవో ఎస్. మల్లి బాబు, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ జే.సత్యవతి తదితరులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడ నుంచి జేఎన్టీయూ అల్లుమ్ని ఆడిటోరియంలో జరుగుతున్న 12వ స్నాత్సకోత్సవం వేడుకల్లో పాల్గొనేందుకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ అదనపు ఎస్పీ శ్రీనివాస రావు, ఎస్బీ డీ.ఎస్. పి. సత్యనారాయణ, కాకినాడ రూరల్ తహసీల్దార్ ఎస్.ఎల్.ఎన్. కుమారి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో 30 మంది హెచ్సీలకు ఏఎస్ఐలుగా పదోన్నతి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 2:** జిల్లాలో సుమారు 30 మంది ఏఎస్ఐలకు పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించి డీఓల ప్రక్రియను తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ పూర్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ఇటీవల హెడ్ కానిస్టేబుల్ నుంచి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఏఎస్ఐ) గా పదోన్నతి పొందిన సుమారు 30 మంది ఏఎస్ఐ లకు ఎటువంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్ లో కౌన్సెలింగ్ నిర్వహించి డీఓల ప్రక్రియను జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ పూర్తి చేశారు.



# ప్రగతిశీల బడ్జెట్‌తో రాష్ట్రాభివృద్ధికి బాటలు

## - రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రశంస

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 2:** ఈ ఆర్థిక సంవత్సరానికి (2026–27) గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌పై రూరల్ శాసన సభ్యుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఒక ప్రకటనలో ప్రశంసలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ప్రగతిశీల బడ్జెట్‌గా నిలుస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ రూపుదిద్దుకున్న ఈ బడ్జెట్టు రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్తుందని అన్నారు. వివిధ రంగాలకు సముచిత కేటాయింపులు చేయడం ద్వారా ముఖ్యంగా నీటిపారుదల, వ్యవసాయం, పేదల సంక్షేమం, విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి బడ్జెట్ దోహదపడే విధంగా ఉందని తెలిపారు. అనేక అవరోధాలు ఉన్నప్పటికీ వాటిని అధిగమిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే కార్యాచరణతో ఈ బడ్జెట్టు రూపొందించబడిందని ఆయన పేర్కొన్నారు.

అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. మొత్తంగా ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఉండి, అభివృద్ధి, సంక్షేమానికి సమతుల్యత కల్పించే దిశగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు.

## పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో

# సస్యశ్యామలం అవుతుంది



**ఏలూరు/ పోలవరం, ఏప్రిల్, 2 (మనసులో మాట)..** పోలవరం ప్రాజెక్ట్ ని పరిశీలించడం తన అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ చెప్పారు.పోలవరం ప్రాజెక్ట్ పనుల ప్రగతిపై ప్రాజెక్ట్ మీటింగ్ హాలులో జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, అధికారులు, జలవనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో గవర్నర్ సమీక్షించారు. ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ బహుళార్ధసాధక ప్రాజెక్ట్ ఐన పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు వరప్రదాయిని అని, ప్రాజెక్ట్ నిర్మాణంతో రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందన్నారు. నిర్దేశించిన సమయంలోగా ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు జలవనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. దయాఫ్రమ్ పూర్తి అయిందని ఇప్పుడే ఇంజనీరింగ్ అధికారుల ద్వారా తెలుసుకున్నాన్నారు.

రాష్ట్ర జలవనరులశాఖా మంత్రి డా. నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో ప్రధానమైన డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు ఈరోజే పూర్తి అయ్యాయన్నారు.2027 గోదావరి పుష్కరాలకు ముందుగానే ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పూర్తిచేసి ప్రాజెక్టును జాతికి అంకితం చేసే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నారని, ముఖ్యమంత్రి లక్ష్యానికి అనుగుణంగా జలవనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులు ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తిచేసే లక్ష్యంతో ఉన్నారన్నారు. ఏటా 3 వేల టి ఎం సి లకు పైగా గోదావరి వరదనీరు సముద్రంలోకి వృధాగా పోతుందన్నారు. 322. 73 టిఎంసి ల నీటి వినియోగం , 194.6 టిఎంసి ల నీటి నిల్వ సామర్థ్యంతో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టామన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణంతో లక్షలాది ఎకరాలకు సాగునీరు, 540 గ్రామాలలోని 28. 5 లక్షల మంది ప్రజలకు త్రాగునీరు, 80 టిఎంసి లు నీటి మళ్లించడం, 940 మెగావాట్ల జల విద్యుత్ ఉత్పత్తి చేయడంతోపాటు, 23. 44 టిఎంసి లు పరిశ్రమలకు నీటిని అందించడం జరుగుతుందన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణానికి, ఆర్ అండ్ ఆర్ నిమిత్తం 1,00,099 ఎకరాల భూసేకరణకు గాను 91,949 ఎకరాలు సేకరించడం జరిగిందన్నారు. మొదటిదశ నిర్మాణంలో 38, 060 నిర్వాసిత కుటుంబాలకు గాను 16, 291 మందిని తరలించడం జరిగిందన్నారు. 2027 మార్చ్ లోగా మిగిలిన 21, 297 నిర్వాసిత కుటుంబాలను కూడా తరలించి ప్రాజెక్ట్ ద్వారా నీటిని విడుదల చేస్తామని గవర్నర్ కి వివరించారు.




ప్రాజెక్ట్ కు ఇంతవరకు 27, 013 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ తెలుగు ప్రజల జీవనాడి అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంతో రాష్ట్రంలో లక్షలాది ఎకరాలు సాగునీరు, వందలాది గ్రామాలకు త్రాగునీరు అందుతుందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు శరవేగంతో సాగుతున్నాయన్నారు.

పోలవరం ప్రాజెక్ట్ ఇంజనీర్ ఇన్ చీఫ్ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతిని గవర్నర్ కి వివరించారు. 194 టిఎంసి ల నీటినిల్వ సామర్థ్యంతో ప్రాజెక్ట్ నిర్మించడం జరుగుతుందన్నారు. స్పిల్ వే పనులు పూర్తి అయ్యాయని, దయాఫ్రమ్ నిర్మాణం ఈరోజు పూర్తి అయ్యిందన్నారు. పనుల పురోగతి, నిర్వాసితులకు అమలు చేస్తున్న పునరావాస కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా గవర్నర్ కి వివరించారు. ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ ను మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు శాలువా తో సత్కరించి, జ్ఞాపికను బాహూకరించారు.



KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



## అణగారిన వర్గాల అభ్యున్నతికి, దళితుల హక్కుల కోసం పాటు పడిన వ్యక్తి బాబూ జగజ్జీవన్ రామ్

**అమలాపురం(మనసులోమాట) ఏప్రిల్ 2:** అణగారిన వర్గాల అభ్యున్నతికి, ముఖ్యంగా దళితుల హక్కుల కోసం నిరంతరం పాటుపడిన డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ 119 వ జయంతిని ఈనెల 5 వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు స్థానిక కలెక్టరేట్ వివేకానంద హాలు నందు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరు గుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. భారతదేశ సామాజిక రాజకీయ మార్పులలో ఆయన పోషించిన పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. ఆయన భారత రాజకీయాల్లో సుమారు 50 ఏళ్ల పాటు చు రుగ్గా ఉంటూ ఎన్నో కీలక బాధ్యతలను నిర్వహించారన్నా రు. అందుకే ఆయనను ప్రజలు ప్రేమగా బాబూజీ అని పిలుచు కుంటారన్నారు భారతదేశానికి అతి పిన్న వయసులో కేంద్ర మంత్రి అయిన వ్యక్తిగా ఆయనకు గుర్తింపు ఉందన్నారు అంతే కాకుండా ఆయన భారత ఉప ప్రధానమంత్రిగా,దేశ రక్షణ మంత్రి పని చేశారని వ్యవ సాయ మంత్రిగా ఉన్నప్పుడు భారతదేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషికి గుర్తుగా, ఆయన జయంతిని సమతా దివస్ గా జరుపుకుంటారు.

దేశం కోసం మరియు సమాన త్వం కోసం ఆయన చేసిన సేవలు నేటికీ ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు

ఆయన ఏప్రిల్ 5, 1908న జన్మించారనీ. ఈ లెక్కన 2026 నాటికి ఆయన జన్మించి 118 ఏళ్లు పూర్తయి, 119వ ఏట అడుగుపెట్టిన సందర్భంగా 119వ జయంతిని అధికారకంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు.

## ఈ నెల 7లోగా ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత అడ్మిషన్ లు పూర్తిచేయాలి

**- డీఐ బీ దిలీప్ కుమార్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 2:** విద్యా హక్కు చట్టం, యాక్ట్ 12(1) సీ ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో ఒకటవ తరగతికి నిర్దేశించిన ఉచిత అడ్మిషన్ లను ఏప్రిల్ 7వ తేదీలోగా పూర్తిచేయాలని డీఐ బీ దిలీప్ కుమార్ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలను ఆదేశించారు. స్థానిక ఎస్కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం సాయంత్రం అర్బన్ పరిధిలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అర్బన్ పరిధిలో తొలి విడత లాటరీ లో 648 మందికి వివిధ పాఠ శాలల్లో అడ్మిషన్ కొరకు అర్హత పొందారని, వారికి ఎటువంటి అభ్యంతరం చెప్పకుండా జాయిన్ చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశం పై ప్రత్యేక దృష్టి కేంద్రకరించిందని, ఏప్రిల్ 6లోగా అడ్మిషన్స్ పూర్తి చేసి నివేదిక తమ కార్యాలయానికి సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ పరిధిలోని ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా సేవల్లో నాణ్యతే లక్ష్యం

**- పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్‌లో జిల్లా ముందంజలో ఉండాలి - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 2:** బొమ్మూరు కలెక్టరేట్‌లో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పై గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి జిల్లా అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవల నాణ్యతను పెంపొందించడం ద్వారానే పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ సాధ్యమవుతుందని కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల సేవలు, పంచాయతీ సేవలు, దీపం-2 పథకం అమలు, రేషన్ పంపిణీ, రిజిస్ట్రేషన్ సేవలు, స్వర్ణ గ్రామస్వర్ణ వార్డు కార్యక్రమాలు, మధ్యాహ్న భోజన పథకం, రెవెన్యూ సేవలు, రీ-సర్వే, అంగన్వాడి సేవలు తదితర అంశాలపై శాఖల వారీగా సమీక్షించారు. ప్రజలకు అందించే సేవల్లో ఎటువంటి అలసత్వం సహించబోమని, ప్రతి సేవ సమయానికి, నాణ్యతతో అందేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టంగా ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ మార్గాల ద్వారా ప్రజల నుంచి నేరుగా ఫీడ్‌బ్యాక్ సేకరిస్తోందని, ఆ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా సేవల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా స్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకు ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందేలా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు.

పాల కల్తీపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, క్షేత్ర స్థాయిలో పశుసంవర్ధక శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. పాల కల్తీకి పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యంతో సంబంధం ఉన్న అంశాల్లో ఎటువంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. వేసవి నేపథ్యంలో ముందస్తు కార్యాచరణ ప్రణాళికను ఖచ్చితంగా అమలు చేయాలని, తాగునీటి సమస్యలు ఎక్కడా తలెత్తకుండా పంచాయతీలు, మున్సిపాలిటీలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నీటి వనరుల సంరక్షణ, ట్యాంకర్ల ద్వారా సరఫరా, పైపులైన్ లీకేజీల నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా, శాఖల వారీగా వార, నెల, త్రైమాసిక, వార్షిక కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లపై సమీక్షిస్తూ, లక్ష్యాల సాధనలో వెనుకబడిన శాఖలు తక్షణమే సరిదిద్దుకునే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అధికారులంతా సమష్టిగా పనిచేసి జిల్లాను పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్‌లో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, డీఆర్ఓ సీతారామమూర్తి, కొవ్వూరు, రాజమహేంద్రవరం ఆర్డీఓలు కే ఆనందరావు, ఆర్ శివరాముడు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాల వార్షికోత్సవాలు ప్రగతి సూచికలు..

**- డీఐ బీ దిలీప్ కుమార్..**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 2:** పాఠశాల వార్షికోత్సవాలు ఆ పాఠశాల ప్రగతికి సూచికలని కొవ్వూరు డివిజన్ ఉప విద్యాశాఖాధికారి, రాజమహేంద్రవరం అర్బన్ రేంజ్ డీఐ బీ దిలీప్ కుమార్ అన్నారు. స్థానిక ఒకటవ వార్డు లో గల దులిప్ సింగ్ పేట, ఆర్ కె టౌన్ నగర పాలక సంస్థ ప్రాథమిక పాఠశాలల సంయుక్త వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, విద్యార్థుల విద్య, నాణ్యత విషయంలో దృష్టి కేంద్రీకరించి జీఎఫ్ఎల్ ఎన్..కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థి యొక్క అభ్యాసన సామర్థ్యాలను మదింపు చేస్తోందన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం మెనూ లో కూడా ఎప్పటికప్పుడు మార్పులు చేస్తూ విద్యార్థులకు పోషక పదార్థాలు అందేలా చూస్తోందని, వారానికి మూడు రోజులు వేరుశెనగ చిక్కిలు, మరి మూడు రోజులు రాగి జావ, ప్రతి గురువారం ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలు, ఉన్నత పాఠశాలల్లో ఆడపిల్లలకు శానిటరీ నాప్కిన్స్ తదితరాలను ఉచితంగా అందచేస్తోందన్నారు. సమాజం కూడా చైతన్యవంతమై ప్రభుత్వ పాఠశాలలో తమ విద్యార్థులను చేర్పిస్తున్నారని, ఈ విద్యా సంవత్సరం కూడా ప్రభుత్వ పాఠశాలల్లో అధిక సంఖ్యలో అడ్మిషన్స్ జరగాలన్నారు. ఇప్పటికే అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైందని, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆయా పాఠశాల ఆవాస ప్రాంత పరిధిలో సర్వేచేసి బడి ఈడు గల బాలబాలికలందరినీ బడిలో చేర్చాలన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఐదవ తరగతి విద్యార్థులకు కాన్వకేషన్ నిర్వహించి, వీడ్కోలు పలికారు. ప్రజా ప్రతినిధులు డీఐ దిలీప్ కుమార్ ను ఘనంగా సత్కరించారు. విద్యార్థులు అందరితోనూ గ్రూప్ ఫోటో దిగారు. ఈ సందర్భంగా ముగ్గురు పిల్లలను అడ్మిట్ చేసుకుని, ధ్రువపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు టీడీపీ ఇన్చార్జి కడలి రామకృష్ణ, జనసేన నాయకుడు ముమ్మిడి నాగరాజు, దిలీప్ సింగ్ పేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లిపూడి శివాజీ, ఆర్కే టౌన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని లక్ష్మీ సరస్వతి, ఉపాధ్యాయులు వీ ప్రదీప్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పోలీసు నిఘాలో నా ఫోన్ నెంబర్

- **ఆకివీడు వెళ్ళనివ్వకుండా రెండు రోజులు హౌస్ అరెస్టు**
- **బుధవారం వెళ్తుంటే పాలకొల్లులో అడ్డుకున్నారు**
- **పోలీసులకు నా సమాచారం ఎలా తెలుస్తోంది? - మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 2:** భీమవరం జిల్లా ఆకివీడు వెళ్ళనివ్వకుండా తనను పోలీసులు రెండు రోజులు పాటు గృహ నిర్బంధంలో ఉంచారని అమలాపురం పార్లమెంటు మాజీ సభ్యుడు జీవీ హర్షకుమార్ తెలిపారు. స్థానిక రాజీవ్ గాంధీ కళాశాల సమావేశ హాలులో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హర్ష కుమార్ మాట్లాడుతూ రెండు రోజుల తర్వాత తాను ఆకివీడు వెళుతుంటే పాలకొల్లు వద్ద పదిమంది పోలీసులు తనను అడ్డుకున్నారని తెలిపారు. తాను తన డ్రైవర్ మాత్రమే ఆకివీడు బయలుదేరి వెళ్ళామని, తాను వెళుతున్న సంగతి పోలీసులకు ఎలా తెలిసిందని, బహుశా తన ఫోన్ నెంబర్ను పోలీసుల నిఘాలో పెట్టి ఉంటారని భయం, ఆందోళన కలుగుతోందన్నారు. తాను ఒక క్రమ శిక్షణ గల కార్యకర్తనని.. ఎన్నడూ కూడా ఏ సంఘటనను తాను రెచ్చగొట్టలేదన్నారు. తనపై దాడి చేసిన వారిని కూడా తాను క్షమించానని వెల్లడించారు. తన ఫోను ట్రాఫింగ్ పై ఎవరికి ఫిర్యాదు చేయాలో వారికి ఫిర్యాదు చేస్తాను అన్నారు. ఆకివీడుకు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు వచ్చిన సందర్భంగా ఎటువంటి గొడవలు జరగలేదని తహసీల్దారు తనతో తెలియజేశారని, అయితే సాయంత్రానికల్లా గ్రామంలోని వారిపై కేసులు పెట్టి, ఎఫ్ఐఆర్ లు నమోదు చేశారని అన్నారు. వాస్తవికంగా అక్కడ ఏమి జరిగిందో తెలుసుకోవడానికి తాను ఆకివీడు వెళ్ళదలిచాను అన్నారు. రఘురామ కృష్ణంరాజు వచ్చి దండ వేసి వెళ్లిపోయిన తర్వాత కొందరు వీడియో తీస్తుంటే అక్కడ వారు అభ్యంతరం పెట్టడంతో గొడవ జరిగినట్లు తెలుస్తోంది అన్నారు. ఇద్దరు ముగ్గురు కొట్టుకున్న సంఘటనను ఆసరాగా తీసుకుని ఊరిలో వారందరిపై కేసులు పెట్టిస్తున్నారంటే రఘురామ కృష్ణం రాజు ఎంతగా కక్షపెంచుకున్నారో అర్థం అవుతోందన్నారు. ఈ కేసులో 57మందిపై హత్యాయత్నం కేసులు పెట్టి, ఎఫ్ఐఆర్ లు నమోదు చేశారన్నారు. గ్రామంలో చురుగ్గా ఉండే వారందరిపైనా కేసులు నమోదు చేయించారని తెలిపారు. పేటకు చెందిన 120 మంది కనిపించడం లేదని గ్రామస్థులు చెబుతున్నారని వివరించారు. ఆర్ ఆర్ ఆర్ పై అసలు దాడి జరగనే లేదని, దాడి గనుక జరిగితే అక్కడ ఉన్న పోలీసులు వీడియో తీయరా?, ఆ దృశ్యాలు బయట పెట్టాలన్నారు. ఆకివీడు వెళ్ళడానికి కలెక్టర్, ఎస్పీలు అనుమతి ఇవ్వాలని, వారు స్పందించకుంటే హైకోర్టును ఆశ్రయిస్తానని అన్నారు. నేను, నా డ్రైవర్ ఇద్దరిమే వెళుతుంటే తమకు 144 సెక్షన్ ఎలా వర్తిస్తుందని ప్రశ్నించారు. గత టీడీపీ ప్రభుత్వంలో గరగపర్రు సంఘటనలో తనని 41 సార్లు హౌస్ అరెస్టు చేశారని గుర్తు చేశారు. రఘు రామ కృష్ణంరాజు వల్ల కూటమి ప్రభుత్వానికి చాలా నష్టం కలుగుతోందన్న విషయాన్ని గమనించాలన్నారు. నియోజక వర్గంలో 6000 మందికి ఇళ్ళు లేకుండా చేశారని, 12,13 చర్చిలను తొలగించారని తెలిపారు. మరో 57 చర్చిలకు నోటీసులు ఇస్తామని బెదిరిస్తున్నారని, నోటీసులు ఇస్తే తన ఫోన్ నెంబర్ 9000922008 కు సంప్రదించాలన్నారు. పడగొట్టిన ఇళ్ళు, చర్చిల ఫొటో పెట్టాలని, తాను హైకోర్టుకు వెళ్ళి పోరాడుతానని చెప్పారు. కుందానపల్లిలో జరిగిన కుల వివక్షతపై పోరాడితే అక్కడున్న ఎస్సీ పేటలోని వారందరికీ ఇంటింటికీ కుళాయిలు వచ్చాయన్నారు. ఇతర పేటల కన్నా ఎస్సీ పేటల్లో సౌకర్యాలు లేకుండా వివక్షతకు గురి అవుతుంటే తన దృష్టికి తీసుకు రావాల్సిందిగా సూచించారు.

**కృష్ణారావు లేని యానాం ప్రశాంతం..**

మల్లాడి కృష్ణారావు లేని యానాం ఈ ఐదేళ్ళు చాలా ప్రశాంతంగా ఉందని జీవి హర్షకుమార్ అన్నారు. రీజెన్సీ సిరామిక్స్ ఫ్యాక్టరీలో జరిగిన ఘటనలతో నాకు ఎటువంటి ప్రమేయం లేకున్నా చిలువలు పలువలుగా ప్రచారం చేశారని, అక్కడ జరిగిన సంఘటనలకు కారకులు ఎవరో అందరికీ తెలుసును అన్నారు. జవహర్ అనే అధికారిణి ఆఘ మేఘాలపై అక్కడి నుంచి పంపేయడమే కాకుండా, అనుమతి లేకుండా ఏపీ పోలీసులు యానాం రాకూడదని నిబంధనలు తెచ్చారని గుర్తు చేశారు. ఈ సంఘటనపై సీబీఐ విచారణ ఎందుకు బయటకు రావడంలేదని ప్రశ్నించారు. తాను 2014తర్వాత అధికారంలో లేనని, టీడీపీ, వైసీపీ, బీజేపీ ప్రభుత్వాలకు వ్యతిరేకంగానే మాట్లాడుతున్నానని, అలాంటప్పుడు సీబీఐ విచారణ బయట పెట్టడానికి అడ్డంకులు ఏమిటని ప్రశ్నించారు. నాటి గొడవలకు కారకులైన వ్యక్తి సీఎంకు దగ్గరగా ఉన్నారని ఫ్యాక్టరీ యాజమాన్యమే ప్రకటన చేసిందన్నారు. యానాం ప్రశాంతతకు, కాంగ్రెస్ అభ్యర్థి గొల్లపల్లి అశోక్ ను గెలిపించాలని కోరారు. యానాం ఎన్నికల్లో తాను ప్రచారం చేస్తాను అన్నారు. ప్రవీణ్ పగడాల సంస్మరణ సభ విజయవంతం అయ్యిందని తెలిపారు. హర్షకుమార్ బండారం బయట పెడతానని ఒక వ్యక్తి పేర్కొనడం హాస్యాస్పదమన్నారు. తన కుమారుడు పెట్టిన పోస్టింగును కేంద్ర హోం శాఖ తొలగించిందంటే ప్రవీణ్ హత్య కేసులో ఎవరి ప్రమేయం ఉందన్నది అర్థం అవుతుందన్నారు. ప్రవీణ్ హత్యలో కేంద్రం హస్తం ఉందని, ఈ సంగతి రాష్ట్ర ప్రభుత్వానికి తెలుసునన్నారు. తాను చిన్ననాటి నుండి ఏ విషయంపై నైనా నేరుగానే పోరాటం చేస్తానన్నారు. ఎంపీ కాకమునుపే తాను ఇల్లు కొనుక్కున్నానని, తన కళాశాల తనకు ఆధారంగా నిలిచిందన్నారు. ఏ పోరాటం చేసిన తన సొంత ఖర్చులతోనేనని స్పష్టం చేశారు. తన ఆదాయం నుండి అనేక మందికి సాయం చేశానని చెప్పారు. అమలాపురం ఎంపీగా ఉన్న నాటి నుండి తనపై ఒక్క ఆరోపణను నిరూపించాలని హర్షకుమార్ సవాల్ విసిరారు.



## ఘనంగా ప్రారంభమైన పోలేరమ్మ జాతర మహోత్సవాలు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 2:** మోరంపూడి గ్రామ దేవత మాతృశ్రీ శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ 12వ సంవత్సర జాతర మహోత్సవాలు గురువారం ఉదయం ప్రారంభమయ్యాయి. ఈ రోజు నుండి 6వ తారీఖు వరకు వివిధ పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో జాతర మహోత్సవాలు జరగనున్నాయి. ప్రారంభోత్సవం సందర్భంగా తొలుత కలశ స్థాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గరగల కార్యక్రమాన్ని జరిగించారు. సాయంత్రం ఏడు గంటలకు భజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ జాతర మహోత్సవాలలో స్థానికులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రతి రోజు సాయంత్రం నాలుగు గంటలకు పారాయణ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ తెలియజేశారు. భక్తులు ఈ జాతర మహోత్సవాల్లో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని వారు కోరారు.

## కన్నమ్మ జాతర మహోత్సవాలలో గన్ని పూజలు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 2:** రైల్వే స్టేషన్ సమీపంలోని శ్రీశ్రీశ్రీ కన్నమ్మ పేరంటాల దేవత 128వ జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం జాతర మహోత్సవాలలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, దేవస్థానం పాలకమండలి సభ్యులు గన్ని కృష్ణను ఘనంగా స్వాగతించారు. అనంతరం గన్ని కృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం పాలకమండలి సభ్యులు గన్ని కృష్ణను ఘనంగా సత్కరించారు. జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న పాలకమండలి కమిటీని గన్ని కృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో శీలం గోవింద్, పల్లి సాయి, నమ్మి నాగ శేఖర్, వివిఎస్ ప్రసాద్, పీతా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### 'ఆటోజం'ను తొలి దశలో గుర్తించడానికి

## అవగాహన చాలా అవసరం




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 2:** ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం, ఆటిజం అంగీకార దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం (డీఎం హెచ్పీ) బృందం స్థానిక కంబాలపేట యూపీహెచ్‌సీ వద్ద అవగాహనా శిబిరాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్ డాక్టర్ వైబీవీ చంద్రబోస్ మాట్లాడుతూ చిన్నారుల మనసుల్లో మెల్లగా మొలిచే ఆటిజం లక్షణాలను తొలి దశలోనే గుర్తించటం ఎంత ముఖ్యమో వివరించారు. బాల్యంలో కనిపించే సూక్ష్మ సంకేతాలను, సమాజంలో ఆటిజం వ్యాప్తి శాతాన్ని సున్నితంగా వివరిస్తూ, ప్రతి చిన్నారి ప్రత్యేకతను అర్థం చేసుకోవాల్సిన అవసరాన్ని హృదయానికి హత్తుకునేలా చెప్పారు. అలాగే లక్షణాల ఆధారంగా పిల్లల అవసరాలకు అనుగుణంగా బిహేవియరల్ థెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, పునరావాస సేవలు వంటి చికిత్సా మార్గాలను స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం డీఎం హెచ్పీ బృంద సభ్యులు డాక్టర్ అఖిలేంద్ర శ్రీనివాస్, కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్ వైబీవీ చంద్ర బోస్, క్లినికల్ సైకాలజిస్ట్ ఎన్ ప్రియాంక రాయ్, సైకియాట్రిక్ నర్స్ అలాగే యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనుహ్య మల్లాడి, హెల్త్ సూపర్ వైజర్ డీడీ భవాని, యూపీహెచ్‌సీ సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ అవగాహనా శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఇది సమాజంలో ఆటిజం పట్ల అవగాహనను పెంపొందించడమే కాకుండా, ప్రతి చిన్నారి ప్రత్యేకతను గౌరవించాలనే సందేశాన్ని సుస్పష్టంగా వ్యాప్తి చేసింది.

### అమరావతికి చట్టబద్ధత నేపథ్యంలో..

## రెవెన్యూ ఉద్యోగుల వేడుకలు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 2:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించిన నేపథ్యంలో రాజమహేంద్రవరం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ శాఖ ఉద్యోగులు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత లభించడం రాష్ట్ర అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తాము మరింత కృషి చేస్తామన్నారు. ఈ వేడుకల్లో డీఆర్వో టీ సీతారామ మూర్తి, ఏవో అలీ, పలువురు రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



# అయ్యప్పను ఆకట్టుకున్న కడియపులంక పూల మాల

- శబరిమలలో కడియపులంక పూల సోయగాలు
- గజరాజుపై ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 2:** శబరిమలైలో జరిగిన అయ్యప్ప స్వామి 'ఆరాట్టు' కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం కడియపులంక శ్రీ రామాంజనేయ ఫ్లవర్ మర్చంట్ యజమాని, జనసేన పార్టీ నాయకుడు ఆకుల భాస్కరరావు తీసుకెళ్ళిన పూల మాలను స్వామి వారికి అలంకరించారు. గజరాజు పై స్వామి వారి గ్రామోత్సవంలో ఈ పూలమాల ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతి ఏటా ఆయన స్వామి వారి పుట్టిన రోజు ఆరాట్టు మహోత్సవానికి శబరిమల వెళతారు. ఈ ఏడాది కూడా ఆరుగురు అయ్యప్ప భక్తులతో కలసి బుధవారం ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ప్రత్యేకంగా క్రిసంతం తెలుపు, పచ్చని పూలతో తయారు చేయించి తీసుకెళ్లిన పూల మాల శబరిమల ఆలయ పూజారులను విశేషంగా ఆకట్టుకోవడంతో స్వామి వారికి అలంకరించారు. స్వామి వారి పద్దెనిమిది మెట్లు నుంచి పంబ గణపతి వరకూ వచ్చినప్పుడు, వెళ్లినప్పుడు కూడా ఈ గ్రామోత్సవంలో ఇదే మాలను స్వామి వారికి అలంకరించడం విశేషం. మీడియా, సోషల్ మీడియా ద్వారా ఆ వీడియోలు విశ్వ వ్యాప్తంగా వైరల్ అవుతున్నాయి. స్వామి వారి గ్రామోత్సవంలో తాము తీసుకెళ్లిన కడియపులంక పూల మాలను అలంకరించడం ఎంతో ఆనందంగా ఉందని భాస్కరరావు తెలిపారు.

# కాకినాడలో ఏసీబీకి చిక్కిన శానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 2..** కాకినాడ నగరపాలక సంస్థ 10వ సర్కిల్ శానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ తన కార్యాలయంలో ఏసీబీ అధికారులు చేసిన దాడిలో గురువారం రెడ్ హ్యాండెడ్ గా 15 వేల రూపాయలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. కాకినాడ నగరపాలక సంస్థ పదవ సర్కిల్ శానిటరీ ఇన్స్పెక్టర్ కార్యాలయం లో ఏసీబీ అధికారుల దాడి చేసారు. ఆయన ఒక బట్టల దుకాణం ట్రేడ్ లైసెన్స్ మంజూరు విషయమై అరవింద్ అనే వ్యాపారిని రూ. 15 వేలు లంచం అడిగారని అదే పనిగా ఆయన్ని వేధింపులకు గురి చేస్తున్న శానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ గూర్చి ఏ సి బి అధికారులకు బట్టల దుకాణం ట్రేడ్ లైసెన్స్ మంజూరు చేసేందుకు అరవింద్ అనే వ్యాపారి నుంచి లంచం డిమాండ్ చేయగా శానటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ పై అరవింద్ ఇచ్చిన ఫిర్యాదుతో రాజేంద్రప్రసాద్ ను వలపన్ని పట్టుకున్న రాజమండ్రి అ.ని.శా అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

# ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లో గ్రామీణ అభివృద్ధి

- రహదారులు విద్య వైద్యం నీటి సరఫరా...
- పారిశుద్ధ్యం జాతీయ ఉపాధి హామీ పథకం...
- హౌసింగ్ విద్యుత్ గ్రామీణ అభివృద్ధి అంశాలపై...
- సంబంధిత అధికారులు దృష్టిసారించాలి...
- వేసవి దృశ్య అన్ని మండలాలలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోండి...
- మండలాలలో ప్రజాప్రతినిధులైన జడ్పిటిసిలకు ప్రాధాన్యత కల్పించండి...
- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు ఆదేశం






**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 2..** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్తు స్థాయీ సంఘసమావేశములు గురువారం జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు విప్పర్తి వేణుగోపాల రావు అధ్యక్షతన జరిగింది. 1,2,4 మరియు 7 స్థాయి సంఘములు చైర్మన్ వి.వేణుగోపాలరావు అధ్యక్షతన, 3వ స్థాయీ సంఘం వైస్ చైర్ పర్సన్ బుర్రా అనుబాబు అధ్యక్షతన, 5వ స్థాయీ సంఘ చైర్ పర్సన్ జడ్.పి.టి.సి సభ్యురాలు రొంగల పద్మావతి అధ్యక్షతన, 6వ స్థాయీ సంఘం చైర్ పర్సన్స్ మరియు గౌరవ జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ మేరుగు పద్మలత అధ్యక్షతన జరిగాయి.

ఈ సందర్భంగా ఆయా స్థాయీ సంఘములలో గౌరవ సభ్యులు, శాశ్వత ఆహ్వానితులు మరియు గౌరవ శాసన మండలి సభ్యులు, నాలుగు జిల్లాల ఆయా శాఖల జిల్లా అధికారులు, హాజరైన ఈ సమావేశంలో వివిధ అంశములు చర్చించి ఆమోదించారు.

తొలుత జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల రావు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గల వివిధ అభివృద్ధి పథకాలపై సమీక్ష నిర్వహించి ఆర్థిక, ప్రణాళిక, గ్రామీణాభివృద్ధి, రహదారులు, విద్య, వైద్యం, గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్యం, జాతీయ ఉపాధి హామీ పథకం, హౌసింగ్, విద్యుత్, గ్రామీణ అభివృద్ధి తదితర అంశాలపై ఇప్పటివరకు జరిగిన పురోగతి, కొత్తగా ప్రతిపాదించిన పనుల వివరాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. అదేవిధంగా వేసవి దృష్ట్యా అన్ని మండలాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, చలివేంద్రాలు ఏర్పాట్లు చేయాలని ఆర్ డబ్ల్యుఎస్ అధికారులకు సూచించారు. అలాగే ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామస్థాయిలో గుర్తించే ఉపాధి హామీ పనుల్లో

ప్రజాప్రతినిధులైన జెడ్.పి.టి.సి. సభ్యులకు స్థానం కల్పించి, పనుల ఎంపికలో జెడ్.పి.టి.సి సభ్యులకు ప్రాధాన్యత కల్పించవలసిందిగా డ్వామా అధికారులను కోరియున్నారు. అదే విధంగా సదరు పథకమును విబి-జి- రాంజీ పథకంగా మార్చడం వల్ల గత యం.జి.ఎన్.ఆర్.ఇ.జి.యస్ పథకానికి నష్టంవాటిల్ల కుండా అదే పథకంలాగా 90 మరియు 10 శాతం నిధులు కేంద్రము మంజూరు చేయుటకు ప్రభుత్వం కృషి చేయాలని అందరు జెడ్.పి.టి.సి. సభ్యులు అధికారులను కోరియున్నారు. దోమల నివారణకు అన్ని గ్రామాల్లో చర్యలు తీసుకోవాలని మెడికల్ & హెల్త్ డిపార్టుమెంటు వారికి సూచించియున్నారు.

అదే విధముగా పి.హెచ్.సిలలో పనిచేయుచున్న డాక్టర్లు ముగ్గురు పిల్లలు ఉంటేనేగాని కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయనని లబ్దిదారులను తిరస్కరించడం దారుణమని ఈ చర్యను విచారించి ప్రజలకు అనుకూలమైన విధంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేపట్టాలని మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంటు సూచించియున్నారు.

అదేవిధముగా పంటల రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని అగ్రికల్చర్ మరియు సెరికల్చర్ డిపార్ట్మెంట్ లకు సూచించియున్నారు. ప్రస్తుతం ఈ సంవత్సరంలో ఎల్ నినో ఎఫెక్ట్ వల్ల జూలై నుండి వర్షాలు కురవని కారణంగా, ముందు జాగ్రత్త చర్యగా ప్రభుత్వం మే 15 కే వాటర్ రిలీజ్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నందున, దానికి తగ్గట్టుగా రైతులు తక్షణ చర్యలు తీసుకుని ముందు జాగ్రత్త చర్యలుగా పంటలు వేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేసినారు.

అదేవిధంగా ఏజెన్సీ గ్రామాల్లో పంటలు నాశనం చేయుచున్న కోతుల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలని అనేకసార్లు ప్రభుత్వానికి తెలియపరచినను, నేటికీ అమలు కానందున వాటి విషయం తేల్చాలని ఏజెన్సీ జడ్.పి.టి.సి సభ్యులు పట్టుపట్టారు. స్థాయి సంఘాల చర్చ అనంతరం చైర్మన్ వేణుగోపాలరావు మీడియాతో మాట్లాడుతూ ఏడు స్థాయీ సంఘాల సమావేశాలు ఆయా సంఘాల చైర్పర్సన్ల అధ్యక్షతన జరిగాయని తెలిపారు. సంఘాల సభ్యులు.. అధికారులతో వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గ్రామ స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశంలో వేసవి దృష్ట్యా ముఖ్యంగా మంచినీటి సౌకర్యములు, రోడ్డు సౌకర్యములు మరియు పంట తెగుళ్ల నివారణ చర్యలపై అధికారులకు పలు సూచనలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో వి.వి.వి.లక్ష్మణరావు, డిప్యూటీ సీఈవో జి.యస్. రాంగోపాల్, ఆయా జిల్లాల వివిధ శాఖల అధికారులు జిల్లా ప్రజా పరిషత్ పరిపాలన అధికారి మందపల్లి బుజ్జిబాబు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మా ఎస్సీ వర్గాల జీవనోపాధిని కాపాడండి

**శ్రీ గంగా స్యాండ్ అండ్ బోట్స్ మెన్ లేబర్ కాంట్రాక్ట్ కో ప్రయివేటు లిమిటెడ్ విన్నపాలు - కలెక్టరేట్ లో వినతి**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 2:** కోటిలింగాలపేట ఇసుక ర్యాంపుల నుంచి ఇసుక సరఫరా చేసి జీవనోపాధి పొందుతున్న ఎస్సీ వర్గాలకు చెందిన సుమారు 100 కుటుంబాలు ప్రస్తుతం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని శ్రీ గంగా ఆల్ క్యాస్ట్ స్యాండ్ అండ్ బోట్స్ మెన్ లేబర్ కాంట్రాక్ట్ కో ఆపరేటివ్ ప్రైవేట్ లిమిటెడ్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ను గురువారం కలసి తమ జీవనోపాధికి ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ గంగా స్యాండ్ అండ్ బోట్స్ మెన్ లేబర్ కాంట్రాక్ట్ కో ప్రయివేటు లిమిటెడ్ సభ్యులు కొల్లు చంద్ర కుమార్, మేకల సూర్యారావు మాట్లాడుతూ తాము గత 10 సంవత్సరాలుగా మల్లయ్యపేట పెట్రోల్ బంకు పక్కన ఉన్న మార్గం ద్వారానే కోటిలింగాలపేట ఇసుక ర్యాంపుల నుంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇసుక లారీలు నడుపుతూ తమ జీవనోపాధిని కొనసాగిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో కూడా ఇదే మార్గంలో ఇసుక లారీలు నడిచాయని, అప్పట్లో ఎలాంటి అభ్యంతరాలు లేదా సమస్యలు రాలేదని గుర్తు చేశారు. అయితే ఇటీవల కొంతమంది నిరసనల పేరుతో ఆ మార్గంలో లారీలు వెళ్లకుండా అడ్డుకోవడం జరుగుతోందని, దీని వల్ల ఎస్సీ వర్గాలకు చెందిన కార్మికులు, డ్రైవర్లు, లారీ యజమానులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాపారంపై ఆధారపడి ఉన్న కుటుంబాలు పూర్తిగా ఆదాయం కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గతంలో 15 రోజులకు ఒకసారి శుభ్రం చేసిన రహదారిని ప్రస్తుతం తాము ప్రతి ఐదు రోజులకు ఒకసారి శుభ్రం చేయిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికీ లారీలు వెళ్లకుండా అడ్డుకోవడం అన్యాయమని అన్నారు. ఇప్పటికే ఇసుక ధరలు గణనీయంగా తగ్గిపోవడంతో ఆదాయం తగ్గిపోయిందని, ప్రస్తుత పరిస్థితుల వల్ల ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఎస్సీ వర్గాలకు చెందిన తమ కుటుంబాల జీవనోపాధి దెబ్బతినకుండా అధికారులు జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

**డిమాండ్లు..**

గత 10 సంవత్సరాలుగా ఉపయోగిస్తున్న అదే మార్గంలో ఇసుక లారీలు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలి. అధికారుల ద్వారా స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలి. అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గం చూపించాలి. ఎస్సీ వర్గాలకు చెందిన కార్మికుల జీవనోపాధి దెబ్బతినకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎస్సీ వర్గాలకు చెందిన 100 కుటుంబాల జీవనోపాధి ఈ ఇసుక రవాణాపైనే ఆధారపడి ఉందని, అధికారులు తక్షణమే స్పందించి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుందరం, సుధాకర్, డీవీ రాజు, కే రాజు, సూర్యారావు, ఏ రాంబాబు, వెంకట్, నవీన్, శ్రీను, ప్రభ, ప్రసన్న, కృష్ణ, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి ఆమోదంపై నన్నయలో సంబరాలు





**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 2:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ రాజ్య సభలో ప్రవేశపెట్టిన బిల్లుకి ఆమోదం పొందిన నేపథ్యంలో ప్రభుత్వం సూచనల మేరకు, వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ ఆదేశాలతో ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో సంబరాలు నిర్వహించారు. గురువారం యూనివర్సిటీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రాజ్య సభ బిల్లు చర్చను విశ్వ విద్యాలయ అధికారులు అధ్యాపకులు వీక్షించారు. బిల్లు ఆమోదం పొందిన తర్వాత రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి విశ్వవిద్యాలయ అధికారులు అధ్యాపకులతో కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. అలాగే యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ కళాశాలలతో పాటు మెన్ అండ్ ఉమెన్ హాస్టల్స్ లో విద్యార్థులు, అధ్యాపకులు వివిధ కార్యక్రమాలతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి రాజ్య సభలో చట్టబద్ధత కల్పిస్తూ బిల్లు ఆమోదం పొందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎన్నో ఇబ్బందులు వచ్చిన చివరకు ఆంధ్రుల రాజధాని అమరావతి కావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని విశ్వ విద్యాలయంలో సంబరాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అంటూ పుస్తకాల్లో లిఖించదగిన గొప్ప చారిత్రక ఘట్టం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ విద్యాలయ అధికారులు, అధ్యాపకులు, ఆధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

**అనపర్తి ( మనసులో మాట) ఏప్రియల్ 2:** మండల పరిధిలో నిర్వహించిన పది తరగతి పబ్లిక్ పరీక్షలు గురువారంతో ప్రశాంతగాముగిశాయి. పది పరీక్షలు ముగియడంతో విద్యార్థులు సంతోషంగా కేరింతలు కొట్టారు. పరీక్ష కేంద్రంలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించారు. ఇన్విజిలేటర్లు క్రమశిక్షణతో విధులు నిర్వహించడంతో పరీక్షలు సజావుగా జరిగాయి. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకుని పరీక్షలు రాశారు. అధికారులు తాగునీరు, వైద్య సేవలు వంటి మౌలిక సదుపాయాలను అందుబాటులో ఉంచారు. ఈ సంవత్సరం మండలంలో 889 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు అధికారులు తెలిపారు. పది పరీక్షలు ఎలాంటి అంతరాయాలు లేకుండా ప్రశాంతంగా ముగియడంతో అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## అమరావతి రాజధాని చట్టబద్ధతపై అమలాపురంలో

# మిన్నంటిన సంబరాలు




**అమలాపురం( మనసులోమాట) ఏప్రిల్ 02:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ఉభయ సభల్లో చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతగా, అమలాపురం నియోజకవర్గంలో సంబరాలు అంబరాన్ని తాకాయి. స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆదేశాల మేరకు, అమలాపురం రూరల్ పేరూరు "-జంక్షన్ వద్ద కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ, అమరావతిని ఏకైక రాజధానిగా ప్రకటించి చట్టబద్ధత కల్పించడం ద్వారా ఐదు కోట్ల ఆంధ్రుల కలలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిజం చేశారని కొనియాడారు. రాజధాని రైతులకు న్యాయం జరిగిందని, రాష్ట్ర భవిష్యత్తుకు ఇది ఒక శుభసూచకమని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి పార్టీల కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో

# అధికారుల నిర్లక్ష్యం పై దుమ్మెత్తి పోసిన జడ్పిటిసి సభ్యురాలు నీరుకొండ రామకుమారి



**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 2..** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ కార్యాలయం లో స్థానిక సమస్యల పై ఏలేశ్వరం మండల జడ్పిటిసి సభ్యురాలు నీరుకొండ రామకుమారి పలు అంశాలుపై ప్రభుత్వ అధికారుల తీరు పై దుమ్మెత్తి పోశారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సమావేశం లో జడ్పిటిసి నీరుకొండ రామకుమారి ఏలేశ్వరం మండలానికి చెందిన పలు అంశాల పై అధికారులను నిలదీశారు . ఈ సందర్భంగా ఎర్రవరం గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన పనులకు గ్రామ పంచాయతీ తీర్మానాలు అవసరం లేదా అని ఆమె అధికారులను ప్రశ్నించారు. ఎం. పీ నిధులు, ఎమ్మెల్యే నిధులు, రాజ్యసభ నిధులు, విబి-జి-రాంజీ-జి నిధులు, ప్రత్యేక నిధుల నుండి చేపట్టిన పనులకు గ్రామ పంచాయతీ తీర్మానం అవసరం లేదాని ఆమె ప్రశ్నించారు. ఎర్రవరం గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా లే అవుట్ కు పంచాయతీ తీర్మానాలు అవసరం ఉన్నా అవి లేకుండా చేపట్టిన పనులపై ఇప్పటికే పలుమార్లు ఆయా శాఖల ఉన్నతాధికారులకు పిర్యాదు చేశామని అన్నారు. వాటిపై అధికారులు స్పందించకపోవడం ఆమె ఒకంత అసహనానికి గురై ఇప్పుడు ఈ సమావేశంలో మళ్ళీ చర్చించ వలసి వస్తోందని ఈ సందర్భంగా ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. సంభందిత ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి నిజ నిర్ధారణ చేపట్టాలని సభ లో పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వ ఉన్నదాధికార్లకు విజ్ఞప్తి చేసారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ ని ... మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్...

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 2..** కాకినాడ లోని జె.ఎన్.టి.యు.కె 12 వ స్నాతకోత్సవ సభకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ (రిటైర్డ్) ఎస్. అబ్దుల్ నజీర్ ని కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ మర్యాద పూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ గవర్నర్ కి ఘన స్వాగతం పలికారు. గవర్నర్ పర్యటన నిమిత్తం జె.ఎన్.టి.యు పరిసర ప్రాంతాల్లో పోలీసు విభాగం చేపట్టిన భద్రతా ఏర్పాట్లు, బందోబస్తుపై ఎస్పీ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరిదేంధిర ప్రసాద్ ఇతర పోలీసు అధికారులు, యూనివర్సిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక KANCHARLA



# నూతన కలెక్టర్ ని కలసిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్‌పి బిందు మాధవ్, ప్రజా ప్రతినిధులు





**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 2..** కాకినాడ జిల్లా కలెక్టర్ గా ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ను జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బిందు మాధవ్, కాకినాడ గ్రామీణ ఎమ్మెల్యే పంతం నానాజీ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ, రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ వైడీ. రామారావు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు ఇతర శాఖల అధికారులు ఆయన మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేసారు.

# ఆటిజం అనేది ఒక నాడీ రుగ్మత

## - కుమార యాదవ్



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 2..** ఆటిజం పిల్లల అభివృద్ధికి ఆటంకం కలిగించే ఒక నాడీ రుగ్మత అని పి ఎం పి వైద్యులు కుమార యాదవ్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆటిజం నివారణ దినోత్సవం పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన గురువారం మాట్లాడారు. ఇది శారీరక, సామాజిక, భాష నైపుణ్యాలను ప్రభావితం చేసే రుగ్మత అని అన్నారు. వీరు ఇతరులతో మాట్లాడటం, కలవడం కష్టంగా భావించవచ్చని అన్నారు. ఇతరులు ఎలా ఆలోచిస్తారో లేదా ఎలా భావిస్తారో అర్థం చేసుకోవడం కష్టంగా భావిస్తారని అన్నారు. ప్రకాశవంతమైన కాంతి లేదా పెద్ద శబ్దాలు వంటివి వారికి భరించలేనివిగా ఒత్తిడితో కూడినవిగా లేదా అసౌకర్యంగా అనిపిస్తాయని అన్నారు. జన్యువల కారణంగా వచ్చే ఈ వ్యాధిని నయిం చేయడం కష్టమని అయితే తీవ్ర పరిణామాలను నివారించడానికి వివిధ స్థాయిలో చికిత్స అందించవచ్చని కుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, శిరీష, రాజా తదితరులు పాల్గొన్నారు.

# 2వేల 818 కిలోల గంజాయి ని ధ్వంసం చేసిన జిల్లా పోలీసులు



**అమలాపురం( మనసులోమాట) ఏప్రిల్ 2..** జిందాల్ పవర్ లిమిటెడ్, విశాఖపట్నం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పలు కేసుల్లో పోలీసులు సీజ్ చేసిన గంజాయిని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాలు మేరకు ధ్వంసం చేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నమోదైన 77 కేసుల్లో పోలీసులు సీజ్ చేసిన మొత్తం 2,818 కిలోల గంజాయిను జిందాల్ పవర్ ప్లాంట్‌లో నిబంధనల ప్రకారం ధ్వంసం చేయడం జరిగిందన్నారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాల నియంత్రణపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన చెప్పారు. ఈగల్ టీమ్స్" ద్వారా గంజాయి ముఠాలపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నామన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండేందుకు జిల్లా వ్యాప్తంగా కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఏవిఆర్పిబి ప్రసాద్ కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్ ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. జిందాల్ పవర్ లిమిటెడ్, విశాఖపట్నం నందు పలు కేసుల్లో పోలీసులు సీజ్ చేసిన గంజాయిని ధ్వంసం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాహుల్ మీనా ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నమోదైన 77 కేసుల్లో పోలీసులు సీజ్ చేసిన మొత్తం 2818 కిలోల గంజాయిను జిందాల్ పవర్ ప్లాంట్‌లో నిబంధనల ప్రకారం ధ్వంసం చేసినట్లు



తెలిపారు. గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాల నియంత్రణపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. "ఈగల్ టీమ్స్" ద్వారా గంజాయి ముఠాలపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండేందుకు జిల్లా వ్యాప్తంగా కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఏవిఆర్పిబి ప్రసాద్ గారు, కొత్తపేట సబ్-డివిజన్ డీఎస్పీ శ్రీ సుంకర మురళీమోహన్ గారు, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ కంఠం భూమి ఆక్రమణలో మండల రెవెన్యూ అధికారి సంతకం పోర్జరి పై కేసు నమోదు

**అయినవిల్లి (మనసులోమాట) ఏప్రిల్ 2..** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం కే. జగన్నాధపురం గ్రామంలో గ్రామ కంఠం భూమి ఆక్రమణకు సంబంధించిన వ్యవహారంలో మండల రెవెన్యూ అధికారి సంతకం పోర్జరీ కేసుపై ఇటీవల బదిలీ పై వెళ్లిన కొత్త పేట ఆర్డవో శ్రీ కర్ ఇచ్చిన ఫిర్యాదు ఆదేశాలు అనుసరించి అయినవిల్లి తహశీల్దారు విద్యాపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అయినవిల్లి ఎస్ఐ కొప్పిశెట్టి జ్యోతి ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసారు. ఈ కేసుకు సంబంధించిన వివరలు ఇలా ఉన్నాయి మండలంలోని కే. జగన్నాధపురం గ్రామంలోని సర్వే నెం. 73-4లో ఉన్న గ్రామకంఠం భూమి (సుమారు 0.17 సెంట్లు)ను మేడిశెట్టి శ్రీనివాసబాబు నకిలీ పత్రాల ఆధారంగా అమలాపురం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు నిర్ధారణ అయింది. అనంతరం ఆ స్థలంలో షెడ్ నిర్మించి ఆక్రమణకు పాల్పడ్డారని అధికారులు గుర్తించారు. ఈ భూమి గ్రామ కంఠంతోపాటు డ్రెయినేజీ కి సంబంధించిన భూమి ఉండటంతో సంబంధిత శాఖ ఏఈ ఆభూమిని సర్వేచేయించారు. దీంతో గ్రామానికి చెందిన బొబ్బిలి బాలాజీ పిజిఆర్ఎస్ ద్వారా ఫిర్యాదు చేయగా వ్యవహారం మండలతహాశీల్ధారు దృష్టి కి వచ్చింది. వెంటనే తహాశీల్దారు విద్యాపతి తన సిబ్బందితో విచారణ చేపట్టగా 2024 సంత్సరంలో మండల రెన్యూ కార్యాలయం నుండి తీసుకున్న ధృవపత్రం తో మేడిశెట్టి శ్రీనుబాబు,మేడిశెట్టి రామాంజనేయులు అనువార్లపై ఆ భూమి అమలాపురం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో వారి ఇద్దరిపై రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంట్లు తహసీల్దారు విద్యాపతికి చూపించారు. దీంతో తహశీల్దారు కార్యాలయంలో వారు పొందిన ధృవపత్రం పై విచారించగా ఆ పత్రం తమ కార్యాలయం నుండి ఇవ్వలేనట్టు నిర్ధారణ అయింది. ఇంకా ఈ వ్యవహారంలో గ్రామ వి.ఆర్.ఓ. పాత్ర కూడా ఉన్నట్లు విచారణలో బయటపడింది. ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన అక్రమ చర్యగా భావించి

గ్రామ పెద్దలు ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన అధికారులు లోతైన విచారణ జరిపి చర్యలకు ఆదేశించారు. దీంతో అయినవిల్లి పోలీస్ స్టేషన్‌లో మేడిశెట్టి శ్రీనివాసబాబు, మేడిశెట్టి రామాంజనేయులు మరియు ప్రస్తుత గ్రామ వి.ఆర్.ఓ.పై కేసు నమోదు చేశారు.

ఈ కేసును భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 336(1), 340(2), 318(4) తీ/ష 3(5) కింద నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ సెక్షన్లు తప్పుడు పత్రాల వినియోగం, మోసం చేయడం, కలిసి కుట్రపూర్వకంగా నేరం చేయడం వంటి తీవ్రమైన ఆరోపణలకు సంబంధించినవిగా అధికారులు తెలిపారు. ఈ కేసు దర్యాప్తును సబ్‌ఇన్‌స్పెక్టర్ జ్యోతి దర్యాప్తు చేపట్టగా, మరిన్ని వివరాలు విచారణలో వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని సమాచారం. ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించే ప్రయత్నాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరు చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని తహాల్దారు విద్యాపతి హెచ్చరించారు.

# టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు టీడీ జనార్ధన్ పుట్టినరోజు వేడుక



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 2..** తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ,ఎంట్రీ లిటరేచర్ చైర్మన్ టీడీ. జనార్ధన్ పుట్టినరోజు వేడుకలు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యం లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు మండపాక సుబ్బు ఫౌండేషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొట్లూరి, గౌరవ అధ్యక్షుడు బత్తుల సూర్యప్రసాద్ ప్రత్తిపాడు ఫౌండేషన్ అధ్యక్షులు అడపా జగదీష్ రూరల్ ఫౌండేషన్ అధ్యక్షులు మండపాక నాగబాబు సత్యవతి ఫౌండేషన్ సభ్యులు అభిమానులు స్థానిక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పేదల సమక్షంలో కేకు కోసి మిఠాయిలు పంచిపెట్టారు. నిలువెత్తు జనార్ధన్ చిత్రపటానికి పాలాభిషేకం, పూలాభిషేకం చేశారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా పేదలకు దుప్పట్లు, చీరలు, బియ్యం బస్తాలు పంపిణీ చేశారు. అలాగే అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ కేరేజ్ ద్వారా భోజన వసతి సమకూర్చారు. వేసవి తీవ్రత దృష్ట్యా బాటసారులకు చల్లటి చెరుకురసం, ప్రతిరోజూ నిర్వహించేలా మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుబ్బు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో టీడీ జనార్ధన్ కీలక భూమిక పోషిస్తున్నారని, నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తూ యువతకు మార్గదర్శిగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. కష్టసమయంలో ప్రతిఒక్కరిని ఆదుకుంటారని గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తితో ఫౌండేషన్ ద్వారా నిత్యం సేవా కార్యక్రమాలు రాష్ట్రమంతటా చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్రి వీరబాబు,కాలాడి వెంకటేష్, విజయలక్ష్మి, లక్ష్మీ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

### మత విద్వేషాలు రెచ్చగొడుతున్న..

# డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు ను పదవి నుంచి తొలగించాలి

## - బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పట్నాల విజయ్ కుమార్ డిమాండు




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 2:** రాజ్యాంగం పై ప్రమాణం చేసి బాధ్యతాయుతమైన పదవిలో ఉండి కుల, మత విద్వేషాలను రెచ్చగొడుతున్న డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు ను పదవి నుంచి ప్రభుత్వం తొలగించాలని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా అధ్యక్షుడు పట్నాల విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ ల వద్ద ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల సుప్రీం కోర్టు దళిత క్రైస్తవులపై ఇచ్చిన తీర్పు ను తీవ్రంగా ఖండించారు. దళితుడి ఏ మతం స్వీకరించినా సమాజం తనిని చూసే దృష్టి మారిందని అన్నారు. రాజ్యాంగం ప్రకారం మనిషి ఏ మతం అయినా పాటించవచ్చునని, అది ఈ రాజ్యాంగం కల్పించిన హక్కు అని అన్నారు. 1950 లో సిక్కు మతం తీసుకున్న దళితులకు ఎస్సీ హోదా కల్పించారని, 1990లో బౌద్ధ మతం తీసుకున్న దళితులకు ఎస్సీ హోదా కల్పించారని వివరించారు. బౌద్ధులకు, సిక్కులకు ఎస్సీ హోదా కల్పించినట్లే దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే విధంగా పార్లమెంటులో చట్టాన్ని తీసుకురావాలని కోరారు. పశ్చిమ గోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం ఆకివీడు గ్రామం పెద్దపేటలో వివాదాస్పద ప్రాంతంలో గతంలో దళితులు గొంతాలమ్మ పండుగ చేసుకొనేవారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆకివీడు దళితుల మనోభావాలను గౌరవిస్తూ గొంతాలమ్మ గుడిని రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం చేయాలని డిమాండు చేశారు. గొంతాలమ్మ గుడి ప్రాంతాన్ని రాములవారి గుడి అని లేని పోని అపోహలు సృష్టించడమే కాకుండా ఆ ప్రాంతంలో ఎటువంటి గొడవలు జరుగకుండా, దళిత పేటలో పోలీసు పికెట్ ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు వందలాదిమంది అనుచరులతో ఆ పేటలోకి వెళ్లి ఘర్షణలు జరగటానికి కారణమయ్యారని అన్నారు. ఈ ఘర్షణలకు కారణమైన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు పైన వారి అనుచరుల పైన కేసు నమోదు చేయాలని డిమాండు చేశారు. గౌరవ ప్రదమైన పదవిలో ఉంటూ ఇలాంటి ఘర్షణలకు పాల్పడుతున్న రఘు రామ కృష్ణం రాజును డిప్యూటీ స్పీకర్ పదవి నుండి తొలగించాలని బహుజన్ సమాజ్ పార్టీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆకివీడు దళితులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని బహుజన్ సమాజ్ పార్టీ తరుపున కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాజమండ్రి ఇన్చార్జ్ ఇసకపట్ల రాంబాబు, రాజమండ్రి రూరల్ ఇన్చార్జ్ కొండపల్లి సూరిబాబు,జిల్లా నాయకులు నక్కా వెంకటరత్నరాజు, రాజానగరం ఇన్చార్జ్ కోల్లాటి అబ్బులు, రూరల్ నాయకులు కొత్తపల్లి శేఖర్, కొల్లపు శ్రీను, నెల్లి సుబ్బారావు, మండా సుబ్రమణ్యం, ఏపీ పని యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# యుద్ధ సంక్షోభం తొలగాలంటూ తిరుమల లో ఎమ్మెల్సీ తోట ప్రత్యేక పూజలు

**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 2..** ఇరాన్ యుద్ధం త్వరగా ముగిసి యుద్ధ సంక్షోభం నుండి ప్రజలు అందరూ బయటపడాలని రాష్ట్ర సబ్ ఆర్డినేటర్ కమిటీ చైర్మన్ మండపేట వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. గురువారం ఉదయం రాష్ట్ర సభార్డినేట్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత యుద్ధ వాతావరణం పూర్తిగా తొలిగి పోయి శాంతి కలగాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారినీ కోరుకున్నానని చెప్పారు. హైందవ సంస్కృతి, తమ కుటుంబ సంప్రదాయం ప్రకారం తన కుమారుడు తోట పృథ్వీ రాజ్ కుమార్తె,తన మనవరాలు తలనీలాలను సమర్పించే కార్యక్రమం కోసం కుటుంబ సమేతంగా ఇక్కడికి విచ్చేసినట్లు తెలిపారు.ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో తోట త్రిమూర్తులు సతీమణి తోట సూర్యకుమారి, కుమార్డుతోట పృథ్వీరాజ్, కోడలు ప్రత్యూష, తోట కుమార్తె కొట్టు శ్రీలక్ష్మి, వియ్యంకులు సామినేని రవి, సామినేని రామ, సామినేని చీచు, సుబ్బారావు కుటుంబ సభ్యులు ఉన్నారు.

# ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**కొత్తపేట మనసులో మాట ఏప్రిల్ 2..** గోదావరి పుష్కరాలకు పుష్కర ఘాట్లను, ఆలయాలను అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. ప్రముఖ పుణ్యక్షేత్రం ర్యాలి గ్రామంలో జగన్మోహిని కేశవ స్వామి గోపాలస్వామి ఆలయంలో రూ.28 లక్షలతో చేపట్టిన రాజగోపుర నిర్మాణానికి భూమి పూజ, చేశారు. స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాగ్దేవి నగర మహాలక్ష్మి దేవి దేవస్థానంలో 2027 పుష్కర నిధులు రూ.30 లక్షలతో నిర్మించనున్న ముత్యాలమ్మ ఆలయానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి, మద్దూరి సుబ్బారావు, పాలక మండల్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆలయంలో దీపాలు వెలిగించిన టిడిపి నేతలు



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 2..** కరప మండల కేంద్రం లో ఆంధ్రుల శాశ్వత రాజధాని గా అమరావతిని ప్రకటిస్తూ పార్లమెంటు, రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందింది .ఈ నేపథ్యాన్ని పురస్కరించుకుని గురువారం రాత్రి దీపాలు వెలిగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.దీంతో గురువారం రాత్రి కరప శ్రీ వేణుగోపాల స్వామి, వెంకటేశ్వర స్వామి సన్నిధిలో టిడిపి నాయకులు దీపాలు వెలిగించారు. టిడిపి రూరల్ కో కోఆర్డినేటర్ కటకంశెట్టి బాబి ఆధ్వర్యంలో భారీగా పార్టీ నాయకులు తరలివచ్చారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. చంద్రబాబు, లోకేష్ పేరిట పూజలు చేయించారు. స్వామి సన్నిధిలో దీపాలు వెలిగించారు. ప్రధాని మోడీకి, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏటుకూరి నాగమణి ,కోన వెంకటలక్ష్మి, లావణ్య, వాకాడ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

### సుఖ సంతోషాలతో చూసే ఆరోగ్యప్రదాయినిగా

# బాపనమ్మ తల్లి అమ్మవారు



**అనపర్తి (మనసులో మాట) మార్చి 2 :** అనపర్తి పాత ఊర్లో కొలువై ఉన్న బాపనమ్మ తల్లి అమ్మవారి తీర్థ మహోత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా ప్రజలను సుఖసంతోషాలతో చూసే ఆరోగ్య ప్రధాయనిగా పూజలు అందుకుంటున్న, అమ్మవారిని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద జెయింట్ వీల్ తదితర వాటితో ఎగ్జిబిషన్ లో జాయింట్ కొలంబస్ చిన్నపిల్లల కార్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలను పెద్ద ఎత్తున విద్యుత్ దీపాలంకరణలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి పోటెత్తి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.



## సర్పంచ్ లు బాద్యతలు ముగిసాయి
## నేటి నుండి ప్రత్యేకాధికారుల పాలన

**అయినవిల్లి( మనసులోమాట) ఏప్రిల్ 2 :** గ్రామపంచాయతీల సర్పంచ్ ల యొక్క పదవీకాలం గురువారంతో ముగియడంతో నేటి నుండి గ్రామ పంచాయతీ లకు ప్రత్యేక అధికారులు బాధ్యత లు తీసుకోనిన్నారు. దీంతో అయినవిల్లి మండలంలో

గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు

అయినవిల్లి మండలో 22 పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నీయమిస్తున్నట్టు ఎంపిడిఓ సరోవర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

1. అయినవిల్లి, విలస, మడుపల్లి, ఎా. మూలపొలం గ్రామములకు ఎంపిడిఓ,
2. నేదునూరు, మాగం, అయినవిల్లిలశీక, నల్లచెరువు గ్రామములకు తహశీల్దారు
3. ఖ.జగన్నాధపురం, వీరవల్లిపాలెం, చింతనలంక గ్రామములకు ఎంఈఓ-2
4. శానపల్లిలంక గ్రామానికి అగ్రికల్చరల్ ఏఓ
5. కొండుకుదురు, పొట్టిలంక గ్రామాలకు హార్టికల్చర్ అధికారి
6. తొత్తరమూడి, వెలువలపల్లి, చీ. పెదపాలెం గ్రామాలకు డిప్యూటీ ఎంపీడీవో
7. సిరిపల్లి, క్రాప, శంకరాయగూడెం, పోతుకుర్రు గ్రామాలకు డిప్యూటీ ఎంపీడీవో (పంచాయతీరాజ్)

వారలను ప్రత్యేకాధికారులు గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఎంపిడిఓ జి. సరోవర్ తెలిపారు.

## కోట్ల మంది సంతోషించే తరుణం
### అమరావతికి చట్టబద్ధతపై ఎమ్మెల్యే వేగుళ్ళ హర్షం



**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 2..** అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు కేంద్రం ఉభయసభలలో ఆమోదం తెలపడంపై రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఇది ఏపీ చరిత్రలో కీలక ఘట్టమని పేర్కొన్నారు. ఐదు కోట్ల మంది ప్రజలు సంతోషించే శుభ సందర్భమని తెలిపారు. అమరావతి రైతుల త్యాగం, శాంతియుత పోరాటానికి ఫలితం దక్కిందన్నారు. సీఎం చంద్రబాబు పాలనలో అమరావతి దేదీప్యమానంగా వెలగబోతుందన్నారు. ఈ బిల్లు ఆమోదానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ , విద్యాశాఖామంత్రి లోకేష్ చేసిన కృషికి అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పై ప్రధాని నరేంద్ర మోదీ చూపిస్తున్న ప్రేమాభిమానాలకు ఆయనకు ఎమ్మెల్యే వేగుళ్ళ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బిల్లుకు మద్దతు పలికిన పార్టీలు, ఎంపీలకు ధన్యవాదాలు తెలిపారు.

## ఎగ్జామ్ ఆనందం క్షణాల్లో విషాదం
### డ్యాంకి సరదా ప్రాణాంతకంగా మారింది
### పదో తరగతి విద్యార్థి విషాదం



**తణుకు (మనసులో మాట) ఏప్రియల్ 2..** పబ్లిక్ ఎగ్జామ్స్ పూర్తి చేసుకున్న ఆనందంలో మండపాక డ్యాంకి వెళ్లిన భాష్యం స్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థుల్లో ఒకరు నీటిలో మునిగి మృతి చెందాడు. గోపాలపురం గ్రామానికి చెందిన విద్యార్థిని తోటి వారు సీపీఆర్ చేసి రక్షించే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనతో కుటుంబంలో విషాదం నెలకొంది.

# ప్రకృతి వ్యవసాయం -పంట వైవిధ్యంపై అవగాహన



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 2:** రాజమహేంద్రవరం కలెక్టరేట్‌లో ఏపీసీఎన్ఎఫ్, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మూడు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్ మాట్లాడుతూ గ్రామాల్లో వ్యవసాయ, ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని విశ్లేషించి, రసాయనాల వినియోగాన్ని తగ్గించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. పంటల వైవిధ్యీకరణలో భాగంగా వరి పంట నుంచి ఆయిల్ పామ్ పంటకు మార్పు అవసరమని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా తక్కువ వర్షపాతం, అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో రైతులతో ముందస్తుగా చర్చలు జరిపి, తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, పీఎండీఎస్, గ్రీన్ మ్యాన్యూర్ వంటి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలన్నారు. గ్రామ స్థాయిలో సిఎన్ఎఫ్ సిబ్బంది, అంగన్‌వాడీ కేంద్రాలతో సమన్వయం పెంచి, సేంద్రీయ కూరగాయల ఉత్పత్తి, పంపిణీ చేపట్టాలని తెలిపారు. కొన్ని మండలాల్లో కూరగాయల ఉత్పత్తి తక్కువగా ఉండగా, మండపేట వంటి ప్రాంతాల్లో మంచి ఉత్పత్తి ఉన్నందున సరైన ప్రణాళిక అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్ రైతులకు, అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీపీఎం తాతారావు, ఏడీఏ శ్రీనివాస్, ఏడీఏ కృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు. ప్రతి మండలానికి చెందిన వ్యవసాయ అధికారులు, ఉద్యాన అధికారులు, వీఏఏలు ఈ శిక్షణలో పాల్గొన్నారు. మే 15న నీటి విడుదల నేపథ్యంలో ముందస్తు ప్రణాళికలు రూపొందించి, ఎరువుల కొరత, వర్షాభావ సమస్యలను ఎదుర్కొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ముడి పదార్థాల కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున సహజ పద్ధతులపై మరింత దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో రైతులకు ఆయిల్ పామ్ పంట లాభాలు, అంతర పంటల ప్రాముఖ్యత, కిచెన్ గార్డెనింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతుల ఖర్చు తగ్గి, నేల ఆరోగ్యం మెరుగు పడుతుందని అధికారులు తెలిపారు.

## కేదార్లంక గ్రామ పంచాయతీ సర్పంచ్ వీధి వెంకటరెడ్డికు ఘనంగా పౌర సత్కారం



**కపిలేశ్వరపురం (మనసులో మాట ) ఏప్రిల్ 2..** కపిలేశ్వరపురం 2021 2026 సంవత్సరాలు మధ్య కేదార్లంక గ్రామ పంచాయతీ పాలకవర్గం అభినందన సభ ఆ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కపిలేశ్వరపురం మండలం కేదార్లంక గ్రామ పంచాయతీ అధ్యక్షుడు , మరియు మండపేట నియోజక వర్గ సర్పంచ్ ల సమైక్య అధ్యక్షుడు వీధి వెంకట రెడ్డి, వార్డు సభ్యులు ను ఆ గ్రామ ప్రముఖులు పూలమాలలు, శాలువాలు తో సత్కరించారు. గ్రామ పంచాయతీ పూర్వపు సర్పంచ్ ల చిత్ర పటాలు పంచాయతీ కార్యాలయంలో పెట్టడం అభినందనీయం అని వక్తలు సర్పంచ్ వీధి వెంకట రెడ్డి ను ప్రశంసించారు. కేదార్లంక గ్రామం పంచాయతీలో 25ఏండ్లుగా పార్ట్ టైమ్ ఉద్యోగిగా పనిచేస్తున్న స్థానికుడు గంటా రామకృష్ణ ను గ్రామస్తులు సత్కరించారు. పార్ట్ టైమ్ ఉద్యోగిగా ప్రజలకు తలలో నాలుక లా సేవలు అందించిన గంటా రామ కృష్ణ అభినందనీయుడు అని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీధి వెంకట రెడ్డి మాట్లాడుతూ.... కేదార్లంక గ్రామంలో ఎంపిటిసి, పి ఏ సి ఎస్ చైర్ పర్సన్, వార్డు సభ్యులు, సర్పంచ్ వంటి హోదాలు నిర్వహించి, గ్రామానికి తన వంతు సహాయ సహకారాలు అందించానని సభికులు నుద్దేశించి పేర్కొన్నారు. నిధులు కొరత తో సర్పంచ్ గా తాను ఆశించిన అభివృద్ధి చెయ్యలేక పోయానని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలు వరకే రాజకీయాలు చెయ్యాలి, ఎన్నికలు అనంతరం పార్టీ రహితంగా గ్రామాభివృద్ధికే ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో కేదార్లంక గ్రామాభివృద్ధి కి పాటుపడే అభ్యర్థి నే సర్పంచ్ గా ఎన్నుకోవాలని సర్పంచ్ వీధి వెంకట రెడ్డి గ్రామస్తులును కోరారు ఎవరు సర్పంచ్ అయినా తాను పూర్తి సహకారం అందిస్తానని సర్పంచ్ వీధి వెంకట రెడ్డి బరోసా ఇచ్చారు. సర్పంచ్ వీధి వెంకట రెడ్డి కు పూలమాలలు వేసి, ఫోటోలు దిగడానికి పలువురు పోటీ పడ్డారు. ముందుగా పంచాయతీ ఆవరణలో నూతనంగా నిర్మించిన కోయన్ వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎంపిటిసి యర్రంశెట్టి నాగేశ్వర రావు, పి ఏ సి ఎస్ చైర్ పర్సన్ దూలం శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ యర్రంశెట్టి సత్తి బాబు, మాజీ సర్పంచ్ లు రంకిరెడ్డి సత్య వతి వెంకటేశ్వర రావు, వెన్నేటి సుబ్బారావు, మాజీ ఎంపిటిసి లు పోలిశెట్టి బ్రహ్మయ్య, పల్లి పాప, సాదా రవి, పోలిశెట్టి గణేష్, మద్దింశెట్టి దొరబాబు,వీధి ప్రసాద్, వీధి గంగ రాజు, యర్రంశెట్టి కామ రాజు ,పేపకాయల నాగేంద్ర, పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు,అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## రంపచోడవరంలో నేషనల్ పార్క్ ను ఎకో సెన్సిటివ్ జోన్ లను వ్యతిరేకిస్తూ ఆదివాసి సదస్సు

- నేషనల్ పార్క్, ఎకో సెన్సిటివ్ జోన్లు
- ఆదివాసీలకు మనుగడ లేకుండా చేస్తాయని వక్తల విమర్శ...
- జీవించే హక్కు కోసం, అడవి పైన,అటవీ సంపదల పైన...
- హక్కు కోసం పోరాడాలని వక్తలు తెలుపు...




**రంపచోడవరం (మనసులో మాట) ఏప్రిల్ 2..** పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రంలో గురువారం ఉదయం అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, సదస్సు జరిగాయి. ఈ సదస్సుకు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. బొజ్జిరెడ్డి అధ్యక్షత వహించగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి. వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. దుర్గాప్రసాద్, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి జే. వెంకటేశ్వర్లు, అఖిలభారత ట్రైబల్ వేదిక కన్వీనర్ ఎస్. రామ్మోహన్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జె.సత్తిబాబు,పి.వెంకట్ నాయుడు, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఆర్. రఘువులు, పి. ఓ. డబ్ల్యు.జిల్లా నాయకులు బి.శ్రీదేవి, తున్నూరు సర్పంచ్ కళ్యాణి, భాస్కర్ రెడ్డి, వెట్టి చెలకల, కుటక రాయి, రాకోట తదితర గ్రామాల నుండి కుర్ల పాండవ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్ రావు, గణపతి రెడ్డి, చెలక వీధి రెడ్డమ్మ, జిల్లా నాయకులు పి సోమన్న, పాపన్న, బాలరాజు, మల్లవరపు రాజు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

ఈ సదస్సులో వక్తలు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పేరుతో 276 గ్రామాలకు సంబంధించిన లక్షల మంది గిరిజనులను పునరావాస కేంద్రాలకు తరలించి, వారి జీవించే హక్కును హరించారని, లక్షల ఎకరాల భూములు ఆదివాసీలు కోల్పోయారని, ఇప్పుడు మరల ఈ నేషనల్ పార్క్ పేరుతో, ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో ఆదివాసీలను అడవుల నుండి గెంటివేసి, అటవీ సంపదలను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి పాలకవర్గాలు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. ఆదివాసీల మనుగడను దెబ్బతీసే నేషనల్ పార్క్ ను, ఎకో సెన్సిటివ్ జోన్ రద్దు చేయాలని, అందుకోసం ఆదివాసిలంతా అల్లూరి సీతారామరాజు, ద్వారబంధాల చంద్రయ్య, కొమరం భీమ్, బిర్సా ముండా, గోండులు, సంతాలులు సాగించిన పోరాటాల స్ఫూర్తితో పోరాడాలని పిలుపు నిచ్చారు. ఆదివాసీల సాగులో ఉన్న కొండపోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, అటవీ సంపదలకు గిట్టుబాటు ధర కల్పించాలని వన్ ఆఫ్ సెవెంటీ చట్టాన్ని అమలు చేయాలని, 1996 పెస చట్టం, 2006 అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేసి ఆదివాసీల జీవించే హక్కును పరిరక్షించాలని నాయకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# అమరావతి బిల్ ఆమోదంపై హర్షం




**కాజులూరు (మనసులో మాట) మార్చి 2..** అమరావతి రాజధాని అభివృద్ధికి సంబంధించిన బిల్లు ఆమోదం పొందడంతో రాష్ట్రవ్యాప్తంగా ఆనందోత్సాహాలు జరుపుకుంటుండగా , కాజులూరు మండల పరిషత్ కార్యాలయాల్లో ఉద్యోగులు సంబరాలు జరుపుకోవడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా కాజులూరు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణం ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది.

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాంబాబు ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అమరావతి అభివృద్ధికి ఈ బిల్లు ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. రాజధాని నిర్మాణం వేగవంతమైతే రాష్ట్రానికి పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు మరింతగా పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్యాలయ సిబ్బంది కూడా ఈ సందర్భంగా తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉందని అభిప్రాయపడ్డారు. అమరావతి అభివృద్ధి ద్వారా ప్రాంతీయ సమతుల్యత సాధ్యమవుతుందని, రాష్ట్ర ప్రగతికి ఇది దోహదపడుతుందని తెలిపారు. అమరావతి బిల్లు ఆమోదం రాష్ట్ర ప్రజల్లో కొత్త ఆశలను నింపింది. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ సంబరాలు ఆ ఆనందానికి ప్రతిబింబంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఏపీఓ వెంకటలక్ష్మి ఏపిఎం టి రాము , కాజులూరు పంచాయతీ కార్యదర్శి కె ఈశ్వరి కార్యాలయ కార్యనిర్వహణ అధికారి పద్మలత సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ నాగరాజు , జూనియర్ అసిస్టెంట్ శారద మైథిలి సిబ్బంది గోవిందు పాల్గొన్నారు.



## మన రాజధాని..అమరావతి
### - జిల్లాలో పలు పాఠశాలల్లో సంబరాలు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 2:** జిల్లాలో వివిధ పాఠశాలలో గురువారం మన రాష్ట్ర రాజశాని అమరావతి పేరుతో అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఏపీ రాజధానిగా అమరావతి అని గురువారం పార్లమెంట్ లో ప్రకటన నేపథ్యంలో విద్యార్థులకు వేడుకలు, వ్యాస రచన తదితర అంశాలపై వివిధ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంబరాలు చేసుకున్నారు. మిఠాయిలు తినిపించుకున్నారు. పండుగ వాతావరణం కనిపించింది.

## ఘనంగా వాడపల్లి వెంకన్న చక్రస్నానం



**కొత్తపేట (మనసులో మాట) ఏప్రిల్ 2;** కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామి వార్షిక దివ్య కల్యాణోత్సవాల్లో భాగంగా గురువారం 6వ రోజు చక్రస్నానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గౌతమి నది తీరాన విశేషంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వామికి చక్రస్నానం నిర్వహించడం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించింది. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు పాలక మండలి సభ్యులు చలుమూరి రాంబాబు, సరెళ్ల సరిత, చింతపల్లి సత్యనారాయణ, తమ్మన సాయిప్రసాద్, మసకపల్లి త్రిమూర్తులు, వాడపల్లి సుందర శేషావతారం తదితరులు పాల్గొన్నారు. అర్చక స్వాములు వేదమంత్రాల నడుమ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించగా, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది సహకారంతో ఏర్పాట్లు చేశారు. భక్తులు హాజరై స్వామి ని దర్శించి ఆశీర్వాదాలు పొందారు.

## రామేశ్వరం అభివృద్ధి ప్రదాత చినబాబు



**పెదపూడి (మనసులో మాట) ఏప్రిల్ 2;** కాకినాడ జిల్లా పెదపూడి మండలం రామేశ్వరం గ్రామానికి ఐదు దశాబ్దాలుగా ప్రాధాన్యత గుర్తింపు తీసుకురావటమే కాకుండా, కోట్లాది రూపాయల అభివృద్ధి సాధించిన ఘనత గ్రామ సర్పంచ్ కొటికలపూడి చినబాబుకి దక్కిందని కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.శ్రీనివాస్ అన్నారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ చినబాబు అధ్యక్షతన నిర్వహించిన గ్రామపంచాయతీ పాలకవర్గ పరిపాలన ముగింపు వేడుకల సభలో శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. గ్రామాభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని శ్రీనివాస్ కోరారు. రామేశ్వరం సమగ్ర అభివృద్ధికి అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి సంపూర్ణ సహకారాన్ని అందించినప్పటికీ, గ్రామంలో కొందరు నేతల కారణంగా కోట్లాది రూపాయల అభివృద్ధికి గ్రహణం పట్టిందని యూత్ నేత కొటికలపూడి గణేష్ ఆరోపించారు. రాజకీయాలకు అతీతంగా రామేశ్వరం అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అపర చాణిక్యుడు గా చినబాబు ఎనలేని కృషి చేశారని సీనియర్ నాయకులు కోలా బాబు అన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులను గ్రామ అభివృద్ధి కమిటీ తరపున ఘనంగా సత్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సర్పంచ్ చినబాబు దంపతులను ఘనంగా సత్కరించారు. గత కొన్ని సంవత్సరాలుగా రామేశ్వరం గ్రామపంచాయతీకి విశిష్ట సేవలు అందించిన అధికారులు మన్యం శ్రీనివాస్, అచ్చిరాజు, తదితర అధికారులను సర్పంచ్ చినబాబు ఘనంగా సత్కరించారు. కోలాహలంగా వేడుకగా పాలకవర్గ ముగింపు వేడుకలను సర్పంచ్ చినబాబు ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ నేతలు గాజుల మణికంఠ, కొటికలపూడి గణేష్, రాపర్తి కృష్ణ, కొటికలపూడి శ్రీనివాస్ కుమార్ గంగుమల్ల సుబ్రమణ్యం కొటికలపూడి గోపి, పలు గ్రామాల నేతలు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

## అమరావతి బిల్లుకు ఆమోదంతో కాకినాడ కార్పొరేషన్ లో సంబరాలు
### - దీపహారతులతో ఘనంగా వేడుకలు



**కాకినాడ ( మనసులో మాట) ఏప్రిల్ 2..** రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ విభజన చట్టానికి సవరణ చేసే బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ శుభ సందర్భంగా అమరావతికి మద్దతు పలికిన దేశ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చిన “మన రాజధాని అమరావతి” దీపహారతి కార్యక్రమం విస్తృతంగా జరిగింది. ఈ మేరకు కాకినాడ నగరపాలక సంస్థ మెప్మా ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేకంగా కార్యక్రమం నిర్వహించారు. కార్యాలయాన్ని రంగవల్లులు, దీపాలతో అందంగా అలంకరించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. సాయంత్రం 7 గంటలకు దీపాలు వెలిగించి అమరావతికి మద్దతుగా దీపహారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీఆర్వో కె. శైలజ, సిటీ మిషన్ మేనేజర్ డి. వెంకట్రాజు, సూపరింటెండెంట్ సతీష్, మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లు, ఆర్పీలు పాల్గొన్నారు. అలాగే నగరం లోని అన్ని వార్డుల్లో స్వయం సహాయక సంఘ సభ్యులు తమ తమ ఇళ్ల వద్ద దీపాలు వెలిగించి ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. మొత్తం నగరంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక

# అమరావతికి పార్లమెంట్ అభయం.. ఇది ఐదు కోట్ల ఆంధ్రుల విజయం

## అమరావతికి పార్లమెంట్ చట్టబద్ధత కల్పించడంపై మంత్రి కందుల దుర్గేష్ హర్షం

- ఐదేళ్ల చీకటి పాలన అంతమైంది - ఇక రాష్ట్ర పునర్నిర్మాణం ప్రారంభం..ఇది చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించిన మంత్రి దుర్గేష్
- ప్రధాని మోదీ, అమిత్ షా, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిల్లుకు మద్దతు తెలిపిన అన్ని పార్టీలకు కృతజ్ఞతలు
- జగన్ 'మూడు ముక్కలాట'కు పార్లమెంట్ సాక్షిగా చరమగీతం...ఇది అమరావతి రైతులు, మహిళల పోరాటానికి దక్కిన గౌరవం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 2:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతికి పార్లమెంట్ ఉభయ సభల్లో చట్టబద్ధత కల్పిస్తూ బిల్లు ఆమోదం పొందడంపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి దుర్గేష్ అమరావతి బిల్లు రాజ్యసభలో మూజువాణి ఓటుతో ఏకగ్రీవంగా ఆమోదం పొందిన అనంతరం ఒక కీలక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా జగన్ మోహన్ రెడ్డి 'మూడు రాజధానుల' పేరుతో రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారని ధ్వజమెత్తారు. "జగన్ విధ్వంసం చేస్తే.. కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. రాజధానిపై జగన్ వక్రబుద్ధి మారలేదు అనడానికి నిన్న ఆయన తెరపైకి తెచ్చిన 'మావిగన్' ప్రతిపాదనే నిదర్శనం. జగన్ చంచల మనస్తత్వాన్ని చూసి దేశమంతా నవ్వుకుంటోంది" అని ఎద్దేవా చేశారు. అమరావతిని వైసీపీ వ్యతిరేకిస్తున్నా, దేశంలోని 40కి పైగా రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా మద్దతు పలకడం అమరావతి ప్రాశస్త్యాన్ని చాటిచెబుతోందని అన్నారు. అమరావతి కోసం ఒక్క రూపాయి ఆశించకుండా భూములిచ్చి, 1600 రోజులుగా పట్టుదలతో ఉద్యమం చేసిన రైతులు, మహిళల పోరాట ఫలితమే నేటి ఈ విజయం అని మంత్రి దుర్గేష్ కొనియాడారు. విభజన చట్టంలోని సెక్షన్ 5(2)కు సవరణ ద్వారా అమరావతికి శాశ్వత చట్టబద్ధత లభించడం రాష్ట్ర పునర్నిర్మాణానికి నాంది అని పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక బిల్లును ప్రవేశపెట్టిన ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా, సహాయ మంత్రి నిత్యానందరాయ్, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిల్లుకు మద్దతు తెలిపిన అన్ని పార్టీలకు, ఎంపీలకు మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అలుపెరుగని కృషి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్థిరమైన నిబద్ధత వల్లే అమరావతికి ఈ స్థాయి గౌరవం దక్కిందని స్పష్టం చేశారు. రాజధానిపై సందిగ్ధత తొలగడంతో ఇకపై అంతర్జాతీయ పెట్టుబడులు వెల్లువెత్తుతాయని, పారిశ్రామికంగా, పర్యాటకంగా ఏపీ కొత్త పుంతలు తొక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రాజధానికి పట్టిన గ్రహణం వీడిన ఈ ఆనంద సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కూటమి శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకుందామన్నారు. ప్రతి ఇంట్లో, ప్రతి ఊరిలో "అమరావతికి దీపహారతులు" ఇచ్చి ఈ చారిత్రక విజయాన్ని వేడుకగా జరుపుకోవాలని కోరారు. వికసిత్ భారత్ సాకారం కావాలంటే వికసిత్ ఆంధ్రప్రదేశ్ అవసరమని, అందుకు కేంద్ర సహకారంతో విజనరీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతామని మంత్రి కందుల దుర్గేష్ పునరుద్ఘాటించారు.



## పి నాయకంపల్లి సర్పంచ్ అన్నపూర్ణ మృతి

**గండేపల్లి (మనసులో మాట )ఏప్రిల్ 2..** గండేపల్లి మండలం పి నాయకశీ పల్లి గ్రామానికి చెందిన వైసిపి యువ నాయకులు మలిరెడ్డి పాపారావు తల్లి, గ్రామ సర్పంచ్ మలిరెడ్డి అన్నపూర్ణ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. సర్పంచ్ మృతి వార్తతో గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామ ప్రజలకు అనేక సేవలు చేసిన మలి రెడ్డి వారి కుటుంబంలో ఇటువంటి సంఘటన జరగటం చాలా బాధాకరంగా ఉందని పలువురు కన్నీరు పరమంతమయ్యారు. ఆమె మృతి పట్ల ప్రజా ప్రతినిధులు అధికారులు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె లేని లోటు తీరని లోటు అని పలువురు తెలిపారు. ఆమె మృతి పట్ల మాజీ మంత్రి తోట నరసింహం, కాకినాడ జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షులు రామకుర్తి శ్రీరామచంద్రమూర్తి, గండేపల్లి ఎంపీపీ చలగళ్ల దొరబాబు, మండల వైసీపీ అధ్యక్షులు మద్దిపట్ల రామకృష్ణ, అధికారులు,తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.


## గండేపల్లి లో రెచ్చిపోతున్న కేబుల్ వైర్ల కేటుగాళ్లు



**గండేపల్లి (మనసులో మాట) ఏప్రిల్ 2..** మండల కేంద్రమైన గండేపల్లి లో సుమారుగా వారం రోజులు నుండి రైతులు పొలాల్లో బోర్ల వద్ద ఉన్న కేబుల్స్ ను కేటుగాళ్లు దొంగిలించి పోతున్నారు. అసలే వేసవికాలం నీటి ఎద్దడి కారణంగా రైతులు బోర్ల మీద ఆధారపడి పండించుకున్న పంటలను ఈ వైర్ల దొంగతనం వల్ల రైతులు చాలా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల క్రితం తొండాపు సత్యనారాయణ రెడ్డి మరియు సిహెచ్ శ్రీదేవి గారి పొలంలో బోర్ల వద్ద కేబుల్ వైర్లు దొంగలించకపోతున్నారని గ్రామానికి చెందిన రైతులు గగ్గోలు పెడుతున్నారు. బుధవారం రాత్రి గ్రామానికి చెందిన రెడ్డి సుబ్బారావు, రెడ్డి రామకృష్ణ, సిహెచ్ శ్రీదేవి పొలాల్లో ఉన్న మోటార్లు వద్ద వైర్లు దొంగలు కట్ చేసి అందులో ఉన్న రాగిణి తీసుకెళ్లి పోయారన్నారు.

నిన్న రాత్రి కూడా దొంగిలించకపోవడంతో రైతులు దొంగల పట్ల స్థానిక పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేశారు. ఆ దొంగలను వెంటనే పట్టుకోవాలని రైతును ఆదుకుని న్యాయం చేయాలని తెలుపుతున్నారు. ఈ విషయంపై రైతులు పోలీసులకు ఫిర్యాదు చేసామన్నారు.

స్థానిక ఎస్ఐ శివ నాగబాబుని వివరణ కోరగా ఇటువంటి ఫిర్యాదు నా వద్దకు రాలేదని తెలిపారు.





## మల్లాడి మాయ మాటలు నమ్మవద్దు

- లేనిపోని హామీలతో ప్రజలను మభ్యపెడుతున్నారు - ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గొల్లపల్లి





**యానాం (మనసులో మాట) ఏప్రిల్ 2:** లేనిపోని హామీలతో మల్లాడి ప్రజలను మభ్య పెడుతున్నారని, ఆయన మాటలను నమ్మవద్దని సిట్టింగ్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ విమర్శించారు. గురువారం యానాం నియోజకవర్గ పరిధిలోని శివారు గ్రామం దరియాలతిప్ప తదితర గ్రామాల్లో ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. దొమ్మేటి పేట, సీతారాంనగర్ గ్రామాల్లో ఆయన ప్రచారం జోరుగా సాగింది. ఈ సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం తీరుతో ప్రజలు విసిగిపోయారని, ప్రజలు మార్పు కోరుతున్నారని తెలిపారు. పుదుచ్చేరిలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే యానాం అభివృద్ధి జరిగిందని తెలిపారు. గ్రామాల్లో సమస్యలు తనకు తెలుసు అని, ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఐదేళ్లపాటు తాను చేయాలనుకున్న పనులన్నింటికీ మల్లాడి అడ్డుపడి యానం ప్రజలకు తీరని అన్యాయం చేశారన్నారు. ఆయుష్మాన్ భారత్ ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి వీలవుతుం దన్నారు. విద్య, మెరుగైన వైద్యం, అభివృద్ధి, ఉపాధికల్పన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని తెలిపారు. ముఖ్యంగా శివారు ప్రాంతాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. 25 ఏళ్ల పాటు ప్రతినిధిగా ఉన్న మల్లాడి ప్రజలకు చేసింది ఏమీ లేదని, ప్రస్తుతం సవతి ప్రేమ చూపిస్తూ అనేక హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆయన మాటలు అసలు నమ్మవద్దని ప్రజలను కోరారు. గత ఐదేళ్లలో యానాం అభివృద్ధిని అడ్డుకున్నారన్నారని ఆరోపించారు. ఇప్పటి వరకూ ఎన్డీయే ప్రభుత్వశీ అధికారంలో ఉండగా, ముఖ్యమంత్రి రంగస్వామికి అత్యంత సన్నిహితులుగా ఉంటూ, పుదుచ్చేరి ప్రతినిధిగా పదవి ఉన్నప్పటికీ ఆయన చేసింది ఏమీ లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే వస్తే అన్నీ చేసేస్తానని ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ఏప్రిల్ 9న జరిగే ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. అదేవిధంగా చింతావారి వీధి, దోబీ స్ట్రీట్, తిక్కిరెడ్డి స్ట్రీట్, మసీదు వీధి, బల్ల వారి వీధి, త్యాగరాయ వారి వీధిలో కాంగ్రెస్ అభ్యర్థి గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ సతీమణి లక్ష్మీ స్నేహ ఎన్నికల ప్రచారం నిర్వహించి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రజలు పలు చోట్ల ఘనంగా స్వాగతం పలికారు. మహిళా కార్యకర్తలు, అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.



## అమరావతి'కి మద్దతుగా నిలిచిన ప్రధాని మోడీకి కృతజ్ఞతలు

- కాకినాడ పార్లమెంట్ సభ్యులు ఉదయ్ శ్రీనివాస్

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 2..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతి కి చట్టబద్ధత కల్పించే బిల్లును పార్లమెంటు ఆమోదించడం సంతోషంగా ఉందని, పెద్దన్నలా అండగా ఉండి సహకరించిన ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. పార్లమెంటు ఉభయ సభల్లో రాజధాని బిల్లు ఆమోదం పొందడంతో గురువారం ప్రధాని నరేంద్ర మోడీని, అలాగే సహకరించిన కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు లను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలపడం జరిగిందన్నారు. చారిత్రాత్మక బిల్లు ఆమోదం పొందిన తర్వాత జనసేన పార్టీ తరపున, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తరపున ప్రధాని మోడీని కలిసి కృతజ్ఞతలు తెలపడం గర్వంగా భావిస్తున్నానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. కుట్రలు, అవాంతరాలు ఛేదించుకుని నేడు రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్ట భద్రత కలిగిన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో త్వరలోనే దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా, ప్రపంచ శ్రేణి నగరంగా అమరావతి రూపుదిద్దు కుంటుందని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## అమరావతికి చట్టబద్ధతపై నగరపాలక సంస్థ కార్యాలయంలో వేడుకలు




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 2:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదం తెలపడంతో.. నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం సాయంత్రం వేడుకలు నిర్వహించారు. అమరావతికి మద్ధతు పలుకుతూ.. కార్యాలయ ప్రాంగణాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించి, రంగురంగుల ముగ్గులతో తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ.. ఒక రాష్ట్ర రాజధానికి కేంద్రం చట్టబద్ధత కల్పించడం దేశంలో ఇదే తొలిసారి అన్నారు. రానున్న రోజుల్లో వరల్డ్ క్లాస్ రాజధానికి అమరావతి రూపుదిద్దుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, నగరపాలక, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన... ఏపీ పునర్విభజన చట్ట సవరణ బిల్లు...

# పార్లమెంట్ లో ఆమోదం తో నేడు చారిత్రాత్మక దినం

- రాజధాని అమరావతికి పట్టిన వైసీపీ గ్రహణం నేటితో వీడింది...
- విజయోత్సవ సంబరాలలో వనమాడి మోహన వర్మ, మల్లిపూడి వీరు





**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 2..** ఏపీ రాజధాని అమరావతి విషయంలో నేడు మరో కీలక ఘట్టం ఆవిష్కృతం కాబోతోందని, ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించి ఒక చారిత్రాత్మక 2026 ఏప్రిల్ 1 వ తేది చరిత్ర లో నిలిచి పోతుందని కాకినాడ జిల్లా ప్రొఫెషనల్ అధ్యక్షులు వనమాడి మోహన్ వర్మ నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర పునర్విభజన చట్ట సవరణ బిల్లుకు పార్లమెంట్ లో ఆమోదం లభించిన సందర్భంగా శాసనసభ్యుడు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో మెయిన్ రోడ్, టౌన్ హాల్ సెంటర్ నందు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ముందుగా సర్వమత ప్రార్థనలు నిర్వహించి, పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, మెయిన్ రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించి దారి పొడవునా నగర ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోహన్ వర్మ మల్లిపూడి వీరు మాట్లాడుతూ అమరావతి బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందుందని, కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే ఇది సాధ్యమైందని, ప్రతిపక్ష నేత జగన్ మోహన్ రెడ్డి గత ఐదేళ్లు రాష్ట్రాన్ని రాజధాని లేకుండా చేశారని, అమరావతి అంటే ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు సెంటిమెంట్ అనీ, అమరావతి పేరు వింటే జగన్‌కు కంపరంగా ఉంటుందిని, అందుకే నిత్యం ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతిపై విషం కక్కుతున్నారని, అమరావతి అని పలకడానికి కూడా ఇష్టపడక మావిగన్ అని వింత చేష్టలు ప్రవర్తిస్తున్నాడని, అమరావతి పట్ల ఆయనకున్న ద్వేషం భవిష్యత్తులోనూ మారదని నిన్నటితో మరోసారి స్పష్టమైంది అని, గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి 3 రాజధానలు పేరుతో రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అభివృద్ధి చెందకుండా కుట్రల పన్నాదని, నేడు కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆంధ్ర రాష్ట్ర రాజధానిగా చట్ట సవరణ బిల్లుకు పార్లమెంట్లో ఆమోదం చేయించిందని, ఇప్పుడు ఆంధ్ర రాష్ట్ర ఏకైక రాజధాని నా రాజధాని అమరావతి అని ప్రతి ఒక్కరూ గౌరవంగా చెప్పుకునే రోజు వచ్చిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు తుమ్మల రమేష్, బచ్చు శేఖర్, ఎస్ కే రహీమ్, చింతా పేర్రజ్జు, పంతాడి రాజు, ఓమ్మి బాలాజీ, ఎండీ ఆన్సర్, గదుల సాయిబాబా, పలివెల రవి అనంత కుమార్, తుమ్మల సునీత, చింతలపూడి రవి, బలసాడి రంగారావు, పినపోతు జీవారత్నం, మండపాక దుర్గాప్రసాద్, సంఘాని సత్యం, పినపోతూ రాము, అంబటి చిన్న, ఓలేటి పాండురంగడు, గాది శివరామకృష్ణ, కోపనాతి నాగ కుమారి, పిర్ల లక్ష్మి ప్రసన్న, మూగు చిన్ని, ముత్యాల అనురాధ, నమ్మి సత్యవాణి, మల్లాడి ఏడుకొండలు, సంఘాని నాగూర్, బలసాడి శ్రీను, పట్టా ధనలక్ష్మి, పాలపు రాజు, ఆదం సతీష్, పినపోతు సత్తిబాబు, ఎరిపిల్లి రాము, గెడ్డం పూర్ణ చంద్రశేఖర్, అరదాడి శివ, మూగు రాజు, ప్రేమానందం, మోస పేతురు, జొన్నాడ వెంకటరమణ, అంగడి దుర్గారావు, గుజ్జు బాబు, గోపిశెట్టి బూరయ్య, పసుపులేటి వెంకటేశ్వరరావు, పలివేల లక్ష్మి, వీరం రెడ్డి వెంకట్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి రాజధాని వేడుకల్లో పాల్గొన్న.. కాకినాడ ఆర్డిఓ మల్లిబాబు





**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 2..** రాష్ట్ర రాజధానిగా అమరావతి చట్టసభల్లో ఆమోదం పొందిన నేపథ్యంలో కాకినాడ ఆర్డీవో కార్యాలయంలో అమరావతి రాజధాని వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి రంగవల్లులు తో కార్యాలయాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఆర్డీవోఎస్.మల్లి బాబు మాట్లాడుతూ ప్రజా రాజధానిగా అమరావతి చట్టసభల్లో ఆమోదం పొందడం రాష్ట్రానికి గర్వకారణం అని ఇందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఉప ముఖ్య మంత్రి కొనేదల పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తదనంతరం కేక్ కటింగ్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కార్యాలయపు సిబ్బంది తో పాటు ఇతరులు పాల్గొన్నారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



# నేటి నుండి పంచాయతీలకు ప్రత్యేక అధికారుల పాలన

**- జె. రాంబాబు (ఎంపీడీవో)**

**కాజులూరు (మనసులో మాట) మార్చి 2..** గ్రామీణ అభివృద్ధికి పంచాయతీ రాజ్ వ్యవస్థ ఎంతో కీలక పాత్ర పోషిస్తుందనీ ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలో పరిష్కరించడం, గ్రామాభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను అమలు చేయడం వంటి బాధ్యతలు పంచాయతీలవే అయితే కొన్ని సందర్భాల్లో పంచాయతీ పాలనలో అంతరాయాలు ఏర్పడకుండా ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించి పాలనను కొనసాగిస్తుందనీ ఎంపీడీవో జే రాంబాబు తెలిపారు .గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాంబాబు ఒక ప్రకటనలో తెలుపుతూ గురువారంతో పంచాయితీ సర్పంచ్ల పాలన ముగియడంతో శుక్రవారం నుండి గ్రామపంచాయతీ విధులకు ఆటంకాలు జరగకుండా మండల స్థాయిలో ప్రతి పంచాయతీకి ప్రత్యేక అధికారిని నియమించే సందర్భంలో ప్రత్యేక పాలన జరుగుతుందన్నారు.పంచాయతీలకు ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఈ చర్య గ్రామాభివృద్ధి కార్యక్రమాలు ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగించేందుకు తీసుకున్న నిర్ణయం అని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు లేదా కొత్త పాలకవర్గం ఏర్పడే వరకు ప్రత్యేక అధికారులు గ్రామ పరిపాలనను నిర్వహిస్తారనీ మండలంలోని ఎంపీడీవో ,తాహలసిల్దార్ , మండల వ్యవసాయ అధికారి ,విద్యాశాఖ అధికారులు ,డిప్యూటీ ఎంపీడీవోలు ప్రత్యేక అధికారులుగా ఉండడం జరుగుతుందని జిల్లా అధికారుల నుండి ఉత్తర్వులు మేరకు ఆయా గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులగా నియమించడం జరుగుతుందన్నారు.

ప్రత్యేక అధికారులు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తూ, ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు అయ్యేలా చూస్తారనీ. గ్రామ ప్రజల సమస్యలను సమయానికి పరిష్కరించడం, పారదర్శకతను కాపాడడం వారి ప్రధాన బాధ్యతలు. ముఖ్యంగా శుచిత, తాగునీరు, రహదారులు, విద్యుత్ వంటి ప్రాథమిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తారనీ తెలిపారు.

ఈ విధానం వల్ల గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోకుండా కొనసాగుతాయని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరిపాలన జరుగుతుందని ఎంపీడీవో రాంబాబు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.గ్రామ ప్రజలు కూడా అధికారులతో సహకరించి, గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఎంపీడీవో జె. రాంబాబు గారు కోరారు.

# రాజధానిగా అమరావతిని గుర్తించడంపై హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర బీజేపీ కార్యదర్శి



**రంపచోడవరం మనసులో మాట ఏప్రిల్ 2..** పోలవరం జిల్లా అడ్డతీగల మండలం అడ్డతీగల లోని బిజెపి రాష్ట్ర కార్యదర్శి బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఈ స్వప్న కుమారి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాజధానిగా అమరావతిని పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టడంపై బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి హర్షం వ్యక్తం చేశారు. అమరావతికి రాజధాని హోదా చట్టపరంగా రావడానికి ఎన్డీఏ కూటమి కారణమని అన్నారు అమరావతి నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తూ ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ పార్లమెంటు ఉభయ సభల్లో రాష్ట్ర విభజన చట్టం 2014 సవరణ బిల్లును ఆమోదం తెలిపిన శుభ సందర్భంగా ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ కి రాష్ట్ర ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాం అని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ స్వప్న కుమారి తెలియజేశారు.

# పార్లమెంట్ ఆమోదించడం చారిత్రాత్మకం

**- అమరావతి బిల్లు ఆమోదంపై టిడిపి జిల్లా అధ్యక్షులు బడేటి చంటి వ్యాఖ్య..**

**- ఏలూరులో అంబరాన్నంటిన సంబరం**



**ఏలూరు, ఏప్రిల్ 2 (మనసులో మాట)** ..రాష్ట్ర రాజధానిగా అమరావతిని నిర్ణయిస్తూ పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లు ఆమోదం పొందటం చారిత్రాత్మకమని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. పార్లమెంటు ఉభయ సభల్లో అమరావతికి చట్టబద్రత లభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఏలూరులో టిడిపి శ్రేణులు భారీ ప్రదర్శన నిర్వహించారు. జిల్లా టిడిపి అధ్యక్షులు బడేటి చంటి సారధ్యంలో నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాలను చేతపట్టుకుని ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. స్థానిక పవర్ పేట లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి పాత బస్టాండ్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, పెద్ద ఎత్తున పూలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం అక్కడినుండి వసంత మహల్ సెంటర్లోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్దకు చేరుకుని ఆయన విగ్రహానికి కూడా పూలమాలలు వేసి, పూల వర్షం కురిపిస్తూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఆంధ్రుల రాజధాని అమరావతి గౌరవాన్ని పెంచే అద్భుత రాజధానిగా మారబోతోందని పేర్కొన్నారు. ఇటువంటి చరిత్రకు కారకులైన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారని పేర్కొన్నారు. అభినవ శ్రీకృష్ణదేవరాయలుగా ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదిస్తారని ఆయన కొనియాడారు. అమరావతి రాజధానిని అభివృద్ధి చేసి ఆదాయం సృష్టించాలన్న చంద్రబాబు కలలు త్వరలోనే సాకారం అవుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నేత రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చేసిన కృషిని తెలుగుజాతి ఎన్నటికీ మరువదని బడేటి చంటి పేర్కొన్నారు. రాజధాని విషయంలో వైసిపి తీరు దుర్మార్గమని, ప్రజలు ఆ పార్టీ నాయకులను ఎన్నటికీ క్షమించరని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు కూడా వైసీపీని నమ్మే పరిస్థితిలో లేరని ఏ ఎన్నికలు జరిగినా ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించిన ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతుల త్యాగాలకు నేడు పూర్తి భరోసా దక్కింది

**- తెదేపా యువ నాయకులు బండారు సంజీవ్ ఆకుల రామకృష్ణ**



**కొత్తపేట మనసు లో మాట ఏప్రిల్ 2..** రాజ్యసభలో అమరావతి బిల్లు పాసైన నేపథ్యంలో కొత్తపేటలో ర్యాలీ నిర్వహించిన యువ నాయకుడు సంజీవ్. అనపర్తి టిడిపి ఇంచార్జ్ ఆకులు రామకృష్ణ, లోక్సభ, రాజ్యసభల్లో ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ బిల్లు ఆమోదం పొందడంతో ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతి మహోన్నతంగా అభివృద్ధి చెందుతుందని తెలుగుదేశం నాయకులు తెలిపారు. అమరావతి సభలో ఆమోదం పొందిన సందర్భంగా గురువారం ఆకుల రామకృష్ణ కూటమి నాయకులు జాతిపిత మహాత్మగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, తెలుగు ఆత్మగౌరవ ప్రతీక అన్న ఎన్టీఆర్, దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొత్తపేట బస్టాండ్ సెంటర్ నుంచి కమ్మిరెడ్డిపాలెం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ పూర్వం దేవతలు యజ్ఞం చేస్తుంటే రాక్షసులు అడ్డుకునే వారిని ఆ విధంగా అమరావతి నగర నిర్మాణాన్ని వైసిపి నాయకులు, జగన్ అడ్డుకున్నారని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం, ఒక్క వైసీపీ తప్ప, దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు అమరావతి ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా రూపొందించిన బిల్లుకు మద్దతు తెలపడంతో ఇక నగర నిర్మాణానికి అన్ని అడ్డంకులు తొలగిపోయాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీ,ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో అమరావతి సమున్నతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.

# జయహో అమరావతి...జయజయహో అమరావతి నినాదాలతో మార్మోగిన జగ్గంపేట

**- అమరావతికి చట్టబద్ధత దక్కడంతో జగ్గంపేట ప్రజల్లో పెల్లుబికిన ఆనందం**

**- కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్**

**- జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో అమరావతి చట్టబద్ధత సంబరాలు**



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 2..** జయహో అమరావతి...జయహో చంద్రబాబు నినాదాలతో జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం దద్దరిల్లింది. రాష్ట్ర రాజధాని అమరావతి బిల్లు లోక్ సభ, రాజ్యసభల్లో ఏకగ్రీవంగా ఆమోదం పొంది, చట్టబద్ధత లభించడం పట్ల కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించి దీపాలతో జై అమరావతి అని జ్యోతి ప్రజ్వలన చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ శ్రేణులు, ప్రజల్లో ప్రజా రాజధాని అమరావతి కి చట్టబద్రత కల్పించడంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో ఆనందం పెల్లుబికింది అని జగ్గంపేట నియోజకవర్గంలో కూడా భారీగా టపాసులు కాల్చి పార్టీ శ్రేణులు సంబరాలు అంబరాన్ని అంటేలా నిర్వహించారు అని అన్నారు. లి"అమరావతి శాశ్వతం... అమరావతి అజేయం" అనిజగన్మోహన్ రెడ్డి పాలనలో రాజధాని ఏదో చెప్పలేని దౌర్భాగ్యపు పరిస్థితి నుండి మా రాజధాని అమరావతి అని సగర్వంగా చెప్పుకునే పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం తీసుకురావడం ప్రతి తెలుగువారు గర్వించదగిన విషయం అన్నారు. ప్రధాని మోడీ, కేంద్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, యువమంత్రివర్యులు నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తును నిర్మించే రాజధాని అమరావతి... తెలుగువారి కీర్తి ప్రతిష్టలకు తలమానికంగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలుగుదేశంపార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం హామీలను గాలికొదిలేసింది..

**- పిఠాపురంలో వైఎస్సార్సీపీ నేతల ఆగ్రహం**



**పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 2:** పిఠాపురం పట్టణంలోని మసీదు మాన్యం ప్రాంతంలో గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో సుమారు 300 మంది పేదలకు కేటాయించిన 6 ఎకరాల విస్తీర్ణం గల ఇళ్ల స్థలాలను రద్దు చేసేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై మాజీ ఎంపీ వంగా గీత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

గురువారం పిఠాపురం వైఎస్సార్సీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. పేదల కోసం కేటాయించిన ఇళ్ల స్థలాల ఆవరణలో కూటమి నాయకుల రాజకీయ లబ్ధి కోసం ఆసుపత్రి భవనాల నిర్మాణాలు చేపట్టే చర్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలం ఇస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం, నేడు ఉన్న స్థలాలను లాక్కొని ప్రభుత్వ నిర్మాణాలు చేపట్టడం శోచనీయమన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలను నిలువునా మోసం చేస్తోందని, ఇచ్చిన హామీల్లో కనీసం 50 శాతం కూడా అమలు చేయడం లేదని ఆమె ఎద్దేవా చేశారు. అసలు కాకినాడలో నిర్మించాల్సిన కళాశాలను పిఠాపురానికి మార్చడం వెనుక ఉన్న అంతర్యం ఏమిటని, ఎవరికో స్వార్థ ప్రయోజనం చేకూర్చడం కోసం అధికార యంత్రాంగం అంతా కూడబలుకుకొని పేదల గూడును అన్యక్రాంతం చేయాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని ఆమె ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మండలి సభ్యుడు గండేపల్లి బాబి, రాష్ట్ర యువజన కార్యదర్శి ఉలవలభూషణం , సీనియర్ కౌన్సిలర్ బొజ్జా రామయ్య, పట్టణ అధ్యక్షుడు రావుల మాధవరావు మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పచ్చిమల్ల జ్యోతి అప్పలరాజు, పట్టణ మహిళా అధ్యక్షురాలు లలితా దేవి, ఇళ్ల స్థలాల లబ్ధిదారులు పాల్గొని ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు.



# వైభవంగా జగన్మోహిని కేశ వ స్వామి చక్ర స్నానం


**కొత్తపేట మనసులో మాట ఏప్రిల్ 2..** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం, ర్యాలి గ్రామంలో వేంచేసియున్న జగన్మోహిని కేశవ స్వామి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవములు సందర్భంగా ఉదయం స్వామి కి అభిషేకం, తులసిపూజ, అమ్మ కి కుంకుమార్చన, నిత్య ఉపాసన, బలిహరణ, పూర్ణాహుతి, నీరాజన మంత్రపుష్పములు, వేదపారాయణ, కార్యక్రమాల అనంతరం మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా ప్రధాన పంట కాలువ వద్ద స్వామి చక్రస్నానం , కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం కరటూరి వెంకట శ్రీనివాసరావు బృందం, అంకంపాలెం వారిచే అన్నమయ్య స్వరార్చన కార్యక్రమం, ఉమా నృత్యనికేతన్, రాజమహేంద్రవరం బి సత్యసాయి తన్మయి, వెదిరేశ్వరం కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి . చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, పాలక మండలి సభ్యులు ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురం నియోజకవర్గంలో కోలాహలంగా అమరావతి ఉత్సవాలు



**పెద్దాపురం, ఏప్రిల్ 2 (మనసులో మాట)..** కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో అమరావతి విజయోత్సవ వేడుకలను కోలాహలంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, భారత ప్రధాని నరేంద్ర మోడీ కృషితో అమరావతికి జాతీయస్థాయి ప్రాధాన్యత లభించిందన్నారు. అమరావతి రాజధానిగా ఏర్పాటు కావడం యావత్తు తెలుగు జాతికి గర్వకారణమని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. పెద్దాపురం, సామర్లకోట పట్టణాల్లో గురువారం సాయంత్రం పెద్ద ఎత్తున విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. సామర్లకోట మఠం సెంటర్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రతి ఇంట అమరావతి ఉత్సవాలను నిర్వహించాలని ఎమ్మెల్యే చినరాజప్ప కోరారు. ఈ కార్యక్రమంలో రాజా సూరిబాబు రాజు, బదుగు శ్రీకాంత్, వాసు, కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర, గోల్టి సత్యనారాయణ, పడాల వీరబాబు, అందుగుల జార్జి చక్రవర్తి, కాళ్ల రవీంద్ర, కాపవరపు కుమార్, మహిళ నేత రామలక్ష్మి తెలుగుదేశం నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అమరావతి రాజధాని సందర్భంగా.. విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేసిన కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 2:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతి ప్రకటించిన సందర్భంగా గురువారం రాత్రి కోటిపల్లి బస్టాండు సమీపంలోని బీసీ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులతో కలసి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రాష్ట్ర అభివృద్ధిలో విద్యార్థులు ముఖ్య పాత్ర పోషించాలని, లక్ష్య సాధనలో కృషి చేయాలని సూచించారు. విద్యార్థులతో స్నేహ పూర్వకంగా మాట్లాడి, వారి విద్యాభ్యాసం, భవిష్యత్తు లక్ష్యాల గురించి విచారించారు. అమరావతి రాజధాని ప్రకటన రాష్ట్ర పురోగతికి దోహదపడుతుందని, విద్యార్థులు కూడా ఈ విజయాన్ని ఆనందంగా స్వీకరించడం హర్షణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి బీ శశాంక, వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

KANCHARLA మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక



# రథయాత్రలో ప్రమాదం

**- రథం చక్రం కింద పడి యువకుడు మృతి**

**పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 2:** గొల్లప్రోలు మండలంలోని చేబ్రోలులో జరిగిన సీతారామస్వామి రథయాత్రలో ప్రమాదవశాత్తు రథం చక్రం కింద పడి ఓ యువకుడు మృతి చెందినట్లు గొల్లప్రోలు ఎస్సై ఎన్. రామకృష్ణ తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం.. బుధవారం రాత్రి చేబ్రోలులో రథం కదులుతుండగా, కత్తిపూడి గ్రామానికి చెందిన దుక్కా వెంకటేష్ (21) రథం తాడు లాగడానికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు రథం తగిలి కింద పడటంతో, రథం చక్రం అతని పొట్ట మీదుగా వెళ్ళింది. తీవ్రంగా గాయపడిన వెంకటేష్‌ను వెంటనే అంబులెన్స్‌లో పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని తండ్రి దుక్కా శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామకృష్ణ పేర్కొన్నారు. యువకుడి మృతితో కత్తిపూడిలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# మాధవస్వామి కోనేరులో వ్యక్తి మృతదేహం లభ్యం

**మృతుడు పట్టణానికి చెందిన జోగా కృష్ణగా గుర్తింపు**



**పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 2:** పిఠాపురం పట్టణంలోని ప్రసిద్ధ మాధవస్వామి కోనేరులో గురువారం ఉదయం ఒక వ్యక్తి మృతదేహం లభ్యమైంది. స్థానికుల కథనం ప్రకారం.. కోనేరులో మృతదేహం తేలి ఉండటాన్ని గమనించిన ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, స్థానికుల సహకారంతో మృతదేహాన్ని కోనేరు బయటకు తీయించారు. మృతుడిని పిఠాపురం పట్టణానికి చెందిన జోగా కృష్ణగా గుర్తించారు. అనంతరం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# సఖినేటిపల్లి మండల పంచాయితీలకు ప్రత్యేక అధికారుల నియామకం

**రాజోలు ఏప్రిల్ 02 మనసులోమాట :** ఏప్రిల్ 2వ తేది గురువారం నుండి పంచాయితీల పదవీ కాలం ముగిసిపోవడంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం సఖినేటిపల్లి మండల పరిదిలో పంచాయితీలకు జిల్లా కలెక్టరు ఆదేశాలతో ప్రత్యేక అధికారులను నియమించారు. సఖినేటిపల్లి తహసీల్దారు ఎం. వెంకటేశ్వరరావును సఖినేటిపల్లి గ్రామంతో పాటు, సఖినేటిపల్లి లంక, టేకిశెట్టిపాలెం గ్రామ పంచాయితీలకు ప్రత్యేక అధికారిగా నియమించగా, సఖినేటిపల్లి ఎంపీడీఓ రాజ్ కుమార్ ను అంతర్వేదిపాలెం, రామేశ్వరం, సఖినేటిపల్లి లంక గ్రామలకు, సఖినేటిపల్లి ఎం.ఈ.ఓ-1 డి.కిషోర్ కుమార్ ను కేశవదాసుపాలెం, శ్రుంగవరప్పాడు గ్రామాలకు, సఖినేటిపల్లి ఎం.ఈ.ఓ-2 ఎం.వెంకటేశ్వరరావును అంతర్వేది దేవస్థానం, పల్లిపాలెం గ్రామాలకు, మండల అగ్రికల్చరల్ ఆఫీషరు సరిపల్లి రాకేష్ ను గొంది, గుడిమూల గ్రామాలకు, డిప్యూటీ ఎంపీడీఓ కె.సూర్యనారాయణను మోరి, మోరిపోడు, వుయ్యూరివారిమెరక గ్రామలాకు స్పెషల్ ఆఫీషర్లుగా నియమించినట్లు ఉత్తర్వులు వెలువడ్డాయి.

# రాష్ట్ర చరిత్రలో సువర్ణాధ్యాయం...

**- అమరావతికి రాజ్యసభలో ఆమోదం**
**- కూటమి నాయకులు ఆనందోత్సాహాలు**
**- ఆజాద్ చౌక్ వద్ద సంబరాలు**





**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 2:** రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు రాజ్యసభలోనూ ఆమోదం పొందడం సువర్ణాధ్యాయమని కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్ట బద్ధత కల్పించే బిల్లు రాజ్యసభలో ఆమోదం పట్ల కూటమి నాయకులు ఆజాద్ చౌక్ వద్ద సంబరాలు చేసుకున్నారు. రాజమండ్రిలో ఆనాడు అమరావతి రైతులు పాదయాత్ర చేసుకుంటూ వస్తుండగా వారిపై వాటర్ బాటిళ్ళు... వాటర్ ప్యాకెట్లతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వారు ఎక్కడైతే దాడి చేశారో అదే ఆజాద్ చౌక్ వద్ద బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకుని... ఆనందాన్ని పంచుకున్నారు. అలాగే తిలక్ రోడ్డులోని నగర టీడీపీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు దీపాలు వెలిగించి సంబరాలు చేశారు. అలాగే 42 డివిజన్లలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తమ ఇళ్ల వద్ద దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్ కుమార్, తాడేపల్లిగూడెం పరిశీలకులు నక్కా చిట్టిబాబు, గౌతమీ జీవకారుణ్య సంఘం చైర్మన్ వర్రే శ్రీనివాసరావు, జనసేన పార్టీ నగర ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణ, జనసేన పార్టీ నగర అధ్యక్షుడు వై శ్రీను, బీజేపీ నాయకులు అడబాల రామకృష్ణ, టీడీపీ జిల్లా మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి, నగర మహిళ కమిటీ అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ తదితరులు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్ సభ అమోదం పొందటంతో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంలో ఉన్నారు. వారంతా ఎంతో గర్వించే క్షణాలని, ఈ చట్టబద్ధతతో అమరావతి శాశ్వత రాజధానిగా నిలుస్తుందన్నారు. అమరావతికి చట్టబద్ధత లభించడం జీర్ణించుకోలేక విషం చిమ్ముతున్నవారికి రాబోయే రోజుల్లో ప్రజలు గొప్ప గుణపాఠం నేర్పిస్తారన్నారు. అమరావతి అభివృద్ధికి బలమైన తోడ్పాటు అందిస్తూ, చట్టబద్ధత బిల్లును విజయవంతంగా ముందుకు తీసుకెళ్లిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిందని, రాజధానిగా అమరావతిని సీఎం చంద్రబాబు నాయుడు ఎంపిక చేశారని గుర్తు చేశారు. 2014లో అమరావతికి అందరూ మద్దతు తెలిపారని.. ఆనాడు జగన్ కూడా అమరావతికి మద్దతు పలికారని గుర్తు చేశారు. ఏపీ కోసం వేలాది మంది రైతులు తమ భూములు ఇచ్చారని, రాజధాని మార్చబోమన్న జగన్ మాటలు నమ్మి.. 2019లో వైసీపీని ప్రజలు గెలిపించారన్నారు. అధికారంలోకి వచ్చాక జగన్ మాట మార్చారని, వైసీపీ అధినేత నిర్వాకంతో రైతులు వేదనకు గురయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సంకెళ్లు వేశారని.. అక్రమ కేసులు పెట్టి వేధించారన్నారు. మహిళలను సైతం వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. 1631 రోజుల పాటు అమరావతి రైతులు ఉద్యమం చేశారని.. రాజధాని ప్రాంతంలో ఐదేళ్లపాటు 144 సెక్షన్ కొనసాగిందన్నారని గుర్తు చేశారు. రాజధానిపై వైసీపీ మూడు ముక్కలాట ఆడిందని.. అయితే వైసీపీ మూడు రాజధానులను ఏపీ ప్రజలు తిరస్కరించారని సంతోషం వ్యక్తం చేశారు. 2024లో అమరావతే ఏకైక రాజధాని అంటూ ప్రజలు తీర్పునిచ్చారని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా లోక్ సభ, రాజ్యసభలో అమరావతి చట్టబద్ధతకు మద్దతు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అమరావతికి వైసీపీ మినహా దేశమంతా అండగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి చట్టబద్ధతపై హర్షం



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 2..** అమరావతిని ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా గుర్తిస్తూ పార్లమెంట్లో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో జగ్గంపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో జై అమరావతి అనే పేరుతో రంగవల్లిని వేసి ప్రమిదలతో దీపాలు వెలిగించారు. అనంతరం కేకును కట్ చేసి శుభకాంక్షలు తెలియజేస్తూ, స్వీట్లు పంపిణీ చేశారు. అమరావతిని ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా గుర్తిస్తూ పార్లమెంట్లో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో జగ్గంపేటలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ జేవియర్ రమేష్ ఆధ్వర్యంలో కార్యాలయానికి రంగురంగుల విద్యుత్తులైట్లతో అలంకరించి జై అమరావతి అనే అక్షరాలను పువ్వులు, రంగులతో అలంకరించారు. జగ్గంపేట మండలం వెలుగు ఏపీఎం ఉమామహేశ్వరరావు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో జై అమరావతి శాశ్వత రాజధాని నినాదాలు అన్ని గ్రామాలలో దీపాలు వెలిగించిన మహిళా సంఘం సభ్యులు.

# అమరావతికి దీప హారతి




**నిడదవోలు( మనసులో మాట)/ ఉండ్రాజవరం ఏప్రియల్ 2..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతి చట్టబద్ధత సాధించిన శుభ సందర్భంగా గురువారం మండలంలోని వాడవాడలా హర్షాతిరేకాలు మిన్నంటాయి. జిల్లా కలెక్టర్, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రం, ఉండ్రాజవరం వెలుగు కార్యాలయం వద్ద, డ్వాక్రా మహిళలు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి దీపాలు వెలిగించాలని అవగాహన కల్పించారు. ఈ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తహసిల్దార్ పిఎన్ డి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిపై ఉన్న ప్రత్యేకత శ్రద్ధతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా లోక్ సభ, రాజ్యసభ లలో ఏకగ్రీవంగా బిల్లు ఆమోదింపబడటం రాష్ట్రానికి గుర్తింపునిచ్చినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం శ్రీనివాసరావు, ఏపిఎం టి బాలకోటయ్య, ఈవోపీఆర్డి ఆంజనేయ శర్మ, వి వి ఎస్ రామారావు, తహసిల్దార్, మండల పరిషత్, వెలుగు కార్యాలయాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాజధాని గా అమరావతి

**హర్షం వ్యక్తం చేసిన హైస్కూల్ సిబ్బంది విద్యార్థులు**



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 2..** అమరావతి రాజధానికి పార్లమెంట్లో శాశ్వత బిల్లు కై ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ టి వి ఎస్ రంగారావు అధ్యక్షతన జరిగిన సమావేశమునకు ముఖ్యఅతిథిగా జగ్గంపేట మండల విద్యాధికారి రాయి స్వామి హాజరయ్యారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తమీమ్ అన్సారీ ఐఏఎస్, మరియు జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్ వారి ఆదేశముల మేరకు స్కూల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో

రాజధాని అమరావతి శాశ్వత బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందిన సందర్భంగా హర్షం వ్యక్తం చేసి కేక్ కటింగ్ చేసినారు అనంతరం ఎంఈఓ స్వామిమాట్లాడుతూ 2026 ఏప్రిల్ 1వ తేదీ నుండి, లోక్‌సభ ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు, 2026ను ఆమోదించింది. ఈ బిల్లు అమరావతిని ఆంధ్రప్రదేశ్ ఏకైక మరియు శాశ్వత రాజధానిగాస్థాపించింది . ఈ శాసన చర్య, బహుళ రాజధానుల కోసం గతంలో వచ్చిన ప్రతిపాదనలను అధిగమించి, అమరావతిని నియమిత రాజధానిగా నిర్ధారిస్తుంది.

అమరావతి రాజధాని గురించిన కీలక వివరాలు: 2026 బిల్లు అమరావతికి చట్టబద్ధమైన హోదాను కల్పిస్తుంది, తద్వారా పార్లమెంటరీ జోక్యం లేకుండా భవిష్యత్తులో మార్పులు జరగకుండా నిరోధిస్తుంది. ఇది భారతదేశంలో సుస్థిరతపై దృష్టి సారించి, వ్యాపార, సాంకేతిక మరియు రియల్ ఎస్టేట్ కేంద్రంగా పనిచేసే ఒక "ప్రజల కేంద్రీకృత మార్గదర్శక స్మార్ట్ సిటీ"గా రూపొందించబడింది.

ప్రదేశం మరియు ప్రాముఖ్యత: ఈ నగరం కృష్ణా నది ఒడ్డున ఉంది మరియు దీనికి గొప్ప చారిత్రక ప్రాముఖ్యత ఉంది. ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన తీర్మానాన్ని అనుసరించి, ఈ బిల్లు 2026 ఏప్రిల్ 1న లోక్‌సభలో ఆమోదం పొందింది. ఈ పరిణామం రాష్ట్ర రాజధాని నగర ప్రణాళికకు చట్టపరమైన నిశ్చయతను కల్పిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విఎస్ఎన్ మూర్తి, దాడిబాబురావు, దొమ్మేటి పద్మావతి, పి వాణి, ఎం గంగాభవాణి, డి గంగాభవాణి, డి తమ్మయ్య వి నరసింహమూర్తి డి ప్రదీప్ కుమార్ జయ బాబు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# అమరావతి ఆంధ్రుల శాశ్వత రాజధాని

**- మాజీ ఎమ్మెల్యే వర్మ..**

**పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 2:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతికి రాజ్యసభలో ఆమోదం లభించడం పట్ల పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ హర్షం వ్యక్తం చేశారు. గురువారం పిఠాపురంలో ఏర్పాటు చేసిన అమరావతి ఆమోద సంబరాలలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 13 ఏళ్ల పాటు అహర్నిశలు చేసిన కృషి ఫలితంగానే నేడు అమరావతి కల సాకారమైందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ మోహన్ రెడ్డి మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర అభివృద్ధిని ఐదేళ్లు వెనక్కి నెట్టారని, అయితే నేడు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్, మోదీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రం ద్వారా ఆమోదం పొందేలా చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారని తెలిపారు. రాజధాని కోసం నమ్మకంతో 33 వేల ఎకరాల భూమిని ఇచ్చిన రైతులకు నేడు న్యాయం జరిగిందని వర్మ వివరించారు. ల్యాండ్ పూలింగ్‌లో మిగిలిన 8 వేల ఎకరాల భూమి విలువ ప్రస్తుతం దాదాపు రూ. 25 వేల కోట్లు ఉంటుందని, ఇది ప్రభుత్వానికి పెద్ద ఆస్తి అని పేర్కొన్నారు. అమరావతిలో ఇప్పటికే అంతర్జాతీయ స్థాయి సంస్థలు, ఆర్బీఐ వంటి బ్యాంకులు ఏర్పాటు కావడం ద్వారా వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ప్రపంచం గర్వించదగ్గ నగరంగా అమరావతి అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అండగా నిలుస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పిఠాపురం ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల ఇళ్ల స్థలాల జోలికొస్తే ఉద్యమిస్తాం: సీపీఎం



**పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 2:** పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాలను రద్దు చేసి, అక్కడ ఆయుర్వేద కళాశాల నిర్మించాలని చూడటం దుర్మార్గమని సీపీఎం జిల్లా నాయకుడు దువ్వ శేషబాబ్జి, మండల కన్వీనర్ కుంచె చిన్న విమర్శించారు. గతంలో పిఠాపురం-చిత్రాడ మార్గంలోని మసీదు మాన్యం భూమిలో 300 మందికి ఇచ్చిన పట్టాలను వెనక్కి తీసుకుంటే ప్రజలను సమీకరించి అడ్డుకుంటామని హెచ్చరించారు. కాకినాడలో ఆసుపత్రి కోసం కేటాయించిన ఐదు ఎకరాల భూమిలో, మూడున్నర ఎకరాలను మాజీ ఎమ్మెల్యే వర్మకు ఫైవ్ స్టార్ హోటల్ కోసం అడ్డగోలుగా కట్టబెట్టారని ఆరోపించారు. వర్మను సంతృప్తి పరచడం కోసమే సుమారు రూ. 175 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ధారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు. కాకినాడలో ఆసుపత్రి పనులు నిలిపివేసి, పిఠాపురంలో పేదల స్థలాలను లాక్కోవాలని చూడటం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ భూముల రక్షణకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# జిల్లా వ్యాప్తంగా 'అమరావతి' సంబరాలు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 2:** స్థానిక కోటిపల్లి బస్టాండు సమీపంలోని బిసి సంక్షేమ వసతి గృహం లోని విద్యార్థులతో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సంబరాలు చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అమరావతి రాజధాని ప్రకటించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం రాత్రి విద్యార్థులతో కలసి వేడుకల్లో పాల్గొన్నారు. అమరావతి రాజధానిగా చట్టబద్ధత జిల్లా వ్యాప్తంగా ప్రజల హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా ప్రకటించి పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించిన నేపథ్యంలో తూర్పు గోదావరి జిల్లాలో గురువారం వివిధ నియోజకవర్గాలు, మండలాల్లో ప్రజలు స్వచ్ఛందంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి ఇది కీలక నిర్ణయమని పేర్కొంటూ ప్రజలు ఆనందోత్సాహాలతో కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ప్రజల భాగస్వామ్యంతో జరిగిన ఈ సంబరాలు అమరావతి రాజధాని నిర్ణయానికి లభించిన ప్రజా మద్దతును ప్రతిబింబించాయి.




KANCHARLA
# మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక

రాయలసీమ

| కర్నూలు | అనంతపురం |
| --- | --- |
| చిత్తూరు | కడప |

శుక్రవారం 3 ఏప్రిల్ 2026

# ఒకే రాష్ట్రం... ఒకే రాజధాని...

## - పిఏసిఎస్ చైర్మన్ తలచీరు మస్తాన్ బాబు

**సర్వేపల్లి మనసులో మాట (ఏప్రిల్ 2)..** పొదలకూరులో సంగం రోడ్డు సర్కిల్ నుంచి గాంధీ విగ్రహం వరకు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆదేశాల మేరకు కూటమి నాయకులు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ తలచీరు మస్తాన్ బాబు, టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు కలగట్ల. సందీప్, మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి పార్లమెంట్ ఉభయ సభల్లో చట్టబద్ధత లభించడం చారిత్రాత్మక నిర్ణయం ఉదయం 11 గంటల 11 నిమిషాలకు ప్రారంభమైన ఐదు కోట్ల ఆంధ్రుల గుండెల్లో కొత్త ఆశరేపింది. అమరావతి పై ఇప్పుడు చట్ట ముద్ర పడిందన్నారు. లోక్ సభలో ఆమోదం సర్వత్ర హర్షం ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇక ఆ రాజధానిని నుంచి ఒక్క ఇటుక కూడా ఎవరూ కదిలించలేరన్నారు. ప్రజల త్యాగంతో నిర్మించిన ఈ రాజధానికి ఎవరైనా నష్టం చేయాలని చూస్తే ప్రజలే సమాధానం చెప్తారన్నారు. ఇంతకాలం అమరావతి రైతులను మభ్యపెట్టి రాజధానిపై అప్రజాస్వామిక ప్రయోగాలు చేసిన మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి రావడం కలలో కూడా జరగదన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పు స్పష్టం అభివృద్ధి రాజధాని అమరావతి తప్ప మరొకటి కాదు. అమరావతిని శాశ్వత రాజధానిగా నిలబెట్టడానికి పోరాడిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దూరదృష్టి, పాలనాపరమైన అంకితం చాలా గొప్పదన్నారు. అమరావతి చట్టబద్ధత కోసం నిరంతరం శ్రమించిన ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తునామన్నారు. విభజన బాధల నుంచి ముందుకు వచ్చిన నవ్యాంధ్రకి అమరావతి అజరామరమైన గుర్తు ఇది కేవలం నగరం కాదు, ఆంధ్రుల ఆత్మగౌరవం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథం స్పష్టమైంది అమరావతి నుంచి ప్రపంచం వైపు అడుగులు వేయడానికి సమయం వచ్చిందన్నారు. ప్రజల స్ఫూర్తితో, రైతుల త్యాగంతో నిర్మితమవుతున్న ఈ రాజధాని శాశ్వతంగా నిలుస్తుందనడంలో సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు. మల్లికార్జున నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు,కోవూరు. బక్కయ్య నాయుడు, మైనారిటీ నాయకులు షేక్. జమీర్ బాషా, తెలుగుయువత అధ్యక్షుడు వెన్నపూస. రాజశేఖర్ రెడ్డి, కండె. నరసయ్య, కాకులూరు. చిన్నా, బీజేపీ నాయకులు. బొడ్డు. గురుస్వామి, జనసేన నాయకులు, చౌప్పా. ఆనంద్, చిన్నా, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ కు ముఖ్యమంత్రి కితాబు

### ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డును పొందేందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**కడప జిల్లా, ఏప్రిల్ 02 (మనసులో మాట)..** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన, రుచికరమైన,సాంకేతికంగా, పారదర్శకంగా భోజనంను అందించేందుకు వైఎస్ఆర్ కడప జిల్లాలో వినూత్నంగా ప్రారంభించిన స్మార్ట్ కిచెన్ విధానానికి జాతీయస్థాయిలో స్కోచ్ అవార్డు పొందడం అభినందనీయమని ఇందుకు కృషిచేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా గురువారం ఒంటిమిట్ట టిటిడి అతిథి గృహంలో జిల్లాకు స్మార్ట్ కిచెన్ గాను అందిన స్కోచ్ అవార్డు జ్ఞాపికను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి వారు ముఖ్యమంత్రి గారికి చూపించి జిల్లా లో స్మార్ట్ కిచెన్ విధానం అమలవుతున్న తీరును వివరించారు.అవార్డును తిలకించిన ముఖ్యమంత్రి గారు సంతోషాన్ని వ్యక్తం చేసి కలెక్టర్ గారిని... ఇతర అధికార యంత్రాంగాన్ని ప్రశంసించారు.జిల్లా లో అమలు చేస్తున్న స్మార్ట్ (సేఫ్, మోడ్రన్, ఆటోమేటెడ్, రిలైబుల్, ట్రాన్స్పరెంట్) కిచెన్ ప్రాజెక్ట్కు ఈ అవార్డు వరించింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆహార భద్రత,పారదర్శకత, ఆధునిక సాంకేతికత వినియోగం వంటి అంశాలు మెరుగుపడినట్లు స్కోచ్ సంస్థ తెలిపింది.స్కోచ్ అవార్డు ప్రభుత్వాలు, సంస్థలు అభివృద్ధి, పరిపాలన రంగాల్లో చేసిన విశిష్ట సేవలకు ఇవ్వబడే అత్యున్నత స్వతంత్ర గౌరవంగా గుర్తింపు.. ఈ అవార్డు లభించడం ద్వారా కడప జిల్లా పరిపాలనకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. జిల్లా లో ప్రస్తుతం ఐదు స్మార్ట్ కిచెన్ ల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన,రుచికరమైన, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పారదర్శకంగా భోజనం అందిస్తున్నామని, మరో 33 స్మార్ట్ కిచెన్లు నిర్మాణ దశలో ఉన్నాయని,ఇందు లో 7 స్మార్ట్ కిచెన్లు వారంలోపు పూర్తి చేస్తామని,మిగిలిన 26 స్మార్ట్ కిచెన్ లు నిర్మాణ పనులను ఏప్రిల్ నెలాఖరు లోపు పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు జిల్లా కలెక్టర్ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి వివరించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా,రాజంపేట సబ్ కలెక్టర్ భావన పాల్గొన్నారు.


## రాష్ట్ర ప్రజలు అతి త్వరలో అమరావతి అనే ఒక మహా నగరాన్ని చూడబోతున్నాం

### - అమరావతికి చట్టబద్ధతపై సంబరాల్లో పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు

### - ప్రధాని, సీఎం, డిప్యూటీ సీఎం, లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం



**ధర్మవరం ఏప్రిల్ 02 (మనసులో మాట)..** రాష్ట్ర ప్రజలు అతి త్వరలో అమరావతి అనే ఒక మహా నగరాన్ని చూడబోతున్నారని.. ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలోని 35వ వార్డు లక్ష్మీనగర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో చేనేతలకు ఉచిత విద్యుత్ ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు వందలాదిమంది చేనేతలు పాల్గొన్నారు. ముందుగా పార్లమెంటులో అమరావతికి రాజధానిగా చట్టబద్ధత కల్పించడంతో పాటు చేనేతలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్నందుకు కృతజ్ఞతా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం చేనేతలకు ఉచిత విద్యుత్ ధ్రువపత్రాలను శ్రీరామ్ అందజేశారు. ధర్మవరం పట్టణానికి చెందిన చేనేత వస్త్రాల డిజైనర్, జాతీయ అవార్డు గ్రహీత నాగరాజుకు ఇదే వేదికపై శ్రీరామ్ సన్మానం చేశారు. చైనాలోని బీజింగ్లో జరిగిన వసంత్ మేళాలో ధర్మవరం ఖ్యాతిని చాటారని శ్రీరామ్ నాగరాజును ప్రత్యేకంగా అభినందించారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఐదున్నర కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్ష మేరకు అమరావతి ఇక శాశ్వత రాజధానిగా ఉండబోతుందన్నారు. 2014 నుంచి 2019 సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నో క్లిష్టమైన పరిస్థితులు ఉన్నప్పటికీ... రాజధాని నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి మూడు ముక్కలాట పేరుతో రియల్ ఎస్టేట్ చేయాలని చూశారన్నారు. ఆరోజు రైతులను, మహిళలను రోడ్డు మీదకు లాగి ఎంతగా హింసించారో ప్రతి ఒక్కరూ చూశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అమరావతి రైతులు నిర్వహించిన యాత్రకు ప్రతి ఒక్కరూ మద్దతు పలికారన్నారు. రైతులు చేసిన పోరాటం, వారి విషయంలో జగన్ వ్యవహరిస్తున్న దుర్మార్గపు వైఖరి గురించి అందరూ అర్థం చేసుకున్నారన్నారు. ఇప్పుడు చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాత ఒక ప్రణాళిక బద్ధంగా అమరావతి నిర్మాణం చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో అమరావతికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అమరావతికి అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించారన్నారు. ఇందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి రాజధానిగా చరిత్రలో నిలిచిపోతుందని.. ఇందులో మనమంతా ఉన్నందుకు గర్వపడాల్సిన విషయం అని పరిటాల శ్రీరామ్ అన్నారు. అదేవిధంగా చేనేతల పక్షాన నిలబడింది ఆ ఇద్దరు మాత్రమే నని తెలిపారు.రాష్ట్రంలో వ్యవసాయం తర్వాత అత్యధికంగా చేనేత వృత్తిపై ఆధారపడ్డారని గుర్తించిన మొదటి వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. అందుకే జనతా వస్త్రాలను అప్పట్లోనే ప్రోత్సహించారన్నారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా చేనేతలను అనేక రకాలుగా ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకెళు_న్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం చేనేతలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. దీనివలన హ్యాండ్లూమ్ వారికి 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తు ఉంటుందని.. దీని ద్వారా ఏడాదికి 8500 రూపాయలు ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. అదే పవర్ లూమ్ వారికి 500 యూనిట్లు చొప్పున ఏడాదికి 60 వేల రూపాయల వరకు లబ్ధి చేకూరుతుందన్నారు. ధర్మవరంలో 5600 మంది హ్యాండ్లూమ్ కార్మికులకు, 780 మంది పవర్ లూమ్ కార్మికులకు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నారన్నారు. ఒక అందమైన చీర తయారీ వెనుక చేనేత కార్మికుని శ్రమ ఎంత ఉందో తాను కూడా ప్రత్యక్షంగా చూశానన్నారు. కచ్చితంగా అర్హత ఉన్న ప్రతి ఒక్క చేనేత కార్మికునికి పింఛన్ వచ్చేలా కూడా చూస్తామన్నారు. మరోవైపు చేనేత క్లస్టర్ ద్వారా సామాన్య చేనేతలకు, భవిష్యత్తులో ఈ రంగంలోకి రావాలనుకునే వారిని ప్రోత్సహించే విధంగా ఉంటుందన్నారు.



నేటితో ప్రశాంతంగా ముగిసిన 10వ తరగతి

## పబ్లిక్ పరీక్షలు

**పలమనేరు ఏప్రిల్ 2( మనసులో మాట) :** పలమనేరు మండలంలో 10వ తరగతి విద్యార్థులకు నేటి తో పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. మండలంలో 8 పరీక్ష కేంద్రాలలో 1395 మంది విద్యార్థులకు గాను నేడు ఆంగ్ల పరీక్ష కు 1385 మంది విద్యార్థులు హాజరైనారు.10 మంది విద్యార్థులు గర్హాజరైనారు.అన్ని కేంద్రాలలోను విద్యార్థులకు ఫర్నిచర్, త్రాగునీరు మరియు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించబడినది. మండలంలో 10వతరగతి పరీక్షలు ప్రశాంతంగా జరగడానికి సహకారం అందించిన హెడ్ మాస్టర్స్,టీచర్స్ , వైద్య సిబ్బంది కి,పోలీసు శాఖా వారికి ధన్యవాదములు తెలుపుతున్నాము అని మండల విద్యా శాఖాధికారి లీలారాణి, మండల విద్యా శాఖాధికారి 2 బాల సుందరం, తెలియజేసినారు.

## నారాయణ ఇంజనీరింగ్ కళాశా లలో నేషనల్ లెవల్ ప్రాజెక్ట్ ఎక్సపో



**నెల్లూరు /గూడూరు (మనసులో మాట )ఏప్రిల్ 2:** గూడూరు పట్టణంలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ లెవెల్ ప్రాజెక్ట్ ఎక్స్ పో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్..కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్దులు ఏర్పాటు చేసిన వివిధ ప్రాజెక్టుల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈ ఎక్స్ పో లో 400 కు పైగా ప్రాజెక్ట్ లను విద్యార్దులు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అద్యాపకులు, ఎ.వో కొండా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ రాజధాని అమరావతి కి చట్టబద్ధతపై హర్షం




పలమనేరు ఏప్రిల్ 2( మనసులో మాట):పలమనేరు పట్టణంలో కూటమి నాయకులు ఏపీ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించడాన్ని స్వాగతిస్తూ స్థానిక శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించి జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఆలయం వద్ద నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు సాగిన ఈ ర్యాలీలో జై అమరావతి జై జై అమరావతి అంటూ నినాదాలు చేసుకుంటూ ముందుకు సాగారు. అనంతరం బాణసంచా పేలుస్తూ స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలమనేరు కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్ వి బాలాజీ, పలమనేరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆర్ బి సి కుట్టి, నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు నాగరాజు, బిజెపి నాయకులు వంశీ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### ఆసుపత్రి అభివృద్ధికి

## ప్రత్యేక చర్యలు

**నెల్లూరు /గూడూరు (మనసులో మాట) ఏప్రిల్ 2:** ఆసుపత్రి అభివృద్ధి కీ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తెలిపారు.గూడూరు పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆర్డీవో సత్యనారాయణ కూడా పాల్గొని చర్చించారు. పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రిలో గురువారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, ఆర్డీవో సత్యనారాయణ పాల్గొన్నారు.ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలు, లేని సౌకర్యాలు వంటి వాటిపై వారు వైద్యులతో చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ..ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ సిబ్బందిని నియమించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రిలో టాయిలెట్ లు నిర్మించేందుకు, మరమ్మత్తులు చేయించేందుకు 30 లక్షల రూపాయల నిధులు కేటాయించారని తెలిపారు.తాగి వచ్చి ఎవరైనా అసభ్యకరంగా మాట్లాడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.ఈ విషయంలో ఎవరూ చెప్పినా లాభం లేదని,వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఆసుపత్రి వద్ద పోలీసు గస్తీ ఏర్పాటు చేసేలా సీఐతో మాట్లాడుతామని ఆయన వివరించారు.ఇంకా ఆర్డీవో సత్యనారాయణ తదితరులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శీలం కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య, ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ షరీనా, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



## అమరావతికి పార్లమెంట్ ఆమోదం పట్ల హర్షం

**పలమనేరు ఏప్రిల్ 2( మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ పార్లమెంటు ఆమోదించడం పట్ల తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు పి. తులసినాథం నాయుడు,కె. పుష్ప హర్షం ప్రకటించారు. పార్లమెంటు సభ్యులు పార్లమెంటులో తెలుగులో ఉద్వేగంగా మాట్లాడటం హర్షణీయమన్నారు. తెలుగువారి రాజధాని అమరావతిలో అడుగడుగునా తెలుగు భాష కనపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇదే స్ఫూర్తితో తెలుగు భాష రక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## పలమనేరు లాడ్జిలలో పోలీసులు తనిఖీ



**పలమనేరు ఏప్రిల్ 2 ( మనసులో మాట ):** పలమనేరు పట్టణంలో ఉన్న లాడ్జిలను గురువారం పలమనేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా ఎవరైనా ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగులు ఆడుతున్నారనే సమాచారంతో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ....
ఎవరైనా క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## మేనకూరు నుంచి వస్తున్న ఓ కంపెనీ బస్సు దగ్ధం



**బాలాయపల్లి (మనుస్సులో మాట ):** వెంకటగిరి -నాయుడుపేట రోడ్డు మార్గం మేల్చూరు గ్రామం వద్ద మోటార్ సైకిల్ టి. వి. ఎస్ కంపెనీ బస్సు గురువారం డీ కొట్టడంతో మోటార్ సైకిల్ తోలుతున్న ఓజిలి మండలం అత్తివరం గ్రామం కు చెందిన ప్రధీప్ రెడ్డి( 34 సం) అక్కడకక్కడికే మృతి చెందాడు. సుపరలు కథనం మేరకు నాయుడు పేట సమీప వద్ద ఉన్న టి. వి. ఎస్ కంపెనీ కి సంబందించిన బస్సు బాలాయపల్లి మండలం మేల్చూరు గ్రామం వద్దకు వచ్చే సమయంలో కోటంబేడు కి వేళ్లే మలుపు వద్ద మోటార్ పై నుంచి అత్తివరంకు వేళు తుండగా బస్సు డీ కోట్టడంతో అక్కడకక్కడే మృతి చెందాడు. మోటార్ సైకిల్ ను 40 మీటర్లు ఇడ్చికి వేళు తు విద్యుత్ స్థంభం డీ కోట్టింది. దింతో మంటలు రేగడంతో బస్సులో ఉన్న,16 మంది టి. వి. ఎస్ సిబ్బంది బస్సులో నుండి దిగేశారు. బస్సులో ఉన్న వారికి ఎటువంటి ప్రాణహాని జరగలేదు.

**నిర్లక్ష్యం నిండు ప్రాణం గాలిలో :-**
మోటర్ సైకి షడన్ గా రావడంతో మోటర్ సైకిల్ నడుపుతు న్న ప్రధీప్ రెడ్డి మృతి చెందడంతో బస్సు డ్రైవర్ అప్రవత మై టి. వి. ఎస్ సిబ్బందని సురక్షితంగా కాపాడారు. నాయు డుపేట వెంకటగిరి ఫైర్ సిబ్బంది బస్సు మంటలను అదు పులోకి తీసుకువచ్చారు. బాలాయపల్లి పోలీసులు సంఘటన స్థలంకు చేరుకుని కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళను హత్య చేసిన వ్యక్తి అరెస్ట్



**పలమనేరు ఏప్రిల్ 2 ( మనసులో మాట):** మహిళను హత్య చేసిన వ్యక్తి అరెస్ట్ చేసిన సంఘటన మండలంలో సంచలం సృష్టించింది. డి.ఎస్.పి డేగల ప్రభాకర్, కథనం మేరకు వివరాలు ఎలా... పెద్దపంజాణి మండలంలోని చలమంగళం పంచాయతీ పెద్ద మిద్దె పల్లికి చెందిన చంద్రమ్మ (33) సంవత్సరాలు చలపతి అను ఆమె పుంగనూరులో టైలరింగ్ పనిచేస్తూ చీటీలు వడ్డీకి ఫైనాన్స్ వ్యాపారం చేస్తూ ఉంది 30-3-2026 సాయంకాలం సుమారు 7 గంటల సమయంలో కనిపించకుండా పోయిందని పెద్దపంజాణి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశారు. చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడే వారి ఆదేశాల మేరకు డి.ఎస్.పి ప్రభాకర్ సూచనల మేరకు పలమనేని రూరల్ సీఐ పరశురాముడు ఎస్సై మారెప్ప వారితో కలిసి కేసు దర్యాప్తు జరిపి అనుమానతులుగా ఉన్న జంగాలపల్లి సుబ్రహ్మణ్యం 31-3-2026 వ తేదీ రాత్రి ముత్తుకూరు క్రాస్ వద్ద ఫీడ్ ఫ్యాక్టరీ బస్సు స్టాప్ వద్ద పట్టుకొని విచారించగా సదరు ముద్దాయి జంగాలపల్లి సుబ్రహ్మణ్యం ఇచ్చిన నేర ఒప్పుదల మేరకు చంద్రమ్మ వద్ద చీటీలు వేసి వాటిని పాడి డబ్బులు ఎత్తుకొని 40 వేల రూపాయలు అప్పుగా తీసుకొని ఆ డబ్బులను ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆడి డబ్బులు పోగొట్టుకున్నట్లు అప్పులు తీర్చలేక పోయినట్లు చీటీ డబ్బులు అడుగుతున్న చంద్రమ్మను చంపాలని తన స్నేహితులు అయినా దేవి వరప్రసాద్, షేక్ నూర్ మహమ్మద్ అను వారితో కలిసి పథకం పని తమ పతకం ప్రకారం జంగాలపల్లి సుబ్రహ్మణ్యం తన మోటార్ సైకిల్ లో చంద్రమును తీసుకుని డబ్బులు నిడుగుంటలో అతని బావమరిది అయిన దేవీ వరప్రసాద్ దగ్గర డబ్బులు ఇప్పిస్తాను అని పెద్దపంజాణి నుండి తీసుకువెళ్లి మార్గమధ్యంలో తులసి మునెమ్మ గుడి సమీపాన గల ఒక మామిడి తోపులో తన స్నేహితులతో కలిసి చంద్రమును తలపై ఇనుప రాడ్ తో కొట్టి కత్తితో గొంతు కోసి నేరమును దాచుటకు శవమును జంగాలపల్లి సుబ్రహ్మణ్యం స్నేహితులైన దేవీ వరప్రసాద్ షేక్ నూర్ మహమ్మద్ లు తెచ్చిన బొలోరో వాహనంలో తీసుకువెళ్లి జగమర్ల వద్ద గల అటవీ ప్రాంతంలో పడవేసినట్లు నేరం ఒప్పుకోవడమైనది. ముద్దాయి జంగాలపల్లి సుబ్రహ్మణ్యం 1-4-2026 వ తేదీ ఉదయం అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపడమైనది. దర్యాప్తులో సాంకేతికతను ఉపయోగించి అనుమానతుడైన జంగాలపల్లి సుబ్రహ్మణ్యం ను31-3-2026 రాత్రి ముత్తుకూరు క్రాస్ సమీపంలోని ఫ్యాక్టరీ బస్ స్టాప్ వద్ద అతన్ని పట్టుకొని విచారించగా నేరం ఒప్పుకోవడం జరిగిందన్నారు. మిగిలిన నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టివారి ఇద్దరిని కూడా అరెస్టు చేయడం జరుగుతుందన్నారు. పెద్దపంజాణి,సీఐ పరశు రాముడు, ఎస్సై మారెప్ప తెలిపారు.

### నేత్ర దానంతో రెండు కుటుంబాల్లో వెలుగులు నింపిన

# నేత్ర దాత చింతా చిన్న కొండన్న





**ధర్మవరం ఏప్రిల్ 02 (మనసులో మాట)..** పట్టణంలోని గాండ్లవీధి కి చెందిన కీ శే చింతా చిన్న కొండన్న ( 36) ఏప్రిల్ 1వ తేదీన రోడ్డు ప్రమాదం లో మరణించగా విశ్వదీప సేవా సంఘం సభ్యులు వారి కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించి వారి అంగీకారం మేరకు గురువారం ధర్మవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు జిల్లా అందత్వ నివారణ సంస్థ మరియు విజయవాడ ఎల్ వి ప్రసాద్, నేత్రాలయ వారి టెక్నీషన్ యు. ప్రసాద్ గారు కంటి కార్నియా సేకరించడం జరిగింది . నేత్రదానానికి సహకరించిన దాత తల్లి శకుంతలమ్మ భార్య గీతాంజలి కుటుంబ సభ్యులు నాగేశ్వరి, ముత్యాలు, అశ్విని సూరి, పెద్దకొండప్ప, శ్రీనివాసులు శంకరనారా యణ కు సేవా సంఘం వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరేంటెండ్ డాక్టర్ తిప్పేంద్ర నాయక్ , డాక్టర్ హరి శ్రీనివాసులు విశ్రాంత వైద్యులు డాక్టర్ నరసిం హులు, డాక్టర్ నివేదిత, డాక్టర్ వైష్ణవి ,సేవా సంఘం ఫౌండర్ కోళ్ళమొరం చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షులు గాజుల సురేష్ ఉపాధ్యక్షులు టి చంద్రశేఖర్ రెడ్డి . జూజారు రఘు, కేశవ రెడ్డి, వెంకటేష్ ఆదినారాయణ, శేషు, వెంకటరమణ విశ్వదీప సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు. నేత్రదానం కొరకు 93923 23605, 96666 29841, 9059017583, 82477 24335, 94923 23912, 97031 26122 సంప్రదించాలని తెలిపారు.

## ఆదర్శ సర్పంచ్ గొడ్డేటి వెంకట సుబ్బమ్మ పదవీ విరమణ వీడ్కోలు



**నెల్లూరు /పొదలకూరు(మనసులో మాట )ఏప్రిల్ 2:** పొదలకూరు మండలంలోని పులికల్లు గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఐదేళ్ల పాటు అప్రతిహతమైన సేవలు అందించిన గొడ్డేటి వెంకట సుబ్బమ్మ పదవీ కాలం గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా గ్రామస్తులు, నాయకులు, పంచాయతీ సిబ్బంది ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు. 2021 ఏప్రిల్ 3న బాధ్యతలు చేపట్టిన నాటి నుండి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన ఆమె కృషికి అభినందనలు వెల్లువెత్తాయి. సారథికి తోడుగా నిలిచిన కార్యదర్శి మాధవి ఈ అభివృద్ధి ప్రయాణంలో సర్పంచ్‌కు వెన్నుదన్నుగా నిలిచిన అప్పటి పంచాయతీ కార్యదర్శి పుచ్చలపల్లి మాధవి ని సర్పంచ్ గొడ్డేటి వెంకట సుబ్బమ్మ ఘనంగా సత్కరించారు. మాధవి సేవలను కొనియాడుతూ సర్పంచ్ భావోద్వేగానికి లోనయ్యారు. "ప్రారంభంలో నాకు పరిపాలనపై అవగాహన తక్కువగా ఉన్న సమయంలో, మాధవి అన్ని తానై ముందుండి పంచాయతీని నడిపించారు. గ్రామానికి అనేక అవార్డులు రావడానికి, అధికారుల ప్రశంసలు మరియు సందర్శకుల రాకకు ఆమె కృషి మరువలేనిది. ఒక్క మాటలో చెప్పాలంటే మాధవి మా పంచాయతీకి కార్యదర్శి మాత్రమే కాదు, మా ఇంటి బిడ్డ, పులికల్లు ఆడపడుచు" అని ఆమెను మనస్ఫూర్తిగా ప్రశంసించారు.వెంకట సుబ్బమ్మ పట్టుదల, కార్యదర్శి మాధవి ల సమన్వయం ఫలితంగా పులికల్లు పంచాయతీ జిల్లా మరియు మండల స్థాయిల్లో 'బెస్ట్ పంచాయతీ' అవార్డులను కైవసం చేసుకోవడమే కాకుండా, కేంద్ర స్థాయి అధికారుల ప్రశంసలు పొందింది. ముఖ్యంగా "విజువల్లీ క్లీన్"అవార్డు సాధించడం వారిద్దరి సమర్థతకు నిదర్శనం. 'చెత్త నుండి సంపద తయారీ కేంద్రం'ను ఒక విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దడంలో వారు చూపిన చొరవ అభినందనీయం. అక్కడ తయారైన వర్మీ కంపోస్టును చిత్తూరు, అనంతపురం రైతులు 'నల్ల బంగారం' అని పిలుస్తూ పోటీపడి కొనుగోలు చేయడం విశేషం.సర్పంచ్ వెంకట సుబ్బమ్మ మాట్లాడుతూ.. తన గెలుపుకు సహకరించిన నాయకులకు, అడుగడుగునా తోడున్న వార్డు సభ్యులకు, ప్రజలకు, సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు మరియు ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఐదేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులు, నిధుల వినియోగంపై వివరణ ఇచ్చారు. తనతో కలిసి పనిచేసిన సిబ్బందిని, వాలంటీర్లను దుశ్శాలువలతో సత్కరించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. క్షేత్రస్థాయిలో స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ పనులను పర్యవేక్షించే రైతు బిడ్డగా, అందరితో కలిసిమెలిసి ఉండే నాయకురాలిగా సుబ్బమ్మ పాలన పులికల్లు చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుంది.

# గూడూరులో ఘనంగా తీగల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు



**నెల్లూరు /గూడూరు (మనసులో మాట )ఏప్రిల్ 2:** పట్టణంలోని ఓం సాయిరాం చారిటబుల్ ట్రస్ట్ ఆశ్రమంలో వృద్ధులకు, పేదలకు అన్నదానం మరియు వారి మధ్య కేక్ కటింగ్ నిర్వహించారు.
జనసేన పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు గురువారం గూడూరు పట్టణంలోని ఓం సాయిరాం చారిటబుల్ ట్రస్ట్ ఆశ్రమంలో వృద్ధులకు, పేదలకు అన్నదానం అనంతరం వృద్ధుల మధ్య కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గూడూరు నియోజకవర్గం పిఓసి కె.మోహన్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుండి పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలకు కట్టుబడి గూడూరు నియోజకవర్గంలో పార్టీ ఆవిర్భావం నుంచి ఎంతో కష్టపడుతున్నారని మండల, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి ఎంతో కృషి చేశారన్నారు. అలాగే మెగా బ్రదర్ సేవా సమితి అనే స్వచ్ఛంద సంస్థ తరఫున మెగా ఫ్యామిలీ హీరోస్ జన్మదిన సందర్భంగా రక్తదానం, అన్నదానం మరియు పర్యావరణ పరిరక్షణ కోరకు చెట్లు పెంచడం ఇలా పలు సేవా కార్యక్రమంలో చేస్తూ వస్తున్నారన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో రాజకీయం అంటే నీతిగా, నిజాయితీగా ప్రజలకు సేవ చేయడమే అన్న పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా దళితులకు, బహుజనలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే సమాజంలో సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్న ఆశయాలని విశ్వసించి పార్టీ విధేయులుగా పని చేస్తున్న చంద్రశేఖర్ బాటలో నియోజకవర్గం జనసేన నాయకులు, జనసైనికులు పని చేస్తామని ఈ సందర్భంగా మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు నాగార్జున, ఉప్పు సాయి, వసంత్ , సాయి కృష్ణ, ప్రశాంత్, మాధవ్, చక్రి, లీగల్ సెల్ ప్రతినిధి సుమన్, వీరమహిళ తులసి తదితరులు పాల్గొన్నారు.



### ధర్మవరం సబ్-డివిజన్‌లో

## అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు

**- జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్**

**ధర్మవరం ఏప్రిల్ 02 (మనసులో మాట)..** ధర్మవరం సబ్-డివిజన్ పరిధిలోని ధర్మవరం వన్ టౌన్, టూ టౌన్, ముదిగుబ్బ యూపీఎస్, ధర్మవరం రూరల్ పోలీస్ స్టేషన్లలో బుధవారం అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల సందర్భంగా ఎస్పీ ధర్మవరం, ముదిగుబ్బ, పుట్టపర్తి ప్రాంతాల్లో రాత్రి పహారా విధులు, సిబ్బంది మోహరింపు పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడి, వారి పనితీరు, అప్రమత్తత, రాత్రి భద్రతా నిబంధనల అమలు విధానాన్ని సమీక్షించారు.రాత్రి విధుల్లో ఉన్న సిబ్బంది బీట్, గస్తీలు ,విధుల కేటాయింపు మరియు వాహన తనిఖీలు ఎంఎస్‌సీడీ ఫింగర్ ప్రింట్ పరికరాల ద్వారా అనుమానితుల పర్యవేక్షణ దొంగతనాలు , సంఘ వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు తీసుకుంటున్న నివారణ చర్యలు, అన్ని ప్రాంతాలు, కాలనీల్లో రాత్రి వేళల్లో గస్తీలు మరింత ముమ్మరం చేయాలి అని తెలిపారు.అనుమానాస్పద కదలికలపై కఠిన నిఘా ఉంచాలి అని, అర్ధరాత్రి సమయంలో అవసరం లేని ప్రజల సంచారాన్ని నియంత్రించాలి అని తెలిపారు.డ్రోన్లు , ఇతర సాంకేతిక పరిజ్ఞానంతో నిఘాను బలోపేతం చేయాలి అని ఆదేశించారు. సున్నిత ప్రాంతాల్లో బీట్ కానిస్టేబుళ్లు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు.నేర నియంత్రణ, అక్రమ కార్యకలాపాల నివారణ, ప్రజా భద్రత మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ఇటువంటి ఆకస్మిక రాత్రి తనిఖీలు నిరంతరం నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు. ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించేందుకు సమర్థవంతమైన పోలీసింగ్ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## ధర్మవరం పట్టణంలో సోషల్ మీడియా విభాగం సమావేశం



**ధర్మవరం 02 మనసులో (మాట)..** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని 29, 32 వార్డులకు చెందిన సోషల్ మీడియా విభాగం కమిటీ సభ్యులతో ఇంచార్జ్‌ల సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆదేశాల మేరకు జరిగింది.సమావేశంలో మాట్లాడుతూ నాయకులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. రైతులు, యువత, విద్య, ఆరోగ్య రంగాల్లో ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. అలాగే, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రస్తుత ప్రభుత్వం తమవిగా ప్రచారం చేసుకుంటోందని తెలిపారు. ఇక, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై నిరాధార ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అధికార పార్టీ చేస్తున్న అన్యాయాలు, దౌర్జన్యాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని ఈ సమావేశంలో పిలుపునిచ్చారు.త్వరలో ధర్మవరం పట్టణంలోని అన్ని 40 వార్డుల సోషల్ మీడియా సభ్యులతో కేతిరెడ్డి అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్‌లు కోటిరెడ్డి బాలిరెడ్డి, చిల్లవారి భాస్కర్, క్లస్టర్-2 అధ్యక్షులు కోటిరెడ్డి బాలిరెడ్డి, సోషల్ మీడియా టౌన్ ప్రెసిడెంట్ జక్కా భార్గవ, బుగ్గ ప్రవీణ్, రాజశేఖర్ రెడ్డి, దివాకర్ నాయక్, హరినాథ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పాలిసెట్ కోచింగ్ కరపత్రాలు విడుదల

**- ఏపీ ఎస్ ఎఫ్ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి శివ.**



**ధర్మవరం ఏప్రిల్ 02 (మనసులో మాట)..** యుటిఎఫ్ కార్యాలయంలో ఏపీ ఎస్ ఎఫ్ పాలిసెట్ ఉచిత కోచింగ్ కరపత్రాలను ఏపీ ఎస్ ఎఫ్ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి శివ, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ నాయక్, యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టిపి జయ చంద్రారెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిశేషు, అడ్వకేట్ సుమలత ,యుటిఎఫ్ నాయకులు శివ, ఏపీ ఎస్ ఎఫ్ నాయకులు నందా, ప్రవీణ్, పవన్ తదితరులు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ
పట్టణంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో ఏప్రిల్ 3వ తేదీ నుండి 23 వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు,విద్యార్థిని విద్యార్థులకు ఏపీ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత పాలిసెట్ కోచింగ్ ఇవ్వబడును అని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు ఎవరైనా పాలిసెట్ మీద ఆసక్తి ఉన్నవారు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు శివ, ఏపీ ఎస్ ఎఫ్ నాయకులు నంద,ప్రవీణ్,పవన్, రాము, తదితరులు పాల్గొన్నారు.



## దళిత క్రైస్తవులకు ఎస్సీ హక్కులు కొనసాగించాలి

### ఆకివీడు దళితులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి - బీఎస్పీ డిమాండ్

**పెనుగొండ ఏప్రిల్ 02 (మనసులో మాట)..** శ్రీ సత్యసాయి జిల్లా, పెనుగొండ: దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ హక్కులు కొనసాగించాలని,ఆకివీడు దళితులపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం పెనుగొండ ఆర్డీఓ కార్యాలయం వద్ద బీఎస్పీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం బీఎస్పీ ఇన్‌చార్జ్ సాకే వినయ్ కుమార్ పాల్గొన్నారు. ర్యాలీ పెనుగొండ మెయిన్ బజార్‌లోని అంబేద్కర్ సర్కిల్ వరకు కొనసాగి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ, దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు వర్తించవని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కేంద్ర ప్రభుత్వం పునర్విమర్శించాలని కోరారు. దళితుడు ఏ మతాన్ని స్వీకరించినా అతనిపై సామాజిక వివక్ష మారదని, అందువల్ల రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛతో పాటు రిజర్వేషన్ హక్కులు కూడా కొనసాగించాలని అన్నారు. 1956లో సిక్కు మతం, 1990లో బౌద్ధమతం స్వీకరించిన దళితులకు రిజర్వేషన్లు కల్పించినట్లే, క్రైస్తవ మతం స్వీకరించిన దళితులకు కూడా అదే విధంగా రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. ఇక జిల్లా నాయకులు మాట్లాడుతూ ఆకివీడు దళితులపై నమోదు చేసిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని, వారి మనోభావాలను గౌరవిస్తూ గొంతాలమ్మ ఆలయాన్ని ప్రభుత్వం నిర్మించాలని కోరారు. ఆకివీడు దళితపేటలో జరిగిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు మరియు ఆయన అనుచరులపై కేసులు నమోదు చేసి, ఆయనను పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీఓకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, హరి, యంగ్ ఇండియా వెంకటేష్, సాల్మన్ చంద్రశేఖర్, పెద్దన్న, మూర్తి, చిరంజీవి, గంగప్ప, తిరుమలేష్, నరసింహప్ప తదితరులు పాల్గొన్నారు.

## మైపాడు బీచ్ భూములపై తహశీల్దార్ మురళి వివరణ



నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండల పరిధిలోని మైపాడు బీచ్ సమీపంలో ఉన్న లేఅవుట్‌లో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందన్న వార్తలపై తహశీల్దార్ మురళి స్పందించారు. గురువారం మండల రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ అంశంపై పూర్తి వివరాలను వెల్లడించారు

ఇటీవల కొన్ని ప్రసార మాధ్యమాల్లో వచ్చిన వార్తల ప్రకారం.. మైపాడు బీచ్ వద్ద లేఅవుట్‌లో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని, అలాగే బకింగ్‌హమ్ కెనాల్‌ను ఆక్రమించి రోడ్డు నిర్మించారని వచ్చిన ఆరోపణలను ఆయన ప్రస్తావించారు. అయితే, గత ప్రభుత్వ రికార్డులు మరియు తాజా సర్వే నెంబర్లను సరిపోల్చగా, సదరు భూములు కృష్ణాపురం గ్రామం పరిధిలోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. గతంలో సముద్ర తీర ప్రాంతంలో సుమారు 46 ఎకరాల్లో లేఅవుట్ నిర్మించారని, ఆ భూమి ప్రైవేటు వ్యక్తులకు చెందిందే తప్ప అది ప్రభుత్వ ల్యాండ్ కాదని తహశీల్దార్ వివరించారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని చెబుతూనే.. ఒకవేళ క్షేత్రస్థాయిలో ఎక్కడైనా ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనట్లు తేలితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు

# కడప నగరపాలకసంస్థ కమిషనర్ కు వార్డుల పునర్విభజన గురించి ఫిర్యాదు చేసిన మాజీ మేయర్ పాక సురేష్ కుమార్



**కడప జిల్లా, ఏప్రిల్ 02 (మనసులో మాట)..** కడప మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్‌గా, రాష్ట్ర ప్రభుత్వము ఇటీవల కడప మున్సిపల్ కార్పొరేషన్ వార్డుల పునర్విభజన ప్రారంభించేందుకు జారీ చేసిన నోటిఫికేషన్‌లో ఉన్న కొన్ని ముఖ్యమైన లోపాలను మీ అత్యవసర దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. ప్రభుత్వ ప్రకటన ప్రకారం, పునర్విభజన తాజా జనాభా లెక్కల ఆధారంగా జరగాలి. అయితే ప్రస్తుతం ఉపయోగిస్తున్న జనాభా సమాచారం 2011 జనాభా లెక్కలదే, ఇది దాదాపు 16 సంవత్సరాల పాతది. ఇంత పాత జనాభా గణాంకాల ఆధారంగా పెద్ద స్థాయిలో వార్డుల పునర్వ్యవస్థీకరణ చేయడం శాస్త్రీయంగా సరైనది కాదు, చట్టపరంగా కూడా సమర్థించలేము. అదనంగా, ఈ నోటిఫికేషన్ ప్రకారం వార్డుల సంఖ్యను 50 నుండి 66 కి పెంచుతూ 16 కొత్త వార్డులను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దీని వల్ల ప్రస్తుతం ఉన్న పెద్ద వార్డులు చిన్న భౌగోళిక ప్రాంతాలుగా విభజించబడతాయి. అంతే కాకుండా కొన్ని వార్డులు 2500 నుంచి 3000ఓటర్లు కొన్ని వార్డులు 7000 నుంచి 8000 ఓటర్లుగా వస్తాయి దీనివల్ల పరిపాలన సౌలభ్యం కాదు. దీంతో ప్రస్తుత పరిపాలనా సమతుల్యత, ప్రజాప్రతినిధ్యం మరియు వనరుల సమాన పంపిణీ దెబ్బతినే అవకాశం ఉంది. ముఖ్యంగా, భారత ప్రభుత్వం ఇప్పటికే 2027 మే నెలలో హౌస్ లిస్టింగ్ మరియు హౌసింగ్ జనగణన ప్రారంభమవుతుందని, ఆ తరువాత 2027లో ప్రధాన జనగణన జరుగుతుందని ప్రకటించింది. ఈ జనగణనలో చాలా సంవత్సరాల తరువాత మొదటిసారిగా కుల గణన కూడా ఉంటుంది. కాబట్టి ఇప్పుడు 2011 జనాభా గణాంకాల ఆధారంగా పునర్విభజన చేస్తే, 2027 కొత్త జనగణన గణాంకాలు వచ్చిన తర్వాత మళ్లీ మార్చాల్సి వస్తుంది. ఇది అనవసరమైన ఖర్చు మరియు తార్కికం కాని చర్య అవుతుంది. ఇప్పటికే నిబంధనల ప్రకారం పునర్విభజన ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి మాత్రమే జరగాలి. కడప మున్సిపల్ కార్పొరేషన్‌లో చివరి పునర్విభజన 2020 జనవరిలో జరిగింది. ఇప్పుడు కేవలం ఆరు సంవత్సరాలకే మళ్లీ పునర్విభజన చేయడం నిబంధనల ఆత్మకు విరుద్ధం. పై అంశాలను దృష్టిలో ఉంచుకుని, నేను వినమ్రంగా మీరు ఈ క్రింది చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను:

కడప మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన ప్రస్తుతం జరుగుతున్న లేదా ప్రతిపాదిత వార్డుల పునర్విభజన ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి .

2027 జనగణన పూర్తయ్యే వరకు కొత్త పునర్విభజన ప్రక్రియను చేపట్టకూడదు.

మున్సిపల్ నిబంధనల ప్రకారం పది సంవత్సరాల వ్యవధి తర్వాత మాత్రమే పునర్విభజన చేపట్టాలి.

అందువల్ల, దీనిని ఒక అధికారిక వినతిగా పరిగణించి, కడప మున్సిపల్ కార్పొరేషన్ వార్డుల ప్రతిపాదిత పునర్విభజన ప్రక్రియను నిలిపివేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని మనవి. ఈ కార్యక్రమము లో మాజీ కార్పొరేటర్లు బాలస్వామి రెడ్డి, షఫీ, శ్రీరంజన్ రెడ్డి పాల్గొన్నారు

### జనసేన నేత సుంకర శ్రీనివాస్ ఆధ్వర్యంలో కడప జిల్లాలో

# అమరావతి విజయోత్సవాలు ఘనంగా నిర్వహణ దీపోత్సవం




**కడప జిల్లా, ఏప్రిల్ 02 (మనసులో మాట)..** ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించే అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించే చారిత్రాత్మక నిర్ణయం నేపథ్యంలో, జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు కడప జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో ఈ రోజు సాయంత్రం దీపాలు వెలిగిస్తూ అమరావతి విజయోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కోఆర్డినేటర్ మరియు కడప అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ సుంకర శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఉత్సాహభరితంగా నిర్వహించారు. "నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నా రాజధాని అమరావతి" అనే నినాదాలు పలికారు.

ఈ సందర్భంగా సుంకర శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, గత 12 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు రాజధాని కోసం ఎదురుచూస్తూ, పోరాటం చేస్తూ వచ్చారని గుర్తుచేశారు. గత ప్రభుత్వం లో జగన్ మోహన్ రెడ్డి మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని మూడు ముక్కలుగా విభజించే ప్రయత్నం చేసి, ఆంధ్రప్రదేశ్‌కు స్థిరమైన రాజధాని లేకుండా చేసిన విషయాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరన్నారు.

ఇప్పుడు కూటమి ప్రభుత్వం గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి సహకారంతో, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి సంకల్పంతో అమరావతిని తిరిగి ఒకే రాజధానిగా నిలబెట్టడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు.

ప్రత్యేకంగా అమరావతి రైతులు, మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే క్రమంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు చూపిన పట్టుదల, పోరాట స్ఫూర్తి ఈ విజయానికి ప్రధాన కారణమని సుంకర శ్రీనివాస్ గారు తెలిపారు. శాంతియుతంగా పోరాడిన రైతుల త్యాగాలకు ఇది దక్కిన న్యాయం అని అన్నారు.

ఇవాళ ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ పండుగ రోజు అని, ఇకపై రాబోయే తరతరాలకు అమరావతి అభివృద్ధి మరియు సంక్షేమానికి రెండు కళ్లుగా నిలుస్తుందని, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందే బ్రాండ్‌గా అమరావతి రూపుదిద్దుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ఆనందాన్ని ప్రజలతో కలిసి పండుగలా జరుపుకుంటున్నామని తెలిపారు.

### యోగి వేమన యూనివర్సిటీ లలో ఉండే


# అధ్యాపకుల కొరత భర్తీ చేయాలి

### - ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి



ఒకప్పుడు విజ్ఞాన భాండాగారాలుగా వెలిగిన యూనివర్సిటీలు ప్రస్తుతం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి అన్నారు. ఈ సందర్భంగా గురువారం యోగివేమన విశ్వవిద్యాలయంలో ఈనెల 3,4 తేదీలలో కర్నూల్ జిల్లాలోని క్లస్టర్ యూనివర్సిటీలో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్రస్థాయి యూనివర్సిటీల కన్వెన్షన్ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ యూనివర్సిటీలలో బోధనకు అవసరమైన అధ్యాపకులు లేకపోవడం, పరిశోధనలకు సరైన వసతులు లేకపోవడం వల్ల విద్యా ప్రమాణాలు దిగజారుతున్నాయని అన్నారు. పిహెచ్‌డీలు పూర్తి చేసిన విద్యార్థులు తగిన ఉద్యోగాలు లేక గ్రైండ్స్‌లో పడి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా యూనివర్సిటీలలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, పరిశోధన విద్యార్థులకు నెలకు రూ.20 వేల స్టైపెండ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా యూనివర్సిటీలలో కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం యూనివర్సిటీలకు నిధులు కేటించాలని వారన్నారు. కడప జిల్లాలో ఉన్నటువంటి యోగివేమన యూనివర్సిటీకి వంద కోట్ల నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలోని యూనివర్సిటీల సమస్య పరిష్కారం కోసం జరిగే కన్వెన్షన్ ని జయప్రదం చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అవినయ్, యూనివర్సిటీ నాయకులు శివ, భువనేశ్వర్, రాజేష్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చేనేత కుటుంబాలకు చంద్రబాబు ద్రోహం- కాకాణి



**సర్వేపల్లి మనసులో మాట ( ఏప్రిల్ 2)..** చంద్రబాబు చేనేతలకు తీరని ద్రోహం చేశాడని మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు "డా" కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, సర్వేపల్లి నియోజకవర్గం, పొదలకూరు మండలం, మహ్మదాపురం గ్రామంలో ఆయన గురువారం పర్యటించారు. ఇటీవల మృతి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు కండ్లకూటి రమణారెడ్డి సతీమణి శ్రీలక్ష్మి చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం కాకాణి మాట్లాడుతూ నేతన్నలకు అన్ని విధాల అండగా నిలిచిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి నేతన్నలను కష్టాల నుండి విముక్తి కల్పించేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో , జగన్మోహన్ రెడ్డి గారు అనేక నిర్ణయాలు తీసుకున్నారు. జగన్మోహన్ రెడ్డి చేనేత కుటుంబాలకు ప్రతి ఏడాది 24 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నాడు చంద్రబాబు నాయుడు అన్ని వర్గాలను మోసం చేసినట్లు నేతన్నలను కూడా మోసం చేశాడు

సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్ అయిన సందర్భంలో, సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ, చంద్రబాబు తనకు తానే ప్రకటించుకుంటున్నాడు చంద్రబాబు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను బుట్ట దాఖలు చేసి, ప్రజలను మోసగించడమే ధ్యేయంగా పనిచేస్తున్నాడు. చంద్రబాబు ఇచ్చే 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు చేనేత కుటుంబాలకు ఏమాత్రం సరిపోదు చంద్రబాబు ప్రకటించిన 200 యూనిట్లలో కనీసం 10 శాతం చేనేత కుటుంబాలకు కూడా లబ్ధి చేకూరే పరిస్థితి కనిపించడం లేదు చంద్రబాబు ప్రభుత్వం మాటల ప్రభుత్వం, జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం చేతల ప్రభుత్వం అంటూ, ప్రజలు భావిస్తున్నారు. చంద్రబాబు మాటలు నమ్మి మోసపోయామని, జగన్మోహన్ రెడ్డి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన తీరు గుర్తు చేసుకుంటే ,చంద్రబాబుకు ఓటు వేసి ఎంత పొరపాటు చేశామా అని, అన్ని వర్గాల ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో ఏ రోజు ఎన్నికలు వచ్చినా ,మాట మీద నిలబడే జగన్మోహన్ రెడ్డి వెంట నడవడానికి ప్రజలు నిర్ణయించుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఏ రోజు ఎన్నికలు వచ్చినా, మాయమాటలు చెప్పి మోసగించిన , చంద్రబాబుకు తగిన శాస్తి చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట పొదలకూరు వైఎస్ఆర్సిపి మండల నాయకులు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

- ప్రజల్లోకి ఎక్కడికి వెళ్ళినా జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వం పట్ల అత్యంత విశ్వాసాన్ని ప్రకటిస్తున్నారు
- జగన్మోహన్ రెడ్డి గారి పేరు చెబితేనే ప్రజలలో ఎక్కడలేని ఉత్సాహం ఉరకలు వేస్తుంది
- అధికారం ఉన్నా , లేకపోయినా ప్రతి సమస్యలో ప్రజల పక్షాన నిలబడి, పోరాడేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిద్ధం గా ఉంది




## అథ్లెటిక్ క్రీడాకారునికి రోటరీ వెస్ట్ క్లబ్ ద్వారా ఆర్థిక సహాయం



**నెల్లూరు /గూడూరు (మనసులో మాట )ఏప్రిల్ 2:** గూడూరు పట్టణంలోని స్థానిక డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్ నందు అథ్లెటిక్ ఛాంపియన్ అయినా వలిపి హిమ తేజ కు రోటరీ వెస్ట్ క్లబ్ సభ్యులు ద్వారా 30000 వేల రూపాయలు, రొటేరియన్ కోటా కృష్ణ 10000 వేల రూపాయలను అందించటం జరిగింది. వెస్ట్ క్లబ్ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ వెస్ట్ క్లబ్ విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ అనే అంశాల మీద ఎక్కువగా సేవలందిస్తుంటామని, అందులో భాగంగా అథ్లెటిక్ గా అంతర్జాతీయంగా ఆడి అనేక పథకాలను సాధించిన కోట మండలం విద్యానగర్ కి చెందిన వలిపి హిమతేజ అనే క్రీడాకారునికి క్లబ్ సభ్యుల ద్వారా ఆర్థిక సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందని, వారు మన దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ఎల్లశ్రీ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారుల్ని ప్రోత్సహించటం చాలా ఆనందంగా ఉందని,వారు అంతర్జాతీయంగాడి పుట్టిన ఊరికి, దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎల్లసిరి గోపాల్ రెడ్డి, రామ్మోహన్రావు, ్రావీ రావు, వాసు గౌడ్,నాసిన నాగులు, శ్రీకాంత్ రెడ్డి, సనత్ కుమార్ రెడ్డి, తాళ్లూరి శ్రీనివాసులు, సేగు శ్రీనివాసులు, కోట కృష్ణ, హరినాథ్ రెడ్డి, శ్రీనివాసరావు, కృష్ణంరాజు, కృష్ణారెడ్డి, దిలీప్ రాజు,బలరామిరెడ్డి,నవీన్ జయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కడపలో లిటిల్ ప్లానెట్ ప్రైమరీ స్కూల్ 12వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి రెడ్డి





**కడప జిల్లా, ఏప్రిల్ 02 (మనసులో మాట)..** కడప నగరంలోని ఓల్డ్ రిమ్స్ వద్ద గల బీసీ భవన్ లో నిర్వహించిన లిటిల్ ప్లానెట్ ప్రైమరీ స్కూల్ 12వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్ప మాధవి గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. చిన్ననాటి నుంచే పిల్లలకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. స్కూల్ యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



అమరావతిని శాశ్వత రాజధానిగా పార్లమెంటు గుర్తించిన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు కడప జిల్లా కలెక్టరేట్ ను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించిన అధికారులు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

# అమరావతి పేరిట అడ్డగోలు దోపిడీ

## – బాబు దోపిడి బయటపడుతుందనే అమరావతికి చట్టభద్రత అంటూ, కొత్త డ్రామాలు మొదలు పెట్టాడని ఎద్దేవా చేసిన కాకాణి



**సర్వేపల్లి మనసులో మాట ( ఏప్రిల్ 2)..** అమరావతి పేరిట బాబు అడ్డగోలు దోపిడీకి పాల్పడుతున్నాడని మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు "డా" కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు.శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, సర్వేపల్లి నియోజకవర్గం, ముత్తుకూరు మండలం, పంటపాలెం గ్రామంలో గురువారం పర్యటించారు.మహేంద్ర బాబు, లక్ష్మీల వాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి, అనారోగ్యానికి గురైన రావి రవీంద్రబాబురెడ్డి ని ఆయన పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ

అమరావతి ప్రజల రాజధాని, దేవతల రాజధాని, అని ప్రకటనలు చేస్తూ, ప్రజలను మభ్యపెడుతూ, తన సొంత ఆదాయ రాజధానిగా మార్చుకున్నాడన్నారు. చంద్రబాబు తానా అంటే, క్రింద స్థాయి నాయకులు తందానా అన్నట్లు, అమరావతికి చట్టబద్ధత పేరిట నానా యాగీ చేస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి సరికొత్త ప్రతిపాదనను తెరపైకి తెచ్చేటప్పటికి మింగుడు పడక, తెలుగుదేశం శ్రేణులు అయోమయంలో పడ్డారని తెలిపారు.

మావిగన్ పేరిట మచిలీపట్నం, విజయవాడ, గుంటూరులను కలుపుతూ రాజధాని కారిడార్ నిర్మించాలన్న జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదనను తెలుగు ప్రజలు ఆహ్వానిస్తున్నారన్నారు.బాబు దోపిడి బయటపడుతుందని అమరావతికి చట్ట భద్రత అంటూ, సరికొత్త నాటకాన్ని మొదలుపెట్టాడ అని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా, చదరపు అడుగు నిర్మాణానికి 11 వేల నుండి 14 వేల రూపాయలకు తమ అస్మదీయులకు కట్టబెట్టి డబ్బులు మూటగట్టుకుంటున్నాడని విమర్శించారు. చంద్రబాబు ప్రజల అవసరాల కన్నా, తన స్వార్థ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నాడనే విషయం, ప్రజలకు తెలిసిపోయిం దన్నారు.అమరావతిలో రాజధాని నిర్మాణం పేరిట, లక్షల ఎకరాలు రైతులనుండి భూములు సేకరించి, ఎటువంటి అభివృద్ధి చేపట్టకపోవడంతో అమరావతి ప్రాంత రైతులు మండిపడుతున్నారు.

చంద్రబాబు దేవతల రాజధాని అమరావతి అని, ప్రజల రాజధాని అమరావతి అని, సినిమా టైటిల్స్ చెబుతూ కాలం వెళ్లదీస్తున్నాడు.

అమరావతి పూర్తిస్థాయిలో నిర్మాణం కావాలంటే, లక్ష ఎకరాల అభివృద్ధి చేయాలంటే, రెండు లక్షల కోట్ల రూపాయలు అవసరపడతాయన్నారు.చంద్రబాబు ప్రభుత్వం ఇప్పటికే మూడు లక్షల కోట్ల పైచిలుకు అప్పులు చేసి, రాష్ట్రంపై ఎన్నడూ లేని ఆర్థిక భారాన్ని మోపింది.జగన్మోహన్ రెడ్డి మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాలను కలుపుతూ రాజధాని క్యాపిటల్ కారిడార్ నిర్మాణం చేస్తే బాగుంటుందని ప్రకటించడంతో చంద్రబాబు ఆయోమయంలో పడ్డాడు అని తెలిపారు. చంద్రబాబు రాజధాని చుట్టూ వేల ఎకరాలు బినామీల పేరిట కొనుగోలు చేసి ,అమరావతికి ఎక్కడా లేని పేరు ప్రఖ్యాతలు ఉన్నట్లు చూపించి, తాను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుని లాభపడాలనే ఆలోచనలో ఉన్నా దన్నారు .

చంద్రబాబుకు అమరావతి ప్రాంతం, బంగారు బాతు లాగా తయారైందని తెలిపారు.రాజధాని ప్రాంతాన్ని ముందుగానే గుర్తించి, అతి తక్కువ రేట్లకు భూములు కొనుగోలు చేసి, ఇన్ సైడర్ ట్రేడింగ్ కు పాల్పడ్డారు.చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తామే మరో 15 ఏళ్లు అధికారంలో ఉంటామని డాంబికాలు పలికారన్నారు .చంద్రబాబు 2028 లోపలనే, రాజధానిని పూర్తి చేస్తానని ప్రకటించాడు . చంద్రబాబు 2028 లోగా రాజధానిని పూర్తిచేసే పరిస్థితి ఉంటే, అమరావతికి చట్ట భద్రత కల్పించాల్సిన అవసరం ఏముందని. ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ చెప్పినట్లు కూటమి పాలన మరో 15 సంవత్సరాలు కొనసాగితే, అమరావతిని రాజధానిగా చేసుకునేదానికి అభ్యంతరాలు ఉండవు చంద్రబాబు,పరిస్థితి చూస్తే 2029 లోగా అమరావతి పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదన్నారు.

చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల వ్యవహారం చూస్తుంటే 2029 లో కూటమి ప్రభుత్వం మరల తిరిగి అధికారంలోకి రాదని భావిస్తున్నట్లు అర్థమవుతుందన్నారు .చంద్రబాబు తన సొంత ఆస్తులను కాపాడుకోవడానికే అమరావతిని శాశ్వత రాజధానిగా ప్రకటించాలని చట్టం చేయించాడని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏనాడు అమరావతి రాజధాని కాదు అని ప్రకటించలేదన్నారు . అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధిలో భాగంగా జగన్మోహన్ రెడ్డి అమరావతికి పెద్దపీట వేస్తూ, చట్టసభలు ,శాసన వ్యవస్థ, అమరావతి నుంచే నడిపిస్తానని ప్రకటించారు.చంద్రబాబు రాష్ట్ర సమగ్ర అభివృద్ధి అంటూనే, ఒకే ప్రాంతం పై దృష్టి కేంద్రీకరించి, ఇతర ప్రాంతాలను పట్టించుకోవడం లేదన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన, ప్రజల అవసరాల మేరకు, ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందనీ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఆంధ్ర రాష్ట్రం సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం అన్నారు.

అమరావతికి చట్టబద్ధత పేరిట తెలుగుదేశం పార్టీ శ్రేణులు మాపై చేస్తున్న విమర్శలను పట్టించుకోమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైఎస్ఆర్సిపి మండల నాయకులు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# అమరావతి విజయకేతనం..

## కడప ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో అమరావతి కోసం సంకల్పం - దీపాలు వెలిగించి సంబరాలు..

**కడప జిల్లా, ఏప్రిల్ 02 (మనసులో మాట)..** ప్రజా రాజధాని అమరావతికి పార్లమెంటు మరియు రాజ్యసభలో శాశ్వత చట్టబద్ధత లభించిన చారిత్రాత్మక ఘట్టాన్ని పురస్కరించుకుని, ప్రతి ఇంట్లో దీపం – అమరావతి కోసం సంకల్పం అనే పిలుపు మేరకు కడపలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద ఘనంగా వేడుకలు జరిగాయి.

ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డెప్పగారి మాధవి పాల్గొని కొవ్వొత్తులతో దీపాలు వెలిగించారు. రాజధానికి పట్టిన గ్రహణం వీడింది అనే సంతోషంతో, నవ్యాంధ్ర నిర్మాణ సంకల్పంతో ఈ దీపోత్సవాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అమరావతికి దక్కిన ఈ విజయం ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవ విజయమని, కుట్రలను ఛేదించి ప్రజల రాజధానిగా అమరావతి నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## విక్రమ సింహపురి యూనివర్సిటీలో..

# అమరావతి రాజధాని వేడుకలు





**సర్వేపల్లి మనసులో మాట (ఏప్రిల్ 2)..** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ప్రాంగణం గురువారం సంబరాలతో కళకళలాడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధమైన గుర్తింపు లభించిన సందర్భంగా విశ్వవిద్యాలయంలో ప్రత్యేక విజయోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థుల హర్షధ్వానాల మధ్య వారు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్. విజయతో పాటు అధ్యాపకులు, బోధనేత ర సిబ్బంది, డీన్ సీడీసీ , వివిధ విభాగాల డీన్లు, హెడ్‌లు విద్యార్థి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అభివృద్ధికి దిక్సూచి ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ, అమరావతికి లభించిన చట్టబద్ధ గుర్తింపు రాష్ట్ర సర్వతోముఖ అభివృద్ధికి కీలక మలుపుగా మారుతుందని తెలిపారు. రాజధాని అంశంపై స్పష్టత రావడం వల్ల పెట్టుబడులు ఆకర్షితమవడంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధి వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. ఇది రాష్ట్ర ఆర్థిక పురోగతికి బలమైన పునాది అవుతుందని అభిప్రాయపడ్డారు.రిజిస్ట్రార్ డా. కె. సునీత మాట్లాడుతూ, ఈ నిర్ణయం రాష్ట్రానికి స్థిరత్వాన్ని తీసుకువస్తుందని, పరిపాలన మరింత సమర్థవంతంగా సాగేందుకు దోహదపడుతుందని అన్నారు. విద్య, పరిశోధన రంగాలకు అనుకూల వాతావరణం ఏర్పడి, విశ్వవిద్యాలయాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు పొందేందుకు ఇది న వ ా క ర ి న స్తు ం ద ని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్. విజయ మాట్లాడుతూ, అమరావతి అభివృద్ధి ద్వారా విద్యా రంగానికి కొత్త అవకాశాలు ఏర్పడతాయని చెప్పారు. భవిష్యత్తులో అమరావతి జ్ఞాన కేంద్రంగా ఎదిగి ఉన్నత విద్య, పరిశోధనలకు కేంద్రబిందువుగా మారే అవకాశాలు ఉన్నాయని ఆమె అభిప్రాయపడ్డారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకొని పోటీ ప్రపంచంలో ముందుకు సాగాలని సూచించారు.

**విద్యార్థుల హర్షం ..** ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు అమరావతిని శాశ్వత రాజధానిగా గుర్తించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. రాజధాని విషయంలో స్పష్టత రావడం వల్ల పెట్టుబడులు పెరిగి, పరిశ్రమలు అభివృద్ధి చెందడంతో పాటు యువతకు ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్య, సాంకేతిక రంగాల్లో కొత్త అవకాశాలు సృష్టించబడతాయని, తాము కూడా రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములవుతామని తెలిపారు. మొత్తంగా, అమరావతి రాజధాని గుర్తింపు సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకలు విశ్వవిద్యాలయంలో ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించాయి.



# అమరావతి శాశ్వత రాజధాని నిర్ణయంపై ధర్మవరంలో టిడిపి విజయోత్సవాలు

**ధర్మవరం ఏప్రిల్ 02 (మనసులో మాట)..** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాశ్వత రాజధానిగా అమరావతిని నిర్ణయించిన నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నేతలు ఘనంగా విజయోత్సవాలు నిర్వహించారు.రాష్ట్ర విభజన అనంతరం రాజధాని లేకుండా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌కు అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేసే క్రమంలో గత ప్రభుత్వం అనుసరించిన వైఖరిపై విమర్శలు వ్యక్తమవుతున్న తరుణంలో, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అమరావతిని శాశ్వత రాజధానిగా తీర్మానించి పార్లమెంట్ ఆమోదం పొందిన సందర్భంగా ఈ వేడుకలు నిర్వహించినట్లు టిడిపి నేతలు తెలిపారు.ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు గాంధీనగర్‌లోని పార్టీ కార్యాలయం నుంచి కళాజ్యోతి సర్కిల్ వరకు కార్యకర్తలు చేతుల్లో క్యాండిల్స్ పట్టుకుని శాంతి ర్యాలీ నిర్వహించారు.అనంతరం కళాజ్యోతి సర్కిల్ వద్ద బాణాసంచా పేల్చి ఆనందోత్సాహాలతో విజయోత్సవాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతిని రాజధానిగా కొనసాగిస్తూ అసెంబ్లీలో తీర్మానం ఆమోదించిందని తెలిపారు. ఈ విషయంపై అసెంబ్లీలో ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా సమ్మతి తెలిపినట్లు పేర్కొన్నారు.అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానుల ప్రతిపాదనతో అమరావతి అభివృద్ధిని నిలిపివేసిందని, రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు.ప్రస్తుతం అమరావతిని ఎక్కడికీ మార్చకుండా శాశ్వత రాజధానిగా కొనసాగించేలా అసెంబ్లీతో పాటు పార్లమెంట్, రాజ్యసభలో కూడా ఆమోదం లభించిందని నాయకులు తెలిపారు.రాష్ట్ర భవిష్యత్తు కోసం అమరావతి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమరావతి విజయోత్సవాలు

## - ధర్మవరంలో జనసేన పార్టీ దీపాలంకరణ కార్యక్రమం



**ధర్మవరం ఏప్రిల్ 02 (మనసులో మాట)..** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల రాజధాని అమరావతికి చట్టబద్ధత లభించిన సందర్భంగా విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.రాజ్యసభలో అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొని కార్యాలయం వద్ద దీపాలంకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చిలకం మధుసూదన రెడ్డి మాట్లాడుతూ, అమరావతి రాజధాని సాధన కోసం జరిగిన దీర్ఘకాల పోరాటంలో రైతులు, మహిళలకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ అండగా నిలిచారని తెలిపారు.అమరావతికి చట్టబద్ధత కల్పించే విధంగా ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో ఆమోదింపజేయడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కృషిని రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని అన్నారు. అనంతరం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరావతి ఉద్యమానికి చారిత్రాత్మక విజయం

## ఉమ్మడి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి



అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదం తెలపడంతో రాజధానిపై కమ్ముకున్న అనిశ్చితి, చీకట్లు పూర్తిగా తొలగిపోయాయని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ శ్రీ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బద్వేలు పట్టణంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన సంబరాలు నిర్వహించారు. అమరావతికి వెలుగులు వచ్చినట్లుగా సంకేతంగా దీపాలు వెలిగించి ఆనందాన్ని వ్యక్తం చేశారు., "ఇది ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక చారిత్రాత్మకమైన రోజు. ఐదున్నర కోట్ల మంది ప్రజల ఆకాంక్ష మేరకు అమరావతి ఇక శాశ్వత రాజధానిగా నిలవనుంది" అని అన్నారు. అమరావతి నిర్మాణానికి రైతులు తమ సొంత భూములను త్యాగంగా సమర్పించిన విషయాన్ని గుర్తు చేస్తూ, గత ప్రభుత్వ కాలంలో రాజధాని అభివృద్ధి నిలిచిపోయిందని విమర్శించారు. ప్రజలు ఇప్పటికే ఆ పరిస్థితులను అర్థం చేసుకుని తగిన తీర్పు ఇచ్చారని తెలిపారు. ఇకపై ఎలాంటి రాజకీయ మార్పులు వచ్చినా అమరావతిని ఎవరూ కదిలించలేరని, ఇది రాష్ట్ర ప్రజల సంకల్పమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బద్వేలు నియోజకవర్గం తరపున దేశ ప్రధాని నరేంద్ర మోదీ కి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

KANCHARLA

మనసులో మాట

సంచలన తెలుగు దిన పత్రిక

తెలంగాణ

| హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ |
|---|---|---|---|---|
| నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం |

శుక్రవారం 03 ఏప్రిల్ 2026



# ఏప్రిల్ 24 నుంచి వేసవి సెలవులు

### జూన్ 12న తిరిగి ప్రారంభం కానున్న పాఠశాలలు




**హైదరాబాద్, ఏప్రిల్ 2 (మనసులో మాట):** ఎండలు మండుతున్న వేళ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు, తల్లిదండ్రులకు తీపి కబురు అందించింది. ఈ ఏడాది వేసవి సెలవుల షెడ్యూల్‌ను విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది. ఏప్రిల్ 24వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు మొత్తం 48 రోజుల పాటు బడులకు సెలవులు ఉండనున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు.

### జూన్ 12న పునఃప్రారంభం

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలకు ఈ సెలవులు వర్తిస్తాయి. సుదీర్ఘ విరామం తర్వాత జూన్ 12న పాఠశాలలు తిరిగి తెరుచుకోనున్నాయి. సెలవులు ప్రారంభమయ్యే లోపు నిర్దేశించిన సిలబస్ పూర్తి చేయాలని ప్రభుత్వం పాఠశాల యాజమాన్యాలను ఆదేశించింది. చదువుకు ఆటంకం కలగకుండా అవసరమైతే వారానికి ఒకసారి అదనపు తరగతులు నిర్వహించుకోవచ్చని సూచించింది. పరీక్షలు కూడా ఈ లోపే పూర్తి చేయాలని విద్యాశాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు విద్యాశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

# టెర్రరిస్టుల్లా ప్రతిపక్షాల తీరు



- విపక్షాలపై మంత్రి పొంగులేటి తీవ్ర ధ్వజం
- 45 రోజుల తర్వాత జిల్లాకో మండలంలో 'భూభారతి'
- ప్రతి సర్వే నంబర్‌కూ ఆధార్ తరహాలో 'భూధార్'

## ఎన్నికల్లో ఓడినా వాళ్లకు జ్ఞానోదయం కాలేదు

**ఆమనగల్, ఏప్రిల్ 2 (మనసులో మాట):** అసెంబ్లీలో ప్రతిపక్ష నేతలు టెర్రరిస్టుల్లా ప్రవర్తించారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వరుస ఎన్నికల్లో ఓడిపోయినా వారికి ఇంకా జ్ఞానోదయం కాలేదని విమర్శించారు. గత ప్రభుత్వం అరాచకాలకు పాల్పడితే, ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తోందని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంలోని మిఠాయిపల్లిలో గురువారం జరిగిన గ్రామసభలో 'ఇంటిగ్రేటెడ్ భూభారతి' పోర్టల్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు.

### చేతిలోని ఫోన్‌తోనే సేవలు

ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ భూభారతి పోర్టల్‌ను రూపొందించామని మంత్రి తెలిపారు. ఆమనగల్‌తో పాటు ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, నారాయణపేట జిల్లా కొస్గి మండలాల్లో ప్రయోగాత్మకంగా దీనిని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. 45 రోజుల పాటు ఈ విధానాన్ని పరిశీలించి, అవసరమైన మార్పులతో ప్రతి జిల్లాలో ఒక మండలంలో ఈ సేవలు ప్రారంభిస్తామన్నారు. పేదలు ఆఫీసుల చుట్టూ తిరిగే పనిలేకుండా తమ చేతిలోని స్మార్ట్ ఫోన్ ద్వారానే ఈ సేవలు పొందవచ్చని వివరించారు. ప్రతి భూమికి ఆధార్ తరహాలో 'భూధార్' నంబర్ కేటాయిస్తామని ప్రకటించారు.

### సాదాబైనామాలకు త్వరలో మోక్షం

గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వల్ల 9.52 లక్షల సాదాబైనామా దరఖాస్తులు పెండింగ్ లో పడ్డాయని పొంగులేటి ఆవేదన వ్యక్తం చేశారు. సాగుచేస్తూ అధీనంలో ఉన్న భూములకు సంబంధించి సదరు వ్యక్తుల సమ్మతి తీసుకుని వారికే పట్టాలు ఇచ్చేలా భూభారతిలో సవరణలు చేశామన్నారు. మున్సిపాలిటీలుగా మారిన గ్రామాలకు కూడా సాదాబైనామాలు వర్తింపజేస్తామని హామీ ఇచ్చారు. సర్వే విషయంలో పాత పద్ధతులకు స్వస్తి పలికి 411 రోవర్లతో కచ్చితమైన సర్వే చేయిస్తున్నామని, త్వరలో మరో 400 రోవర్లు రాబోతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో త్వరలోనే తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనాలకు శంకుస్థాపన చేస్తానని మంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి, రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మేం పాలకులం కాదు..

# సేవకులం

### 99 రోజుల ప్రగతి ప్రణాళిక ఒక దీక్ష

## సీఎం రేవంత్ రెడ్డి

### ప్రతి గడపకు పథకాలు చేరడమే లక్ష్యమని వెల్లడి

**హైదరాబాద్, ఏప్రిల్ 2 (మనసులో మాట):**

ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్రమంతటా గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు తన సందేశాన్ని అందించారు. అధికారులు గ్రామ సభల్లో ఈ లేఖను చదివి వినిపించారు. తమ ప్రభుత్వం బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాల మూడు నెలలు పూర్తయిందని సీఎం గుర్తు చేశారు. గత పాలకుల తప్పులను సరిదిద్దుతూ, ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ సంక్షేమం కోసం పని చేస్తున్నామని తెలిపారు. తాము పాలకులం కాదని, ప్రజల ఆకాంక్షలే పరమావధిగా పనిచేసే సేవకులం అని ఆయన స్పష్టం చేశారు. వరుస ఎన్నికల విజయాలు తమ బాధ్యతను మరింత పెంచాయని పేర్కొన్నారు.

### అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ప్రభుత్వ పథకాలు కేవలం కాగితాల మీద కాకుండా ప్రజల జీవితాల్లో మార్పు తేవాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మార్చి 6 నుండి 99 రోజుల పాటు సాగే ఈ కార్యక్రమం ఒక ఉద్యమంలా కొనసాగాలని కోరారు. ఊరు వాడ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు శ్రమించాలని ఆదేశించారు. వేగంగా ఫైళ్ల క్లియరెన్స్, కార్యాలయాల్లో పరిశుభ్రత, పారదర్శకత ఉండాలని సూచించారు. మహాలక్ష్మి ఉచిత బస్సు సౌకర్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సాధికారత వంటి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### తెలంగాణ రైజింగ్ 2047

తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలపాలన్నది తమ సంకల్పమని ప్రకటించారు. క్యూర్, ప్యూర్, రేర్ గా రాష్ట్రాన్ని వర్గీకరించి సేవ, తయారీ, వ్యవసాయ రంగాల్లో ఆదర్శంగా ఎదగాలని కోరారు. నాలుగు కోట్ల ప్రజలు ఒక్కటై ఈ కలను సాకారం చేయాలని, తన దీక్షలో ప్రతి తెలంగాణ బిడ్డ భాగస్వామి కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ మహా యజ్ఞంలో ప్రజలందరి సహకారం కావాలని ఆయన తన సందేశంలో వివరించారు.

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక

99 DAYS ACTION PLAN

## చికెన్ బంద్ సక్సెస్..

# దిగివచ్చిన పౌల్ట్రీలు

### వరంగల్ జిల్లాలో సమ్మె విరమించిన వ్యాపారులు

### 185 నుంచి 125 రూపాయలకు తగ్గిన బర్డ్ ధర

### హైదరాబాద్‌లో కొనసాగుతున్న మార్జిన్ వివాదం

### కిలోకు 40 రూపాయలు ఇస్తున్నామన్న కోఆర్డినేషన్ కమిటీ



**హైదరాబాద్, ఏప్రిల్ 2 (మనసులో మాట):**

చికెన్ షాపుల నిర్వాహకులు చేపట్టిన బంద్ దెబ్బకు పౌల్ట్రీ కంపెనీలు దిగివచ్చాయి. వరంగల్ జిల్లాలో పౌల్ట్రీ యాజమాన్యాలు బర్డ్ ధరను 185 రూపాయల నుంచి 125 రూపాయలకు తగ్గించాయి. చికెన్ సెంటర్ల నిర్వాహకులకు గతంలో మాదిరిగానే కిలోకు 15 రూపాయలకు పైగా మార్జిన్ ఇచ్చేందుకు అంగీకరించడంతో ఉమ్మడి వరంగల్ జిల్లా బ్రాయిలర్ ట్రేడర్స్ అసోసియేషన్ బంద్‌ను విరమించుకుంది. ఒక్కరోజు బంద్‌తో నాటుకోళ్లు, మాంసం అమ్మకాలకు భారీగా డిమాండ్ పెరిగింది. బ్రాయిలర్ అందుబాటులో లేకపోవడంతో సాధారణ రోజుల కంటే మాంసం విక్రయాలు 20 నుంచి 25 శాతం వరకు పెరిగినట్లు వ్యాపారులు తెలిపారు.

### హైదరాబాద్‌లో కోఆర్డినేషన్ కమిటీ వివరణ

చికెన్ రేటు మార్జిన్ విషయంలో రిటైల్ వ్యాపారులు పొంతన లేకుండా వ్యవహరిస్తున్నారని బ్రాయిలర్ ఇంటిగ్రేషన్ కో ఆర్డినేషన్ కమిటీ నాయకులు రామిరెడ్డి, బాలసుబ్రహ్మణ్యన్, రాజిరెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ సోమాజిగూడలో గురువారం వారు మీడియాతో మాట్లాడారు. తాము కొన్నేళ్లుగా కిలోకు 40 రూపాయల మార్జిన్ ఇస్తుంటే కొందరు కావాలనే వ్యాపారులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. కంపెనీలు నష్టాల్లో ఉన్నా కస్టమర్లపై భారం పడకుండా రేటు నిర్ణయిస్తున్నామని స్పష్టం చేశారు. రిటైల్ వ్యాపారులతో చర్చలకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.

### కొనసాగుతున్న రిటైల్ షాపుల ఆందోళన

మరోవైపు తెలంగాణ రాష్ట్ర రిటైల్ చికెన్ షాప్స్ అసోసియేషన్ బంద్ రెండో రోజుకు చేరుకుంది. మార్జిన్‌ను 26 శాతం నుంచి 16 శాతానికి తగ్గించడాన్ని నిరసిస్తూ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద అసోసియేషన్ ప్రతినిధులు రాజు, శ్రీనివాస్, గోపి, యాదగిరి, వేముల శ్రీనివాస్ తదితరులు ఆందోళన చేపట్టారు. బుధవారం జరిగిన ఈ ధర్నాలో వరంగల్ జిల్లాకు చెందిన వ్యాపారులు సైతం పాల్గొన్నారు. చిల్లర చికెన్ వ్యాపారులను దెబ్బతీసేలా పౌల్ట్రీ కంపెనీలు కుట్ర చేస్తున్నాయని వారు ఆరోపించారు. వెంటనే సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని విధానపరంగా చికెన్ ధరలు, కమీషన్ మార్జిన్ నిర్ణయించాలని వారు డిమాండ్ చేశారు.

# మల్టీప్లెక్స్ బాటలో సింగిల్ స్క్రీన్లు

## నేటి నుంచే పర్సంటేజీ విధానం అమలు

### హైదరాబాద్‌లోని 23 థియేటర్ల కీలక నిర్ణయం

## మనుగడ కోసమేనన్న ఎగ్జిబిటర్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 2 (మనసులో మాట):**

తెలంగాణ ఎగ్జిబిటర్లు చలనచిత్ర ప్రదర్శన రంగంలో కీలక మార్పుకు శ్రీకారం చుట్టారు. మల్టీప్లెక్స్ తరహాలో ఇకపై పర్సంటేజీ విధానంలోనే సినిమాలను ప్రదర్శించాలని హైదరాబాద్‌లోని 23 సింగిల్ స్క్రీన్ థియేటర్ల యాజమాన్యాలు నిర్ణయించాయి. ఏప్రిల్ 3 నుంచి ఈ కొత్త నిబంధన అమల్లోకి రానుంది. ఈ మేరకు తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధికారిక ప్రకటన విడుదల చేసింది.

### రెవెన్యూ వాటా వివరాలు

కొత్త ఒప్పందం ప్రకారం సినిమా ప్రదర్శితమైన తొలి వారం 60 శాతం, రెండో వారం 50 శాతం, మూడో వారం 40 శాతం చొప్పున ఎగ్జిబిటర్లకు రెవెన్యూ వాటా దక్కనుంది. అద్దె (రెంటల్) విధానం వల్ల థియేటర్ల నిర్వహణ భారంగా మారిందని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎగ్జిబిటర్లు వెల్లడించారు. 23 థియేటర్ల ప్రతినిధులు ఇటీవల ఫిల్మ్ ఛాంబర్ ప్రతినిధులతో పాటు అగ్ర శ్రేణి డిస్ట్రిబ్యూటర్లతో చర్చలు జరిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో మనుగడ సాగించాలంటే శాతం ప్రాతిపదికనే సరైనదని వారు స్పష్టం చేశారు. తమ థియేటర్లు ప్రీమియం వసతులతో ఉన్నప్పటికీ ఆదాయం లేక ఇబ్బందులు పడుతున్నామని వివరించారు.

### డిస్ట్రిబ్యూటర్ల మద్దతు

ఎగ్జిబిటర్ల ప్రతిపాదనకు మెజారిటీ డిస్ట్రిబ్యూటర్లు సానుకూలత వ్యక్తం చేశారు. కేవలం శశిధర్ రెడ్డి మాత్రం ఇతర భాగస్వాములతో చర్చించిన తర్వాతే నిర్ణయం చెప్తానన్నారు. తెలుగు రాష్ట్రాలు మినహా దేశంలోని ఇతర ప్రాంతాల్లో ఇప్పటికే సింగిల్ స్క్రీన్లు ఈ విధానాన్ని పాటిస్తున్నాయి. విడతల వారీగా తెలంగాణ వ్యాప్తంగా అన్ని థియేటర్లలో దీనిని అమలు చేస్తామని ఎగ్జిబిటర్లు ప్రకటించారు. థియేటర్ల మనుగడ కోసమే ఈ అడుగు వేసినట్లు ఫిల్మ్ ఛాంబర్ వివరించింది. గత నెల బెంగళూరులో జరిగిన దక్షిణ భారత ఎగ్జిబిటర్ల సమావేశంలోనూ దీనిపై ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# నెలాఖరుకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు

**పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడి**

**కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం**



**రంగారెడ్డి, ఏప్రిల్ 2 (మనసులో మాట):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతకు సంబంధించి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కీలక ప్రకటన చేశారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం మిఠాయిపల్లి పర్యటనలో ఆయన మాట్లాడుతూ ఈ నెలాఖరులోగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ప్రారంభిస్తామని వెల్లడించారు. ఇప్పటికే మొదటి విడతలో భాగంగా నియోజకవర్గానికి మూడు వేల ఐదు వందల ఇళ్ల చొప్పున కేటాయించామని, వాటి నిర్మాణాలు వేగంగా పూర్తి కావస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు అందే వరకు ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని ఆయన హామీ ఇచ్చారు.

### దళారుల ప్రమేయం లేకుండా ఎంపిక

ఎక్కడా దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకే మేలు చేకూర్చడమే ప్రజా ప్రభుత్వం ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు. ఏప్రిల్ నెలాఖరులోగా రెండో విడతకు సంబంధించిన మార్గదర్శకాలు, ఎంపిక జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. తమ ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం కాకుండా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను ఆవిష్కరించామని, దీనివల్ల భూ రికార్డుల్లో పారదర్శకత పెరుగుతుందని ఆయన వివరించారు. భూమికి సంబంధించిన అన్ని హక్కులను భద్రపరిచేలా ఈ పోర్టల్ పనిచేస్తుందని మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు.

# హనుమంతుని శక్తి.. యువతకు ఆదర్శం

**జ్ఞానం, వాక్చాతుర్యం, భక్తికి నిలువుటద్దం ఆంజనేయుడు**

**రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని బీఆర్ఎస్ అధినేత క్రేసీఆర్**



**హైదరాబాద్, ఏప్రిల్ 2 (మనసులో మాట):** రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ సీతారామచంద్రమూర్తి పరమ భక్తుడైన హనుమంతుడు బలం, జ్ఞానం, వాక్చాతుర్యం కలగలిసిన అరుదైన వ్యక్తిత్వమని ఆయన కొనియాడారు. హిందూ పురాణాలు ఆంజనేయుడిని గొప్ప జ్ఞానిగా కీర్తిస్తాయని పేర్కొన్నారు. సంత్ తులసీదాస్ తన రామచరిత మానస్‌లో చెప్పినట్లు అంజనీ పుత్రుడు 'జ్ఞానినాం అగ్రగణ్యం' అని కేసీఆర్ గుర్తు చేశారు. అంటే జ్ఞానులందరిలోనూ అత్యున్నతుడు అని అర్థమన్నారు. వాల్మీకి రామాయణంలో శ్రీరాముడు హనుమంతుడిని ఉద్దేశించి 'న వాక్యదోషం నచ అపశబ్దం' అని పేర్కొన్నారని తెలిపారు. ఎటువంటి దోషాలు లేని భాషతో, వ్యాకరణంపై పట్టుతో, వాక్ శుద్ధితో ప్రసంగించే అద్భుతమైన వక్త హనుమంతుడని ఆయన ప్రశంసించారు. ధర్మరక్షణ కోసం తాను నమ్మిన శ్రీరాముడికి తన శక్తినంతా ధారపోసిన బలశాలి ఆంజనేయ స్వామి అని కేసీఆర్ కొనియాడారు. ఎటువంటి ప్రతిఫలాపేక్ష లేకుండా ప్రజా సంక్షేమం కోసం నాయకత్వాన్ని తన భుజాలపై మోసిన ఆయన.. వినయానికి, విజయానికి మార్గదర్శి అని తెలిపారు. జ్ఞానం, భక్తి, మృదుస్వభావం కలగలిసిన సంపూర్ణ వ్యక్తిత్వం ఒక్క హనుమంతుడికే సాధ్యమన్నారు. హనుమంతుడి ఆచరణ ఎల్లకాలం ఆదర్శనీయమని, నేటి యువతరం ఆయన నుంచి ఎంతో నేర్చుకోవాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. ఆదర్శవంతమైన ఆలోచనలతో, దూరదృష్టితో తమ జీవితాలను తీర్చిదిద్దుకునే శక్తిని స్వామి రాష్ట్ర ప్రజలకు అందించాలని ఆకాంక్షించారు. తెలంగాణలో ప్రగతి తిరిగి పుంజుకోవాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన ప్రార్థించారు.

# దోమతెర కప్పుకుని ఎమ్మెల్యే వినూత్న నిరసన

**అసెంబ్లీ వద్ద ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హల్‌చల్**



**హైదరాబాద్, ఏప్రిల్ 2 (మనసులో మాట):** హైదరాబాద్ నగరంలో పెరిగిపోయిన దోమల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వినూత్నంగా నిరసన తెలిపారు. ఒంటిపై దోమతెర కప్పుకుని, చేతిలో ఫాగింగ్ యంత్రంతో నేరుగా అసెంబ్లీ ప్రాంగణానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే తీరును గమనించిన మార్షల్స్ ఆయనను లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. ఆయన ధరించిన దోమతెరను తొలగించేందుకు ప్రయత్నించడంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత నెలకొంది. అసెంబ్లీ సమావేశాలు లేని సమయంలో తనను అడ్డుకోవడంపై సుధీర్ రెడ్డి మార్షల్స్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త నిబంధనలు ఎప్పుడు వచ్చాయని ప్రశ్నించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నగరంలో దోమల తీవ్రత భరించలేక ప్రజలు హైదరాబాద్ వదిలి పారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దోమల వల్ల నగరం బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందని విమర్శించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని దోమల నివారణకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఫాగింగ్ పనులను ముమ్మరం చేయాలని, మురికినీటి కాలువల శుభ్రతపై దృష్టి పెట్టాలని కోరారు. ఎమ్మెల్యే చేసిన ఈ వినూత్న నిరసన అసెంబ్లీ పరిసరాల్లో అందరి దృష్టిని ఆకర్షించింది.

# చేనేత కార్మికుల పొట్ట కొడుతున్న ప్రభుత్వం

- యూనిఫాం ఆర్డర్ల రద్దుపై కవిత తీవ్ర ఆగ్రహం
- అయిన వారి కోసమే నేతన్నలకు అన్యాయం
- టెస్కోను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోంది

**హైదరాబాద్, ఏప్రిల్ 2 (మనసులో మాట):**

కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల పొట్టకొడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. చేనేతలకు ఇచ్చిన విద్యార్థుల యూనిఫాంల ఆర్డర్‌ను ఏకపక్షంగా రద్దు చేయడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు కావాల్సిన వారికి మేలు చేసేందుకే వేలాది మంది కార్మికులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఏటా సుమారు 105 కోట్ల రూపాయల విలువైన యూనిఫాంల ఆర్డర్ ఇచ్చేవారని..



ఇప్పుడు దాన్ని రద్దు చేయడంతో నేతన్నల ఉపాధి సంక్షోభంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### రోడ్డున పడనున్న వేలాది కుటుంబాలు

ప్రభుత్వ నిర్ణయం వల్ల రాష్ట్రంలోని 393 చేనేత సహకార సంఘాలపై తీవ్ర ప్రభావం పడుతుందని.. కార్మికులు వీధిన పడే దుస్థితి వచ్చిందని కవిత పేర్కొన్నారు. సంక్షేమ శాఖలకు సంబంధించిన దుప్పట్లు, దుస్తుల విషయంలోనూ 200 కోట్ల రూపాయల ఆర్డర్లను స్థానిక చేనేతలకు ఇవ్వలేదని ఆరోపించారు. టెస్కో (టాజా) సంస్థను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చేందుకు రేవంత్ సర్కార్ కుట్ర చేస్తోందని మండిపడ్డారు.

### ఉద్యమిస్తామని హెచ్చరిక

రాష్ట్రంలోని చేనేత రంగాన్ని సంక్షోభంలోకి నెట్టేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని కవిత ధ్వజమెత్తారు. ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చేనేత కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. నేతన్నల ప్రయోజనాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆమె స్పష్టం చేశారు.

# 'ఫ్యూచర్ సిటీ'కి సీఎం రేవంత్

- స్కిల్స్ యూనివర్సిటీ, ఎఫ్ సీ డీ ఏ కార్యాలయ పనుల పరిశీలన
- వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

**హైదరాబాద్, ఏప్రిల్ 2 (మనసులో మాట):**

కేరళలో ఎన్నికల ప్రచారాన్ని ముగించుకుని తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. వెంటనే ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుపై దృష్టి సారించారు. గురువారం అధికారుల బృందంతో కలిసి ఆయన ఫ్యూచర్ సిటీ ప్రాంతాన్ని సందర్శించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులను స్వయంగా పర్యవేక్షించారు.

### స్కిల్స్ యూనివర్సిటీ పనుల తనిఖీ

ఫ్యూచర్ సిటీలో నిర్మిస్తున్న ఎఫ్ సీ డీ ఏ కార్యాలయం, స్కిల్స్ యూనివర్సిటీ పనులను ముఖ్యమంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్మాణ పనులు జరుగుతున్న తీరుపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రపంచ



స్థాయి ప్రమాణాలతో ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. కే. రామకృష్ణారావు సహా పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. పనుల పురోగతిని సీఎంకు వివరించిన అధికారులు.. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా నిర్మాణాలను పూర్తి చేస్తామని తెలిపారు. కేరళ పర్యటన ముగిసిన వెంటనే సీఎం ఈ ప్రాజెక్టుపై సమీక్ష నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# కాంగ్రెస్ మోసాలను సోషల్ మీడియాలో ఎండగట్టాలి

- బీఆర్ఎస్ శ్రేణులకు హరీశ్ రావు పిలుపు
- పటాన్‌చెరులో పార్టీలోకి భారీగా చేరికలు



**సంగారెడ్డి, ఏప్రిల్ 2 (మనసులో మాట):**

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, మోసాలను సోషల్ మీడియా వేదికగా ప్రజలకు వివరించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని బొల్లారంకు చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండీ ఆరిఫ్ తన అనుచరులతో కలిసి గురువారం బీఆర్ఎస్ లో చేరారు. సీనియర్ నాయకులు బాలరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హరీశ్ రావు వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

### సోషల్ మీడియానే కీలక ఆయుధం

ప్రస్తుత రాజకీయాల్లో సోషల్ మీడియా ప్రాముఖ్యతను హరీశ్ రావు ఈ సందర్భంగా వివరించారు. రాజకీయంగా ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉంటూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉన్న సమస్యలను వెలుగులోకి తేవడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర యువతను తీవ్రంగా దగా చేసిందని ఆయన మండిపడ్డారు. ఎన్నికలకు ముందు అమలుకాని హామీలతో గద్దెనెక్కి అధికారంలోకి వచ్చాక నిలువునా ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

రెండేళ్లలో రెండు లక్షల ఉద్యోగాల హామీ బోగస్ అని తేలిపోయిందని, జాబ్ క్యాలెండర్ ఊసే లేదని హరీశ్ రావు విమర్శించారు. వృద్ధులకు పెన్షన్లు పెంచలేదని, మహిళలకు నెలకు 2,500 రూపాయల ఆర్థిక సాయం అందడం లేదని ధ్వజమెత్తారు. రైతులను సైతం మాట తప్పి వంచించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో చురుకుగా ఉండే యువత ముందుకొచ్చి ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ చేస్తున్న ప్రతి మోసాన్ని సామాన్య ప్రజలందరికీ తెలిసేలా చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు పార్టీ ఇన్ ఛార్జి ఆదర్శ్ రెడ్డి సహా స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే గ్రామసభల లక్ష్యం

- 2047 విజన్‌తో రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుపుతాం
- తుమ్మలూరు గ్రామసభలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు
- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

**రంగారెడ్డి, ఏప్రిల్ 2 (మనసులో మాట):**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామసభలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మహేశ్వరం మండలం తుమ్మలూరులో నిర్వహించిన గ్రామసభలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కే. రామకృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డితో పాటు ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

### ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

2047 విజన్‌తో తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది ముఖ్యమంత్రి ఆకాంక్ష అని సీఎస్ తెలిపారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ సభల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రగతి ప్రస్థానంలో ప్రజలందరూ



భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని వివరించారు.

### సంక్షేమ పథకాల అమలు

ప్రభుత్వ పథకాలతో పాటు కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు సీఎస్ వెల్లడించారు. అన్ని హాస్టళ్లు, పాఠశాలల్లో డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం, వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

### మహిళా సాధికారతకు పెద్దపీట

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని రామకృష్ణారావు తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూనిఫాం కుట్టే పనులు, ఆర్టీసీ డ్రైవింగ్ శిక్షణ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆయన అందజేశారు. గ్రామసభ ద్వారా అందిన దరఖాస్తులను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# క్యాటరింగ్ ముసుగులో కంత్రీ పనులు

- అదనపు బిల్లుల కోసం మహిళల ఫొటోలతో బ్లాక్ మెయిల్
- మోండా మార్కెట్ కు చెందిన కేటుగాడి అరెస్ట్



**హైదరాబాద్, ఏప్రిల్ 2 (మనసులో మాట):**

చేసేది క్యాటరింగ్ వ్యాపారమే అయినా చాటుమాటుగా కంత్రీ పనులకు పాల్పడుతున్న ఓ కేటుగాడిని పోలీసులు అరెస్ట్ చేశారు. సికింద్రాబాద్ పరిధిలోని మోండా మార్కెట్‌కు చెందిన వన్నూరు స్వామి అలియాస్ అంజి కిరణ్ స్థానికంగా క్యాటరింగ్ నిర్వహిస్తున్నాడు. విందులు, ఫంక్షన్లకు భోజనం సరఫరా చేయడంతో పాటు వడ్డించేందుకు కుర్రాళ్లను పంపుతుంటాడు. అయితే ఈ క్యాటరింగ్ చాటున అతడు దగుల్బాజీ పనులకు పాల్పడుతున్నాడు. ముందే మాట్లాడుకున్న దాని కంటే అదనంగా డబ్బులు డిమాండ్ చేస్తూ ఫంక్షన్లలో దొంగచాటుగా మహిళల ఫొటోలు తీసి బ్లాక్ మెయిలింగ్ కు దిగుతున్నాడు.

### అదనపు డబ్బుల కోసం వేధింపులు

మోండా మార్కెట్‌లో నివసిస్తున్న ఓ వ్యక్తి తన ఇంట్లో జరుగుతున్న శుభకార్యం కోసం అంజి కిరణ్ కు క్యాటరింగ్ ఆర్డర్ ఇచ్చాడు. ప్లేట్ భోజనం ధర, సిబ్బంది ఖర్చులు అన్నీ ముందే మాట్లాడుకున్నారు. తీరా ఫంక్షన్ ముగిశాక అంజి కిరణ్ ఏవేవో ఛార్జీల పేరుతో అదనంగా డబ్బులు డిమాండ్ చేశాడు. ఎందుకు ఇవ్వాలని ప్రశ్నిస్తే గొడవకు దిగి అసభ్యంగా దూషించాడు. ఫంక్షన్‌కు వచ్చిన మహిళల ఫొటోలు దొంగచాటుగా తీశానని, అడిగిన డబ్బులు ఇవ్వకపోతే వాటిని మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడతానని బెదిరించాడు.

### గతంలోనూ రెండు కేసులు

నిందితుడి తీరుతో విసిగిపోయిన బాధిత కుటుంబం వెంటనే పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు అంజి కిరణ్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. ఇలాంటి బ్లాక్ మెయిలింగ్ బెదిరింపులకు పాల్పడినందుకు గతంలో కూడా ఇతనిపై రెండు కేసులు నమోదైనట్లు దర్యాప్తులో తేలింది. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

# ఐదేళ్ల చిన్నారి అత్యంత దారుణ హత్య

- నిద్రిస్తున్న అవ్వాతాతల పక్కనుంచి తీసుకెళ్లి చంపేసిన దుండగులు
- చెరువు కట్టపై మృతదేహం లభ్యం.. గ్రామంలో తీవ్ర విషాదం



**నారాయణపేట, ఏప్రిల్ 2 (మనసులో మాట):** నారాయణపేట జిల్లా బసిరెడ్డిపల్లి గ్రామంలో గురువారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కేవలం ఐదేళ్ల వయసున్న తేజశ్రీ అనే చిన్నారిని గుర్తు తెలియని దుండగులు అత్యంత దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన గ్రామంలో ఒక్కసారిగా కలకలం రేపగా, చిన్నారి మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు, గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

### అర్ధరాత్రి కిడ్నాప్.. ఉదయానికి శవమై..

పోలీసులు మరియు గ్రామస్తుల కథనం ప్రకారం.. బసిరెడ్డిపల్లికి చెందిన అంజి, శిరీష దంపతులు బతుకుదెరువు కోసం హైదరాబాద్‌లో ఉంటున్నారు. వారికి ఒక పాప, ఒక బాబు సంతానం. కుమారుడిని తమతో పాటు హైదరాబాద్ తీసుకెళ్లిన దంపతులు, ఐదేళ్ల కూతురు తేజశ్రీని మాత్రం బసిరెడ్డిపల్లిలోని అమ్మమ్మ, తాతయ్యల వద్ద వదిలిపెట్టారు. తేజశ్రీ రోజూ అంగన్‌వాడీకి వెళ్తూ, తోటి పిల్లలతో ఆడుకుంటూ అవ్వాతాతల వద్ద పెరుగుతోంది. ఎండాకాలం కావడంతో గ్రామస్తులు సాధారణంగా ఇళ్ల బయట నిద్రిస్తుంటారు. అదేవిధంగా బుధవారం రాత్రి తేజశ్రీ తన అవ్వాతాతలతో కలిసి ఆరుబయట నిద్రించింది. అయితే అర్ధరాత్రి సమయంలో వృద్ధ దంపతులు లేచి చూసేసరికి చిన్నారి పక్కలో కనిపించలేదు. దాంతో వారు కంగారుపడి గ్రామస్తుల సహాయంతో గ్రామంలో వెతకడం ప్రారంభించారు. గురువారం ఉదయం గ్రామ సమీపంలోని చెరువు కట్టపై చిన్నారి తేజశ్రీ విగతజీవిగా పడి ఉండటాన్ని గమనించారు. పాప మృతదేహాన్ని చూసిన గ్రామస్తులు హుటాహుటిన నారాయణపేట రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, క్లూస్ టీమ్ మరియు పోలీసు జాగిలాలతో ఆధారాలు సేకరించారు. చిన్నారిని ఎవరు, ఎందుకు హత్య చేశారనే కోణంలో దర్యాప్తు జరుపుతున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. నిద్రిస్తున్న చిన్నారిని తీసుకెళ్లి దారుణంగా హత్య చేసిన ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలకు గురిచేసింది.

# కాంగ్రెస్ నేత కాటా శ్రీనివాస్ గౌడ్ అరెస్ట్

### శివాలయంలో ప్రమాణానికి వెళ్తుండగా అడ్డగింత

### ఆర్ సీ పురంలో తీవ్ర ఉద్రిక్తత.. పోలీసులతో వాగ్వాదం

### ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అవినీతిపై సవాల్

**సంగారెడ్డి, ఏప్రిల్ 2 (మనసులో మాట):**

ఆర్ సీ పురంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఇంటి వద్ద గురువారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిపై శ్రీనివాస్ గౌడ్ చేసిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో రాజకీయ యుద్ధం ముదిరింది. తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉంటానని.. బీరంగూడ శివాలయంలో తడి బట్టలతో ప్రమాణం చేస్తానని ప్రకటించిన ఆయన గుడికి బయలుదేరారు.



### పోలీసులతో వాగ్వాదం

శ్రీనివాస్ గౌడ్ తన వాహనంలో ఆలయానికి వెళ్తుండగా పోలీసులు అడ్డుకోవడంతో గొడవ మొదలైంది. కాంగ్రెస్ కార్యకర్తలు, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట జరిగింది. తన కుటుంబ సభ్యులనైనా గుడికి అనుమతించాలని ఆయన కోరినప్పటికీ పోలీసులు అంగీకరించలేదు. చివరకు కాటా శ్రీనివాస్ గౌడ్ ను అరెస్ట్ చేసి హైదరాబాద్ వైపు తరలించారు.

### సవాళ్లు.. ప్రతిసవాళ్లు

ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తనపై చేసిన ఆరోపణలు నిజమైతే శివాలయంలో ప్రమాణం చేయాలని శ్రీనివాస్ గౌడ్ సవాల్ విసిరారు. ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఇంకా స్పందించకపోయినప్పటికీ పోలీసులు ముందస్తుగా అడ్డుకోవడంతో సంగారెడ్డి జిల్లాలో రాజకీయ సెగ రాజుకుంది. ఆర్ సీ పురం పరిసరాల్లో పోలీసులు భారీగా మోహరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు.



# భూదాన్ భూముల పేరిట పేదలకు పంగనామం

### వెలుగుమట్ల కేసులో ఏడుగురు దళారుల అరెస్ట్

### 1,549 మందిని లక్షల్లో మోసం చేసిన నిందితులు

### దోచుకున్న సొమ్ముతో కొన్న ఆస్తుల రికవరీకి పోలీసుల వేట

**ఖమ్మం, ఏప్రిల్ 2 (మనసులో మాట):** ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల పేరుతో నిరుపేదలను దోచుకున్న ఏడుగురు దళారులను పోలీసులు అరెస్టు చేశారు. ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని నమ్మబలికి లక్షల రూపాయలు వసూలు చేసిన బల్లి శ్రీనివాస్, పోలెబోయిన ముత్తయ్య, కొప్పెర వెంకన్న, తాళ్లూరి కృష్ణ, కుంజా కృష్ణయ్య, కల్తీ రామచంద్రయ్య, బాణాల లక్ష్మణాచారిలను కటకటాల్లోకి నెట్టారు. నిందితుల నుంచి నగదు రికవరీ చేసే ప్రక్రియను వేగవంతం చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

### 1,549 మంది బాధితులు

దళారీల చేతిలో మొత్తం 1,549 మంది నిరుపేదలు మోసపోయినట్లు విచారణలో తేలింది. పేదల నుంచి వసూలు చేసిన సొమ్ముతో నిందితులు ఇళ్లు, స్థలాలు, వాహనాలు, ఇతర ఆస్తులు కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకునేందుకు చట్టపరమైన చర్యలు చేపట్టారు. రికవరీ చేసిన నగదును తిరిగి బాధితులకు ఇప్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల వెలుగుమట్ల భూదాన్ భూముల వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఆక్రమణలను తొలగించే క్రమంలో ప్రభుత్వం ఇళ్లను కూల్చివేసిందని విమర్శలు వచ్చినా, అర్హులైన పేదలకే పట్టాలు ఇవ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రులు స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ఇప్పటికే పలువురు లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. భూముల పేరిట అక్రమ వసూళ్లకు పాల్పడిన వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ఈ అరెస్టులతో వెలుగుమట్ల భూ బాధితుల్లో ఆశలు చిగురించాయి.

# కటకటాల్లోకి మరో ముగ్గురు బ్యాంక్ ఉద్యోగులు

### సత్తుపల్లి సైబర్ స్కామ్‌లో పోలీసుల వేట

### 550 కోట్ల దోపిడీ.. కొనసాగుతున్న విచారణ

**ఖమ్మం, ఏప్రిల్ 2 (మనసులో మాట):**

సత్తుపల్లి సైబర్ నేరాల కేసులో పోలీసులు విచారణను మరింత వేగవంతం చేశారు. ఈ భారీ కుంభకోణానికి సంబంధించి మరో ముగ్గురు బ్యాంక్ ఉద్యోగులను తాజాగా అరెస్టు చేశారు. సీఆర్‌ఓలు ఓర్సు కృప, మంద శ్రీహరిబాబుతో పాటు బీఆర్‌ఓ జుంజునూరి రాధాకృష్ణను సత్తుపల్లి సీఐ శ్రీహరి అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే వికాస్ చౌదరి, నాగప్రియ, బ్యాంక్ మేనేజర్ అఖిల్ అబ్దుల్ అరెస్టయిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా తాజా నిందితులు వారికి సహకరించినట్లు ఆధారాలు లభించాయి. నిందితులు అంతర్జాతీయ సైబర్ నేరస్థులతో చేతులు కలిపి దాదాపు 549.95 కోట్ల రూపాయల మేర దోపిడీకి పాల్పడినట్లు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. షేర్ మార్కెట్ పెట్టుబడులు, బెట్టింగ్, మ్యాట్రిమోనీ, క్రిప్టో కరెన్సీ వంటి వివిధ మార్గాల్లో ప్రజలను బురిడీ కొట్టించినట్లు పోలీసులు గుర్తించారు. అరెస్టయిన ముగ్గురిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ భారీ స్కామ్‌లో మొత్తం 24 మందిపై కేసులు నమోదు కాగా, మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# గంజాయి ముఠా ఘాతుకం

### యువకుడిపై కత్తులతో దాడి

### మైలార్‌దేవ్‌పల్లిలో రెచ్చిపోయిన కేటుగాళ్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 2 (మనసులో మాట):**

మైలార్‌దేవ్‌పల్లి పరిధిలో గంజాయి ముఠా ఆగడాలు హద్దులు దాటుతున్నాయి. స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తూ భయాందోళనలు సృష్టిస్తున్న ఈ ముఠా.. తాజాగా శాస్త్రీపురంలో ఫహాద్ అనే యువకుడిపై విచక్షణారహితంగా దాడికి తెగబడింది. కత్తులు, రాడ్లతో వేటాడటంతో ఫహాద్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. గమనించిన స్థానికులు వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాధితుడి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. పాతకక్షల నేపథ్యంలోనే ఈ దాడి జరిగినట్లు ప్రాథమిక సమాచారం. షానవాజ్, షాబాజ్ తో పాటు మరో ముగ్గురు కలిసి ఫహాద్‌పై దాడి చేసినట్లు బాధితుడి కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఘటనపై హత్యాయత్నం కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. గంజాయి బ్యాచ్ అరాచకాలతో కాలనీ వాసులు వణికిపోతున్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని బాధితుడి బంధువులు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు నిందితుల కోసం గాలింపు ముమ్మరం చేశారు.

# గంజాయి బ్యాచ్‌పై 'ఈగల్ ఫోర్స్' పంజా

### కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో మెరుపు దాడులు

### పరీక్షల్లో పాజిటివ్.. 10 మంది మత్తు బాబుల అరెస్ట్

**కరీంనగర్, ఏప్రిల్ 2 (మనసులో మాట):** రాష్ట్రంలో గంజాయి వినియోగంపై నార్కోటిక్స్ ఈగల్ ఫోర్స్ ఉక్కుపాదం మోపుతోంది. వరుస దాడులతో స్మగ్లర్ల వెన్నులో వణుకు పుట్టిస్తున్న పోలీసులు.. గురువారం కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ప్రాంతీయ నార్కోటిక్స్ కంట్రోల్ సెల్స్, స్థానిక పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో 10 మంది గంజాయి వినియోగదారులు పట్టుబడ్డారు. అదుపులోకి తీసుకున్న నిందితులకు పరీక్షలు నిర్వహించగా గంజాయి సేవించినట్లు పాజిటివ్ అని తేలింది. దీంతో పక్కా ఆధారాలతో వారిని అరెస్ట్ చేసి సంబంధిత పోలీస్ స్టేషన్లకు అప్పగించారు. మత్తు పదార్థాలకు బానిసలై యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని పోలీసులు హెచ్చరించారు. గంజాయి విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నిందితుల వెనుక ఉన్న ముఠాల కోసం ఆరా తీస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. జిల్లా సరిహద్దుల్లో నిఘా పెంచి తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామని అధికారులు పేర్కొన్నారు.

# సంపులో పడి ఎనిమిది నెలల చిన్నారి మృతి

### ఆడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయిన పసికందు

### బతుకుదెరువు కోసం వచ్చి కడుపుకోత మిగిల్చుకున్న తల్లిదండ్రులు

**హైదరాబాద్, ఏప్రిల్ 2 (మనసులో మాట):** నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని గండిపేటలో గురువారం పెను విషాదం చోటుచేసుకుంది. ఎనిమిది నెలల పసికందు ఆడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు సంపులో పడి మృతి చెందింది. అప్పటి వరకు తమ కళ్ల ముందే ఉన్న చిన్నారి విగతజీవిగా మారడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మహారాష్ట్రకు చెందిన దంపతులు బతుకుదెరువు కోసం హైదరాబాద్ వలస వచ్చి గండిపేటలో నివాసం ఉంటున్నారు. ఎనిమిది నెలల పసికందు ఆడుకుంటూ ఇంటి బయటకు వచ్చి అక్కడ తెరిచి ఉన్న సంపులో పడిపోయింది. కొద్దిసేపటి తర్వాత గమనించిన తల్లిదండ్రులు హుటాహుటిన సంపు వద్దకు చేరుకుని పాపను బయటకు తీశారు. వెంటనే ఆస్పత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. పరీక్షించిన వైద్యులు అప్పటికే చిన్నారి మృతి చెందినట్లు ధృవీకరించారు. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర కలకలం రేగింది. పసిబిడ్డ మరణంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చిన్న పిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఈ ఘటన మరోసారి హెచ్చరిస్తోంది.

# అన్నదమ్ముల దుర్మరణం

### అదుపుతప్పి చెట్టును ఢీకొన్న కారు

### ముప్పారం వద్ద విషాదం.. ఐదుగురికి గాయాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 2 (మనసులో మాట):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం వద్ద గురువారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఒకే కుటుంబానికి చెందిన వారు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ పెను ప్రమాదంలో ఇద్దరు అన్నదమ్ములు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులు జనగామ జిల్లా తరిగొప్పుల మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టిన ధాటికి వాహనం ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. మృతుల వివరాలు పూర్తిస్థాయిలో తెలియాల్సి ఉంది. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు సోదరులు మృతి చెందడంతో నర్సాపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# పని కోసం వచ్చి.. అదృశ్యమై..

**హయత్ నగర్ లో వ్యక్తి మిస్సింగ్..దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



**ఎల్బీనగర్, ఏప్రిల్ 2 (మనసులో మాట):** హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివగంగ కాలనీలో నివాసం ఉంటున్న తాపీ మేస్త్రి బొమ్మ తోటి హనుమంతరావు ఫిర్యాదు మేరకు ఒక వ్యక్తి అదృశ్యమైనట్లు పోలీసులు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా పెద్దపూడి మండలం సంపర గ్రామానికి చెందిన నాగిరెడ్డి సత్యనారాయణ (58) నిర్మాణ పనుల్లో లేబర్‌గా పనిచేసేందుకు మార్చి 31న హయత్ నగర్ వచ్చారు. తాను ఉంటున్న నివాసం నుంచి బయటకు వెళ్లిన సత్యనారాయణ తిరిగి రాకపోవడంతో హనుమంతరావు పోలీసులను ఆశ్రయించారు. అదృశ్యమైన వ్యక్తికి చదువు రాదని, మొబైల్ ఫోన్ కూడా లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. హయత్ నగర్ ఇన్‌స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# నిబంధనలు బేఖాతరు.. మద్యం సీజ్

**హనుమాన్ జయంతి వేళ అక్రమ విక్రయాలు**

**టీ స్టాళ్ల వద్ద అమ్ముతుండగా పట్టివేత**

**ఇద్దరిపై కేసు నమోదు చేసిన పోలీసులు**




**ఎల్బీనగర్, ఏప్రిల్ 2 (మనసులో మాట):** హనుమాన్ జయంతి సందర్భంగా వైన్ షాపులు బంద్ ఉన్నప్పటికీ నిబంధనలు అతిక్రమించి మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని వనస్థలిపురం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆటోనగర్‌కు చెందిన షేక్ హసీనా, ఇంజాపూర్‌కు చెందిన నేనావత్ బుజ్జిలు తమ టీ స్టాళ్ల వద్ద గుట్టుచప్పుడు కాకుండా లిక్కర్ అమ్ముతుండగా పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి సుమారు 8 లీటర్ల మద్యం, బీర్ బాటిళ్లను సీజ్ చేసినట్లు వనస్థలిపురం ఎస్ హెచ్ ఓ రవిబాబు తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులను ధిక్కరించి అక్రమ విక్రయాలకు పాల్పడినందుకు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. పండుగల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఇలాంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిందితులను రిమాండ్‌కు తరలించే ప్రక్రియను చేపట్టారు.

# పెళ్లైన నెలకే సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆత్మహత్య

**అదనపు కట్నం కోసం భర్త వేధింపులే కారణమా?**

**మియాపూర్‌లో విషాదం.. గాంధీ ఆసుపత్రికి మృతదేహం**

**హైదరాబాద్, ఏప్రిల్ 2 (మనసులో మాట):** మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నవవధువు బలవన్మరణం కలకలం రేపింది. ప్రేమించి పెళ్లి చేసుకున్న నెల రోజులకే ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన ఇషికా యాదవ్, మధ్యప్రదేశ్‌కు చెందిన నీరాజ్ బన్సల్‌కు 2020లో సామాజిక మాధ్యమాల ద్వారా పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం ప్రేమగా మారడంతో ఈ ఏడాది ఫిబ్రవరి 20వ తేదీన పెద్దల సమక్షంలో వీరిద్దరూ వివాహం చేసుకున్నారు. మియాపూర్‌లోని మక్త మహబూబ్‌పేట్‌లో ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌లో ఈ దంపతులు నివాసముంటున్నారు. భార్యాభర్తలు ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే కొంతకాలంగా అదనపు కట్నం విషయంలో ఇరువురి మధ్య గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. భర్త వేధింపులు తట్టుకోలేక ఇషికా తన ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరివేసుకుని ప్రాణాలు విడిచింది. సమాచారం అందుకున్న మియాపూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఒక్కరే ప్రయాణం.. ట్రాఫిక్‌కు ప్రధాన కారణం

**సైబర్ టవర్స్ వద్ద పోలీసుల క్షేత్రస్థాయి సర్వే**

**గంటలో పదివేల మంది 'సింగిల్ రైడర్లు'**

**గ్రూప్ ప్రయాణాలతోనే రద్దీకి చెక్**

**హైదరాబాద్, ఏప్రిల్ 2 (మనసులో మాట):** ఐటీ హబ్ పరిధిలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని అరికట్టే వ్యూహంలో భాగంగా సైబరాబాద్ పోలీసులు వినూత్నంగా రంగంలోకి దిగారు. సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ ఆదేశాల మేరకు మాదాపూర్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక క్షేత్రస్థాయి సర్వే నిర్వహించారు. ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ పర్యవేక్షణలో సైబర్ టవర్స్ పరిసరాల్లో మార్నింగ్ పీక్ అవర్‌లో చేపట్టిన ఈ సర్వేలో విస్తుపోయే నిజాలు వెల్లడయ్యాయి. కేవలం ఒక గంట వ్యవధిలోనే రోడ్డుకు నాలుగు వైపులా కలిపి 10,138 మంది సింగిల్ రైడర్లు (వాహనంలో ఒక్కరే ప్రయాణించేవారు) ప్రయాణించగా.. డబుల్ రైడర్లు కేవలం 3,584 మంది మాత్రమే ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అంటే డబుల్ రైడర్ల కంటే సింగిల్ రైడర్లు 6,554 మంది అధికంగా ఉన్నారు. ఒక్కొక్కరు ఒక్కో వాహనంపై రోడ్డు మీదకు రావడం వల్లే వాహనాల సంఖ్య అనూహ్యంగా పెరిగి తీవ్రమైన ట్రాఫిక్ జామ్‌లకు దారితీస్తోందని ఈ సర్వేలో స్పష్టమైంది. వ్యక్తిగత వాహనాల వల్ల కేవలం రద్దీ మాత్రమే కాకుండా ప్రయాణికులకు కూడా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రయాణ సమయం వృథా కావడం తో పాటు అదనపు ఇంధన ఖర్చులు, ప్రమాదాల ముప్పు, శారీరక అలసట వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. దీనికి తోడు వాహనాల నుంచి వెలువడే కార్బన్ ఉద్గారాల వల్ల పర్యావరణ కాలుష్యం పెరిగి ప్రజారోగ్యం దెబ్బతింటోంది. ఇన్ని నష్టాలు ఉన్నప్పటికీ అధిక శాతం మంది ఒంటరిగా ప్రయాణించడానికే మొగ్గు చూపడంపై పోలీసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ధోరణిలో మార్పు రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఐటీ ఉద్యోగులు, సాధారణ పౌరులు తమ ప్రయాణాల్లో చిన్నపాటి మార్పులు చేసుకోవడం ద్వారా ట్రాఫిక్ రహిత సైబరాబాద్‌ను నిర్మించవచ్చని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్ పూలింగ్, గ్రూప్ ప్రయాణాలను ప్రోత్సహించాలని కోరారు.

# మార్మోగిన హనుమాన్ శోభాయాత్ర



**హనుమాన్ జయంతి వేడుకల్లో సందడి**

**పాల్గొన్న మాజీ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి**

**ఎల్బీనగర్, ఏప్రిల్ 2 (మనసులో మాట):** హనుమాన్ జయంతిని పురస్కరించుకుని కొత్తపేట్, వనస్థలిపురం రైతు బజార్ వద్ద నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శోభాయాత్రలో భాగంగా జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో పురవీధులు మార్మోగాయి. హనుమంతుని విగ్రహాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు జరిపారు. భక్తులందరికీ ఆ హనుమంతుడి ఆశీస్సులు లభించాలని నవజీవన్ రెడ్డి ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వివిధ కాలనీల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శోభాయాత్ర సాగినంత మేర భక్తులకు అల్పాహారం, మంచినీరు పంపిణీ చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# జై శ్రీరామ్

## నినాదాలతో దద్దరిల్లిన ఎల్బీనగర్

- జక్కిడి రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- సౌత్ ఎండ్ పార్క్ నుంచి బీఎన్ నగర్ వరకు భక్తుల కోలాహలం



**ఎల్బీనగర్, ఏప్రిల్ 2 (మనసులో మాట):** హనుమాన్ జయంతిని పురస్కరించుకుని జక్కిడి రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ ర్యాలీ అత్యంత వైభవంగా సాగింది. సౌత్ ఎండ్ పార్క్ వద్ద ప్రారంభమైన ఈ యాత్ర మన్సూరాబాద్, సుష్మ, పనామా మీదుగా బీఎన్ నగర్ వరకు కొనసాగింది. భక్తుల జై శ్రీరామ్ నినాదాలతో పురవీధులన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ భారీ ర్యాలీలో జక్కిడి మల్లా రెడ్డి, జగదీష్ యాదవ్, వరుణ్ గౌడ్, సుభాష్, భాస్కర్ యాదవ్ పాల్గొన్నారు. అనిల్ కుమార్, వేణు, అఖిల్, సాయి గౌడ్ సహా పలువురు ప్రముఖులు హనుమంతుడిని దర్శించుకున్నారు. దారిపొడవునా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు పక్కా ఏర్పాట్లు చేశారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన యువత కేరింతలతో ఎల్బీనగర్ పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.




# మజీద్‌పూర్ అభివృద్ధికి గ్రామ సభ తీర్మానం

**99 రోజుల ప్రజా పాలన ప్రణాళికపై చర్చ**

**సర్పంచ్ ప్రియా చంద్రశేఖర్ అధ్యక్షతన సమావేశం**

**లబ్ధిదారుల అభిప్రాయాల సేకరణ.. సమస్యలపై ఆరా**

**రంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 2 (మనసులో మాట):**

అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని మజీద్ పూర్ గ్రామపంచాయతీ ఆవరణలో 'ప్రజాపాలన ప్రగతి – ప్రణాళిక 99 రోజుల' కార్యక్రమంలో భాగంగా గ్రామ సభను నిర్వహించారు. సర్పంచ్ మేడిపల్లి ప్రియా చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్య అతిథులుగా స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ నరసింహారావు, జిల్లా అధికారి డిప్యూటీ సీఈఓ బి. రంగా రావు హాజరై ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించారు.

**పథకాలపై లబ్ధిదారుల స్పందన**

ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి, వాటి అమలుపై గ్రామస్థుల అభిప్రాయాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న పెండింగ్ సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి చర్చించి వివిధ శాఖలకు పంపేందుకు పలు తీర్మానాలను ఆమోదించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా చూడటమే ఈ 99 రోజుల ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు వేణుగోపాల్ రెడ్డి, శివ కుమార్, నవనీత గణేష్, నరసింహ, సంగీత రమేష్, లావణ్య శ్రీనివాస్, రఘు, అనూష నాగరాజ్ పాల్గొన్నారు. వీరితో పాటు హైస్కూల్ హెచ్‌ఎం విజయ భాస్కర్ రెడ్డి, డాక్టర్ సువర్ణ, ఏపీఓ సుశీల, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, రేషన్ డీలర్లు, మహిళా సంఘాల సభ్యులు హాజరయ్యారు. మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బాలకిషన్ సహా గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గ్రామ సభను విజయవంతం చేశారు.



# అంజన్న చెంత ముస్లిం సోదరుల సందడి

- మత సామరస్యానికి వేదికగా జయప్రకాశ్ కాలనీ
- నిర్మాణదాత సురేష్ వర్మకు ముస్లింల సన్మానం



**రంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 02 (మనసులో మాట):** మత సామరస్యానికి జయప్రకాశ్ కాలనీ నిలువుటద్దంగా నిలిచింది. కుంట్లూరు డివిజన్ పరిధిలోని ఈ కాలనీలో అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో మత భేదాలు పక్కనబెట్టి హిందూ, ముస్లిం సోదరులు ఐక్యంగా పాల్గొన్నారు. పరస్పర గౌరవంతో విగ్రహ ప్రతిష్ఠను విజయవంతం చేసి సామాజిక ఐక్యతను చాటారు. కాలనీ మాజీ అధ్యక్షుడు ఎస్.కే. లాల్ మహమ్మద్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ఆలయ నిర్మాణదాత సూర్వి సురేష్ వర్మను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం కాలనీ వాసుల మధ్య ఉన్న సోదరభావాన్ని ప్రతిబింబించింది. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్.కే. చిన్న జహంగీర్, రాళ్ల బండి భాస్కరాచారి, బొడ్డు పల్లి శ్రీనివాస్ చారి పాల్గొన్నారు. పొలిమేర కొండారెడ్డి, నరమండ్ల రాము, గోపగోని శ్రీనివాస్, గంగాధరి వెంకన్న హాజరయ్యారు. కేమ పురుషోత్తం, గజం సురేష్, ఎస్.కే. రఫిక్, ఎస్.కే. ఖలీల్ పాల్గొన్నారు. ఎస్.కే. మహమూద్, ఆదిమూలం రాఘవేంద్ర చారి, ఎస్.కే. ఫయాజ్ విచ్చేశారు. ఎస్.కే. ఇస్మాయిల్, ఎస్.కే. సర్వర్, సందీప్ గౌడ్ తదితరులు పాల్గొని వేడుకను జయప్రదం చేశారు. కాలనీలో ఈ సామరస్య వాతావరణం ఎల్లప్పుడూ కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

# అమరావతికి మా సంపూర్ణ మద్దతు

- రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీలు
- పైసా ఇవ్వకున్నా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించాం
- తెలంగాణకు 12 ఏళ్లుగా కేంద్రం సాయం సున్నా
- విభజన హామీలను నెరవేర్చాలని వద్దిరాజు, సురేశ్ రెడ్డి డిమాండ్




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (మనసులో మాట):**

రాజధాని అమరావతికి బీఆర్ఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని ఆ పార్టీ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు. అమరావతి బిల్లుపై రాజ్యసభలో జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన.. కేంద్రం తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరాన్ని కేంద్రం ఒక్క పైసా ఇవ్వకపోయినా రాష్ట్ర నిధులు, అప్పులతో పూర్తి చేశామని వివరించారు. కాళేశ్వరంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. విభజన హామీలను అమలు చేయడంలో కేంద్రం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు.

### అన్నదమ్ముల్లా ఉందామన్నాం..

మరో ఎంపీ కేఆర్ సురేశ్ రెడ్డి మాట్లాడుతూ.. అమరావతికి గతంలోనే కేసీఆర్ మద్దతు తెలిపారని గుర్తు చేశారు. అమరుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ గా నిలబెట్టామని చెప్పారు. ప్రాంతాలు వేరైనా అన్నదమ్ముల్లా కలిసి ఉందామని కేసీఆర్ ఆనాడే చెప్పారన్నారు. కనీసం చర్చ లేకుండా ఏడు మండలాలను ఏపీలో కలిపారని.. విభజన తీరుపై బీజేపీ అనవసర విమర్శలు చేస్తోందని మండిపడ్డారు. 'తల్లిని చంపి బిడ్డను తీశారు' అన్నట్లుగా ప్రధాని మాట్లాడటం సరికాదని సురేశ్ రెడ్డి వ్యాఖ్యానించారు.

### రికార్డుల నుంచి తొలగించాలి

కాళేశ్వరం అంటే కేవలం ఒక డ్యాం కాదని.. అది కోట్ల మంది ఆశ అని ఎంపీ పేర్కొన్నారు. కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ లక్ష కోట్లు పోయాయని చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఆయన తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ వ్యాఖ్యలను వెంటనే రికార్డుల నుంచి తొలగించాలన్నారు. కాళేశ్వరంలో కూలిన రెండు పిల్లర్లను 300 కోట్లతో బాగు చేయవచ్చని తెలిపారు. గత 12 ఏళ్లుగా తెలంగాణకు కేంద్రం ఎలాంటి సహాయం చేయకపోయినా రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని.. ఇప్పటికైనా విభజన చట్టం ప్రకారం హామీలు అమలు చేయాలని రాజ్యసభ సాక్షిగా ఎంపీలు డిమాండ్ చేశారు.

# కాళేశ్వరం.. కేసీఆర్ కుటుంబానికి ఏటీఎం

- లక్ష కోట్ల ప్రజాధనం లూటీపై కిషన్ రెడ్డి నిప్పులు
- కేసీఆర్‌ను జైలుకు పంపుతామన్న రేవంత్ సర్కార్ ఏది?
- రాజ్యసభలో బీఆర్ఎస్, బీజేపీ నేతల మధ్య వాగ్వాదం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (మనసులో మాట):**

రాజ్యసభలో అమరావతి బిల్లుపై చర్చ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఒక 'ఏటీఎం'లా మారిందని ఆయన ధ్వజమెత్తారు. మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోవడానికి బీఆర్ఎస్ పాలకుల అనాలోచిత నిర్ణయాలే కారణమని, ఈ విషయాన్ని నిపుణుల కమిటీ కూడా స్పష్టం చేసిందని గుర్తు చేశారు. కేసీఆర్ తన ఇష్టానుసారం, ఇంజినీర్ల సలహాలను కూడా పట్టించుకోకుండా ప్రాజెక్టును నిర్మించి ప్రజాధనాన్ని వృథా చేశారని మండిపడ్డారు.

### నిధులు ఎక్కడివి? విచారణ ఏది?

లక్ష కోట్ల రూపాయల నిధులను కేసీఆర్ తన సొంత డబ్బుతో ఖర్చు చేశారా అని కిషన్ రెడ్డి నిలదీశారు. వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి రుణాలు తీసుకొని ప్రాజెక్టు నిర్మించారని వెల్లడించారు. ఎన్నికల ముందు కాళేశ్వరం అవినీతిపై విచారణ జరిపి కేసీఆర్‌ను జైలుకు పంపిస్తామన్న కాంగ్రెస్ నాయకులు.. అధికారంలోకి వచ్చాక ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఏడు మండలాల విలీనానికి ఆనాడు కేసీఆర్ అంగీకారం తెలిపారని, ఆ తర్వాతే సోనియా గాంధీ ఇంటికి వెళ్లారని విమర్శించారు. కాళేశ్వరం వల్ల రైతులకు ఒనగూడిన ప్రయోజనం ఏమీ లేదని ఆయన పేర్కొన్నారు.

### తెలంగాణ పల్లెలకు కేంద్ర నిధుల జల్లు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు 2025-26 సంవత్సరానికి సంబంధించి తెలంగాణకు మొదటి విడత నిధులు విడుదల కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల కోసం కేంద్రం రూ.619.85 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. ఇందులో రూ.371.91 కోట్లు టైడ్ గ్రాంట్‌గా, రూ.247.94 కోట్లు అన్ టైడ్ గ్రాంట్‌గా కేటాయించారని వివరించారు.

### సకాలంలో నిధుల బదిలీ తప్పనిసరి

కేంద్రం నుంచి నిధులు అందిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పది పనిదినాలలోపు ఆయా పంచాయతీలకు బదిలీ చేయాలని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఆలస్యమైతే వడ్డీతో కలిపి చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. టైడ్ గ్రాంట్ నిధులను రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి పనులకు వాడాలని.. అన్ టైడ్ గ్రాంట్ నిధులను స్థానిక అవసరాలకు అనుగుణంగా గ్రామసభల తీర్మానాల మేరకు ఖర్చు చేయవచ్చని సూచించారు. గత ప్రభుత్వాలు కేంద్ర నిధులను పక్కదారి పట్టించాయని, ప్రస్తుత ప్రభుత్వం అలా చేయకుండా పల్లెల అభివృద్ధికి సహకరించాలని కోరారు. రాబోయే ఐదేళ్లలో తెలంగాణ పంచాయతీలకు సుమారు రూ.9,968 కోట్ల గ్రాంట్లు అందనున్నాయని ఆయన వెల్లడించారు.



# పార్లమెంట్ సాక్షిగా పచ్చి అబద్ధాలు..

- కిషన్ రెడ్డిపై హరీశ్ రావు నిప్పులు
- ఏడు మండలాల బదిలీ బీజేపీ తెచ్చిన ఆర్డినెన్సే
- కాళేశ్వరంపై కాంగ్రెస్, బీజేపీలది చీకటి పొత్తు



**హైదరాబాద్, ఏప్రిల్ 2 (మనసులో మాట):**

తెలంగాణ ఉద్యమ సమయంలో రాజీనామా చేయకుండా వెన్నుచూపి పారిపోయిన కిషన్ రెడ్డి.. ఇప్పుడు పార్లమెంట్ వేదికగా రాష్ట్రానికి ద్రోహం చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మండిపడ్డారు. రాజ్యసభలో కిషన్ రెడ్డి మాట్లాడిన మాటలు పచ్చి అబద్ధాలని, చరిత్రను వక్రీకరిస్తూ తన వికృతత్వాన్ని బయటపెట్టుకున్నారని ఆరోపించారు. ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌కు అప్పగించాలనేది విభజన చట్టంలో ఉందని కిషన్ రెడ్డి చెప్పడం చారిత్రక అవాస్తవమని.. ఆర్డినెన్స్ ద్వారా ఆ మండలాలను కట్టబెట్టింది ముమ్మాటికి బీజేపీ ప్రభుత్వమేనని విమర్శించారు.

### కాళేశ్వరంపై అవాస్తవ ప్రచారం

కాళేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న దుష్ప్రచారాన్నే కిషన్ రెడ్డి పార్లమెంట్‌లో వల్లెవేయడం చూస్తుంటే.. కాంగ్రెస్, బీజేపీ మధ్య ఉన్న చీకటి పొత్తు స్పష్టమవుతోందని హరీశ్ రావు ధ్వజమెత్తారు. గతంలో ప్రాజెక్టును ప్రశంసించిన నోళ్లే.. నేడు రాజకీయ లబ్ధి కోసం విషం కక్కుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండుటెండల్లో సైతం పంట పొలాలకు నీళ్లు అందుతున్నాయంటే అది కాళేశ్వరం పుణ్యమేనని.. ఆ జలాలను చూసేందుకు రావాలని కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు. కేసీఆర్ తన జేబులోంచి డబ్బు ఖర్చు పెట్టారా అని అడగడం కిషన్ రెడ్డి అవివేకానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. ఏ ప్రభుత్వమైనా ప్రజల సొమ్ముతోనే నిర్మాణాలు చేపడుతుందన్న కనీస ఇంగితం ఆయనకు లేకపోవడం శోచనీయమన్నారు.

### కేంద్ర నివేదికలే నిదర్శనం

కేంద్ర ప్రభుత్వం స్వయంగా ప్రవేశపెట్టిన 'ఎకనామిక్ సర్వే ఆఫ్ ఇండియా' నివేదికలోనే తెలంగాణ సాగు విస్తీర్ణం 1.31 కోట్ల ఎకరాల నుంచి 2.2 కోట్ల ఎకరాలకు పెరిగిందని చెప్పారని హరీశ్ రావు గుర్తు చేశారు. దీనికి కారణం కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం, మిషన్ కాకతీయ పథకాలేనని కేంద్రమే తన నివేదికలో చాప్టర్ 8లో వెల్లడించిందని తెలిపారు. ఇవేవీ కిషన్ రెడ్డి కళ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.

### రాష్ట్ర గొంతు కోస్తున్నారు

ఎంపీ సురేశ్ రెడ్డి తెలంగాణ ప్రయోజనాల గురించి హుందాగా మాట్లాడితే.. కిషన్ రెడ్డి మాత్రం బాధ్యత మరిచి వ్యర్థ రాజకీయ ప్రేలాపనలకు పాల్పడ్డారని హరీశ్ రావు విమర్శించారు. తెలంగాణ నుంచి ఎనిమిది మంది చొప్పున ఎంపీలు ఉన్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రాష్ట్ర వాదాన్ని వినిపించకుండా గొంతు నొక్కడం సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అబద్ధాలు మానుకుని తెలంగాణ ఆత్మగౌరవాన్ని గౌరవించాలని ఆయన హితవు పలికారు.



# పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి దామోదర రాజనర్సింహ

**సంగారెడ్డి, ఏప్రిల్ 2 (మనసులో మాట):** రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని, పేదల అభ్యున్నతే ధ్యేయంగా పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా గురువారం ఆందోల్ మండలం అల్మాయిపేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ గీతంతో ప్రారంభమైన ఈ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని ప్రజలకు చదివి వినిపించారు. మహిళల ఆరోగ్యానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు 30 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని 28 మహిళా సంఘాలకు మూడు కోట్ల 50 లక్షల రూపాయల రుణాలు అందించామని, రెండు లక్షల 50 వేల రూపాయల వడ్డీ సబ్సిడీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు. అల్మాయిపేటలోని సర్వే నంబర్ 513లో కొత్త కాలనీ ఏర్పాటుకు ముందుకు వస్తే రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నీటి ట్యాంక్, విద్యుత్ సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. హైవే నుండి అల్మాయిపేట-కొన్యాల వరకు బీటీ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని లబ్ధిదారులు వెంటనే పూర్తి చేయాలని, అవసరమైతే వ్యక్తిగతంగా కూడా సహకరిస్తానని భరోసా ఇచ్చారు. ఆందోల్ నియోజకవర్గంలో త్వరలో ఫార్మసీ కళాశాల స్థాపించనున్నట్లు మంత్రి ప్రకటించారు. సంగుపేట గుట్ట వద్ద త్వరలో పరిశ్రమలు రానున్నాయని, దీనివల్ల స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందన్నారు.

# అమరావతి రైతుల విజయం

### కేంద్రం తీరుపై రేణుకా చౌదరి నిప్పులు
### తెలంగాణకు మొండిచేయి చూపడం సరికాదు
### 12 ఏళ్ల విస్మరణపై రాజ్యసభలో గళమెత్తిన కాంగ్రెస్ ఎంపీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (మనసులో మాట):** ఏపీ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై రాజ్యసభలో గురువారం వాడివేడిగా చర్చ జరిగింది. కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టగా.. కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి చర్చను ప్రారంభిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తీరును ఆమె తీవ్రంగా తప్పుబట్టారు. అమరావతి పేరు మార్పు అంశంపై గతంలోనే ఆయనకు హితవు పలికానని గుర్తు చేశారు. పాలసీ పెరాలసిస్ (విధానపరమైన స్తంభన) కారణంగా ఆంధ్రప్రదేశ్ 12 ఏళ్ల కాలం వృథా చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి రాజధాని అంశాన్ని కేవలం రాజకీయంగా చూడకూడదని.. ఇది అమరావతి రైతుల గొప్ప విజయమని రేణుకా చౌదరి కొనియాడారు. ప్రభుత్వం ఎన్ని రకాలుగా వేధించినా, ఎన్ని ఇబ్బందులు పెట్టినా రైతులు తమ నిరసనను ఆపలేదని ప్రశంసించారు. రాజధానిగా అమరావతికి తన సంపూర్ణ మద్దతు ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. కేవలం బిల్లులు పెట్టడం కాకుండా నిర్దేశిత సమయంలోగా పనులు పూర్తి చేసి చూపాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. విభజన హామీలను 12 ఏళ్లుగా అటకెక్కించడంపై ఎంపీ మండిపడ్డారు. దుగ్గరాజపట్నం ఓడరేవు, కడప ఉక్కు కర్మాగారం వంటి ప్రాజెక్టులను ముగిసిన అధ్యాయంగా మార్చడం సరికాదన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఇంకా లక్షా 47 వేల కోట్ల రూపాయల ఆస్తుల పంపకాలు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. రెండు రాష్ట్రాలతో కేంద్ర ప్రభుత్వం ఆటలాడుకుంటోందని ఆరోపించారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను కేంద్రం నిలబెట్టుకోవడంలో ఘోరంగా విఫలమైందని రేణుకా చౌదరి ధ్వజమెత్తారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ సహా అనేక హామీలు బుట్టదాఖలయ్యాయని విమర్శించారు. కేవలం ప్రస్తుత రాజకీయ అవసరాల కోసమే ఆంధ్రప్రదేశ్‌కు విభజన హామీలు అమలు చేస్తున్నారని.. తెలంగాణకు మాత్రం మొండిచేయి చూపిస్తున్నారని నిలదీశారు. రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో కేంద్రం వివక్ష చూపకూడదని ఆమె డిమాండ్ చేశారు.

# కమీషన్ల కోసమే టెస్కోకు ఆర్డర్లు రద్దు

### ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న రేవంత్ సర్కార్
### ప్రైవేటు కంపెనీలకు వత్తాసు పలకడమే ప్రజా పాలనా?
### ఎక్స్ వేదికగా కేటీఆర్ తీవ్ర విమర్శలు

**హైదరాబాద్, ఏప్రిల్ 2 (మనసులో మాట):**



రాష్ట్ర ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు సంస్థలకు వత్తాసు పలకడమేనా ప్రజా పాలన అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఒక ప్రముఖ దినపత్రికలో వచ్చిన కథనాన్ని 'ఎక్స్' వేదికగా ట్యాగ్ చేస్తూ ఆయన ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రేవంత్ సర్కార్ రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన టెస్కోకు ఆర్డర్లు రద్దు చేసి ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చి చేనేత సంఘాల కార్మికుల పొట్ట కొడుతుందని మండిపడ్డారు. ఇది ప్రజా ప్రభుత్వమా లేక 'ప్రైవేట్' లిమిటెడ్ కంపెనీయా అని ఆయన నిలదీశారు. విద్యాశాఖ ద్వారా టెస్కోకు రావాల్సిన రూ. 105 కోట్ల విలువ గల స్కూల్ యూనిఫామ్ ఆర్డర్‌ను వెనక్కి తీసుకోవడం వెనుక ఉన్న మతలబు ఏంటని కేటీఆర్ ప్రశ్నించారు. సంక్షేమ శాఖ నుండి టెస్కోకు దక్కాల్సిన రూ. 200 కోట్ల దుస్తులు, దుప్పట్ల ఆర్డర్లను ఇంకా ఇవ్వకపోవడం వెనుక కారణం ఏంటని అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్లు దండుకోవాలనే యావలో ప్రైవేట్ వ్యక్తులకు ఆర్డర్లు ఇస్తోందని ధ్వజమెత్తారు. ప్రభుత్వాన్ని 'దండుపాళ్యం ముఠా'తో పోల్చిన కేటీఆర్.. కమీషన్ల కోసం నేతన్నల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేతన్నల ఉసురు పోసుకుంటున్న ఈ కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేయాల్సింది పోయి ప్రైవేట్ శక్తులకు మేలు చేయడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు.

# అర్హులందరికీ పథకాలే లక్ష్యం

### స్పీకర్ ప్రసాద్ కుమార్



**మోమీన్ పేట్, ఏప్రిల్ 2 (మనసులో మాట):** ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందాలన్నదే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం మోమీన్ పేట్ మండలం బూర్గుపల్లి గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహాలక్ష్మి, గృహజ్యోతి, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు వంటి హామీలను ఇప్పటికే విజయవంతంగా అమలు చేశామని తెలిపారు. త్వరలో ఇందిరమ్మ కుటుంబ బీమా, ఒకటి నుంచి ఇంటర్ విద్యార్థుల వరకు అల్పాహార పథకం ప్రారంభిస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వం చేసిన ఎనిమిది లక్షల కోట్ల అప్పులను తీరుస్తూనే సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధిని పరుగులు తీయిస్తున్నారని స్పీకర్ కొనియాడారు. వికారాబాద్‌కు 5,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, ఇళ్లు లేని ప్రతి ఒక్కరికీ గృహ యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గానికి 600 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. జాతీయ అవార్డు పొందిన మోత్కుపల్లి గ్రామాన్ని మిగిలిన పల్లెలు ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అమ్రాది కలాన్ గ్రామంలో భూముల రీ సర్వేను స్పీకర్ ప్రారంభించారు. నిజాం కాలం తర్వాత దాదాపు తొంబై ఏళ్లకు ఆధునిక సాంకేతికతతో ఈ సర్వే జరుగుతోందని పేర్కొన్నారు. దీనివల్ల భూ తగాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, వివరాలన్నీ 'సమీకృత భూ భారతి' పోర్టల్‌లో నిక్షిప్తం చేస్తామని తెలిపారు. అధికారులు పారదర్శకతతో సర్వే నిర్వహించి ప్రతి సర్వే నంబర్ కు మ్యాపులు అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ దీపక్ తివారీ, ఆర్డీఓ వాసుచంద్ర, డీపీఓ జయసుధ, డీఏఓ రాజారత్నం, ఇతర అధికారులు పాల్గొన్నారు.




# ప్రతి ఒక్కరి కంటా వెలుగు నిండాలి

భారత దేశంలో ఏటా ఏప్రిల్ 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహించబడే అంధత్వ నివారణ వారోత్సవాలు, దేశ ప్రజలందరి దృష్టిని ఒక ముఖ్యమైన ప్రజా ఆరోగ్య సమస్య వైపు మరల్చే ప్రయత్నం. అంధత్వం యొక్క తీవ్రతను, దాని నివారణకు గల మార్గాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశం. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ), ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్నెస్ (×ఖ్రాదీ), మరియు నేషనల్ సొసైటీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్ (చీఖ్రాదీ) వంటి అంతర్జాతీయ మరియు జాతీయ సంస్థలు ఈ కార్యక్రమాలను సమన్వయపరుస్తూ, అంధత్వ రహిత సమాజం కోసం కృషి చేస్తున్నాయి.

ప్రపంచ వ్యాప్తంగా చూస్తే దాదాపు 2.2 బిలియన్ మంది ప్రజలు ఏదో ఒక రూపంలో కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. వీరిలో చాలా మందికి సరైన సమయంలో చికిత్స అందిస్తే నయం చేయగల సమస్యలే ఉండటం గమనార్హం. కానీ, సరైన అవగాహన లేకపోవడం, వైద్య సదుపాయాలు అందుబాటులో లేకపోవడం వంటి కారణాల వల్ల ఈ సమస్యలు ముదిరి అంధత్వానికి దారితీస్తున్నాయి. భారతదేశంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. దాదాపు 43 మిలియన్ మంది దృష్టి లోపంతో బాధపడుతుండగా, వీరిలో 90% మందికి నివారించ దగిన సమస్యలే ఉండటం విచారకరం.

అంధత్వ నివారణ వారోత్సవాలు కేవలం ఒక లాంఛనప్రాయ కార్యక్రమం కాదు. ఇది ప్రజల్లో కంటి ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెంచడానికి ఒక గొప్ప అవకాశం. సకాలంలో కంటి పరీక్షలు చేయించుకోవడం యొక్క ప్రాముఖ్యతను, కళ్లను సురక్షితంగా ఉంచుకోవాల్సిన అలవాట్లను ఈ వారం సందర్భంగా విస్తృతంగా ప్రచారం చేస్తారు. దేశవ్యాప్తంగా ఉచిత కంటి పరీక్షల శిబిరాలు ఏర్పాటు చేయడం, కంటి ఆరోగ్యంపై అవగాహన సదస్సులు నిర్వహించడం, ప్రజల్లో చైతన్యం నింపే ర్యాలీలు చేపట్టడం వంటి కార్యక్రమాలు జరుగుతాయి. అంతేకాకుండా, ప్రజారోగ్య ప్రదర్శనల ద్వారా అంధత్వ నివారణ మరియు చికిత్సా పద్ధతులను, అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞాన పరిష్కారాలను పరిచయం చేస్తారు. ఈ కార్యక్రమాలలో ప్రభుత్వ సంస్థలతో పాటు, చీ+ూలు మరియు ఇతర స్వచ్ఛంద సంస్థలు కూడా భాగస్వామ్యం వహిస్తాయి.


భారత ప్రభుత్వం 1976లోనే జాతీయ అంధత్వ నియంత్రణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రస్తుతం ఇది 100% కేంద్ర ప్రభుత్వ నిధులతో కొనసాగుతున్న ఒక ముఖ్యమైన పథకం. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం 2025 నాటికి దేశంలో అంధత్వం యొక్క ప్రాబల్యాన్ని 0.3%కి తగ్గించడం. దీని కోసం ప్రభుత్వం వివిధ రకాల చర్యలు తీసుకుంటోంది. కంటి శస్త్రచికిత్సలు అందుబాటులోకి తేవడం, కంటి వైద్య నిపుణులను తయారు చేయడం, ప్రజల్లో అవగాహన పెంచడం వంటి కార్యక్రమాలు ఈ పథకం కింద కొనసాగుతున్నాయి.

అంధత్వ నివారణ వారోత్సవాలు మనందరికీ ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇస్తున్నాయి. కంటి ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా, చిన్న సమస్య వచ్చినప్పుడే వైద్యులను సంప్రదించడం చాలా అవసరం. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా అంధత్వాన్ని నివారించవచ్చు. ఈ వారోత్సవాలు కంటి ఆరోగ్యంపై అవగాహన పెంచడంలోనూ, ప్రతి ఒక్కరికీ స్పష్టమైన చూపును అందించాలనే లక్ష్యాన్ని చేరుకోవడంలోనూ ఒక కీలకమైన పాత్ర పోషిస్తాయి. రేపటి తరం అంధత్వ రహిత భారతదేశంలో జీవించేలా మనవంతు కృషి చేద్దాం. కంటి సమస్యలను ముందుగానే గుర్తించి, సరైన నివారణ చర్యలు తీసుకోవడం ద్వారా మన జీవితాల్లో వెలుగు నింపుకుందాం.



రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

# అసమాన యోధుడు జనరల్ మానెక్‌షా




ఆయన యుద్ధ వీరుడు. సాహస సైనికుడు. సమర్థ నాయకుడు. అయిదు యుద్ధాలలో పాల్గొని, తుపాకీ గుళ్ళు శరీరంలో దిగినా, విశ్రమించని పోరాట యోధుడు. పాకిస్తాన్ యుద్ధ విజయ సారథి. ఆయనే ధైర్య సాహసాలకు మారు పేరుగా నిలిచిన భారత సైనికుడు, జాతీయ హీరో ఫీల్డ్ మార్షల్ మానెక్‌షా. అయన పూర్తి పేరు శాం హోర్ముస్‌జీ ఫ్రేంజీ జెమ్‌షెడ్జీ మానెక్ షా (ఏప్రిల్ 3, 1914 ఉ జూన్ 27, 2008). 1971లో పాకిస్తాన్తో యుద్ధంలో భారత్‌కు అతిపెద్ద సైనిక విజయాన్ని సాధించి పెట్టిన ఆయన బంగ్లాదేశ్ ఆవిర్భావానికి అద్యుడయ్యారు.

1914 ఏప్రిల్ 3వ తేదీన అమృతసర్ లోని పార్శీ దంపతులకు మానెక్‌షా జన్మించారు. ఆయన తల్లిదండ్రులు గుజరాత్ రాష్ట్రంలోని వల్సాద్ అనే చిన్న పట్టణం నుంచి అమృతసర్, పంజాబ్ రాష్ట్రంకు వలస వెళ్ళారు. అమృతసర్, నైనిటాల్‌లలో పాఠశాల విద్య పూర్తయ్యాక డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీలో క్యాడెట్‌గా తొలి బ్యాచ్‌లో మానెక్ షా చేరారు. 1934లో ఆయన సైన్యంలో రెండో లెఫ్టినెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. జూన్ 7, 1969 న జనరల్ కుమార మంగళం నుండి 8వ సైనిక దళాల ప్రదానాదికారిగా బాధ్యతలు స్వీకరించి 15, జనవరి 1973 న పదవీ విరమణ చేసారు.

బ్రిటిష్ పాలనా కాలం మొదలుకొని నాలుగు దశాబ్దాల పాటు సైన్యంలో సేవలు అందజేసిన శాం మానెక్‌షా- రెండవ ప్రపంచ యుద్ధంలోను, భారత స్వాతంత్ర్యానంతరం చైనా, పాకిస్థాన్‌లతో జరిగిన మూడు యుద్ధాల సందర్భంగాను ప్రదర్శించిన వ్యూహ చతురత, బుద్ధి కుశలత అమోఘమైనవి. రెండో ప్రపంచ యుద్ధం జరుగుతున్నప్పుడు జపాన్ ఆక్రమిత దళాలను తిప్పి కొట్టేందుకు ఉద్దేశించిన సైనిక విభాగం అధిపతిగా బర్మాలో ఆయన ప్రాణాలొడ్డి పోరాడారు. కడుపులోకి ఏడు గుళ్లు దూసుకుపోయి తీవ్రంగా గాయపడ్డారు. అపూర్వ ధైర్యసాహసాలు ప్రదర్శించిన సైనికులకు ఇచ్చే అత్యున్నత పతకం 'మిలిటరీ క్రాస్'ను మృతులకు ప్రకటించ రాదన్నది నియమం. మానెక్‌షా బతికి బట్టకట్టక పోవచ్చునని భావించిన నాటి మేజర్ జనరల్ డి.టి.కోవన్, తన 'మిలిటరీ క్రాస్ రిబ్బన్'ను తక్షణం మానెక్‌షాకు ప్రదానం చేశారు. అదృష్టవశాత్తు మృత్యుముఖం లోంచి బయట పడిన మానెక్‌షా, మరోసారి బర్మాలో జపాన్ సైనికులను ఢీకొన్నారు. మళ్ళీ గాయ పడినప్పటికీ వెన్ను చూపలేదు. జపాన్ సైనికులు లొంగిపోయాక, 10 వేల మందికిపైగా యుద్ధ ఖైదీలకు పునరావాసం కల్పించడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. 1947లో దేశవిభజన, 1947-48లో జమ్ము కాశ్మీర్‌లో సైనిక చర్యల సందర్భంగా ఆయన తన పోరాటపటిమను మరోమారు లోకానికి చాటి చెప్పారు. 1971లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధం ఆయన వ్యూహ నైపుణ్యానికి, దీక్షాదక్షతలకు అద్దం పట్టింది. ఆ యుద్ధంలో పాక్ చిత్తుగా ఓడిపోవడమే కాదు, 45,000 మంది పాక్ సైనికులు, మరో 45,000 మంది పౌరులు యుద్ధ ఖైదీలుగా పట్టుబడ్డారు. తరువాత బంగ్లా ఆవిర్భావానికి దోహద పడిన సిమ్లా అంగీకారం కుదర్చడంలోనూ ఆయనది కీలక భూమికే. ఆయన సమర్థ సారథ్యం దేశసైనిక దళాల్లో సరికొత్త విశ్వాసాన్ని, ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని నింపింది. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం 1973 జనవరిలో మొట్టమొదటి ఫీల్డ్‌మార్షల్‌గా పదోన్నతి కల్పించి, ఆయనను సముచిత రీతిలో గౌరవించింది.

1971 ఆరంభంలో తూర్పు పాకిస్థాన్ నుంచి పెద్దయెత్తున శరణార్థులు భారత్‌లోకి వస్తున్న సమస్యపై ఆ ఏడాది ఏప్రిల్ 27న జరిగిన క్యాబినెట్ సమావేశానికి త్రివిధ దళాధిపతుల కమిటీ అధ్యక్షుడిగా ఉన్న మానెక్‌షానూ ఆహ్వానించారు. ఈ సమస్యని పరిష్కరించడానికి తక్షణం సైనికులని పంపాలన్న ప్రధానమంత్రి ఇందిరాగాంధీ నిర్ణయాన్ని వాతావరణం అనుకూలంగా లేదన్న కారణముతో ఒప్పుకోకుండా, వెంటనే యుద్ధానికి దిగక తప్పదంటే మానసిక లేదా శారీరక అనారోగ్య కారణాలపై రాజీనామా చేయడానికీ తాను సిద్ధమే అనడం ద్వారా తన నాయకత్వ లక్షణాలని చాటిన ఈయన, తన సమర్ధ వాదనతో క్యాబినెట్‌ను ఒప్పించి 1971 డిసెంబరులో, అన్ని విధాలా సానుకూల పరిస్థితుల్ని చూసుకొని పాక్‌పై పూర్తిస్థాయి యుద్ధాన్ని ప్రారంభించి, అద్భుత విజయం సాధించి చూపి తన నిర్ణయం ఎంత సరియినదో నిరూపించి వ్యూహ కర్తగా ఆయన చతురతను చాటిచెప్పిన వైనం అద్వితీయం.

మీ యుద్ధ విమానాలు నాశనం చేశాం, మిమ్మల్నందరిని మా సైనికులు చుట్టూ ముట్టి వున్నారు. లొంగిపోక పొతే నిర్ధాక్ష్యంగా చంపేస్తాం అంటూ పాకిస్తాను సైనికులని కఠినంగా హెచ్చరించి శత్రువులని లొంగదీసుకున్న గొప్ప తనం ఆయనకే సొంతం.

శాం మానెక్‌షా గొప్ప వక్త కూడా. ముక్కు సూటిగా నిర్మొహమాటంగా మాట్లాడే వ్యక్తి. భారత సమాజాన్ని నాయకత్వ కొరతే పట్టి పీడిస్తోందంటూ ఒక సందర్భంలో ధైర్యంగా దాపరికం లేకుండా చెప్పారు. అన్ని రంగాల్లో నాయకత్వ కొరతే దేశంలోని అస్తవ్యస్త పరిస్థితులకు కారణమని స్పష్టం చేశారు. వృత్తిపరమైన సామర్థ్యం, విజ్ఞానం, నిజాయతీ, నిష్పాక్షికత, ధైర్యం, విశ్వసనీయత, ప్రజా సమస్యల పరిష్కారం పట్ల నిబద్ధత - ఇవీ నాయకుడికి ఉండాల్సిన లక్షణాలని వివరించి, లక్షలమంది సైనికులకు, సైనికులుగా చేరాలనుకున్న వారికే కాకుండా సామాన్యులకి కూడా స్ఫూర్తిగా నిలిచారు.

భారత్‌కు ఎన్నో విజయాలను అందించిన యుద్ధ సేనాని మానెక్ షా జూన్ 26, 2008 గురువారం అర్ధరాత్రి 94ఏళ్ల వయసులో మృతి చెందారు.

రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

# సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న

**బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొగలాయి దౌర్జన్యాలను ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళులు.**




ఔరంగజేబు చక్రవర్తిని ఎదురించింది ఒక్క మరాఠా వీరులు మాత్రమే అన్నట్టు ఇవాళ సోషల్ మీడియా ఊగిపోతోంది. ఐరనీ ఏంటంటే, తెలంగాణ వాళ్లు కూడా దాన్నే నిజం అనుకుంటున్నారు. కానీ మహాత్మా పూలే కంటే ముందే గోల్కొండ గడ్డపై సామాజిక న్యాయాన్ని అమలుచేసిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ది కూడా అజేయమైన చరిత్ర అన్న సంగతి చాలా మందికి తెలియదు. శివాజీ, సంభాజీల తరహాలోనే మొఘల్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన పాపన్న గౌడ్, వరంగల్ జిల్లా ఖిలాషాపూర్ లో 1650 ఆగస్టు 18న జన్మించారు.

జమీందార్లు, జాగీర్దార్ల అరాచకాలకు వ్యతిరేకంగా మొదలైన పాపన్న గౌడ్ తిరుగుబాటు గొల్లకొండ కోటను గెలిచేదాకా ఆగలేదు. చాకలి సర్వన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాండ్లు, దూదేకుల పీర్ మహ్మద్, కొత్వాల్ మీర్ సాహెబ్ వంటి బహుజన వీరులతో గెరిల్లా సైన్యాన్ని తయారుచేసిన పాపన్న, అగ్రకుల భూస్వాములు, వ్యాపారుల గడీలపై, కోటలపై దాడి చేసి సంపదను బహుజన పేదలకు పంచారు. గడీల్లో బందీలుగా మగ్గుతున్న అణగారిన కులాల ప్రజలను విడిపించి, ఖిలాషాపూర్ లో పటిష్టమైన కోటను నిర్మించారు.

పన్నెండు మందితో ప్రారంభమైన పాపన్న సైన్యం పన్నెండు వేలకు చేరింది. చిన్న చిన్న సంస్థానాలను గెలిచి రాజ్యాన్ని విస్తరిస్తూనే, మర ఫిరంగుల నుంచి అశ్వబలం వరకు ఒక రాజ్యానికి ఉండవలసిన అన్ని రకాల సైనిక సంపత్తిని సమకూర్చుకున్నారు. మొఘల్ సామ్రాజ్యానికి కీలకమైన దక్కన్ ప్రాంతంలో పాపన్న చేస్తున్న తిరుగుబాటు చక్రవర్తి ఔరంగజేబును చికాకు పరిచింది. అందుకే తన సేనాని రుస్తుంఖాన్ ను 1706లో పాపన్న మీదికి పంపగా, గెరిల్లా యుద్ధ తంత్రంలో ఆరితేరిన పాపన్న సైన్యం ముందు మొఘల్ ఆర్మీ నిలవలేకపోయింది.

1707లో ఔరంగజేబు చనిపోయిన తర్వాత మొఘల్ సింహాసనాన్ని బహదూర్ షా అధిష్టించగా, అతని తమ్ముడైన బీజాపూర్ సుల్తాన్ మహ్మద్ కామ్ బక్ష్ తిరుగుబాటు చేశాడు. ఆ గందరగోళ సమయంలో మచిలీపట్నంలోని డచ్, ఇంగ్లీష్ వ్యాపారుల నుంచి ఆయుధాలు కొన్న పాపన్న, వేలాది సైన్యంతో వరంగల్ కోటను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం భువనగిరి ఖిల్లాపై బహుజన జెండాను ఎగురవేశారు. పాపన్న పరాక్రమాన్ని గుర్తించిన బహదూర్ షా ఆయనకు స్నేహ హస్తం అందించగా, పాపన్న తన రాజనీతితో గోల్కొండ కోటకు రాజు కావాలనే షరతు పెట్టి దాన్ని సాధించారు.

కేవలం యుద్ధవీరుడిగానే కాక, పరిపాలనలోనూ ఎన్నో సంస్కరణలు తెచ్చారు పాపన్న. కులవృత్తులను ప్రోత్సహించి, వేలాది ఎకరాల్లో తాటి, ఈత చెట్లను నాటించి స్వయం సమృద్ధికి బాటలు వేశారు. అయితే ఒక సామాన్య బహుజన బిడ్డ గోల్కొండకు రాజు కావడాన్ని జీర్ణించుకోలేని కులవాదులు బహదూర్ షాను రెచ్చగొట్టారు. 1709లో తాడికొండలో జరిగిన భీకర యుద్ధంలో పాపన్న ఓడిపోయారు. హుస్నాబాద్ లో అజ్ఞాతంలో ఉన్న ఆయన ఆచూకీని ఒక ద్రోహి ద్వారా తెలుసుకున్న మొఘల్ సైన్యం, ఆ వీరుని తలను నరికి బహదూర్ షాకు బహుమతిగా పంపి, మొండాన్ని గోల్కొండ కోట గుమ్మానికి వేలాడదీసింది.

మొఘల్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన శివాజీని కులాలకు అతీతంగా గౌరవించుకుంటున్నట్టే, పాపన్న గౌడ్ ను కూడా ఒక కులానికో, వర్గానికో పరిమితం చేయకుండా ఒక గొప్ప సామాజిక విప్లవకారుడిగా గుర్తించాలి. మన వాళ్లు ఆయనను విస్మరించినా, లండన్ లోని కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ పాపన్న చరిత్రపై అధ్యయనం చేసి, "ది న్యూ కేంబ్రిడ్జ్ హిస్టరీ ఆఫ్ ఇండియా" వంటి పుస్తకాలలో ఆయన ఫోటోతో సహా వివరాలను ప్రచురించడం మనందరికీ గర్వకారణం. బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాడిన ఆ వీరుని ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి...

# నిరంకుశ పాలనపై పోరాడిన ధీశాలి.. సర్వాయి

- అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక
- ఘనంగా వర్ధంతి వేడుకలు.. నివాళులర్పించిన అదనపు కలెక్టర్ రాజేశ్వర్
- ఆయన ఆశయ సాధనే ప్రభుత్వ లక్ష్యం



**అదిలాబాద్, ఏప్రిల్ 2 (మనసులో మాట):**

అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం అదిలాబాద్ జిల్లా కేంద్రంలో నివాళులర్పించారు. బస్టాండ్ సమీపంలోని ఆయన విగ్రహానికి, చిత్రపటానికి అదనపు కలెక్టర్ రాజేశ్వర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగంతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. 18వ శతాబ్దంలోనే నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహా సామాజిక విప్లవకారుడు సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. సామాజిక సమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడని గుర్తు చేశారు. ఆయన ఏ ఒక్క వర్గానికో పరిమితమైన వారు కాదని, అన్ని వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా సాగిన ఆయన ఆదర్శాలు నేటి తరానికి దిశానిర్దేశం చేస్తాయని రాజేశ్వర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ పాపన్న గౌడ్ ఆశయాలకు అనుగుణంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఆయన చరిత్రను యువతకు పరిచయం చేసేందుకు జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బండారి అనూష, బీసీ అభివృద్ధి అధికారి దరావత్ సోనియా, జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో సమాజంలో సమతుల్యత సాధించాలని వక్తలు ఆకాంక్షించారు.



# ఐపీఎల్ 2026లో అరుదైన సంఘటనలు

**అభిమానులను ఆశ్చర్యపరుస్తోన్న ఫలితాలు!**


**ఐపీఎల్ 2026 ఆరంభం నుంచే ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లు**

**అభిమానులకు అసలైన మజాను అందిస్తున్న ఐపీఎల్**

**ఢిల్లీ:** ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభం నుంచే ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లు క్రికెట్ అభిమానులకు అసలైన మజాను అందిస్తున్నాయి. బ్యాటర్ల ధనాధన్ ఇన్నింగ్స్, బౌలర్ల మ్యాజిక్ బౌలింగ్, సూపర్ క్యాచ్‌లతో ఫీల్డర్ల విన్యాసాలు అభిమానులను కట్టిపడేశాయి. అయితే తొలి నాలుగు మ్యాచ్‌లలో చోటుచేసుకున్న కొన్ని ఆసక్తికరమైన సంఘటనలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఈ నాలుగు మ్యాచ్‌లలో ఒకే తరహా ఫలితాలు రావడంపై అభిమానుకు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఐపీఎల్ 2026లోని మొదటి నాలుగు మ్యాచ్‌ల్లో ఓ ట్రెండ్ స్పష్టంగా కనిపించింది. అన్ని మ్యాచ్‌ల్లో హోమ్ జట్లు విజయం సాధించాయి. అదే సమయంలో చేజింగ్ చేసిన జట్లే గెలిచాయి. అంతేకాదు ప్రతి మ్యాచ్‌లో టాస్ గెలిచిన కెప్టెన్ ఫీల్డింగ్ ఎంచుకుని.. విజయం సాధించాడు. ఈ మూడు అంశాలు నాలుగు మ్యాచ్‌ల్లో ఒకేలా పునరావృతం కావడం విశేషం. ఈ మ్యాచ్‌ల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ జట్లు విజేతలుగా నిలిచాయి. ఓడిన జట్లలో సన్‌రైజర్స్ హైదరాబాద్, కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ ఉన్నాయి. ఈ తరహా అరుదైన ఫలితాలు క్రికెట్‌లో చాలా అరుదుగా కనిపిస్తాయి. సాధారణంగా ప్రతి మ్యాచ్‌లో పరిస్థితులు, పిచ్, జట్టు ప్రదర్శన మారుతూ ఉంటాయి. కానీ ఈసారి మాత్రం నాలుగు మ్యాచ్‌ల్లో ఒకే విధమైన ఫలితాలు రావడం అభిమానులను ఆశ్చర్యపరుస్తోంది. ఐపీఎల్ 2026 ప్రారంభమే ఇలా ఆసక్తికరంగా సాగుతుండటం ఈ సీజన్‌పై మరింత ఉత్కంఠను పెంచుతోంది. ఇక ముందు మ్యాచ్‌ల్లో కూడా ఇలాంటి ట్రెండ్స్ కొనసాగుతాయా లేదా అనే ఆసక్తి అందరిలో నెలకొంది.

# ఐపీఎల్‌లో ఆడేందుకు కోర్టును ఆశ్రయించిన శ్రీలంక బౌలర్

**న్యూఢిల్లీ:** శ్రీలంక క్రికెటర్ నువాన్ తుషార కోర్టును ఆశ్రయించారు. ఐపీఎల్‌లో ఆడేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. కొలంబో జిల్లా కోర్టులో అతను కేసు దాఖలు చేశాడు. ఐపీఎల్‌లో ఆడే హక్కును కల్పించాలని లంక కోర్టును అతను కోరాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఆడేందుకు లంక క్రికెట్ బోర్డు నుంచి నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ తెచ్చుకోవాల్సి ఉంటుంది. అయితే ఫిట్‌నెస్ సరిగా లేని కారణంగా తుషారకు నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇచ్చేందుకు బోర్డు తిరస్కరించింది. దీంతో ఐపీఎల్‌లో ఆడేందుకు అతనికి క్లియరెన్స్ దక్కలేదు. వాస్తవానికి 31 ఏళ్ల క్రికెటర్ రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు జట్టుతో కాంట్రాక్టు కుదుర్చుకున్నాడు. కానీ లంక బోర్డు అనుమతి ఇవ్వకపోవడంతో ఇప్పుడు అతను కోర్టును ఆశ్రయించాడు. ఏప్రిల్ 9వ తేదీన ఈ కేసుపై విచారణ జరగనున్నది.




# ఈడెన్ లో 'సన్ రైజర్స్' సంచలనం

## కేకేఆర్ పై 65 పరుగుల భారీ తేడాతో ఎస్ఆర్ హెచ్ ఘన విజయం

**క్లాసెన్, అభిషేక్, హెడ్ విధ్వంసకర బ్యాటింగ్.. 226 పరుగుల స్కోరు**

**ఉనద్కట్, మలింగ దెబ్బకు 161 పరుగులకే కుప్పకూలిన కోల్ కతా**

**కోల్‌కతా, ఏప్రిల్ 2:** ఐపీఎల్ తాజా సీజన్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్ ఆర్ హెచ్) అదరగొట్టింది. గురువారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్ కతా నైట్ రైడర్స్ (కే కే ఆర్) తో జరిగిన మ్యాచ్ లో ఆల్ రౌండ్ షోతో సత్తా చాటింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి 65 పరుగుల భారీ తేడాతో కే కే ఆర్ ను సొంత గడ్డపైనే చిత్తు చేసింది. టాస్ గెలిచిన కే కే ఆర్ కెప్టెన్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. బ్యాటింగ్ కు దిగిన ఎస్ ఆర్ హెచ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 226 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన కోల్ కతా 16 ఓవర్లలో 161 పరుగులకే ఆలౌట్ అయింది.

### దంచికొట్టిన టాప్ ఆర్డర్..

తొలుత బ్యాటింగ్ చేపట్టిన సన్ రైజర్స్ బ్యాటర్లు ఆరంభం నుంచే ఎడాపెడా బౌండరీలతో చెలరేగారు. ఓపెనర్ ట్రావిస్ హెడ్ కేవలం 21 బంతుల్లోనే 46 పరుగులు చేసి ఇన్నింగ్స్ కు అద్భుతమైన ఊపు తీసుకొచ్చాడు. యువ సంచలనం అభిషేక్ శర్మ సైతం అదే పంథాలో విధ్వంసం సృష్టించాడు. కేవలం 21 బంతుల్లో 48 పరుగులు సాధించి స్కోరు బోర్డును రాకెట్ వేగంతో పరుగులు పెట్టించాడు. మిడిలార్డర్ లో వికెట్ కీపర్ హెన్రిచ్ క్లాసెన్ బాధ్యతాయుతంగా ఆడుతూనే భారీ షాట్లతో అలరించాడు. 35 బంతుల్లో 52 పరుగులతో అర్ధ శతకం పూర్తి చేసుకుని ఎస్ ఆర్ హెచ్ భారీ స్కోరుకు బాటలు వేశాడు. కే కే ఆర్ బౌలర్లలో బ్లెస్సింగ్ ముజరబానీ 41 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టి సన్ రైజర్స్ జోరుకు కాస్త కళ్లెం వేసే ప్రయత్నం చేశాడు. వైభవ్ అరోరా 2 వికెట్లు, అనుకూల్ రాయ్ ఒక వికెట్ దక్కించుకున్నారు.

### తేలిపోయిన కేకేఆర్ బ్యాటర్లు..

227 పరుగుల కష్టమైన లక్ష్య ఛేదనకు బరిలోకి దిగిన కోల్ కతా నైట్ రైడర్స్ కు ఆదిలోనే కష్టాలు మొదలయ్యాయి. సన్ రైజర్స్ బౌలర్ల కట్టుదిట్టమైన బంతులకు కే కే ఆర్ బ్యాటర్లు పెవిలియన్ కు క్యూ కట్టారు. అంగ్ క్రిష్ రఘువంశీ 29 బంతుల్లో 52 పరుగులతో ఒంటరి పోరాటం చేశాడు. చివర్లో రింకూ సింగ్ (25 బంతుల్లో 35 పరుగులు), ఓపెనర్ ఫిన్ అలెన్ (7 బంతుల్లో 28 పరుగులు) మెరుపులు మెరిపించినా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. రన్ రేట్ భారీగా పెరిగిపోవడంతో ఒత్తిడికి లోనైన కే కే ఆర్ 16 ఓవర్లలోనే 161 పరుగులకు కుప్పకూలింది. ఎస్ ఆర్ హెచ్ బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేశారు. పేసర్ జయదేవ్ ఉనద్కత్ అద్భుతంగా బౌలింగ్ చేసి కేవలం 21 పరుగులకే 3 వికెట్లు తీసి కోల్ కతా పతనాన్ని శాసించాడు. ఈషాన్ మలింగ 2, నితీశ్ కుమార్ రెడ్డి 2 వికెట్లు పడగొట్టి జట్టు ఘన విజయంలో కీలక పాత్ర పోషించారు. పక్కా ప్రణాళికతో బరిలోకి దిగిన సన్ రైజర్స్ ఏ దశలోనూ కోల్ కతాకు కోలుకునే అవకాశం ఇవ్వలేదు.










# లుంగి ఎంగిడి అద్భుత బంతి..

**నికోలస్ పూరన్ మైండ్ బ్లాక్ అయిందిగా!**

**10 జట్లు ఒక్కో మ్యాచ్ ఆడేశాయి**

**ఎన్నో అద్భుత క్షణాలను ఆస్వాదించాం**

**ప్రత్యేకంగా నిలిచిన లుంగి ఎంగిడి బంతి**

**నికోలస్ పూరన్ మైండ్ బ్లాక్ అయిందిగా**

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో ప్రారంభమై ఐదు రోజులు కాగా.. అన్ని జట్లు ఒక్కో మ్యాచ్‌ను ఆడేశాయి. ఇప్పటివరకు జరిగిన మ్యాచ్‌ల్లో ఎన్నో అద్భుత క్షణాలను మనం ఆస్వాదించాం. అద్భుత బ్యాటింగ్, సూపర్ క్యాచ్, బెస్ట్ బౌలింగ్ గణాంకాలు నమోదు కాగా.. బుధవారం జరిగిన మ్యాచ్‌లో నమోదైన ఒక బంతి మాత్రం ప్రత్యేకంగా నిలిచింది. దక్షిణాఫ్రికా పేసర్ లుంగి ఎంగిడి వేసిన ఆ అద్భుత డెలివరీ ఇప్పటి వరకు ఈ సీజన్‌లో 'బెస్ట్ బాల్'గా నిలిచింది. మొట్టమొదటిసారి ఐపీఎల్‌లో ఢిల్లీ తరఫున ఆడుతున్న లుంగి ఎంగిడి తన ప్రతిభను నిరూపించుకున్నాడు. లక్నో సూపర్ జెయింట్స్ స్టార్ బ్యాటర్ నికోలస్ పూరన్‌ను ఔట్ చేసిన తీరు అభిమానులను ఆకట్టుకుంది. బంతిని ముందుకు వచ్చి ఆడాలని ప్రయత్నించిన పూరన్.. ఎంగిడి వేసిన యార్కర్‌కు బలైపోయాడు. యార్కర్ లెంత్‌లో కచ్చితంగా పడిన ఆ బంతి పూరన్ ఏమీ చేయలేకపోయాడు. సరైన టైమింగ్‌తో డిఫెన్స్ ఆడకపోతే.. ఎలాంటి బ్యాటర్ అయినా ఔట్ అవ్వాల్సిందే అన్నట్లుగా ఆ డెలివరీ నిలిచింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. 'లుంగి ఎంగిడి అద్భుత బంతి', 'నికోలస్ పూరన్ మైండ్ బ్లాక్ అయిందిగా' అంటూ కామెంట్స్ చేస్తున్నారు.





# సెన్సార్ పూర్తి చేసుకున్న డెకాయిట్


వరుస విజయాలతో మంచి జోష్‌లో కెరీర్‌ను ముందుకు తీసుకెళ్తున్న హీరో అడవి శేష్ తాజాగా 'డెకాయిట్' చిత్రంలో హీరోగా నటించారు. ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించగా, ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. సినిమా విడుదల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో, చిత్రబృందం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసింది. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి U/A సర్టిఫికెట్ జారీ చేసినట్లు మేకర్స్ అధికారికంగా వెల్లడించారు. ఇప్పటివరకు విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవడంతో ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ యార్లగడ్డ నిర్మించిన ఈ చిత్రానికి షానీల్ డియో దర్శకత్వం వహించారు. ఈ సినిమాకు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు.

# లైట్ పింక్ గౌన్‌లో వేదిక గ్లామర్ షో..



తన నటనతో పాటు అందంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న నటి వేదిక తమిళ సినిమాల ద్వారా కెరీర్‌ను ప్రారంభించి మంచి గుర్తింపు పొందింది. పలు చిత్రాల్లో నటించిన ఈ బ్యూటీ ఇటీవలి కాలంలో వెబ్ సిరీస్‌లలో కూడా తన సత్తా చాటుతోంది. ఇటీవల 'యక్షిణి' వెబ్ సిరీస్‌లో కనిపించి ప్రేక్షకులను మెప్పించింది. సినిమాలతో పాటు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉండే వేదిక, తరచూ తన ఫోటోషూట్‌లతో ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటోంది. తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ ఫోటోలలో లైట్ పింక్ కలర్ స్టోన్ ఎంబ్రాయిడరీ లాంగ్ గౌన్‌లో వేదిక స్టైలిష్‌గా మెరిసింది. స్లీవ్‌లెస్ డిజైన్, చిన్ని డీటెయిల్స్‌తో ఆమె లుక్ మరింత గ్లామర్‌ను హైలైట్ చేస్తూ అభిమానులను ఆకర్షిస్తోంది.

# రూమర్స్‌కు చెక్ పెట్టిన రామ్ చరణ్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న 'పెద్ది' సినిమా విడుదలపై గత కొన్ని రోజులుగా వస్తున్న వాయిదా వార్తలకు స్వయంగా ఆయన క్లారిటీ ఇచ్చారు. మొదట ఏప్రిల్ 30న రిలీజ్ ప్లాన్ చేసిన ఈ సినిమా షూటింగ్ ఆలస్యం కారణంగా జూన్‌కు మారిందన్న ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగింది. అయితే ఈ రూమర్స్‌పై స్పందించిన రామ్ చరణ్, సినిమా వాయిదా పడడం లేదని స్పష్టంగా తెలిపారు. 'రాకాస' మూవీ టీమ్‌తో జరిగిన సమావేశంలో ఆయన ఈ విషయాన్ని చెప్పి, తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని అభిమానులకు సూచించారు. ఇకపోతే, షూటింగ్ ఇంకా పూర్తి కాలేదనే టాక్ నేపథ్యంలో సినిమా సమయానికి సిద్ధమవుతుందా అన్న సందేహాలు మాత్రం కొనసాగుతున్నాయి. అయినప్పటికీ చరణ్ ఇచ్చిన క్లారిటీతో మెగా అభిమానుల్లో ఉత్సాహం పెరిగింది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బుచ్చిబాబు సనా దర్శకత్వం వహిస్తున్నారు. జగపతి బాబు, దివ్యేందు శర్మ, శివరాజ్ కుమార్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు

# ముగ్గురు హీరోయిన్లతో శింబు రొమాన్స్?

కోలీవుడ్ స్టార్ హీరో శింబు ప్రస్తుతం 'అరసన్' షూటింగ్‌లో నిమగ్నమై ఉన్నారు. ఈ మధ్యలోనే ఆయన కొత్త ప్రాజెక్ట్ STR 51పై ఆసక్తికరమైన వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాను యువ దర్శకుడు అశ్వత్ వైరముత్తు తెరకెక్కించనున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో శింబుకు జోడీగా ముగ్గురు హీరోయిన్లను తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నట్లు టాక్. ఇప్పటికే మీనాక్షి చౌదరి పేరు ఫైనల్ అయ్యిందని ప్రచారం జరుగుతుండగా, రుక్మిణి వసంత్, మృణాల్ ఠాకూర్‌లతో కూడా చర్చలు కొనసాగుతున్నాయట. ఇక అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించే అవకాశముందన్న వార్త సినిమాపై మరింత హైప్ తీసుకొస్తోంది. అయితే హీరోయిన్ల ఎంపికపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడాల్సి ఉంది.



# హనుమాన్ జయంతిరోజున చిరంజీవి ఇంట్లో అద్భుతం



మెగాస్టార్ చిరంజీవి హనుమంతుడిపై ఉన్న తన భక్తిని మరోసారి వెల్లడించారు. హనుమాన్ జయంతి సందర్భంగా తన ఇంట్లో చోటుచేసుకునే ఒక ప్రత్యేకమైన దృశ్యాన్ని అభిమానులతో పంచుకున్నారు. ప్రతి ఏడాది డిసెంబర్ నుంచి ఫిబ్రవరి మధ్యలో సూర్యకిరణాలు సప్తవర్ణాలుగా విరబూసి, తన ఇంట్లోని హనుమంతుడి విగ్రహాన్ని పాదాల నుంచి శిరస్సు వరకు తాకుతూ వెళ్లడం విశేషమని ఆయన తెలిపారు. ఈ ఘటన తనకు ఎంతో ఆధ్యాత్మిక ఆనందాన్ని ఇస్తుందని చెప్పారు. అయోధ్యలో బాలరాముడి నుదిటిపై పడే 'సూర్య తిలకం'ను గుర్తు చేస్తూ, ఇలాంటి దైవానుభూతి తన ఇంట్లోనూ కలగడం అదృష్టంగా భావిస్తున్నానని చిరంజీవి వెల్లడించారు. అరసవిల్లి, కోణార్క్ వంటి క్షేత్రాల్లో కనిపించే ఈ విశేషం తన ఇంట్లోనూ జరగడం ప్రత్యేకమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులకు, భక్తులకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

# రెంటల్ సిస్టమ్ కు గుడ్‌బై..

## నేటి నుంచి టాలీవుడ్‌లో పర్సంటేజీ విధానం ప్రారంభం

టాలీవుడ్ ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్ల మధ్య చాలాకాలంగా కొనసాగుతున్న 'రెంటల్' వివాదానికి తెరపడింది. తెలంగాణలోని థియేటర్ యాజమాన్యాలు ఇకపై రెంటల్ విధానాన్ని రద్దు చేసి, వసూళ్లలో వాటా పంచుకునే 'పర్సంటేజీ సిస్టమ్' అమలు చేయాలని నిర్ణయించాయి. ఈ కొత్త విధానానికి రాష్ట్రంలోని 23 ప్రధాన థియేటర్లు ఇప్పటికే అంగీకారం తెలిపాయి. ఏప్రిల్ 3 నుంచి ఈ విధానం అధికారికంగా అమల్లోకి రానుంది. దీంతో డిస్ట్రిబ్యూటర్లపై ఉన్న ఆర్థిక భారం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. ఇప్పటి వరకు సినిమా ఫలితంతో సంబంధం లేకుండా థియేటర్లకు స్థిర అద్దె చెల్లించాల్సి వచ్చేది. సినిమా ఫ్లాప్ అయితే డిస్ట్రిబ్యూటర్లు భారీ నష్టాలను ఎదుర్కొనేవారు. కానీ కొత్త విధానంలో వసూళ్ల ఆధారంగా ఆదాయం పంచుకుంటారు. సినిమా హిట్ అయితే లాభాలు ఇద్దరికీ దక్కుతాయి, లేకపోతే నష్టాన్ని కూడా భాగస్వామ్యం చేసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా చిన్న, మధ్యస్థాయి సినిమాలకు ఈ మార్పు కొంత ఉపశమనం కలిగించనుంది.







# డేరింగ్ సారీ లుక్‌తో ఆకట్టుకున్న పాయల్

బోల్డ్ పాత్రలతో గుర్తింపు పొందిన పాయల్ రాజ్‌పుత్ తాజాగా జరిగిన 'Teach for Change' ఈవెంట్‌లో సంప్రదాయ సారీ లుక్‌లో మెరిసింది. సాదా సారీ కట్టుకున్నప్పటికీ ఆమె స్టైల్, కాన్ఫిడెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మరూన్‌గోల్డ్ కలర్ సిల్క్ సారీలో జరీ బోర్డర్‌తో రాయల్ లుక్‌లో కనిపించిన పాయల్, డీప్ నెక్ బ్లౌజ్‌తో మోడర్న్ టచ్ ఇచ్చింది. ఈ డేరింగ్ డిజైన్ ఆమె గ్లామర్‌ను మరింత హైలైట్ చేసింది. ఎమరాల్డ్, డైమండ్ జ్యువెలరీతో లుక్‌ను ఎలిగెంట్‌గా కంప్లీట్ చేసింది. చివరిసారిగా 'రక్షణ' సినిమాలో కనిపించిన పాయల్, ఆ సినిమా ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. అప్పటి నుంచి మంచి అవకాశాల కోసం ఎదురుచూస్తున్న ఆమె త్వరలోనే బలమైన కంబ్యాక్ ఇవ్వాలని అభిమానులు ఆశిస్తున్నారు.

# కట్‌అవుట్ స్టైల్స్‌తో మెరిసిన శర్మ సిస్టర్స్

నేహా శర్మ, ఐషా శర్మ మరోసారి తమ స్టైలిష్ లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. తాజాగా జరిగిన గ్రాజియా ఫ్యాషన్ అవార్డ్స్ 2026లో ఈ సోదరీమణులు గ్లామర్‌తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బోల్డ్, ట్రెండీ కట్ అవుట్ డిజైన్స్‌తో వచ్చిన వీరి అవుట్‌ఫిట్స్ ఫ్యాషన్ లవర్స్‌ను ఆకట్టుకున్నాయి. సినిమాలు తక్కువగా చేస్తున్నప్పటికీ, ఫ్యాషన్, ఫిట్‌నెస్, సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ఎప్పటికప్పుడు లైమ్‌లైట్‌లో ఉండడం వీరి ప్రత్యేకతగా మారింది. ప్రతి ఈవెంట్‌లో తమ స్టైల్‌తో మెప్పిస్తున్న శర్మ సిస్టర్స్ మరోసారి తమ గ్లామర్ ప్రెజెన్స్‌తో స్పాట్‌లైట్‌ను పూర్తిగా దక్కించుకున్నారు.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861